ప్రకటనము

—:o: –

ఈ గ్రంథము, ఇతర గ్రంథములును వలయువారు ఈ దిగువనుండు విలాసము గలవారికి జాబులు వ్రాసి, వీ. పీ. పోస్టుద్వారా తెప్పించుకొనవచ్చును.

ఆంధ్రా పబ్లిషింగు హౌస్,
వేపేరి, మదరాసు–7.

విజ్ఞప్తి

శ్రీకృష్ణదేవరాయసభాలంకారు లైన యష్టమహాకవులలో నొకఁడని పేర్కొనఁబడినవాఁడును, ప్రథమశాఖీయనియోగిబ్రాహ్మణుండు నగు తెనాలి-రామకృష్ణమహాకవివరునిచే రచియింపఁబడిన దై, "పాండురంగ సుకవిపద్యంబు హారువును" అనునట్లు పదసందర్భమునను, వర్ణనావైలక్షణ్యంబునను నిరుపమానం బై, శ్లాఘ్యతరకవిత్వశైలి గల దై విలసిల్లు "పాండురంగమాహాత్మ్యము" అనఁబడు నీయపూర్వమహాకావ్యము, లోఁగడ నయిదుమాఱులు ముద్రింపఁబడియుండెనుగదా! అక్కాలంబున ముద్రితంబులైన ప్రతు లన్నియు విక్రీతంబు లగుటం జేసియు, ఏతద్గ్రంథాభిమాను లగు సుజను లనేకులు పదేపదే కోరుటం జేసియు, ఇప్పుడు మరల యథోచితంబుగాఁ బరిష్కృతం బై లఘుటీకతోడ నాఱవతూరి ముద్రింపఁబడియె. ఇం దేమేని పొరపాట్లుండినను గుణగ్రహణతత్పరు లగుదోషజ్ఞు లిట్టిస్ఖాలిత్యంబులను దిద్ది మమ్ముఁ గృతార్థులను జేయుదురని పదింబదిగఁ బ్రార్థింపఁబడుచున్నారు.

దీనిని "పాండురంగవిజయ" మనియుం జెప్పుదురు. శ్రీభగవదవతార గుణచేష్టితప్రతిపాదకంబైన యీ ప్రబంధరాజము, విరూరి - వేదాద్రిమంత్రికి అంకితము గావింపఁబడినది. ఇందు స్కాందపురాణాంతర్గతం బగు క్షేత్రదైవత తీర్థమేళనంబు గలపౌండరీకస్థలమాహాత్మ్యము వర్ణింపఁబడియున్నది.

శ్లో. ప్రహ్లాద నారద పరాశర పుండరీక వ్యాసాంబరీష శుక శౌనక భీష్మదాల్భ్యాన్,
రుక్మాంగదార్జున వసిష్ఠవిభీషణాదీన్ పుణ్యానిమాన్ పరమభాగవతాన్ స్మరామి."

"మ. సురకర్మందిహిరణ్యదైత్యసుతు వ్యా - సున్ శౌనకున్ శ్రీపరా
శరు రుక్మాంగదు నంబరీషు నరమా - జానిన్ వసిష్ఠుం బురం
దరపుత్త్రున్ శుకు దాల్భ్యు భీష్ము వెఱఁగొం - దం జేయుసద్భక్తిత
త్పరుఁ డీపుణ్యుఁడు పుండరీకు డితనిన్ - భావింతు మేఁగివులన్."

అనునట్లు పరమభాగవతుండగు పుండరీకమహర్షి చరిత్రంబును, అనేక పరమభాగవతోపాఖ్యానంబులునుం గలిగి, పరమధర్మంబులను, పాండురంగాహ్వాయంబున విలసిల్లుసర్వేశ్వరునికల్యాణగుణంబులనుం బ్రతిపాదించుటం జేసి జ్ఞానభక్తిసాధనం బై ఇహపరపురుషార్థప్రదం బైన యిమ్మహాగ్రంథమును భాషాభిమానులు బోధకులు బుభుత్సువులు ముముక్షువులు నగుసుజను లందఱును గైకొని పఠించి యానందింతురుగాక.

వి ష య సూ చి క

— ౦ౘ —

ప్రథమాశ్వాసము

ద్వితీయాశ్వాసము

తృతీయాశ్వాసము

చతుర్థాశ్వాసము


పంచమాశ్వాసము

శ్రీ వేఙ్కటేశాయనమః

పాండురంగ మాహాత్మ్యము

ప్రథమాశ్వాసము

—. శ్రీకృష్ణప్రార్థనము :—


కాంతామణిఁ గన్నొసంగి మది ధాత్రిన్ మంచిన న్నత్తిత్తి
శ్రీ కాదంబిని మీఱఁగ నుబ్బ నఁగా శ్రీవత్సముం దాల్చి యీ
లోకంబుల్ పొదలించు కృష్ణుఁడు దయాళుం డేలు శ్రీవైష్ణవ
స్వీకారార్హు విరూరిపట్టణపతిన్ వేదాద్రిమంత్రీశ్వరున్. ౧

— లక్ష్మీప్రార్థనము. —

సీ. అవతారమందె నే యఖిలైకజనయిత్రి, కలశరత్నాకరగర్భసీమఁ
దోఁబుట్టువయ్యె నే తులితకాంచనవర్ణ, వెలఁది వెన్నెలకాయ వేల్పుకనును
నాయకుండగు నే పరమపావనమూర్తి, చక్రిబాహామధ్యసౌధసీమ
నభిషేకమాడు నే యభివర్ణ్యలంచార, గగ్గజాసితమహాతేటనీట

తే. నవనిధానంబు లేదేవి జవణిసరకు, లమ్మహాదేవి శ్రీదేవి యాదిలక్ష్మి
సగుణశుభదృష్టి రామానుజయ్యసుతుని, నాదరించు విరూరి వేదాద్రినాథు. ౨

—: బ్రహ్మస్తుతి. :—

ఉ. మాద్రికి మీఱు నంచవెలి మావుపయిన్ మురువైన జోడుచే
భద్రమయాత్మచే భువనపాలనఖేలనుచే సరస్వతీ
ముద్రితవక్త్రుచేత నలుమోములవేలుపుచే విరూరి వే
దాద్రిచమూవిభుండు గను నాయువు శ్రీయు నిరంతరాయమున్. ౩

—. సరస్వతీ స్తుతి. :—

శా. కద్రూజాంగదమౌళిఁ దోఁబుట్టువు శరత్కాదంబినీచంద్రికా
చిద్రూపాంచిత పద్మగర్భముఖరాజీవావళీహంసి వ
ర్ణద్రాక్షాఫలకేళి శారద కృపన్ రామానుజామాత్యు వే
దాద్రిస్వామికి నిచ్చు నిచ్చలును విద్యాబుద్ధివాక్సిద్ధులన్. ౪

లఘుటీక-౧. శ్రీకాంతామణిన్ = లక్ష్మీదేవిని. కన్నొసంగి = వంచించి. ధాత్రిన్ - భూదేవిని. మంచినన్ మన్నింపఁగా దత్తిత్తి. శ్రీకాదంబిని = ఆభూమియొక్క కాంతిసంపద యనెడి మేఘపఙ్క్తి. శ్రీవత్సమున్ = శ్రీవత్సము అనెడి రొమ్మునందలిమచ్చను. పొదలించు = వృద్ధిపొందించు ||౨|| తులిత = పుటముపెట్టిన. వెలఁది = స్వచ్ఛమైన ||౩|| మాద్రి = మాదిరి నిరంతరాయము = నిత్యమైనశుభావహశ్రీయు—విఘ్నము

— శివస్తుతి —

ఉ. ఈచిగురాకు నీప్రసవ మీపువుఁదేనియ యొంగి యొప్పెడిన్
జూచితి రే యటంచుఁ దనచుట్టు శుకాలులు గ్రాల్వఁగాఁ గపి
ద్ధాచితచంద్రగాంగజల మైన శివాహ్వయకల్పశాఖి వే
దాచలమంత్రికీర్తికలశాబ్ధిని వెన్నెలపూఁతఁ బూయుతన్. ౫

— పార్వతీ స్తుతి —

ఉ. చిత్రసవేది యీశు కొదనుచిల్కకు విష్ణుసహస్రనామముల్
ముద్రతి మోము మోవి నిడి ముక్కుచు గోరుచు మేను గువ్వఁ బ్రోన్
భద్రనిధానమై వెలయు పర్వతకన్య విహారిమంత్రి వే
దాద్రికి విష్ణుభక్తి మహిమాతిశయం బొనరించు నీవుతన్. ౬

—: విష్వక్సేన ప్రార్థనము :—

సీ. సూత్రవతీదేవి సొబగుపాలిండ్లపై, మఱుపచ్చిగందంపు వలపుతోడ
శిరసులు వంచు నిర్జరకోటిఁ బనిగొను తళుకీయ వేత్రహస్తంబుతోడ
బని యేమి యని విన్నపము సేయు సునాసీరముఖులైన దివ్యాయుధములతోడ
బ్రహ్మాండకోటుల పారుపత్తెము లెల్లఁ గనియున్కి నిద్దంపు మనసుతోడ
తే. శార్ఙ్గి రెండవమూర్తియై జగములేలు, మునిమనోహారి శ్రీసేనముదలియారి
చేయుపనులెల్ల సఫలముల్ చేయుఁగాత నులరి రామానుజయ్య వేదాద్రిపతికి ౭

—: గరుడ స్తుతి. :—

శా. మీఁదం శారదధరాధరంబు గల యామేరున్నగం బాలి లి
త్తాదృక్తుండరుచిన్ దలిర్చు ఖగయూథస్వామి హేమప్రభా
ప్రాదుర్భావశుభప్రభుండు మనుచు రామానుజామాత్యు శ్రీ
వేదాద్రీశు విహారిమందిరు జగద్విఖ్యాతకీర్తిశ్వరున్. ౮

—: ఆంజనేయ స్తుతి :—

సీ. ధరణీభరముఁ దాల్చు తన చేవ యంతయు, భుజపరిఘంబులఁ గొప్పగించి
మనువిన్కి గనినైన తనప్రజ్ఞ యంతయు, మతివిశేషమునకు నప్పగించి

శేమి ||౪|| కద్రూజాంగదు = శివుని. చిద్రూపాంచిత = జ్ఞానస్వరూపముచేత ఒప్పునది. పక్వద్రాక్షాఫలకీరి = వర్ణములనెడి ద్రాక్షాఫలములకు చిలుక ||౫|| ప్రసవము = పువ్వు. కపర్దాంచిత చంద్రగాంగ జలము = జటాజూటముచే కప్పబడిన చంద్ర, గంగాజలములు కల ||౬|| చిత్రసవేది = జ్ఞానపారము తెలిసినది. ముద్రతిన్ = సంతోషముతోడి ఆసక్తితో. ముక్కుచున్ = మాటలు చెప్పుచు ||౭|| సొబగు = అందము. మఱుపచ్చి = కొంచెము తడియారినది. వలపు = వాసన. పనిగొను = నియమించు. పారుపత్తెములు = అధికారములు. సేనముదలియారి = సేనాని: విష్వక్సేనుఁడు ||౮|| శారదధరాధరంబు = వెండికొండ. తత్తాదృక్తుండరుచిన్ = దానిని పోలిన ముక్కు యొక్క

దత్త్యాగివశమైన యెన చిత్తమునంతయు, నినుచు గౌరవమున నివ్వటించి
తనువు వెన్నెలగాయఁగ ఘనమూర్తియుంటయుఁ, గీర్తివైభవమునఁ గీలుకొలిపి
తే. శేషుఁడు నిఖిలప్రపంచవిశేషశాలి, నిత్యముక్తుల కాద్యుఁడై నిలుచుమేటి
చారుచారిత్రుఁ డనూనుజ ప్రియపుత్రుఁ, గరుణ వేదాగ్రమంత్రశేఖరుని మనుచు.

— కవిస్తుతి —

క. పుట్టకుఁ బుట్టిన వేళఁ, గట్టిగ నునుపచ్చి పుట్ట గానియచవితోఁ
బుట్టిన నసమ్యగ్ముని ట్టను, పుట్టనిసావు సత్కవీంద్రములు వర్ణింతున్ ౧౦
క. కృష్ణద్వైపాయన యోగిని, ఘట్టమునకు నడవ యమున కట్టెను మునిరా
ట్పుట్టగిరిసిద్ధు వపముల, పుట్టిన నెలవైన వ్యాసముని వర్ణింతున్. ౧౧
తే. వ్యాసవాల్మీకిముఖసూక్తి వైభవముల, నేర్పుమీఱఁగ నిజకావ్యదర్పణముల
సరసమానసముల నేలుపఱచు కీర్తి, ధవుల నన్నయభట్టాదికవులఁ దలఁతు. ౧౨

—: సత్కవిప్రశంసాదికము. :—

ఉ. చాటుకవిత్వతత్త్వరససాగరపారగులయ్యు సత్కవుల్
పాటిగఁ బట్టి నిల్చి రొకపాటివి గావున కన్యకావ్యముల్
కైటభవైరి యౌవతశిఖామణి శ్రీసతి పేరురంబునన్
మాటికి నీటికెంపు బహుమానముగాఁ బదకంబుఁ జేయఁగా ౧౩
తే. గొప్ప గలిగిన వోటనే యొప్పుఁ గలుగు, సరసకవితావళోక్తుల సరణియందు
గొప్ప గలిగిన నీహారకరునియందు, నమృతధారాప్రవాహంబు లడరుఁగాదె. ౧౪
తే. కానదోషాత్ములయిన దుష్కవులకతన, గరిమ వహియించు గవిరాజకావ్యమహిమ
బహుళపక్షంబు చీఁకటి బహుళమగుటఁ, జాయ వెన్నెల తిరితీపు సేయుకరణి. ౧౫
వ. అని నిఖిలభువనప్రధానధన్యంబులగు మాన్యవ్రతంబులం గొనియాడి, రూఢి
మీఱియు కవివృషభుల నభినుతించి, యుదంచితంబగు కవిత్వతత్త్వంబునం గల
గరిమంబుఁ బరిశీలించి, వంచకులగు కొంచెపుంగవుల రవళి యడలించి, పంచా
శత్కోటివిస్తీర్ణం బగు నర్ణవమేఖలావలయంబునం గల పరమవైష్ణవరత్నంబు
లకుఁ బ్రయత్నపూర్వకంబుగ నభివందనం బాచరించి. ౧౬
క. వాంఛాంతశ్రయ భట్టరు, చిక్కాచార్యుల మహాత్మ శ్రీగురుమూర్తిన్
నిక్కపు భక్తి భజించెద, నిక్కావ్యకళాకలాప మీఁదేలుటకున్. ౧౭

ప్రకాశముతో ||౯|| పొంకపఱచి = ఉత్పత్తి. ముసుమిన్నగ - వేదములగు ఈనిశపట్టు. మస్త
రించి -- ప్రకృష్టముచేసి. నివ్వటించి == వ్యాపింపఁజేసి ||౧౦|| నునుపచ్చి == మిక్కిలి పచ్చిగానున్న
||౧౧|| ఘట్టమునందు = తీర్థప్రదేశమునందు అమ్మకట్టిన == ఏర్పఱిచిన ||౧౨|| కీర్తిధవుల == కీర్తి
కాంతకు మగల ||౧౩|| యౌవతశిఖామణి == స్త్రీసమూహమునందు శ్రేష్ఠురాలు. మాటికయున్ = మఱఁగు

క. రవణింతు నొక్క శ్రీభా, గవతచరిత్రంబుఁ బరమకల్యాణసము
ద్భవభవనంబుఁ జతుర్దశ, భువనమహారత్నసూత్రముఁగాఁ దగుసరణిన్. ౧౮

వ. అని యిట్లభినవప్రబంధనిర్మాణకౌతూహలాయత్తచిత్తుండనయి యే నున్న సమయంబున. ౧౯

సీ. తనకులాచారవర్తన వైష్ణవాచార, పర్యాయముల కొజ్జబంతిగాఁగఁ
దనసూనృతము పురాతనసత్యనిధులయు, న్నతికిఁ బునఃప్రతిష్ఠితముగాఁగ
దనబుద్ధి-నీతిశాస్త్రరహస్యములు తెల్లఁ, ముగఁదెల్పు వ్యాఖ్యానముద్రగాఁగ
దన వ్రాయుగంటంబు మొనవాఁడి విశ్వంభ, రాప్రజలకుఁ బ్రాణరక్షగాఁగ
తే. వెలయు మంగయగురువభూవిభుని పెద్ద, సంగభూపాలమణి వ్రాయసప్రవృత్తి,
జయయుతుండైన రామానుజయ్యసుతుఁడు, భద్రగుణసీరి విరుద వేదాద్రిశౌరి. ౨౦

మ. కవులుం బాఠకులున్ బ్రధానులు నలంకారజ్ఞులున్ బ్రాజ్ఞులున్
ధవళాక్షుల్ భజియింప నింపుకొలువై తారేందుతారావళీ
ధవళంబైన సువర్ణకుంభయుతసౌధంబందు నావాసమై
వివిధామ్నాయపురాణగుంభనకథల్ వింపంచున్ బ్రమోదంబునన్. ౨౧

క. నను రామకృష్ణకవిఁ గవి, జనసహకారావళీవసంతోత్సవసూ
క్తినిధిఁ బిలిపించి యర్హా, సనమునఁగూర్చుండ బనిచి చతురత ననియెన్. ౨౨

సీ. తగసంస్కృతము తెనుంగుగ జేయఁ దెనుఁగుసంస్కృతముగ జేయంగ జతురమతివి
నలుదెఱంగుల నెన్నఁగల కావ్యధారల, ఘనుఁడ వాశువునందుఁ గరముమేటి
వఖిలభూమీపాలకాస్థానకమలాకరోదయతరుణసూర్యోదయుఁడవు
శైవవైష్ణవపురాణావళి నానార్థములు నీకుఁ గరతలామలకనిభము
లంధ్రభూమీకుచాగ్రహారాభమైన, శ్రీతెనాల్యగ్రహారనిర్ణేత వగ్ర
శాఖశాఖికోకిలమ వీవు సరసకవివి, రమ్యగుణకృష్ణ! రామయ రామకృష్ణ! ౨౩

పఱచియు. నీటికెంపుల్ = కౌస్తుభమణిని ||౧౪|| కప్పు = మచ్చ ||౧౫|| చాయ = పండు ||౧౬|| రూఢి = ప్రసిద్ధి. గరిమంబు = గౌరవము రవళి = ధ్వని—కూయుట. అర్ణవమేఖల = భూమి ||౧౭|| ౧౮|| రవణింతున్ = కావింతును. ||౧౯|| ||౨౦|| ఒజ్జబంతి = ఉపాధ్యాయులు పెట్టెడి మేలుబంతి. వ్రాయసప్రవృత్తి = వ్రాయునట్టిపని ||౨౧|| తారేందు తారావళీ ధవళంబైన = రజతము, చంద్రుఁడు హారములవలె తెల్లనైన ||౨౨|| కవిజనసహ... నిధిన్-కవీశ్వరుల నెడి తియ్యమామిడి చెట్లచాలునకు వసంతకాలమువలె వేడుకలైన మంచిమాటలకు స్థానమయినవానిని — కవులకు అనురాగము పుట్టించెడి మంచిమాటలుగలవానిని ||౨౩|| ఆశువునందున్ = వడిగా కవిత్వము చెప్పుట యందు. భూమీకుచాగ్రహారాభము = భూదేవియొక్క స్తనముల పైనుండెడి ముత్యాలపేరునుపోలినది. అగ్రశాఖశాఖికోకిలమవు = ప్రథమశాఖయనెడి వృక్షమునకు కోవెలవైనవాఁడవు. రమ్యగుణకృష్ణ =

క. కౌండిన్యసగోత్రుఁడ వా, ఖండలగురునిభుఁడ వఖిలకావ్యరససుధా
మండనకుండలుఁడవు భూ, మండలవినుతుఁడవు లక్ష్మణామాత్యతనయా! ౨౪

క. యశముగలిగించు నీ మృదు, విశదోక్తులఁ బౌండరీకవిభుచరితంబుఁ జతు
ర్దశభువనవినుతముగ శుభ, వశమతి నాపేర నుడువు వరతత్త్వనిధీ! ౨౫

ఉ. స్కాందపురాణనీరనిధి కౌస్తుభమై ప్రభవించు దేవకీ
నందను సత్కథోద్యమము నవ్యకవిత్వకళాకలాప సు
కుందనముగ్ ఘటించి కడుఁ గ్రొత్తగు సొమ్ముగ నించి విష్ణుసే
వం దులకించు నప్పరమవైష్ణవకోటి నలంకరింపుమా! ౨౬

మ. ఉదయం బస్తనగంబు సేతువు హిమవ్యూహంబునుం జుట్టి రా
విదితంబైన మహా మహాంధ్రకవితావిద్యాబలప్రౌఢి నీ
కెదు రేరీ సరసార్థబోధక ఘటనాహేలాపరిష్కారశా
రద నీరూపము రామకృష్ణకవిచంద్రా! సాంద్రకీర్తీశ్వరా! ౨౭

వ. అని సంభావించి కనకాంబరాభరణంబులం బ్రసాదించి యిట్లు ప్రసన్నా
ననుండనై. ౨౮

మ. పలుకుందొయ్యలిమోవికాంతి కెనయౌ రాగాలు నయ్యింతి చె
క్కులఁబోలుం దెలనాకు లయ్యువిదపల్కుల్వంటి కప్రంపుఁ బ
ల్కులతోఁ గూడిన వీడియం బొసఁగె నాకుం బద్మనాభార్చనా
కలనాపావనహస్తకంకణఝణత్కారంబు తోరంబుగన్. ౨౯

వ. ఇట్లు లోకోత్తరగుణోత్తరుం డగు నాప్రధానశేఖరుండు పరమపురుషపరికర
చరిత్రంబునకు నధీశ్వరుండగుట తీర్థంబును స్వార్థంబును, జాదలు నేపర
ప్రసాదంబును బుణ్యంబునుం బురుషార్థంబును నయ్యె నస్మదభ్యుదయంబునకుం
గళ్యాణాచారంబుగాఁ గృతిపతివంశావతారం బభివర్ణింపఁబూని. 30

మనోహరములైనగుణములయందుఁ గృష్ణుఁడా ||౨౪|| కావ్యరససుధా మండనకుండలుఁడవు - కావ్య
రసమనెడి అమృతమే అలంకారమయిన చెవిపోగులుగాఁగలవాఁడవు ||౨౫|| మృదువిశదోక్తులన్ -
సులభోచ్చారణమును తేటదనమునుగల మాటలతో ||౨౬|| నీరనిధి = సముద్రము. తులకించు - ప్రకా
శించు ||౨౭|| హిమవ్యూహంబు = హిమాలయము. ప్రౌఢి = నేర్పు, సరసార్థ ... ష్కార = రసవంత
మయిన అర్థముయొక్క తెలివినిచ్చునట్టియనెడి విలాసచేష్టయే ఆభరణము గాఁగలది శారద = సరస్వతి
||౨౮|| సంభావించి = సన్మానించి ప్రసాదించి = ఇచ్చి. ప్రసన్నాననుండు = సంతోషించినవాఁడు
||౨౯|| పలుకుందొయ్యలి = సరస్వతి రాగాలు = ... పలుకులు తెలనాకులు = లేతతమలపాకులు.
కప్రంపుఁబల్కులతోన్ = కర్పూరపుఁబలుకులతో వీడియంబు = తాంబూలము తోరంబుగన్ =
అతిశయింపఁగా ||30|| లోకోత్తరగుణోత్తరుండు = లోకమునందు మేలైనగుణములచేత అధికుఁడు.

— కృతిపతి వంశవర్ణనము —

సీ. మిగులఁ గన్నొందనిన బిగువ యెక్కుడుగాని, కరుణాకటాక్షవీక్షణమువాఁడు
దంష్ట్రావిటంకవర్ధనమ యెక్కుడుగాని, ముద్దుఁజందురు నేలు మోమువాఁడు
నరమృగదేహవిస్ఫురణ మెక్కుడుగాని, బహులోకమోహనరూపంబువాఁడు,
దైత్యదండించు నుద్ధతియె యెక్కుడుగాని, శ్రితజనావళుల రక్షింపువాఁడు
తే. నాఁగ గరుడాద్రిసింహాసనమున నుండి, యెల్లజగముల నేలు లక్ష్మీశ్వరుండు
శ్రీయహోబలనరసింహనాయకుండు, శిరమనఘగోత్రసుమిత్రరక్షణ మొనర్చు.

చ. జఠరవసత్ప్రపంచసురసత్తముతుల్యుఁ డశేషయోగిరా
ణ్మరహృదయుండు మానిజనమాన్యుఁడు ధన్యుఁడు ముక్తకామినీ
కరినకుచద్వయీనిహితకాంచనమాలికహేళికల్పుఁ డా
శరమణి నార్షిశేఖరుఁ బ్రశంస యొసర్పఁదగుం జగంబులన్. 3౧

శా. ఆవిర్భావము నొందెఁ దత్కులమునం దవ్యాహతైశ్వర్యల
క్ష్మీవంతుండు విహారికర్త సచివశ్రేష్ఠుండు విద్యాహయ
గ్రీవుం డన్నయమంత్రి యావిభుని సత్కీర్తుల్ విజృంభించు ని
ద్యావాపృథ్వ్యవకాశపుంఖిత నిజవ్యాపారపారీణతన్. 33

ఉ. ఆసచివావతంసముకులాంగన చెల్వగు లక్ష్మమాంబ గౌ
రీసతియో యరుంధతియొ రేవతియో యల యాదిలక్ష్మియో
వాసవురాణియో యనఁగ వాసియువన్నెయుఁ గల్గి కీర్తులన్
జేసినమూర్తి మేలు పతిచిత్తమువచ్చిన సచ్చరిత్రలన్. 3౪

ఉ. అన్నయలక్ష్మమాంబసుతు లర్థినిధానము తిప్పరాజు, సం
పన్నుఁడు రంగరాజు, ప్రతిభానిధి గుండమరాజుఁ బొల్చి రా

పరికర = పరివారముయొక్క. జాదులన్ = జాజిపువ్వులను అభ్యుదయంబునకున్ = మేలు పొందుటకు. కల్యాణాచారంబు = శుభమునకుగుఱుతైన నడవడి ||30|| మిగులన్ = తెప్పలను మించ - మిడిగ్రుడ్లతో. దంష్ట్రావిటంకవర్ధనము = ఇంటిముంగూరునందలి పావురాగూండ్లవలెఁగాన వచ్చెడి కోఱలపెంపు. విస్ఫురణము = ప్రకాశము. ఉద్ధతి = నిక్కు ||3౧|| జఠర...తుల్యుఁడు = కడుపునందు వాసముచేయుచున్న లోకములుగలవాఁడైన విష్ణుదేవునితో సమానుఁడు అశేష...యుండు = ఎల్లయోగీశ్వరులకు మరమైన మనసుగలవాఁడు హేళికల్పుఁడు = సూర్యునిఁబోలినవాఁడు ||33|| ఆవిర్భావమునొందెన్ = పుట్టెను. అవ్యాహతము = వ్యర్థముకానిది విద్యాహయగ్రీవుండు = చదువునందు హయగ్రీవుఁడైనవాఁడు ద్యావాపృథ్వ్యవ... పారీణతన్ = ఆకాశమునకు భూమికి నడిమియెడమును సందులేనిదిగాచేయునట్టి తనపనులయొక్క పారమును ముట్టుటచేతను ||3౪|| కులాంగన = గృహిణి — పెండ్లాము. వాసి = గొప్పతనము. వన్నె = బాగద్త. చెల్వగున్ — ఇది

సన్నుతభాగ్యవర్ధనుల సన్మతి శౌర్యము ధైర్యము న్నయా
భ్యున్నతి నీతిరీతి జయ మొప్పను నేర్పును నెన్న శక్యమే? ౩౫

క. ఆ మువ్వురిలో రంగసు, ధీమణి దీపించె వంశతిలకం బగుచున్
శ్రీమహితగంగమాంబా, రామారమణీయరాగరసరంజితుఁడై. ౩౬

క. ఆ రంగరాజకీర్తులు, శ్రీరంగనివాసహాసశివకరలక్ష్మిం
గేరంగఁ గిరుచు నసూయల, నారంగా నెగుచు నతని నాహాసి యనిన్. ౩౭

సీ. శ్రీమదష్టాక్షరీసేవైకనిపుణుండు, గీతార్థసారసంకేతవేది
పరిచితదివ్యప్రబంధసంధానుండు, సుహితసౌదర్శనసూనువిదుండు
సర్వవైష్ణవపురాణచతుష్టయజ్ఞుండు, నిజసమయావననిపుణబుద్ధి
సరసరామాయణసప్తకాండజ్ఞాత యాగవంచారుస్తవాభిశోభి ౩౮

తే. సలిలనిధిజాలజంఘాల జలవిశాల ధూళీపాళీభరాళీక భూమభూము
శంకితాత్మప్రతాపవైశ్వానరుండు, గంగమాప్రాణవిభుఁ డొప్పు రంగరాజు.

తే. దశరథేశ్వరుభార్యయై ధన్యమహిమ మున్ను కౌసల్య శ్రీరాము గన్నకరణి
రంగయామాత్యసతియైన గంగమాంబ మతిమరున్మంత్రి శ్రీరామమంత్రిఁ గనియె.

క. ఆరామరాజువాహిని, వారాకర మొకటి గాదె పదుమూడు మున్నే
శ్రీరామరాజువాహిని, వారాన్నిధు లేడు దాఁటె వర్తిలు ననలన్. ౪౦

సీ. పుడమిపై నడ నేర్చి యడుగుఁ బెట్టిన నాఁడె, ధర్మంబు నాల్గుపాదముల నిలిపె
జిలిబిలిపలుకులు పలుక నేర్చిననాఁడె, సత్యభాషాహరిశ్చంద్రుఁ డయ్యె
వరుసమీఁదటి వ్రాలు వ్రాయ నేర్చిననాఁడె, కమిచి దిక్కులజయాంకములు వ్రాసె
ముఖ్యవ్రతస్ఫూర్తి ముంజిఁ గట్టినవాఁడె కవులఁ బ్రోచుటకుఁ గంకణము గట్టె

తే. సంబమాంబికఁ గళ్యాణమైననాఁడె, వాసిగల కీర్తిలక్ష్మికి సేసవెట్టె
ధైర్యహేమాద్రి ప్రజ్ఞాకార్తవీర్యనవసుమాద్రి రంగయామాత్యవరుని శ్రీరామమంత్రి.

క్రియాపదము ||౩౫||అర్థి నిధానము = యాచకులకు నిధి. అన్నయాభ్యున్నతి — అనీతిగౌరవము ||౩౬||౩౭||
శివకర = మేలును కలుగ చేయునట్టి ఏచుచున్ = తలచుచును. బాహాసి = చేగికత్తి ||౩౮|| సంకేతవేది —
ఏర్పాటు తెలిసినవాఁడు. పరిచిత = అలవాటు చేయఁబడిన. సౌదర్శనసూనువిదుండు — సుదర్శన మంత్రము
నెఱిఁగినవాఁడు సర్వ = సుగంసంగగిరి నిజసమయావన నిజమతము రక్షించుటయందు,
సలిలనిధి = సముద్రము జంఘాల = మిక్కిలి వడిగాపోవునట్టి. ధూళీపాళీభర = దుమ్ముగాలు రొమ్ముక్క
అతిశయమునెడి అళీక = అబద్ధపు భూమ — మిక్కిలి ఆత్మప్రతాప = తన ప్రతాపమనెడి. వైశ్వా
నరుఁడు = అగ్నిగలవాఁడు ప్రాణవిభుఁడు — పెనిమిటి ||౩౯|| సుయన్మంత్రి = బృహస్పతి ||౪౦||
వాహిని = సేన-వాగ్ధాటి. వారాన్నిధులు = సముద్రములు. ||౪౧||జిలిబిలి = కొంచెము-వచ్చీరాని. కమిచి
= ఆక్రమించి. ముంజి = దర్భమొలత్రాడు. ముంజిఁ గట్టినవాఁడె = ఉపనయనమునాఁడె. కళ్యాణము =

సీ. సంహృతాంహస్స్ఫూర్తిసింహాసనుండు నృసింహవిక్రముఁ గు నృసింహశౌరి
త్రయ్యంతవాసనాగ్రహబుద్ధినొయ్యారి, యొయ్యారి రామానుజయ్యగారు
గంగాతరంగసారంగలాంఛనదీప్తిఁ, బొంగు కీర్తిరాజు రంగరాజు
శరణాగతత్రాణకరుణాచరణకేళి, వరదరాజులు(బోలు వరదరాజు

తే. వనఁగ శ్రీరామవిభునికి నంబనుకును, గలిగి రామచంద్రతారాగ్ర గతిఁ బ్రశస్తి
వలువు రాత్మజు లౌదార్యసలిలనిధులు, భుజగశాయికి నాలుగుభుజములట్లు. ౪౨

తే. అందు నగ్రజుఁ డఖిలవిద్యావినోది శ్రీనృసింహాఖ్యసన్మంత్రిసింహ మలరు
లీల లక్ష్మమ్మ తనకు నిల్లాలుగాఁగఁ జెలఁగె లక్ష్మీనృసింహవిశేషముద్ర. ౪౩

క. శ్రీనరసింహుని లక్ష్మీ, మానవతికి వెంగళాఖ్యమంత్రీశ్వరుఁడున్
గోనప్పయు ననఁదగు వి ద్యానిధు లిరువురును బుత్త్రులై యుని రవనిన్. ౪౪

క. నయవినయంబులకై వడి, జయ తేజములట్లు విభవశమములక్రియ న
వ్యయయశులు వెంగళయ గో, నయ లిరువురు వెలసి రవనినాధార్మికులై.

క ఆ వెంగళ మంత్రీశ్వరు, దేవికి శ్రీ యనాబళాఖ్యాతిలకవతికి రం
ధావిభు దేవేరియు నల, కావేరియు నీడుజోడు గౌరవకళలన్. ౪౬

క, గానకళాతుంబురుఁ డనఁ గా న యువిద్యావివేక గౌరవలక్ష్మీ
జాని య్యనంగా నిద్దరఁ గోనప్రభుఁ డొప్పు మంత్రికులతిలకంబై. ౪౭

తే. ఆవిదేహాధిపతిపుత్త్రి యాత్మభార్య గాఁగ విఖ్యాతి బొందు రాఘవునికరణి
రాఘవాంశాధనాథుఁడై శ్లాఘమీరు, శ్రీనృసింహునికోనప్ప సిరులకుప్ప. ౪౮

ఉ. సామజరక్షణుం గొలిచి సన్నుతికెక్కిన భాగ్యశాలి శ్రీ
రామచమూపశేఖరుని రంగనమంత్రి వసంతమాంబికా
స్వామి నుతింతు మన్మథభుజానతపుష్పధనుర్మధూళిధా
రామధురోక్తిగుంభనభరస్ఫురణాపరిణాహచాతురిన్. ౪౯

చ. ఉరుమతి రంగమంత్రితనయుల్ విలసిల్లిరి ఫుల్లమల్లికా
హారదరహాసహీరహిమహారిపటీరయశోధురంధరుల్

పెండ్లి. సేస = తలఁబ్రాలు. ||౪౨|| సంహృతాంహస్స్ఫూర్తి = నశింపఁజేయఁబడినపాపముల ప్రకాశముగల త్రయ్యంత = వేదాంతములయొక్క గ్రహ = గ్రహించునట్టి, సారంగలాంఛన = చంద్రుని దైన ||౪౩|| ౪౪|| ౪౫|| ౪౬|| రాధావిభుదేవేరి = విష్ణుదేవునిపట్టపురాణి యగు లక్ష్మి ||౪౭|| లక్ష్మీజాని = లక్ష్మికిపెనిమిటి – విష్ణువు ||౪౮|| ౪౯|| చమూపశేఖరుని = సేనాపతిశ్రేష్ఠుని స్వామి = పెనిమిటి. మధూళి = మధువు = తేనె. గుంభనస్ఫురణాపరిణాహచాతురిన్ = కూర్పుయొక్క అతిశయమువలని ప్రకాశముయొక్క మిక్కుటపునేర్పుచేత. ||౫౦|| ఫుల్ల = వికసించిన. హీర = వజ్రమణి. హార =

వరదయ గల్గువారు గుణవంతులు శాంతులు శాంతిచంద్రముల్
వరదయమంత్రిపుంగవుఁడు వాసవతుల్యుఁడు రాఘవయ్యయున్. ౫౦

క. రంగయవరదామాత్యు వి, హంగమవిభుగమనభజనహంసధ్వజు సా
రంగధర హారనిభవా, గ్గంగాశృంగారితాస్యకఁసులు నుతింతున్. ౫౧

సీ. సమకూర్పఁగా నేర్చు సకలవైష్ణవశాస్త్ర, సిద్ధాంతశుద్ధాంతసిద్ధిగరిమ
హావణింపఁగా నేర్చు నఖిలావనీచక్ర, సామ్రాజ్యపూజ్యవిశాలలక్ష్మి
వలపింపఁగా నేర్చు వాలారుఁజూపుల, కోపులుచూపు చకోరదృశలఁ
బాలింపఁగా నేర్చు బాంధవకవిగాయ, కార్థార్థినివహంబు ననుదినంబు. ౫౨

తే. దండనాథుని మాత్రుఁడె దశదిశావ, కాశసంపూర్ణవిజయప్రకాశశాలి
రంగయామాత్యువరదయ్య ప్రకటశౌర్య, ధారి వాచాధరాధరధారిశయ్య.

క. తిమ్మాంబ యక్కమయు వర, దమ్మయు వరదప్పభార్యలై వెలసిరి తే
జమ్మున శక్తిత్రయము వి, ధమ్మున సకలోన్నతప్రథాప్రథితమునన్. ౫౩

ఉ. మున్నొకరాఘవుండు తలమోచి భజించు విభీషణాదులన్
మన్ననఁ బ్రోచెఁ గాచె నను మాటలెకాని గుణప్రసన్నతన్
బ్రన్నఁదనంబుఁ జూపఁగల రంగయరాఘవమంత్రి నిచ్చలున్
వన్నెకుఁదెచ్చు నిచ్చు నభివాంఛితవస్తువు లర్థికోటికిన్. ౫౪

క. తేజమున రాఘవుని యం, భోజేక్షణ తిమ్మమాంబ పోల్పందగు నా
రాజీవసదన శారద, రాజార్ధకిరీటపూర్ణరాజనిభాస్యన్. ౫౫

క. శ్రీరామమంత్రివరదను, ధీరత్నముకులవధూటి దీపించు యశో
దారపాణిరమణ విష్ణు, శ్రీరంజిత కొండమాంబ చిరపుణ్యములన్. ౫౬

క. ఆదంపతులకుఁ గలిగిరి, గాదిలి సత్పుత్రవరులు గనుగొండనయున్
శ్రీదనగు నౌబళయ్యయు, వేదస్మృతిజాయమానవినయనయగతిన్. ౫౭

ముత్యాలపేరు వర = మేలైన. పటీర - = మంచిగంధము ||౫౧|| హంసధ్వజు = హంసధ్వజుఁడను గొప్ప భక్తుని ||౫౨|| హావణింపఁగాన్ = ధరింప వాలారు = దీర్ఘములైన కోపులు = అందములు. చకోర దృశలన్ = స్త్రీలను ప్రకటశౌర్యధారి = ప్రసిద్ధమయిన శూరత్వమును ధరించినవాఁడు. వాచాధరాధరధారిశయ్య = మాటలచేత విష్ణుదేవుని పానుపైన శేషుఁడు ||౫౩|| ప్రథా = ప్రసిద్ధి. ప్రథిత = ప్రసిద్ధమయిన ||౫౪|| తలమోచి = (ఆజ్ఞ) తలనిడుకొని ప్రోచెన్ = పోషించెను. కాచెన్ = ఆపదల తొలఁగించికాపాడెను. ప్రన్నఁదనంబు = మనోహరత్వము. అర్థికోటి = యాచకుల సమూహము. అభివాంఛిత = కోరఁబడిన ||౫౫|| రాజార్ధకిరీట = అర్ధచంద్రుఁడు కిరీటముగాఁగల శివునియొక్క ||౫౬|| కులవధూటి = గృహిణి - పెండ్లాము. రమణన్ = విధమున ||౫౭|| గాదిలి = ప్రియమయిన,

క. కనుఁగొండ యితనిధైర్యము, పెనుగొండగు నవని నెదిరి భీతిం బరఁగ వే
చనుఁగొండలకనఁగాఁ దగు, కనుగొండయ నాగమాంబికావల్లభుఁడై. ౧౮

ఆ. అతనిసోదరుండు మతికళాజంభారి, గురుఁడు బంధులోకసురభి వెలయు
సౌబళాఖ్యమంత్రి యౌబళా! యాతని, జయము నయము నంచు జనులు వొగడ.

ఉ. ఇమ్మనవద్యహృద్యసముదీర్ణగుణాళికిఁ గల్పవృక్షవుం
గొమ్మ నవీనదానగుణగుంభనసంభృతిఁ బద్మనాభుఁగ
న్నమ్మ నరామరస్తుతజయస్థితి కౌబళమంత్రిభార్యగా
నమ్మమ యమ్మదద్విరదయానకు నేసతు లీడు ధారుణిన్, ౨౦

వ. ఏవంవిధాన్వవాయపయఃపారావారంబునకుఁ దారకాకమనాకృతి యగుకృతి
పతి తెఱం గెట్టిదనిన: ౨౧

ఉ. మానితరాజితద్యుతి సమంచితిమోహనమూర్తి వైష్ణవ
జ్ఞానపరాయణుం డమృతసాగరరాజగభీరుఁ డర్థిసం
తానసురద్రుమం బతఁడు దానన నానతశాత్రవుండు రా
మానుజమంత్రి వర్ధిలు మహామహుఁడై నిజవంశకర్తయై. ౨౨

సీ. కతపత్ర మిడవచ్చుఁ గలగాంచునపుడైనఁ, గోరికఁ బరకాంతఁ గోరఁడనుచు
ముడియవైవఁగవచ్చు మొనదారసించిన, శూరత్వమున వెన్ను చూపఁడనుచు
దివ్వెమెత్తఁగవచ్చు నబ్బురంబగుకల్మి, మేరమీరినరీతి మెలఁగఁడనుచుఁ
జేసాఁపఁగావచ్చు శివుమీఁద నేనియుఁ, బూనికతోఁ బల్కి బొంకఁడనుచు

తే. జలధివలయితవసుమతీస్థలవతంస, భాసురాంససమాశ్రితప్రౌఢకీర్తి
శఠమఠణగోత్రభవమంత్రిచక్రవర్తి, యైన రామానుజయ్యకున్నై కడంగి. ౨౩

శా. రాధానాధపదాబ్జభృంగ మగు నా రామానుజామాత్యు తే
జోధారావళిభాను భానుపమం జూపట్టు మిత్రాంబుజో
ద్బోధంబుం బ్రతిపక్షకైరవనిరుద్బోధంబు నిర్వాంక్రియా
సాధుత్వంబు వహింప దుర్దమతమస్సంబాధముల్ జాఱఁగన్. ౨౪

జాయమాన = పుట్టుచున్న ||౧౮|| కనుఁగొండ = చూడుఁడు ఎదిరి = పగవాడు ||౧౯|| సురభి = కామధేనువు ||౨౦|| ఇమ్మ = స్థానము అనవద్యహృద్యసముదీర్ణగుణాళికిన్ = నింద్యములు కానివియు, మనసునకింపయినవియు, ఘనమయినవియు నైనగుణములపఙ్క్తికి సంభృతి = భరించుట ||౨౧|| తారకాకమనాకృతి = నక్షత్రములకు కాముకుఁడైన చంద్రునిఁబోలినవాఁడు ||౨౨|| సంతాన = సమూహము యొక్క ||౨౩|| కతపత్రము = ప్రమాణపత్రిక. మొన = సేన. దివ్వెయు = దీపము ||౨౪|| భాను = ప్రకాశముచేతను. భానుపమన్ = సూర్యునిబోలికను. ఉద్బోధము = వికాసము. నిరుద్బోధము =

క. కామగవీసురతరువులు, వేమాఱును నిచ్చుఁ దవులు విడి బేరముగా
రామానుజయ్య దాన, ప్రామాణికముద్ర కొంగుబంగారు మగుట. ౬౫

శా. ఆ రామానుజమంత్రిచంద్రుఁడు వివాహంబయ్యె నెయ్యంబుతో
భారద్వాజపవిత్రగోత్రనిధికిన్ బల్వాటి కన్నయ్యకున్
గారామైనకుమారికాతిలకమున్ గౌరీధరాశారదా
మారామాపరమప్రసిద్ధమతి న య్యమ్మాజమ్మఁ దేజంబునన్. ౬౬

సీ. తోడవులు పెక్కులు దొడివియుండెనెకాని, సత్యంబు తనకు నిజాలతోడవు
చుట్టాలసురభిరైౖ సొబగు నొందెనెకాని, నెనరైన చుట్టంబు దనకుఁ గీర్తి,
కులదైవతం బహోబలనాథుఁడనెకాని, పతిమూర్తి పరమదైవతము తనకుఁ
జక్కఁదనంబులు సహజంబులనెకాని తన చక్కఁదనము వర్తనమునంద

తే. యనఁగ విలసిల్లె నిఖిలవిద్యారహస్య, పరమవిజ్ఞానపాండిత్యభద్రమూర్తి
విప్రసురశాఖి రామానుజప్రధాన, మాళియర్థాంగలక్ష్మి యయమ్మాజియమ్మ.

క. ఇమ్మహి రామానుజవిభు, నమ్మాజమ్మకు జనించి రబ్జభవముఖా
బ్జమ్ములఁబోలిన సుతర,త్నమ్ములు నలువురు నుదారతాజితశరధుల్. ౬౮

సీ. మద్రేశనిభసమున్నిద్రశౌర్యోద్రేక, విద్రావితారి వేదాద్రిశౌరి
విష్ణుపదధ్యాననిష్ణాతవిజ్ఞాన, కృష్ణుండు శ్రీరామకృష్ణమంత్రి
శరశరచ్చంద్రికాహారహారహిమహీర, కరకీర్తివరశయ్య తిరుమలయ్య
పక్ష్మలితత్యాగలక్ష్మీకరోద్యోగ లక్ష్మలక్షితమూర్తి లక్ష్మణుండు

తే. ననఁగ వెలసిరి రామానుజయ్యసుతులు, దశరథక్షోణిపాలనందనసమృద్ధి
దైవతేశమదావళదంతరేఖ, నురగపర్యంకనిజచతుర్వ్యూహలక్ష్మి. ౬౯

ఉ. ముద్రితవైరివక్త్రులగు మువ్వురు తమ్ములుఁ బంపుసేయ వే
దాద్రి విరూరిమందిరుఁ డహర్పతితేజుఁడు రాజిలున్ యశో -

వికాసము లేమి—సంకోచము. దుర్గమతిమస్వం బాధములు — అణఁపరాని శోకములయొక్క రాయిడులు ||౬౫|| కామగవి — కామధేనువు. తివులువిడి బేరము — అంటియంటని వ్యాపారము ||౬౬|| గారాము — గారాబము ||౬౭|| తోడివి — తొడిగి—ధరించి సొబగు — అందము వర్తనము — నడవడి. విలసిల్లెన్ — ఒప్పెను విప్రసురశాఖి — బ్రాహ్మణులకు కల్పవృక్షము ||౬౮|| ఉదారతాజితశరధులు — గాంభీర్యముచేత గెలువఁబడిన సముద్రముగలవారు ||౬౯|| సమున్నిద్ర — జాగ్రత్తగల. విద్రావితారి — యుద్ధమునుండితొలఁగి పాఱిపోయినశత్రువులుగలవాఁడు నిష్ణాత — నేర్పుగల. పక్ష్మలిత — ఇప్పు లెత్తఁబడిన—విలాసమునొందిన. లక్ష్మ — గురుతు. మదావళ — ఏనుఁగుయొక్క చతుర్వ్యూహలక్ష్మి — వాసుదేవ సంకర్షణ ప్రద్యుమ్న నిరుద్ధులనెడి నాలుగుమూర్తులగుచునలయొక్క కలిమిని. ఇక్కడ—

భద్రుఁడు రామభద్రుని ప్రభావనయుఁ గురుభక్తియుఁ బ్రతా
పద్రవిణప్రసిద్ధియును బంధుజనంబు ప్రియంబు సేయఁగన్. ౨౦

సీ. పట్టె వస్త్రువయును బరిపుష్టి తలకట్టు, గుడిఁ న్నకియ్యయు సుడియు ముడియు
నైత్వంబు నేత్వంబు నందంబు మందంబు, గిలుకయు బంతులు నిలువు పొలువు
నయము నిస్సందేహతయు నొప్పు మురువును, ద్రచ్చి వేసినయట్ల తనరుటయును
షడ్వర్గశుద్ధియు జాతియోగ్యతయును, వృద్ధిప్రియంబును విశదగతియు
తే. గీలుకొన వ్రాయసంబులు వ్రాయ వ్రాయ, గొంకు కొసరును జేతప్పు గొనకయుండు
లలితముక్తాఫలాకారవిలసనమున, మతిమరున్మంత్రి వేదాద్రిమంత్రివరుఁడు. ౨౧

తే. మాద్రిమీఁరు విరూరి వేదాద్రిరాజు, దానధారార్థ మఖలప్రధానసదుల
వెచ్చ పెట్టుటఁ దలఁకియో విబుధతటిని, తిరుణ శశిమౌళి జడలలోఁ డాఁగియుండు

ఉ. చేతులు ద్రిప్పుచుఁ బ్రభుల చెంతల నూరక దుర్వినీతులై
యేతులఁ బోవుచుఁ దిరుగు నిప్పటిమంత్రులు తంత్రు లిందఱుఁ
భూతలకల్పవృక్షముఁ బ్రభూతగుణాఢ్యుని సర్వలోకవి
ఖ్యాతు వినీతు వేదగిరిఁ గాతరచిత్తులు పోలనేర్తురే? ౨౩

సీ. కరుణించి చూచెనా కవిగాయకార్థార్థి, నివహగేహంబుల నెఱయుసిరులు
కోపించిచూచెనా కొండతో నెనవచ్చు, ననవచ్చునతఁడైన నవనిదూఱు
మెచ్చిమన్నించెనా మెదుకపాలసుఁడైన, దొరతనంబువనిల్చి పరిభవించుఁ
బొందుగావించెనా భువి నెట్టికలునకు, నాదట కరుణాప్రసాద మొసఁగు
తే. మంత్రిమాత్రుండె దుర్మంత్రి మథనకథన, చారుచర్యాచమత్కారచక్రవర్తి
యద్రినిభుఁడు విరూరి వేదాద్రి రామ, భద్రపాదసరోరుహబంభరంబు. ౨౪

మ. జలజాతాంఘ్రిసరోజషట్పదము విశ్వామిత్రగోత్రోద్భవుం
డలఘుప్రాభవుఁ డర్థిలోకసులభుండై కీర్తిఁ బెంపొందు నా

లక్ష్మిన్ అనఁగా విధమున అని అర్థము ||౨౦|| ముద్రిత=ముద్ర వేయఁబడిన. పంపు=చెప్పినపని. యశోభద్రుఁడు=కీర్తిచేత మేలైనవాఁడు. ద్రవిణ=బలము ||౨౧|| సుడి=వస్త్రువసుడి. ముడి=మాముడి—కాముడియును—మావత్తు, కావత్తు. గిలుక=వలపలగిలుక పొలువు=విధము. ద్రచ్చి=తరిచి—తరిమెనపెట్టి. మరున్మంత్రి=బృహస్పతి ||౨౨|| తలఁకి=భయపడి. విబుధతటిని=దేవనది—గంగ ||౨౩|| ఏతులఁబోవుచున్=నిక్కుచు ప్రభూత=గొప్పలైన. వినీతున్=వినయముగలవానిని. కాతరచిత్తులు=పిఱికిగుండెగలవారు ||౨౪|| నెఱయున్=నిండును మెదుకపాలసుఁడు=అదృష్టహీనుఁడగుమూర్ఖుఁడు. పరిభవించున్=అతిశయించును. పొందు=స్నేహము. చర్య=విచారణ. బంభరంబు=తుమ్మెద ||౨౫|| కాశాస్త్రి=కాళహస్తి ||౨౬|| వేదనిశ్వాసుఁడు=బ్రహ్మ. ధృతిన్=ధరించుటచేత. విహగేంద్రగమనుఁడు=విష్ణువు. శరధి=సముద్రము. హరువు=మనోజ్ఞత ||౨౭|| దైవత

కలకాళహస్తితనూభవన్ సుగుణలక్ష్మిన్ దిర్మలాంబన్ సఖిల్
వెలయంగాఁ గులకాంతఁ జేసి వెలసెన్ వేదాద్రి భద్రోన్నతిన్. ౭౫.

సీ. వృషభేంద్రగమనుఁ డీ వేదాద్రినాథుండు, గిరిరాజతనయ యీ తిరుమలాంబ
వేదనిశ్వాసుఁడీ వేదాద్రినాథుండు, ధృతి శారదాంబ యీ తిరుమలాంబ
విహగేంద్రగమనుఁ డీ వేదాద్రినాథుండు, శరధితనూజ యీ తిరుమలాంబ
విబుధాధినాథుఁ డీ వేదాద్రినాథుండు, ధర శచీదేవి యీ తిరుమలాంబ

తే. యనఁగ ననుకూలదాంపత్యవినుతమహిమ హరువు దీపించె నౌర! వేదాద్రివిభుఁడు
హారియశుఁడైన కలకాళహస్తితనయ, తిరుమలాంబయు నిత్యసర్ధిష్ణులక్ష్మి.

సీ. వేదమార్గప్రతిష్ఠాదైవతజ్యేష్ఠుఁ, డభ్యస్తషడ్దర్శనార్థరాశి
యతిరాజరచితభాష్యగ్రంథనిర్ణేత, యఖిలపురాణేతిహాసకస్త
బంధురదివ్యప్రబంధానుసంధాత, పంచసంస్కారప్రపంచచణుఁడు
వాధూలమునిచంద్రవంశవర్ధనమూర్తి, సకలదేశాచార్యనికరగురువు

తే. పట్టమేనుంగు శ్రీరంగపట్టికి నణ్ణ, గారిగర్భాంబురాశినీహారరశ్మి
సారసాహిత్యసర్వస్వశయ్య నేఁటి, యాళవందారు కంబాళయప్పగారు. ౭౬

శా. తత్తాదృగ్విభవప్రభావనిధిఁ గంబాళప్పగారిన్ దయా
యత్తస్వాంతు నితాంతశాంతియుతు లోకాచార్యవర్యున్ సుధీ
చిత్తాంభోరుహభానుఁ గొల్చుచుఁ దదాశీర్వాదలబ్ధోన్నతిన్
హత్తెన్ దాను విరూరిమంత్రిమణి వేదాద్రీశుఁ డుద్యద్రుచిన్. ౭౭

వ. వెండియు నవ్వేదాద్రిమంత్రీశ్వరుండు రవికులతిలకుండును రణరంగధీరుండును నంబునిధిగభీరుండును భట్టరభావాంకుండును నకలంకుండును సవత్తారుమిండలీకరగండుండును నుద్దండభుజాదండుండు నై పరనారీసహోదరుండయ్యును నితరసముపార్జితవధూవల్లభుండును, గోపికాగోవిందుండయ్యు నీశ్వరలక్షణ

జ్యేష్ఠుఁడు = బ్రహ్మ. అభ్యస్త = నేరువఁబడిన. షడ్దర్శనార్థరాశి = ఆఱుశాస్త్రముల యర్థసముదాయము గలవాఁడు. అనుసంధాత = అనుసంధానముచేయువాఁడు (అనుసంధానము చేయుట—భక్తితోఁ జదువు.) నీహారరశ్మి = చంద్రుఁడు ||౭౬|| తాదృక్ = అటువంటి సుధీచిత్తాంభోరుహభానుఁడు = పండితుల మనస్సులనెడి కమలములకు సూర్యుఁడైనవానిని హత్తెన్ = పొందెను. ఉద్యద్రుచిన్ = పుట్టుచున్న ప్రకాశమును ||౭౭|| ఉద్దండభుజాదండుఁడు = నిక్కినట్టివగు భుజములుగలవాఁడు ఇతరసముపార్జితవధూవల్లభుఁడు = శత్రువులచేత సంపాదింపఁబడిన జయలక్ష్మియనెడి స్త్రీ ప్రియురాలుగాఁ గలవాఁడు. గోపికాగోవిందుఁడు = గొల్లపడుచులకుఁ గృష్ణుఁడు—అంతఃపురస్త్రీలకు కృష్ణునివలె విలాసపురుషుఁ

లక్షితుండును, పొన్నాంచారు దేవీదివ్యశ్రీపాదపద్మారాధకుండయ్యును బ్రతి
ష్ఠాపితపరమవైష్ణవకుటుంబవిశేషుండును నైన ఘనుని. ౧౯

తే. గుఱుతుగలరాజు మంగయ గురవరాజు, పుత్త్రిఁబెదసంగభూపాలు శత్రుకైత్రు
భానుసమ తేజు విద్యావధానభోజుఁ, గొల్చి వేదాద్రి నిత్యలక్ష్మిలఁ దలిర్చు.

మ. విభవేంద్రుండు విరూరిశాసనమహావిఖ్యాతి రామానుజ
ప్రభు వేదాద్రి లిఖించు వ్రాయసము తారా! పెద్దసంగావని
విభుచిత్తంబు నెఱింగి గంటమురనల్ విద్యావధానూపుర
ప్రభవప్రౌఢరుఘళరుఘళారభటిసౌభాగ్యంబు కల్పింపఁగన్. ౨౧

చ. అతనిసహోదరుల్ వెలసి రార్యగుణాఢ్యులు రామకృష్ణుఁ డా
యతభుజశౌర్యుఁడౌ తిరుమలయ్య విచక్షణభవ్యసత్కళా
చతురుఁడు లక్ష్మణయ్యయు రసాతలనూతనకామధేనువుల్
చతురపథావిధాననయసాంద్రులు చంద్రులు కాంతిసంపదన్. ౨౨

తే. ధర్మనిర్ణేత వేదాద్రి కూర్మితమ్ముఁ, డైన శ్రీరామకృష్ణప్రధాని వెలసె
లక్ష్మమాంబాధినాథుఁడై లక్ష్మితోడ, యాదినారాయణునికృప ననుదినంబు.

క. ఇంతిం దిరుమలమంత్రియు, నంతమఁ గొనియాడవలయు హరిహయనగర
ప్రాంతోపవనలతాంతా, నంతమరందస్రవంతికాంచితసూక్తిన్. ౨౪

క. ఆలక్ష్మణమంత్రీశ్వరు, లీలావతి వెంగళాంబ లేఖవిభువధూ
పాలితనానావిధల, క్ష్మీలక్షణశోభివిభవకీర్తుల వెలసెన్.

క. సోదరులు సుతులు సతులును, వేదోదితమార్గచర్య వినయము నయమున్
శ్రీదాంపత్యము నెసఁగఁగ, వేదాద్రిమహాప్రధాని వెలయుం గృతులన్. ౨౬

డైనవాడు ఈశ్వరలక్షణలక్షితుండు = శివునిగుఱుతులచేతఁ జూడఁబడువాడు—ప్రభుత్వలక్షణములతోఁ దోఁచువాఁడు. ప్రతిష్ఠాపిత = ప్రతిష్ఠచేయించఁబడిన—నిలుపఁబడిన ॥౨౦॥ విద్యావధానభోజుఁడు = చదువునందలి అవధానముచేత (పరిశ్రమముచేత) భోజరాజైనవాఁడు ॥౨౧॥ విభవేంద్రుఁడు = వైభవమునందు ఇంద్రుఁడు. వ్రాయసములు = నియమనపత్రికలు నూపుర ప్రభవ = అందెలయందుఁ బుట్టిన ఆరభటి = ధ్వని ॥౨౨॥ విచక్షణభవ్యసత్కళాచతురుఁడు = విద్వాంసులు శ్లాఘింపఁదగిన మంచివిద్యలయందు సమర్థుడు. రసాతల = భూమండలమునందలి చతురపథావిధానయసాంద్రులు = నేర్పుగలమార్గములను విధించునట్టి నీతియందు అధికులు ॥౨౩॥ ధర్మనిర్ణేత = ధర్మముల నిర్ణయించువాఁడు ॥౨౪॥ హరి. సూక్తిన్ = ఇంద్రునిపట్టణము వెంబడియైన నందనవనమునందలి పుష్పలతలని తుదిలేని తేనెనదులవలె మనోజ్ఞము లైన మంచిమాటలచేత ॥౨౫॥ లేఖవిభు = ఇంద్రునియొక్క. ॥౨౬॥ వేదోదిత = వేదమునఁ జెప్పబడిన

—: షష్ఠ్యంతములు :—

క. ఏవంవిధగుణమణిఖని, కావిర్భవదురుకృపాకటాక్షజనికి ల
క్ష్మీవల్లభచరణాంబుజ, సేవాహేవాకశీలశీలనమునికిన్ ౮౭

క. అంధకరిపుగంధద్రుమ, గంధాంధద్విపవిపక్షగరుడత్రోటీ
బాంధవబంధురకీర్తిసు, గంధిలభువనత్రయునకు ఘనవినయునకున్. ౮౮

క. చతురుదధివలయవలయిత, క్షితలభరణకరణభుజునకును సుజనునకున్
నుతశౌరికి జితవైరికి, హితకారికి సమదగమన హేలాకరికిన్. ౮౯

క. నాణీనఖముఖముఖరిత, వీణానిక్వాణపల్లవితసూక్తిసుధా
ప్రాణసఖలేఖనీకల, రాణునకాచరితభూసురత్రాణునకున్. ౯౦

క. సంధారఘుపతికి వృష, స్కంధున కైదంయుగీనకర్ణునకు సమి
న్మాంధాతకు బాంధవశుభ, సంధాతకు భ్రాతకును వృషభగమనునకున్ ౯౧

క. భీమక్రోధాంధవిమత, సీమంతవతీలలామ సీమంతమణి
స్తోమాపాకరణపటు, శ్యామలకరవాలజయసహాయభుజునకున్ ౯౨

క. రవికిరణరుచికి మతిభా, రవికి విమతసచివగళితరవపదభూషా
రవికి భుజాంతరమణిహా, రవికిని రుచిరాకృతికి ధరాభృతికృతికిన్ ౯౩

॥౮౭॥ ఏవంవిధ గుణమణిఖనికిన్ - ఇటువంటి గుణములనెడిరత్నములకుగనియైనవానికి. ఆవిర్భవత్ = పుట్టుచున్న. జనికిన్ = జన్మముగలవానికి. హేవాక = ప్రాభల్యమనెడి॥౮౮॥అంధకరిపు...త్రయునకున్ = శివుడు గంధపుమ్రాను సింహము గరుడునిముక్కు వీనికిమిత్రమైన అనగా వీనిని బోలిన మిక్కుటమైన కీర్తిచేత పరిమళించుచున్న మూడులోకములుగలవానికి ॥౮౯॥ నుతశౌరికిన్ = పొగడఁబడిన విష్ణుదేవుఁడుగలవానికి జితవైరికిన్ = జయింపఁబడిన శత్రువులుగలవానికి సమదగమన హేలాకరికిన్ = మదముతోడి అనఁగా తిన్ననినడకవలని విలాసముచేత ఏనుఁగైనవానికి ॥౯౦॥ నఖముఖముఖరిత = గోటికొనలచేతి మ్రోగింపఁబడిన. పల్లవిత = చిగిర్చిన. సుధాప్రాణసఖ = అమృతమునకు మిత్రమైన — అమృతమునుబోలిన, లేఖనీ = గంటముయొక్క కలరాణునకున్ = కలధ్వనిగలవానికి ॥౯౧॥ సంధా = ప్రతిజ్ఞచేత. ఐదంయుగీన = ఈయుగమునందలి. సమిత్ = యుద్ధమునందు. సంధాతకున్ = కూర్చువానికి ॥౯౨॥ భీమ ... భుజునకున్ = భయంకరమయిన కోపముచేత కన్నుగానని శత్రువుల యిల్లాండ్రయొక్క ఆభరణరూపమైన పాపటయందలి రత్నములసమూహమును అపహరించుట యందు సమర్థమయిన నీలవర్ణపుకత్తివలని గెలుపుతోడుపాటుతోడి చేయిగలవానికి ॥౯౩॥ విమత ...రవికిన్ = శత్రువుల మంత్రులయొక్క జారిన ధ్వనిగల కాలియందె ప్రమోఁతగలవానికి. భుజాంతరమణిహారవికిన్ = రొమ్మునందలి రత్నపుహారముల ప్రకాశముగలవానికి ॥౯౪॥ అర్థి ... మున్న తికిన్ = యాచకుల సమూహమునకు జీమూతవాహన సమూహమురొయొక్క గౌరవముగలవానికి— యాచకులకు ఇష్టవస్తువులనిచ్చుటయందు జీమూతవాహనునివంటివారిని అనేకులను పోలినవానికి అని అర్థము ॥౯౫॥౯౬॥ తులితోక్షధ్వజనఠాఠుఁడు = సరిపోల్చఁబడిన బ్రహ్మగలవాఁడు. దళిత్రౌ

క. రామానుజయ్యసుతునకు, శ్రీమంతున కర్థిసార్థజీమూతహయా
స్తోమోన్నతికి విరూరి, గ్రామద్విజాగ్రమణి త్రిసింగనృపునకున్. ౯౪

—: షష్ఠ్యంతములు :—

వ. అభ్యుదయపరంపరాభివృద్ధిగా నాయొనర్పంబూనిన పౌండరీకమాహాత్మ్యంబునకుం గథావిధానం బెట్టిదనిన. ౯౫

మ. తులితోత్కృధ్వజసూతుఁడై వెలయు సూతుం గాంచి మున్ శౌనకా
దులు క్షేత్రంబును వేల్పుఁ దీర్థము బోధస్ఫూర్తిప్రభావంబులై
దళితైనస్తిమిరంబులై యిహపరార్థప్రాప్తిమూలంబులై
యిలపై నొక్కెడఁ గల్గెనే ననఘమూర్తీ! తెల్పవే నావుడున్. ౯౬

క. ఆ ఋషుల ప్రశ్న మంగీ, కారంబొనరించి పలుకుఁ గథకుఁడు శ్రీనా
థారాధనహితచర్యున్, బారాశర్యుం దలంచి ప్రాంజలియగుచున్. ౯౭

వ. మహాత్ములారా! యీ పురావృత్తంబు త్రిరావృత్తంబుగా నుత్తమశ్లోకుండగు కృష్ణద్వైపాయనువలన మున్నెఱింగినయది కల దత్తెఱం గఖిలంబును మీయంతరంగంబులకు వచ్చునట్లుగా విన్నవించెద వినుండని సూతుం డిట్లనియె. ౯౮

—: కాశీపురవర్ణన :—

శా. శీతాహార్యసుతాళినీవికచరాజీవంబు విశ్వేశ్వర
జ్యోతిర్లింగవిశుద్ధరత్నఖని మోక్షోపాయసుగ్ధాబ్ధివే
లాతీరావని ఢుండినామకగజాలానంబు గంగామృత
స్రోతోనిస్సృతిచంద్రగోళ మన మించున్ గాశి శ్రీరాశియై. ౯౯

శా. ప్రాలేయాచలకన్యకావదనశుంభత్పద్మ సౌరభ్యమున్
గ్రోలంగల్గియుఁ దుష్టి లేక మునిహృత్క్రీడాబ్జసౌగంధ్యలీ
లాలాలిత్యముఁ గోరు నొక్క సితరోలంబంబు నైజాకృతిన్
జాలొందించుఁ బరాసులన్ భ్రమరకీటన్యాయరీతిన్ బురిన్. ౧౦౦

నస్తిమిరంబులు = నశింపఁజేయఁబడిన పాపములనెడి చీకట్లుగలవి ||౯౬|| శ్రీనాథారాధనహితచర్యున్ = విష్ణుదేవుని అర్చనమనెడి మేలైన నడవడిగలవానిని ||౯౭|| పురావృత్తంబు = వృత్తాంతము. త్రిరావృత్తంబుగా = మూడుసారులుగా ||౯౮|| శీతాహార్య = హిమవత్పర్వతముయొక్క. అళిని = ఆఁడుతుమ్మెద. వికచ = వికసించిన. ఆలానంబు = కట్టుకంబము. స్రోతోనిస్సృతి = ప్రవాహము వెడలుట ||౧౦౦|| ప్రాలేయ = మంచు. శుంభత్ = వికసించుచున్న. సౌరభ్యము = పరిమళము. క్రోలన్ = అనుభవింప. హృత్క్రీడా ... లాలిత్యమున్ = హృదయమను లోపలి కమలముయొక్క

సీ. ఒకనాడు తీర్థోపయోగి కాని శిరంబు నౌదల ధరియించు నభ్రగంగ
నాఁబ్రొద్దు పోయి రాజనట్టి నిర్వేదయు, భోగించు నైశ్వర్యము లెనిమిదియుఁ
బుష్కరాక్షులపొంతఁ బోని వర్షధరుండు, దేహార్ధమునఁ దాల్చుఁ దీఁగఁబోఁడి
నాయుధప్రభఁగాంచి యలఁగు భీరువుఁ బూను వాఁడిముమ్మొనల వేఁడియలుఁగు

తే. మలినవర్తనుఁడును సుధాలలితమూర్తి, మించి వర్తించు మతిలేని మేదకుండు
మానివర్యులఁ జదివించు మత్తనిడు, బంచముఖుపీట మే నోసరించె నేని. ౧౦౧

క. ఆనందకాననంబున, నానందకపాణి కేళివాహ్యాయమునఁ బెం
పానం దగు ముక్తిప్రమ, దానంగిలిహారవిలాసతరళోపముఁడై. ౧౦౨

సీ. శ్రీకరోదయవనాలోకాననప్రభా, నాటితబహుచంద్రనాటనంబు
సమ్మర్దగళితభూషారత్నమంజరీ, యోజితరథ్యాప్రపూజనంబు
కైలాసశైలసంకాశసౌధనివేశ, కౌముదీకవచితగగనతలము
విస్తీర్ణవిపణివిన్యస్తవస్తువ్రజ, ప్రకటితరత్నగర్భాజఠరము

తే. విపులపవమానతాండవవేపమాన, లాంఛనధ్వజపట్టపల్లవలలామ
మాలికారచితకశాకృత్య హేళిహయము, దీపితం బగు శ్రీకాశికాపురంబు. ౧౦౩

చ. జలజపరాగరాగరససంగతి మా పరిఖాజలంబులోఁ
బలఁ బ్రతిబింబితంబు లగు బంగరుకోటకుఁ బెట్టినట్టి కొ
మ్మలచెలువంబునం బురరమారమణీమణి యొప్పు రావియా
కుల మొలనూలు వెట్టెననఁ గోరి కనుంగొనువారు మెచ్చఁగన్. ౧౦౪

మంచివాసనయొక్క విలాసమునందలిమనోజ్ఞతను సితగోలంబుఁ = తెల్ల తుమ్మెద ||౧౦౧|| ఔదల = తలమీఁద పుష్కరాక్షుల = స్త్రీలయొక్క. వర్షధరుఁడు = నపుంసకుఁడు అలఁగు = జంకునట్టి. వాఁడిముమ్మొనల వేఁడియలుఁగు = పదునుగల మూఁడుకొనలుగల తీక్ష్ణమయిన ఆయుధమును = త్రిశూలమును. ఓసరించెనేని = విడిచినపక్షమున ||౧౦౨|| ఆనందకాననంబున = కాశియందు. నందకపాణి = విష్ణువు. ముక్తప్రమద = మోక్షమనెడి స్త్రీ. తరళోపముఁడు = పతకమునుబోలినవాఁడు ||౧౦౩|| శ్రీకరోదయ = సంపదను కలిగించునట్టి పుట్టుకగల. నాటిత = నటింపఁజేయఁబడిన నాటనము = నటనముగలది. సమ్మర్ద = జనుల ఒరయిక చేత మంజరీ = గుత్తులతోడ యోజిత = పొందింపఁబడిన. రథ్యా = పట్టణమునడిమి పెద్దబాట సౌధ...గగనతలము = మేడలప్రకాశమనెడి వెన్నెలచేత కవచము గలదిగాఁ జేయఁబడిన (కప్పఁబడిన) ఆకాశప్రదేశముగలిగి విపణి = అంగడివీధి. విన్యస్త = ఉంచఁబడిన. రత్నగర్భాజఠరము = భూమియొక్క కడుపు (లోపలిభాగము)కలది. వేపమాన = చలించుచున్న. లాంఛన = గురుతైన. పట్టపల్లవలలామమాలి = పట్టుతోనైన టెక్కెముదివరచేల. కశాకృత్య = చబుకుపనిగల. హేళి = సూర్యునియొక్క ||౧౦౪|| పరాగరాగ = పుష్పాదివలనిరంగుగల. పరిఖ = అగడ్త. కొమ్మల = కోటకొమ్మలయొక్క ||౧౦౫|| కులాకోటి = అంచు. సంభావిత = తగ్గింప

క. పెరిగిన త్రివిక్రమేశ్వరు, చరణతులాకోటి యతఁడు సంహార్యశదేహ
స్ఫురణుం డగుసవు డూడిన, కరణిం బురికోట యొప్పుఁ గనకమయంబై. ౧౦౫

చ. పరిఖ నిజాశ్రయాంబు పరిపాటిఁ దలిర్పఁ బదాబ్జువన్నె బం
గరువున నైన రాజగృహకల్పనకర్ణికగాఁగ గంధసిం
ధురములు తేఁటులై మొరయఁ దోరపుగోపురములు తేకు లట్లుగా
ధరయను కొల్నిలో మొలచు తామరపూవనఁ గోట మీటగున్. ౧౦౬

క. పురిరాకొమరుల కీర్త్యం, బరవాహిని భుజగపురికి బలువిడిఁ జని యం
దిరువుకొన నడుముచాలమి, మరలినతతి బుగ్గలన నమరు సౌధంబుల్. ౧౦౭

ఉ. నాకనదీప్రదీప్తపులినంబుల నిచ్చలు నిల్పి సన్మునుల్
సైకతలింగపూజనము సల్పుతతిన్ రవణించు తత్పతా
కాకలకింకిణీరవము ఘంటలు మ్రోగుట ధూపధూమముల్
పైకొలువుల్ సమర్హగతిఁ బర్వెడు గుగ్గులుధూపధోరణిన్. ౧౦౮

చ. చదువులపుట్టినిండ్లు శమసంపదయిక్కలు పుణ్యలక్ష్మికిన్
మొదలిదివాణముల్ సురసమూహమునాఁకటిపంట లంచితా
భ్యుదయనిసర్గబంధువులు ప్రోడతనంబులతాణముల్ పురిన్
బొదలెడి భూసురోత్తముల భూరిపవిత్రశరీరవల్లరుల్. ౧౦౯

ఉ. పుట్టిననాటనుండియును బుణ్యులు సత్యలమొందునంతికన్
బట్టినకార్య మీశ్వరుఁడు పట్టిన నీని దృఢప్రతిజ్ఞ లే
పట్టున ధర్మము ల్విడని ప్రాజ్ఞులు తజ్జ్ఞులపాలివేలుపుం
జెట్టులు పోర నైదుపదిసేయనిశూరులు వీటిరాసుతుల్. ౧౧౦

బడిన. స్ఫురణుఁడు = ప్రకాశముగలవాఁడు ||౧౦౬|| పరిపాటి = క్రమము = మేర కర్ణిక = తామర పువ్వులోనిమిద్దె. గంధసింధురములు = మదపుటేనుఁగులు మొరయన్ = ధ్వనిచేయఁగా మీటగున్ = మీటగున్ = అతిశయించును ||౧౦౭|| అంబరవాహిని = ఆకాశగంగ. బలువిడిన్ = మిక్కిలి యాటోపముతో. ఇరువుకొనన్ = ఉండుటకు బుగ్గలు = బుడగలు. ||౧౦౮|| నాకనదీ = ఆకాశగంగయొక్క. పులినంబులన్ = ఇసుకదిబ్బలయందు. రవణించు = కలుగజేయునట్టి ||౧౦౯|| ఇక్కలు = స్థానములు. దివాణములు = కొలువుకూటములు = తావులు నిసర్గ = సహజమైన. తాణములు = స్థానములు. వల్లరులు = తీఁగెలు ||౧౧౦|| ఈని = ఇయ్యని = వదలని. ధర్మములు = పుణ్యములు; విండ్లు, తద్జ్ఞులపాలి వేలుపుంజెట్టులు = తత్త్వజ్ఞులపాలిటి కల్పవృక్షములు = తత్త్వము తెలిసినవారు కోరినవానినెల్లను ఇచ్చువారు. పోరన్ = యుద్ధమునందు ఐదుపగిసేయని = చేసులజోడించుకొనని వీటిరాసుతులు =

తే. బలయు రత్నాకరములు సంచులుగఁ జేసి, పొదివి నిధులెల్లఁ గొని సంచి మొదలు [చేసి
బేరమాడెడుపాటి యుదారలక్ష్మి, బచ్చు లప్పురి నున్నారు పెచ్చు పెరిగి. ౧౧౧

క. హారమాళిహీర మచ్యుత, చరణాబ్జమరందధార జాహ్నవి లోకే
శ్వరి తమసోదరిగాఁ, బురి వెలమల భాగ్యమహిమ పొగడఁగ వశమే!

ఉ. భూమియు నాకసంబు తమ పొంకమునన్ బిగియించు తత్పురీ
సామజకోటియున్నతికి సర్వజగంబులఁ గల్గు నున్నతుల్
భూమము డింది వామనతఁ బూనఁగ దక్షిణదిక్కు నేనుఁగున్
వామనమంచు నాడఁ దగవా తగవాడరుగాక భూజనుల్. ౧౧౩

చ. కెరలక క్రమ్మరింప నడుగొంటనె నిల్చి నొకింత సూకినన్
శరనిధులేడు దాఁటు మెయి చాంచి దివుక్కున నుక్కుమీరి సం
గరమున గాయమైన పతిఁ గాచు జలింపక తత్పురీహయుల్
హరిహయుమావు మున్ డిగిన యంబుధి రేవున వచ్చెనో సుమీ. ౧౧౪

ఉ. సారథి ఛాందసుండు బడి సాగదు చక్రయుగంబు ప్రాంతసం
చారపుగుట్టముల్ రథియు శౌర్యమునం దరమాని సాత్మవి
స్తారము ఖండఖండములు తానట మానరి యంచుఁ దత్పురిం
దేరులు నవ్వు శంకరుని తేరిని కేతనకింకిణీధ్వనిన్. ౧౧౫

క. వేటాడుతునియలుగ నరి, పాటన మొనరించి బాహుపాటవగరిమన్
మేటు లగుపోటుమగ లవ్వీటన్ విహరింతు రుగ్రవిక్రము లగుచున్. ౧౧౬

పట్టణమునందలి రాచకొమారులు ॥౧౧౧॥ బలయు—భూమిని ఆవరించిన. సంచిమొదలు = అసలు — మూలధనము బచ్చులు — వైశ్యులు ॥౧౧౨॥ హీరము — వజ్రమణి. మరంద—పూదేనెయొక్క. జాహ్నవి—గంగానది వెలమల—శూద్రులయొక్క ॥౧౧౩॥ పొంకమునన్ = పొందికచేత—ఆకృతిచేత ఉన్నతికిన్ = పొడవునకు భూమము = ఆధిక్యము డింది = అణగి. వామనతన్ = పొట్టితనమును. తగవు = న్యాయము అదరు = చెప్పరు ॥౧౧౪॥ కెరలక = తత్తరిల్లక. అడుగొంటనె = అడుగులొల్లది దూరముననే సూకినన్ = తోలినను. శరనిధులు = సముద్రములు. సంగరమునన్ = యుద్ధమునందు. హరిహయుమావు = ఇంద్రుని గుఱ్ఱము ॥౧౧౫॥ ఛాందసుండు = వైదికుండు. బడిన్ = క్రమముగా ప్రాంతసంచారపు = మిక్కిలి ప్రాంతమైన—బహుకాలమునాటిదైన — మిక్కిలి ముసలిదైన. రథి = రథికుఁడు. అరమానిసి = సగము మనుష్యుఁడు—అర్ధనారీశ్వరుఁడు ఆత్మవిస్తారము = తన విరివి — స్వరూపమంతయు. శంకరుని తేరినిన్ = శివునిరథమును — భూమిని ॥౧౧౬॥ వేటాడుతునియలుగన్ = ఒకవేటునకు ఆఱుతునకలు అగునట్టుగా. అరిపాటనము = శత్రువులను నఱకుటను. పాటవగరిమన్ = సామర్థ్యగౌరవముచేత. పోటుమగలు = యుద్ధవీరులు ॥౧౧౭॥ సెలయిలు = తంకరలు.

సీ. మొలకచీఁకటి జలజలరాల్పఁగా రాదె, నెఱులుమించిన వీని కురులయందు
కెరలించి యమృతంబు గిలకొట్టఁగా రాదె, ముగ్ధచూపెడి వీని మోవులందు
పచ్చబంగారు కుప్పలు సేయఁగా రాదె, గబ్బిమీఱిన వీని గుబ్బలందు
పండువెన్నెలతేటఁ బరిఢవింపఁగ రాదె, సొగసుగుల్కెడు వీని మొగములందు

తే. స్మార! కరవాఁడిచూపుల యోఘశీలగు, బాపురే! భూరికటితటీభారవహను
చాఁగు! మదమందగమనలక్షణములనఁగ, నెరపుల నుంకొను చప్పరివాగసతులు,

సీ. మారుతాహతిఁ రాలు నారికేళఫలాళి, సిడిసి జల్లించు పుండ్రేక్షురసము
చిలుకపోటులచేతఁ జిరిఁగిన సహకార, ఫలములఁ దొరఁగెడి పచ్చితేనె
చిక్రోడదంష్ట్రలు చెక్కు సుగంధి య, నంటిపండ్లను గాఱు నవ్యసుధయుఁ
బాకవేగారంభ పరిపాటిఁ దమయంతఁ, బగిలిన పనసక్రొంబండ్లబేస

తే. మేకమై కాలువలుగట్టి యేకహేలఁ, బావనందలి క్రియ్యూట పసిమి తేటఁ
బండు సవ్వీట ముక్కారుఁ బసిఁడిగాఱు, సరసధాన్యంబు మంచిబాజనపుఁజేల.

చ. తెలతెలవాఱ నొయ్య నరుదెంచి నిశాంతరితాంతకాంతలా
చెలువల కింపుగా మెలఁగి చెక్కులఁ గూరిన చూర్ణకుంతలా
వళి సరళంబుగా జడిసి వాడిన సెజ్జలమీఁద ప్రావిరుల్
దొలఁగఁ బ్రభాతవాయువులు దోఁచుఁ బురిం బరిచారికాకృతిన్. ౧౧౯

—: అగస్త్యమహర్షి సభార్యుండై సామిములకు వెడలుట. :—

సీ. ఏవంవిధఖ్యాతి నెసగు శ్రీవారాణసీపట్టణంబున సిద్ధతటిని
పొంత సిద్ధాశ్రమంబు ఘటించి యందు లోపాముద్రయును దాను బ్రభయు దరణి

కెరలించి = రేఁచి మోవులందున్ = పెదవులయందు గబ్బి = మదము గుబ్బలందున్ = స్తనములందు పరిఢవింపఁగన్ = అతిశయింపఁజేయ. స్మార = ఆశ్చర్యము కరవాఁడి = మిక్కిలి వాఁడియైన. ఓఘశీలంబు = వ్యాపనము బాపురే = ఔరా కటితటి = పిఱుదులయొక్క. చాఁగు = ఔరా ||౧౧౭|| మారుతాహతిన్ = గాలిదెబ్బచేత సిడిసి = పగిలి — చీలి జల్లించు = కాఱు పుండ్రేక్షు = నామాలచెఱకులయొక్క. తొరఁగెడి = కాఱునట్టి. చిక్రోడ = ఉడుత యొక్క. నవ్యసుధ = క్రొత్తయమృతము — అమృతమునుబోలినరసము. పాకి = పక్వమగునట్టి. —పండెడి. క్రొంబండ్లబేసము = క్రొత్తపండ్లయొక్క గుజ్జు ఏకహేలన్ = ఒక్కుమ్మడిని సఱవన్ ప్రవహింపఁగా క్రియ్యూటన్ = క్రిందియూటచేత పసిఁడి = బంగారు ||౧౧౮|| ఒయ్యన్ = తిన్నగా. నిశాంతరతాంతకాంతలు = వేకువజామునందలి కలయికలతుదలయందు బడలినవారు చెలువలకున్ = స్త్రీలకు కూరిన = పొందిన చూర్ణకుంతలావళి = పొడికెంట్రుకలవరుస—ముడికొందని కెంట్రుకలసమూహము. జడిసి = తొలఁగద్రోసి. సెజ్జ = పానుపు ప్రావిరులు = ప్రాఁతపువ్వులు ||౧౨౦|| ఎసఁగు = అతిశయించునట్టి. సిద్ధతటిని పొంతన్ = గంగగట్టున. ప్రభ = ప్రకాశము

యనుచుఁ బోలెఁ బాయని యనుకూలదాంపత్యమునఁ బోల్చి మునికోటి తను భజింపఁ
దారకబ్రహ్మవిద్యారహస్యజ్ఞానిఁ, జులుకితాంభోరాశి కలశసూతి

తే. బ్రహ్మనిభమూర్తి పెక్కుకల్పంబు లుండి, విబుధయూథంబు ప్రార్థింప వింధ్యశిఖరి
విక్రమాటోప మెల్ల నడఁప వెడలెఁ, బరవిపత్ప్రతీకారతత్పరులు ఘనులు.

తే. అబ్ధితోఁ గూడ ద్రాను గ్రోలు నౌర్వవహ్ని, యుదరబిలమున నొకచోట నుండి [యుండి
జటిలవరునకుఁ గద్రూజకటకకటక, విరహతాపమిషంబున వెడలె నపుడు.

చ. పుడిసిటఁ బట్టె నేతపసి పొంగుపయోనిధి నిల్వలాసురున్
గడుపున వ్రేల్చె నేతపసి గాఢతపోనిధి నయ్యగస్త్యునిన్
బొడగని వింధ్యభూధరము పొంకము బింకము దక్కి నేలలో
నడఁగె బిలాంతరస్థలి భయాహతిఁ జొచ్చు కుళీరమో యనన్. ౧౨౨

శా. ఆవింధ్యాచల మట్లు వంధ్యనిజగర్వారంభమై యుండ న
గ్గోవిందాభుఁ డభంగురోదయనిధిం గొల్లాపురీలక్ష్మి ర
క్షోవిద్వేషిభుజాంతరాళపదవీశుద్ధాంతసైరంధ్రికన్
సేవించెన్ నుతియించె నాగమకథాసిద్ధాంతశుద్ధోక్తులన్. ౧౨౩

క. ఆపరమేశ్వరి తను నా, జ్ఞాపింపఁగ నామిమలకు షణ్ముఖపదసే
వాపరతఁ జనియె నమ్ముని, లోపాముద్రయును శిష్యులును సేవింపన్. ౧౨౪

వ. ఇట్లు చను నవసరంబున. ౧౨౫

సీ. కౌనలఁ జుట్టినతీఁగెపెనచేఁ జమరవాల, పరికరంబులఁ జుట్టు పట్టి తిగిచి
కమ్మసంపెఁగల మొగ్గల నిరుగడ బాయు, జేగురుఁదిరికలు చెంపఁబెట్టి

—చాయ. తరణి = సూర్యుఁడు. పొల్చి = ఉండి. చులుకిత = పుడిసిలింపఁబడిన. కలశసూతి = అగస్త్యుఁడు. విబుధయూథంబు = దేవతలసమూహము. ఆటోపము = విజృంభణమును. పరవిపత్ప్రతీకారతత్పరులు = ఇతరుల ఆపదలను తొలఁగించుటయందు ఆసక్తులు ||౧౨౧|| ఔర్వవహ్ని = బడబాగ్ని. ఉదరబిలమునన్ = కడుపు అనెడి గుహయందు. జటిలవరునకున్ = ఋషిశ్రేష్ఠునకు. కద్రూజకటక కటక విరహతాపమిషంబునన్ = పాములు కడియములుగాఁగల శివునిపట్టణమయిన కాశియొక్క యెడఁబాటువలని తాపము నెపముచేత ||౧౨౨|| వేల్చెన్ = ఆహుతిగాఁ జేసికొనెను. పొడగని = చూచి. పొంకము = నిక్కుయొక్క బింకము — బిగువును. తక్కి = విడిచి. కుళీరము = ఎండ్రకాయ ||౧౨౩|| వంధ్య = వ్యర్థమయిన. ఆరంభము = త్వగగలగి. అగ్గోవిందాభుఁడు = ఆగోవిందునితో సమానమైన దీప్తిగలవాడు. అభంగురోదయనిధిన్ = చెడని మేలునకు ఉనికిపట్టయిన దానిని. రక్షోవిద్వేషిభుజాంతరాళ పదవీశుద్ధాంత సైరంధ్రికన్ = రాక్షసులకు శత్రువైన విష్ణుదేవుని వక్షస్స్థల మార్గమనెడి అంతఃపురమునకు కావలికత్తెను ||౧౨౪|| షణ్ముఖ = ఆఱుమొగములుగల కుమారస్వామి ||౧౨౫|| ||౧౨౬|| కమ్మ = పరిమళముగల. జేగురుఁదిరికలు = ఎఱ్ఱనిబిడలు. ఒడియు = ఆకర్షణ

లేడికినొడియు శిలీముఖశ్రేణిచే, మేలిపూగుత్తులు రాల దువ్వి
కబళనత్వరమాణకరటితుండములచే, గదలికాతతులుఁ గాళ్లఁ దాఁచి

తే. నెట్టికురులు జారునాసలు నిబ్బరంపు, గుబ్బచన్నులుఁ దొడలపెక్కువలు గలుగు
మృగవధాజీవశుద్ధాంతమీననయన, లర్చనలుచేసి కొలిచి రయ్యాలుమగల. ౧౨౭

వ. ఇట్లు లనుదినప్రయాణంబుల నమ్మిథునంబు కుంతలదేశప్రాంతంబు గదిసిన. ౧౨౮

క. పంపాతిరంగరింఖణ, ఝంపాసంపాద్యమాన జలకణరేఖా
సంపాతశీతలానిల, సంపద వొదలించెఁ బరమశైవోత్తంసున్. ౧౨౯

సీ. నఖరాగ్రలూనాననస్వేదకోరకం, బర్ధకషాయదృగంచలంబు
ప్రబలనిశ్వాససౌరభతర్పితమధాళి, శోషితశ్రవణశిరీషయుతము
దర్శితమధ్యవృత్తస్రస్తమృదునీవి, యప్రయత్నపయోధరాంబరంబు
సంతప్తశర్కరాసహపదన్యాసంబు, నచలరజోధూమలాలకంబు

తే. సరణితరుణతరుచ్ఛాయశమితఖేద, మలసమృదులాంగకంబునై యరుగుదెంచు
నన్నిజపరిగ్రహముఁ గూర్మి నాదరించి, పలుకు వింధ్యాద్రినిర్బంధబాంధవుండు. ౧౩౦

చేయునట్టి. శిలీముఖ = బాణములయొక్క. కబళన = మ్రింగుటకు. త్వరమాణ = తొందరపడుచున్న. కరటితుండములతోఁ = ఏనుఁగుతొండములతోడ. దాఁచి = తన్ని. చారునాసలు = ఒప్పిదములైన ముక్కులు. నిబ్బరంపు = సడలని. పెక్కువ = ఆధిక్యము. మృగవధాజీవశుద్ధాంతమీననయనలు = బోయల యంతఃపురస్త్రీలు ||౧౨౭|| మిథునము = దంపతులు ||౧౨౮|| పంపా ... సంపద = పంపానదియందలి అలలయొక్క పొంగిలికలతోడిదూఁకుళ్లచేత చెదరిపడుచున్న నీటిచుక్కలవరుసల పాటువలనిచల్లగాలి. వొదలించెన్ = సంతోషింపఁజేసెను. పరమశైవోత్తంసున్ = గొప్పవారైన శివభక్తులకు సిగబంతి (శ్రేష్ఠుఁడు) యైనవానిని — అగస్త్యుని ||౧౨౯|| నఖరాగ్రలూనాననస్వేదకోరకంబు = కొనగోటిచేత ఎగమీటఁబడిన మొగమునందలి చెమట మొలకలుగలది. అర్ధకషాయదృగంచలంబు = సగము ఎఱ్ఱవారినకనుఁగొనలుగలది. సౌరభతర్పితమధాళి = పరిమళముచేత తృప్తి పొందింపఁబడిన తుమ్మెదలుగలది. శోషిత = వాడిన. శిరీష = దిరిసెనపుష్పముతోడ. దర్శిత = చూపఁబడిన. వృత్త = వట్రువైన. స్రస్త = జాఱిన. నీవి = పోకముడిగలది. పయోధరాంబరంబు = చన్నులమీఁది వస్త్రముగలది — పైఁటగలది. సంతప్త ... న్యాసంబు = కాలినగులకరాలకు నోర్వనియడుగు పెట్టుటగలది — ఎండచేత కాలినగులకరాలపైన అడుగు పెట్టజాలకయు అడుగు పెట్టుచున్నది. అనుట. అచల ... కంబు = కొండయందలి దుమ్ముచేత సలుపుమించ గలసిన పొగవన్నెగల ముంగురులు గలది. సరణి = మార్గమునందలి. తరుణ = లేఁతదైన. శమితఖేదము = అణఁపఁబడిన బడలికగలది. అలసమృదులాంగకంబు = బడలినమెత్తనిదేహముగలది. నిజపరిగ్రహముకా = తనభార్యను. వింధ్యాద్రినిర్బంధబాంధవుండు = అగస్త్యుఁడు ||౧౩౦|| ప్రభావంతంబు = ప్రకాశముగలది. నానా ... తము = అనేకములైన రత్నములకు పుట్టుచోట్లయి యొప్పునట్టి చరియలచేత మనోజ్ఞ

మ. వనితా! చూచితె మాల్యవంతముఁ బ్రభావంతంబు నానామణీ
జనకోదంచితసానుకాంతము సురత్సంఘాగ్ర చంద్రాననా
జనకేళీపదచంద్రకాంతము నభస్సంగాఢశృంగోత్కటవ
ర్ధనదుర్దాంతము సర్వపర్వతకథాప్రాగ్వర్తితోదంతముల్. ౧౩౦

సీ. ఇవె యూపవృతశాఖు లివె లూనముఖదర్భ, సందర్భ వేదికాసైకతంబు
లివె శబ్దసహమృగయువయుగంబులు వీరె, చలకాకపక్షపుస్తకులు బ్రహ్మ
చారులు నిజహోమసౌరభేయీవత్స, కములనీడల నిల్చి కాచియున్న
వారు సామాదికస్వరసంశయమునొంది, చిలుకకోయిలలనడ [illegible]

తే. భసలకలభకులాస్పృష్టకుసుమవిసర, మసృణమకరందమయమైన యీ మావిమోక
కిసలయచ్ఛవిపునరుక్తి నసలుమసలు, ఋషుల చెంగావివలువందు నింపువడసె!

క. నిర్ధూతపాతకములు హా, విర్ధూమలతాగ్రలాస్యవిలసనశిక్షా
ధూర్ధరములు నిజభజనవి, వర్ధితసుకృతంబు లిచటి వాయువు లబలా! ౧౩౨

ఉ. ఓలలితాంగి! యిందు సుఖముండు మృకండుకణాదగాధివా
ధూలముఖాతిరిక్తచరితుండు మతంగమహాతపస్వి ని
ష్కాళగళుండు నిర్వ్యవతిగాత్రుఁడు నిర్నిటలేక్షణుండు ని
ర్వ్యాళవిభూషణుండు నగు నంబరకేశుఁడనంగఁ బెంపగుల్. ౧౩౩

మయినది. సుర ... కాంతము = దేవతాస్త్రీలకు క్రీడాస్థానములైన చంద్రకాంతపు రాళ్లుగలది. నభ ... దుర్దాంతము = ఆకాశమును ఒరయుచున్న శిఖరములు పెరుగుటచేత అణఁపరానిది. ప్రాగ్వర్తితోదంతము = ముందెన్నఁబడిన వృత్తాంతముగలది ||౧౩౦|| యూపవృతశాఖులు = యూపస్తంభములచేత ఆవరింపఁబడిన వృక్షములు. లూన = కోయఁబడిన సందర్భ [illegible] కూడికగల. వేదికాసైకతంబులు = కొంచెపునీటిపడియలవెంబడి యిసుకదిబ్బలు సహ = సహించునట్టి. కాకపక్ష = పిల్లజుట్టు తోడి. సౌరభేయీవత్సకములకు = ఆవుల లేగదూడలను సామాదిక = సామవేదము వలనఁబుట్టిన. భసల ... మయము = కొదమతుమ్మెదల సమూహముచేత తాఁకఁబడిన పువ్వుల సముదాయము వలని మెఱుఁగులు దేరుచున్న తేనెవికారముగలది. మావిమోక = మామిడిచిగుళ్ల, కిసలయచ్ఛవి = చిగుళ్ల కాంతి. పునరుక్తిక = ఇబ్బడించుటచేత. అసలుమసలుక = గురదగొనుచు—అతిశయించుచు. ఇందువదన = చంద్రునివంటి ముఖముగలదానా ||౧౩౧|| నిర్ధూత = బొత్తిగాతొలఁగింపఁబడిన. హావిర్ధూమ = హోమపుపొగయనెడి. లాస్యవిలసన = నాట్యపుచతురత్వమును. ధుర్ధరములు = భారమును వహించునవి నిజభజన = తమ్ము సేవించుటచేత ||౧౩౨|| అతిరిక్త = మించిన. నిష్కాళగళుండు = నల్లఁదనములేని మెడగలవాఁడు నిర్వ్యవతిగాత్రుఁడు = అఁగుడూపు (అర్ధ) శరీరము లేనివాఁడు. నిర్నిటలేక్షణుండు = నొసట కన్ను లేనివాఁడు. నిర్వ్యాళవిభూషణుండు = పాముల సొమ్ములు లేనివాఁడు

తే. హోమధూమాసితప్రభ నీమహాత్మ్య, నాశ్రమం బొప్పు నీయద్రియంతికమున
వలుదగ్రాయి మించు నప్పంటవలఁతినెలఁగ, చంటికడినంటుమ్రుగినాభి చర్చవోలె.

ఉ. భూరితరాభ్రవిభ్రమము పుష్కరరమ్యకరంబు దానల
క్ష్మీరుచిరంబు సత్త్వగుణకీర్తితమూర్తియు వాలిసాలసం
హారవిహారకారణము నై రఘుకుంజరభర్త మున్ను సం
చార మొనర్చె నీయచలసానుతలంబున నంబుజాననా! ౧౩౬

సీ. పద్మినీపద్మాతపత్రంబు శిథిలపత్రాగ్రమై రాయంచ యాశ్రయించెఁ
దాలుస్రవత్ఫేనజాలంబుతో ఘోణి, పంచలరొంపిగలంచి యాడె
దూరోద్గమద్దావధూమ మఱుఁగుదబుద్ధి, నెమ్మి లోపాదనుండి నిక్కి చూచె
జఠరస్థజలము నాసానాళమునఁ బీల్చి, సామజం బిరుప్రక్కఁ జల్లుకొనియె

తే. సరసిపై నీరు సలసల దెరలె విపిన, సకలవీథులఁ నిర్మృగోచ్ఛ్రయములయ్యె
మట్టమధ్యాహ్న మిది సుధామధురవాణి! యర్హ మిచ్చోఁబథశ్రమ మపనయింప,

వ. అనుచు సభార్యుండై వింధ్యాహార్యస్తంభయిత సంభృతానురాగంబున
నిగిడి చని. ౧౩౮

క. నటనోద్భటుఁడైన మహా, నటుని జటాజూట మురిలి నం దొరఁగు మరు
త్కటకనది యిది యనుచుఁజని, యటఁగనియెం దుంగభద్ర నఘముఖముద్రన్.

అంబరకేశుఁడు = శివుఁడు ||౧౩౪|| అసితప్రభ = నల్లనికాంతి అంతికమునన్ = సమీపమునందు వలుద = వట్రువ పంటవలఁతి = భూమి. చర్చ = పూఁత ||౧౩౫|| భూరితరాభ్రవిభ్రమము = మిక్కిలి యొప్పైన మబ్బుయొక్క విలాసము పుష్కర = తెల్లదామరలొండమునొక్కకొన దానలక్ష్మి = ఈవికలిమి; చెక్కిటిమదముకలిమి వాలిసాలసంహారకారణము = వాలియొక్కయు ఏడుచెట్లయొక్కయు చంపుటయనెడి వినోదసంచారమునకు హేతువైనది వాలి = క్రొంగ్రోవి—పూని. సాల = వృక్షములను. సంహార = నాశముచేయుటట్టి, విహార = వినోదసంచారమునకు కారణము = హేతువు. రఘుకుంజరభర్త = రఘువంశశ్రేష్ఠుఁడైన శ్రీరాముఁడు; రఘువంశశ్రేష్ఠుఁడైన యేనుఁగులరాజు. సాను = చఱియ ||౧౩౬|| పద్మినీపద్మాతపత్రంబు = తామరతీఁగయందలి కమలమనెడిగొడుగును శిథిలపత్రాగ్రము = తూట్లుపడిన కొక్కొనలుగలది తాలుస్రవత్ఫేనజాలంబుతోన్ = దవుడలనుండి కాఱుచున్న నురుఁగుతెట్టెలతో ఘోణి . . పంది దూరోద్గమద్దావధూమము = దూరమునందెగసిన కార్చిచ్చు పొగ అంబుదబుద్ధిన్ = మేఘమనెడి తలఁపుచేత. నెమ్మి = నెమలి లోపాద = పాదలోపలిభాగము. సామజంబు = ఏనుఁగు. సరసి = సరస్సు తెరలెన్ = తెర్లెను = ఉడికెను నిర్మృగోచ్ఛ్రయములు = మృగసమూహములు లేనివి. పథశ్రమము = త్రోవనడచుటవలని బడలికను అపనయింపన్ = పోఁగొట్టుకొనను ||౧౩౭|| స్తంభయిత = అరికట్టినవాఁడు ||౧౩౮|| నటనోద్భటుఁడు = నాట్యము చేయుటయందు హెచ్చినవాఁడు ఉరలిన్ = పీడినను, తొరఁగు = స్రవించునట్టి మరుత్కటకనది = ఆకాశగంగ. అఘముఖముద్రన్ = పాపములను ముఖములకుముద్రితాశమయైన = పాపములను తల

శా. గంగాసంగము మిచ్చగించునె మనఃకాంక్ష గావేరి దేవేరిగా
నంగీకార మొనర్చునే యమునతో నానందముం బొందునే
రంగత్తుంగతరంగహస్తముల నా రత్నాకరేంద్రుండు ని
న్నంగం బంటి సుఖించునే నిను గుణభద్రా! తుంగభద్రానదీ! ౧౩౯

క. ఓపును భూపరిధిం గల, యాపగ లవి బాహ్యతాప మార్పంగ నీవే
యోపుదుగా యంతస్స్థ, తాపము నడఁపనో యుదన్వన్మహిళా! ౧౪౦

చ. అని కొనియాడి యున్నది సుహానియమంబునఁ దీర్థమాడి సో
రన భవరోగజాడ్యములు గ్రాఁగ దదుజ్జ్వలకచ్ఛరాజ్జగం
ధనిచితమా రసౌషధముఁ ద్రావి తటస్థితఫాల్యపూజనం
బు నడపెఁ గాశికావిరహభూరివిషాదము సాద మొందఁగన్. ౧౪౧

వ. ఇవ్విధంబునఁ ద్రిభువనపవిత్రీకరణసమర్థచరిత్రం బగు నయ్యుదధికళత్రం
బున ససతీచ్ఛాత్రుండై యుచితకృత్యంబు లాచరించి నీవారముష్టిం బంచ
వారంబు లుండి తద్వాగిపురంబు విసర్జించి మించుఁబోఁడియునుం దానును
బంచాక్షరీగుహాహర్యక్షుం డగు నిరూపాక్షు నుక్షధ్వజు దాక్షాయణీవిభు

యొత్తనీయనిదానిని ||౧౩౯|| దేవేరిగాన్ = పట్టపుదేవిగా. రంగత్తుంగతరంగహస్తములన్ = చలించుచున్న యున్నతములగు అలలనెడి చేతులతో. రత్నాకరేంద్రుండు = సముద్రరాజు. గుణభద్రా = మంచి గుణములచేత మేలైనదానా ||౧౪౦|| భూపరిధిన్ = భూమండలమునందు. ఆపగలు = నదులు. ఆర్పఁగన్ = అణఁచను. ఉదన్వన్మహిళా = సముద్రునియిల్లాలా ||౧౪౧|| తీర్థమాడి = స్నానముచేసి. సోరనన్ = శీఘ్రముగ. భవరోగజాడ్యములు = జన్మములనెడి వ్యాధులవలని జడత్వములు. గ్రాఁగన్ = నశింపఁగా. ఉదుజ్జ్వలకచ్ఛరాజ్జగంధనిచితము = ఒడ్డునందలి ప్రకాశించుచున్న [illegible] పుష్పముల వాసనచేత అతిశయిల్లినది. రసౌషధమున్ = జలరూపమయినమందును. కాశికావిరహభూరివిషాదంబు = కాశీపట్టణమును విడువవలసి యత్యంతమయిన మనస్తాపము. సాదము = నాశము ||౧౪౨|| త్రిభువనపవిత్రీకరణసమర్థచరిత్రంబు = స్వర్గమర్త్యపాతాళములనెడి మూఁడులోకములను పావనములుగాఁ జేయఁజాలిన ప్రవర్తనముగలది. అయ్యుదధికళత్రంబునన్ = ఆసముద్రుని భార్యయగు నా నదియందు. ససతీచ్ఛాత్రుండు = పెండ్లాముతోను శిష్యులతోను గూడినవాఁడు. ఉచిత = ఒప్పిదములగు [illegible]. నీవారముష్టిన్ = పిడికెడు నివ్వరిధాన్యము నాహారముగాఁ జేసికొని [illegible]. పంచవాసరంబులు = అయిదు దినములు. [illegible]పురంబు = అండలి [illegible]. విసర్జించుట = దాటి. మించుఁబోఁడియున్ = పెండ్లామును. పంచాక్షరీగుహాహర్యక్షుండు = పంచాక్షరీమంత్రము అనెడి గుహయందలి సింహము. ఉక్షధ్వజున్ = వృషభచిహ్నముగలవానిని. దాక్షాయణీ

వలక్షమయూఖరేఖామకుటు భ్రుకుటీమాత్రవిద్రావితత్రిపురనిశాటు హేమకూటనివాసు వాసుకివలయు వలయు నిట్లు నుతింబ్రస్తుతించి సమస్తకలుషనిరసనలలితమూర్తియై చని చని ముంగట ననుపమమణికందరసందోహచంచురంబయి మహీమందగమనకేళికందుకంబనం దనరు నుత్తాలంబగు స్వామిశైలంబు నధిరోహణంబుచేసి యభ్యగ్రంబున నున్నఁడు. ౧౮౨

క. షణ్ముఖు శిఖిసంతప్తహి, రణ్మయనిభగాత్రుఁ గేకిమహాధ్వజుఁ గొలిచెన్
షాణ్మాతురుఁ దపసితసుర, సామ్రాణ్ముఖసుఖదప్రభావు సతియుం దానున్. ౧౮౩

క. కొలిచి నుతించెం గ్రౌంచా, చలవిదళననిపుణసాహసునారుఁ గుహనాథున్
గలశసుతుండుం బలుకుల, మొలకలు పుష్పోపహారములు చెలువొందన్.

సీ. కావు కా వనుట రక్కసులమూఁకకె కాని, ననిచె నీయెడ సింహనాదవిఖ్యాతి
పొత్తులు తొలువేలుపులగంటులకె కాని, హత్తె నీమేన వజ్రాంగిజోడు
పసవల్పు దైత్యుల ప్రయ్యు గుండెలకె కాని, నినుఁ గప్పె వీరచందనపు దావి
యంగుళీచర్వణం బసురులందుకె కాని, గెలుపుచిందము మోవి నిలిచె నీకు

తే. నీవు తలమావివీఁకని నిసువువయసు, నాఁడె జేజేలదళవాయి నాయకరపుఁ
బట్టమున నిల్పి తారకుఁ గిట్టి ప్రౌఢ, తరరణక్రీడ యొనరించు తఱి మహాత్మ!

విభుఁ = పర్వతునికూఁతురి మగనిని. వలక్షమయూఖరేఖామకుటుఁ = చంద్రరేఖ కిరీటముగాఁ గలవానిని. భ్రుకుటీమాత్రవిద్రావితత్రిపురనిశాటుఁ = బొమముడిమాత్రముచేతనే పరుగెత్తింపఁబడిన త్రిపురాసురులుగలవానిని. వాసుకివలయుఁ = సర్పరాజు చేతికడియముగాఁ గలవానిని. సమస్తకలుషనిరసనలలితమూర్తి = ఎల్లపాపములను తొలఁగించుకొనుటచేత మనోహరమైన యాకృతిగలవాఁడు. అనుపమమణికందరసందోహచంచురము = తక్కువకాని రత్నపుమొలకలసమూహముచేత గిట్టపల్లమయినది. మందగమన = స్త్రీయొక్క. కేళికందుకము = బంతి చెండు. ఉత్తాలంబు — పొడవైనది. అభ్యగ్రమునందుఁ = ఆకొండయందు||౧౮౩|| శిఖిసంతప్తహిరణ్మయనిభగాత్రుఁ = అగ్నియందు పుటము వేయఁబడిన బంగారువికారమును బోలిన దేహచ్ఛాయగలవానిని. కేకిమహాధ్వజుఁ = నెమలిగుఱుతు(గుఱుతు) టెక్కెమునందుఁ గలవానిని. షాణ్మాతురుఁ = ఆఱుగురుతల్లులుగలవానిని. తపసితసురసామ్రాణ్ముఖసుఖదప్రభావుఁ = మునులు దేవేంద్రుఁడు మొదలగువారికి సుఖమునిచ్చునట్టి మహిమగలవానిని||౧౮౪|| విదళన = భేదించుటయందు. పలుకులమొలకలు = హృదయపూర్వమైన తియ్యనిమాటలు. పుష్పోపహారములు = పువ్వులకానుకలు. చెలువు = అందము||౧౮౫|| మూఁక = సేన. ననిచెన్ = అతిశయించెను. విఖ్యాతి = విశేషకీర్తి. పొత్తులు = పొత్తిగడ్డలు. తొలువేలుపులగంటులకె = రాక్షసులగాయపుఁదూంట్లయందే. హత్తె = అంటెను. వజ్రాంగిజోడు = వజ్రమయమైన కవచము. పసవల్పు = పసకంపు. ప్రయ్యు = భేదిల్లు—పగులు. అంగుళీచర్వణంబు = వ్రేళ్లునమలుట. గెలుపుచిందము = జయశంఖము. తలమావి = తలనుగప్పినమావి. నిసువువయసు = శిశుప్రాయము. జేజేలదళవాయినాయకరపుఁ బట్ట

ఆ. అహితగోత్రహృద్వ్యథాపకృతి నీదు, శక్తి క్రౌంచబాహుశక్తిఁ గాఁగ
ఘనవివృద్ధిఁ బేర్చి గర్వించుటలు నీదు, శిఖికి సత్ప్రతాపశిఖికి నమరు. ౧౮౬

వ. అని యమ్మునికులచక్రవర్తి వెండియుం గార్తికేయుం డాశ్రితార్తిహరుండని యును, శరవణభవుండు పరమపురుషార్థప్రవణుండనియును, మహాసేనుండు దీనజనమందారుం డనియును, శక్త్యాఢ్యుండు కృపావిశాలుం డనియును, షడాననుండు కీర్తివలనం గాంచి ప్రోచు ప్రోడ యనియును, నీలకంఠతనయుండు జయశ్రీలాభంబులకు మూలం బనియును, గాంగేయుండు మునిగణపెన్నిధానంబని యును, కుక్కుటధ్వజుండు క్రౌంచకూటకు దగిన వేల్పనియును, బ్రహ్మగర్భుండు నిర్భరబ్రహ్మవిద్యోపదేశదేశికుం డనియును, విశాఖుండు కుశాగ్రబుద్ధియనియును, సుబ్రహ్మణ్యుండు శుభ్రగుణరత్నాకరుం డనియును శిఖివాహనుండు సాధుసఖుం డనియును, పార్వతీనందనుండు సచ్చిదానందుం డనియును, బాహులేయుండు మోహమహీధరవ్యూహమేఘవాహనుం డనియును, తారకారాతి యకారణసుకృతి యనియును, శక్తిధరుండు భుక్తిముక్తికరుం డనియును, స్వామి యోగక్షేమభూమియనియును, స్కందుండు జగత్సంతోష

మునన్ = దేవతల సేనానాయకుఁడై నాయకుఁడగుట్టి పట్టముగట్టుటయందు కట్టి = గావించి. ప్రౌఢతరరణక్రీడ = మిక్కిలి నేర్పుగల యుద్ధమనెడి యాట ||౧౮౬|| అహితగోత్రహృద్వ్యథాపకృతి = శత్రువంశముయొక్క మనోవ్యథను కలుగఁజేయునట్టిపని (లేక) శత్రురూపమైన కొండయొక్క మనోవ్యథను చేయునట్టి బాణాదులపారిను. ఘనవివృద్ధిన్ — మేఘముయొక్క విశేషవృద్ధిచేత; అధికమైన పెరుగుటచేత. పేర్చి = విజృంభించి. శిఖికి = నెమలికిని. సత్ప్రతాపశిఖికిన్ = మంచిప్రతాపమనెడి అగ్నికిని ||౧౮౭|| మునికులచక్రవర్తి = మునుల సమూహమునందు శ్రేష్ఠుఁడు. కార్తికేయుఁడు = కృత్తికలకొడుకు. శరవణభవుండు = రెల్లుగడ్డియందుఁ బుట్టినవాఁడు. ప్రవణుండు = ఆసక్తుఁడు. మందారుండు = కల్పవృక్షమైనవాఁడు, శక్త్యాఢ్యుండు = సదాశాలుఁడు అగువాఁడు. కృపావిశాలుఁడు = విశేషకృపగలవాఁడు. జయశ్రీలాభంబులకున్ = గెలుపు కలిమి సంపాదనకు. మూలంబు = కారణమైనవాఁడు. గాంగేయుండు — గంగ కొడుకు. పెన్నిధానంబు = పెద్దనిధి. నిర్భర...మైన దేశికుఁడు = గురువు. శుభ్రగుణరత్నాకరుని = శ్రేష్ఠములైన గుణములనెడి రత్నములకు నిలయము. సచ్చిదానందుఁడు = చెడని జ్ఞానమును సంతోషమును గలవాఁడు. బాహులేయుఁడు — అనేకులకు కొడుకు. మోహమహీధరవ్యూహమేఘవాహనుఁడు — అజ్ఞానమనెడి కొండలసమూహమునకు ఇంద్రుఁడు. సుకృతి — సత్కార్యములు గలవాఁడు. భుక్తిముక్తికరుఁడు = భోగమోక్షములను కలుగఁజేయువాఁడు. యోగక్షేమభూమి = అపూర్వవస్తువులను పొందుటకును మేలునకును స్థానమైనవాఁడు. జగత్సంతోష. పరిపాలుఁడు — లోకసమూహమును రక్షించుటయందు చలింపనివాఁడు. క్రౌంచదారణుండు = క్రౌంచపర్వతమును భేదించినవాఁడు.

వన పరిస్పందుండనియును, క్రౌంచదారణుండు పంచవదనాపరావతారుం
డనియును, గుహుండు నిరవగ్రహశుభావహుండనియును, గుమారుం డసుర
చమూసముద్ధరణ నిర్వికారుండనియును, షాణ్మాతురుండు తురాషాణ్ముఖ
సుఖప్రదుం డనియును బ్రమదరసనిమగ్నమనస్కుండై యగ్నిభవుం బ్రణు
తించి యాసాదం బగు తదీయప్రసాదంబు నడసి కతిపయదివసంబు లుచిత
గతిం గడపి తద్విరచితమహాస్కాందగ్రంధసందర్భంబునం బూర్వ
భాగంబు విని తదాశయావబోధసుధాధునీవినిమజ్జనంబునం గాశీవియోగ
జనితక్లేశంబు దీసివైచి యందలి యుత్తరభాగంబును. ౧౪౭

సీ. మిన్నేటిపాటియుఁ జెన్నయున్నతియు వి, పాశ వాసియుఁ జంద్రభాగచేగ
యును శరావతిభూతియును వేత్రవతిచరిత్రము బాహుదయుదారతయును
వేణియగణ్యాభివృద్ధియుఁ గావేరి, రీవియు గపిశలీలావిభవము [కృష్ణ
వంజీర మంజువార్వైభవంబును భవ, నాశనిక్లేశనిర్నామకృతియుఁ

తే. తుంగభద్రప్రసంగముత్తుంగభద్ర, రాజి రాజిల్లు గౌతమి రోజ మఱియు
వార్తకెక్కినతీర్థప్రవర్తనములు, స్వామి వినిపించె వింధ్యసంస్తంభయితకు. ౧౪౮

క. ఆ కుంభజాతో మఱియుం, గేకిధ్వజుఁ డనియె మౌనికేసరి వినుమిం
కేకథ వినియెదు సకలము, నీకెఱిఁగించితి సనాథుసచ్చరితంబుల్. ౧౪౯

నిరవగ్రహశుభావహుఁడు = కలవులేక శుభములనిచ్చువాఁడు. అసురచమూసముద్ధరణ నిర్వికారుఁడు = దేవతలదండును ఉద్ధరించుటయందు వికారము లేనివాఁడు. తురాషాణ్ముఖసుఖప్రదుఁడు = ఇంద్రుఁడు మొదలగువారికి సుఖము నిచ్చువాఁడు. ప్రమదరసనిమగ్న మనస్కుండు = సంతోషరసమునందు మునిఁగిన మనస్సుగలవాఁడు—మిక్కిలి సంతోషించినవాఁడు. అసాదంబు = నాశములేనిది. ప్రసాదంబు = అనుగ్రహము. కతిపయదివసంబులు = కొన్నిదినములు. తద్విరచిత = అతనిచేత చేయఁబడిన. సందర్భంబునందుఁ = రచనయందు = కూర్పునందు. తదా...సంబునన్ = దానియభిప్రాయము తెలియుటయనెడి అమృతనదియందు మునుఁగుటచేత—ఆపురాణకథను వినుటయందలి యానచేత. క్లేశంబు = దుఃఖమును ॥౧౪౭॥ మిన్నేటిపాటి = ఆకాశగంగయొక్క కొలఁది. ఉన్నతి = గౌరవము. వాసి = మేలిమి. చేగ = సత్త్వ. భూతి = సంపద. ఉదారత = ఘనత. అగణ్యాభివృద్ధి = ఎన్నరాని పెంపు. రీవి = బాగు. లీలావిభవము = విలాససంపద. వార్వైభవంబు = జలసమృద్ధి. క్లేశనిర్నామకృతి = క్లేశము పేరులేకుండఁ జేయుట. ప్రసంగము = ప్రస్తావము. ఉత్తుంగభద్రరాజిక = అధికమైనశుభములవరుసచే. రోజ = విధము. వార్తకు = ప్రసిద్ధికి. తీర్థప్రవర్తనములు = తీర్థముల చరిత్రములు. సంస్తంభయితకు = ఆఁగించినవానికి ॥౧౪౮॥ కేకిధ్వజుఁడు = సుబ్రహ్మణ్యస్వామి. మౌనికేసరి = మునిశ్రేష్ఠుఁడా. సచ్చరితంబులు = మంచిచరిత్రములు ॥ ౧౫౦ ॥ ఈఁగిరాగానిపు = ముసుఁగి

క. ఈగంగాఁగిక తీర్థము, లీగంగానిన్ను తమ సమిద్ధాంగుఫులన్
నోగిరగుహాంతరముల, గ్రాఁగెదు గంగాతరంగసింధుకల్లోలములన్. ౧౫౦

క. వివిధపవిత్రచరిత్రలు, వివిధమహత్త్వానుభావవిలసనములు దీ
ర్ఘవిశేషప్రవణములటి శివకీర్తనలు వినఁగనే విశ్లిష్టవిచారా! ౧౫౧

చ. అనఁగను నగస్త్యుఁ డిట్లు పలికె హైమవతీసుతుతోడఁ బ్రీతుఁడై
న్మును లలరంగ నో మునిసమూహములారా! సమస్తము గ్రమ్మఁ జేసి
చిర బలు వేల్పుఁ దీర్ఘమును క్షేత్రము నొక్కఁడఁ జెప్పుము ఘన
ని నిరుపమాదృతిన్ వెలిసి నీవు మమున్ గరుణింపఁగాఁ దగున్. ౧౫౨

క. అని పలుకు కలశభవముఖ, మునిజనముల ప్రశ్నవాక్యములు విని పురభి
త్తనయుఁడు త్రివిక్రమము, నొక్కనెలఁ దనమునఁ గూడి యునికి గనఁజాలుటకున్.

వ. ముహూర్తమాత్ర విచారితోదారరూఢనిజస్వాంతుండై యగస్త్య ముఖ్యులైన
విశ్రాంతులం గూర్చి యిట్లనియె. ౧౫౪

క. పవిత్రతయము నొకనాఁ, డాయతము నేలఁ జాచి యోగసమాధిం బు
చ్చైతన్యగతిం గోపమునను, పతివ్రత ముకురకుక్షిం బ్రతిఫలితము నోలిన్. ౧౫౫

తే. చిత్తమాశ్చర్యరసమున జొత్తిలంగఁ, జేయు సిద్ధప్రసన్నమతిఁ జేరి పొంచి
నింపుధరుచేత హాసుచెలి నెమ్మి గవలయు, రసుపోగము మునులార! రజతగిరికి.

క. పొడమిన సంగేహంబుల, జనసిన పంచదేహములఁ బ్రసన్నంబుఁ జేయుఁ
మృడునకుఁ బనిగావున మన మడిగినయర్థంబు పొందు మము దేలించున్. ౧౫౭

నీయువు సమిద్ధాంయుఫులన్ — మిక్కిలి లిగ్గుల్యములగు జలములయందు — గంగా మునుఁగగు.
గ్రాఁగెదు = మండెడు — అంగారసహితములగు — ప్రకృతి | పుష్పములు మంచు|| ౧౫౦||
సుపర్వ = దేవతలయొక్క పురి — విశ్వప్పడు — పడి — ముని పవిత్ర — సిద్ధమయిన||౧౫౧||
హైమవతి = పార్వతి. అలరంగన్ = సంతోషింపఁగా — ప్రసన్నము చేసి — పదము — నిరుపమా
దృతిన్ = సాటిలేని ఆదరణముచేత|| ౧౫౨|| పురభిత్తనయుఁడు — శివునికొడుకు — నెల — నెలవు
నందు = స్థానమునందు|| ౧౫౩|| విచారితోదారరూఢనిజస్వాంతుండు — ఆలోచించి నిడి యదార్థాల
యందెక్కియున్న — మనసుగలవాఁడు — ఆలోచనచేసి తలంచి — మనసు అన్నాఁడు. అవ్రశమవిశ్రాం
తులన్ = మునులను ||౧౫౪|| మేళవించి = కూడి. చైతన్యగతిన్ — మనోమార్గమునందు — మనస్సునందు.
సముపేతావృతిముకురకుక్షిన్ — కూడిన పూర్ణమంగల అద్దములోపలిభాగమునందు ||౧౫౫|| జొత్తి
లంగన్ = గాఢముగా — అనురాగముననొందఁగా. అష్టమూర్తి — శివునిచేత|| ౧౫౬||
జడిసిన = చలించిన — సందేహములు — (సందేహములు) మనసు దేహములు — ప్రసన్నములు —
వికాసముపొందినవానిగా — మృడునకున్ — శివునికి. ఆదేశము — చెప్పును ||౧౫౭|| కృతనిశ

క. అని కృతనిశ్చయమతిన, మ్మునులంగొని రజతశైలమున కేగఁదలఁ
చినగుహుఁడాగడెను క్రియ బో, రన మ్రోసెఁ బ్రయాణభేరి ప్రసభారభటిన్.

ఉ. ఆసమ తుంబురుల్ ధృతనిజాయుధు లాదృతభూషణాల్ మహో
ల్లాసలసన్ముఖుల్ వివిధలాంఛనలక్షితు లాసురాన్వయ
త్రాసకరుల్ విమానగులు దైవతవీరులు తారకారి పె
న్మోసలమ్రోల నిల్చి రొక ముప్పదికోటులు మూఁడుకోటులున్. ౧౬౦

మ. పనితప్రక్రియ నద్భుతంబగు లెసఁగన్ బ్రస్థాననైపథ్యశో
భనముం గైకొని బ్రహ్మగర్భుఁడు వహత్పల్యాణకల్యాణమై
ఘనగర్జన్ నకిలించు గోపురము నెక్కం బోవు వోఁ బర్వె సం
జనితాశాకరికర్ణసంజ్వరభరాంచత్కాంచకీధ్వానముల్. ౧౬౧

సీ. ఆటకు మెచ్చి బహారి యీఁగొను మరు, త్ఫలమిదియన బర్హిభారమమర
హారుఁగుత్తుకనతాక శిరసునఁ బోలఁ దాల్చిన జటాచ్ఛటలీల శిఖ వెలుంగ
శ్రీశిరోభూషావిశేషనిర్మితికిఁ బా, ల్పడుపడియచ్చుల ట్లడుగులు దగ
ధాతృవాహాముభుక్తి దానభ్యసింప బి, సముద్రింగుభంగి దష్టఫణి గ్రాలఁ

తే. గంరగంభీరనినదంబు ఖచరయువతి, గానవిద్యకు షడ్జసంధాన మొసఁగ
నెసఁగు దెలికన్నుగోనలయొక్కరింత, నెక్క బలుకొండదూఁటువోనేయుమేటి

యమతిన్ = నిశ్చయము చేయఁబడినబుద్ధితో. బోరనన్ = గట్టిగా. ప్రసభారభటిన్ = అధికధ్వనితో||౧౫౯|| లసన్ముఖులు = వికాసమునొందిన ముఖములుగలవారు. లాంఛనలక్షితులు = గుఱుతులచేతఁ జూడఁబడినవారు. ఆసురాన్వయత్రాసకరులు = రాక్షసకులమునకు భయముచేయువారు. విమానగులు = విమానములను పొందినవారు. పెన్మోసలమ్రోలన్ = పెద్దదైనతలవాకిటి చావడిముందర||౧౬౦|| పనితప్రక్రియన్ = పొగడఁబడినవిధమున. ప్రస్థాననైపథ్యశోభనమున్ = ప్రయాణమునకుఁదగినవస్త్రాదుల యలంకారముయొక్క సౌందర్యమును. వహత్పల్యాణకల్యాణము = వహించుచున్న పల్లముచేత శోభైనది. గోపురమున్ = గుఱ్ఱమును పర్వెన్ = వ్యాపించెను జనితా... ధ్వానములు = పుట్టినదిగ్గజములయొక్క చెవులకు తీవ్రమయి అతిశయించిన ఒప్పిదమయిన చిత్తాలవారి కేకలధ్వనులు||౧౬౧|| ఈన్ = ఇయ్యగా. మరుత్ఫలము = దేవతలఫలనిగాధము. బర్హిభారము = పింఛమునుబోలినదుంచె. కుత్తుకన = మెడచేతనే. శిరసునన్ = తలతోను. పోలన్ = సరిపోలుటకు. జటాచ్ఛట = జడలసమూహము. శిఖ = జుట్టు. శిరోభూషావిశేషనిర్మితికిన్ = ఒకవిధమయిన తలకుఁబెట్టుకొనెడిసొమ్ము చేయుటకు. పాల్పడు = పూనుకొనునట్టి—ఏర్పఱుపఁబడునట్టి ధాతృవాహాముభుక్తిన్ = బ్రహ్మవాహనమైన హంసయొక్క యాహారమును. బిసము = తామరతూఁడు దష్టఫణి = (నోటఁ)గఱచుకొన్న పాము. గ్రాలన్ = ప్రకాశింపఁగా. ఖచరయువతి = గంధర్వస్త్రీలయొక్క. షడ్జసంధానము = షడ్జమనెడి

క. అని సజ్జస్యందనస్థుఁడు, మదకరిరిపుఁడై తత్తదుచిత మార్గంబుల నే
ర్పొదవ నొకకొంత చని పా, రదనిభశుభమూర్తి నశ్వరత్నంబగుచున్. ౧౬౨

క. శితికంఠసుతుఁడు ఖచర, స్తుతుఁడై యా యచ్ఛరూపు తురికీ నాస్కం
దిత ధౌరితక ప్లుత రే, చిత వల్గిత గతులఁ దరటు చేసిన నదియున్. ౧౬౩

క. మురళిగొనియు రవణమునన్, బరువడి గోమూత్రికాది భంజళులఁ గడున్
గెరలి చతుర్విధధావిత, పారిపాటీపటవమునఁ బతి మెప్పించెన్. ౧౬౪

సీ. బలుపాపతలచుట్లు లలవరించినవారు, లేఁతచందురులఁ దాలిచినవారు
పునుకతమ్మంటులఁ బొలుచు వీనులవారు, నొసలమిక్కిలిచూపు లెసఁగువారు
బూదుపూఁతగమేన బూదిఁబూసినవారు, త్రిముఖాస్త్రములు కేలఁ ద్రిప్పువారు
పులితోలుహొంబట్టు పుట్టముల్ గలవారు, కొమ్ముతేజుల నెక్కి గునియువారు

తే. ఘోరతపములహరుఁదక్క గొన్నవారు కరటిదైతేయకుంభముక్తాలలామ
హారిభుజమధ్యములవారు హారయశులు, ప్రమథవీరులు గొలిచిరాబాహులేయు.

స్వరముయొక్క కూర్పును. ఎసఁగు = అతిశయించునట్టి. లెలిక న్నుగోవల యుక్కిరింతన్ = తెల్లని కనుఁగొనలుకలదైన సెమశివాహనమును. బలుకొండఁదూఁటువోనేయు మేటి = కుమారస్వామి ||౧౬౨|| సజ్జస్యందనము = అలంకారము (సిద్ధము) చేయఁబడిన రథము. పారద = పాదరసముతోడ. శుభమూర్తిన్ = తెల్లనియాకృతితో ||౧౬౩|| ఖచరస్తుతుఁడు = దేవతలచేత పొగడఁబడినవాఁడు. అచ్ఛరూపుతురికిన్ = స్వచ్ఛమయిన (తెల్లని) రూపముగల గుఱ్ఱమును. ఆస్కందిత...గతులన్ = ఆస్కందిత = మిక్కిలి వేగమును మందముసుగానిది యు. ధౌరితక = ఆస్కందితమునకంటె కొంచెము వడిగలదియు ప్లుత = అతివేగముగ దాఁటుచుఁబోవునదియు. రేచిత = వంకరగాతిరుగక వడిగాఁబోవునదియు వల్గిత = మీఁదికికాళ్లెత్తికదలించుచు వడిగాఁబోవునదియునైన, గతులన్ = నడకలచేత. తరటుచేసినన్ = నడపింపఁగా ||౧౬౪|| మురళి, రవణము, పరువడి, భంజళి — ఇవి గుఱ్ఱము దవుడుపాఱుటయందలి భేదములు. అంత భంజళి గోమూత్రిక మొదలగు భేదములచే నానావిధముగ, కెరలి = రేఁగి చతుర్విధధావిత పరిపాటీపాటవమునన్ = నాలుగువిధములయినదవుడుపాటెడి క్రమమునందలి నేర్పుచేత ||౧౬౫|| పాపతలచుట్లులు = పాములతలపాగలు అలవరించిన = వహించిన. పునుకతమ్మంటులన్ = తలపుఱ్ఱెలచేత చేయఁబడిన చెవిపోఁగులచేత. మిక్కిలిచూపులు — మూఁడవకన్నులు బూదుపూఁతగన్ = బూఁజువట్టినట్టుగా బూది = భస్మము. త్రిముఖాస్త్రములన్ = మూఁడుమొనలుగల శూలములను. హొంబట్టుపుట్టములు = బంగారుపట్టువస్త్రములు. కొమ్ముతేజులన్ = వృషభవాహనములను. గునియు = కుదియు కరటిదైతేయ = గజాసురునియొక్క కుంభ = కుంభస్థలమునందలి. ముక్తాలలామ = ముత్యాలహారములచేత. హారి = అందగించునట్టి.

శా. క్షోణీరేణుకృతంబు లంజనరజోగుచ్ఛాసితంబుల్ శిఖా
శ్రేణుల్ దూషితపూషభీషణశిఖాజృంభింపఁగా నాగ్నేయమై తూలెన
క్షీణోత్తంభితకాత్తభృత్సఖసభాసీనస్కాకిరీటస్ఫుర
న్మాణిక్యాతపపల్లవస్తబక సామగ్రీసహ్యాగ్రంబులై. ౧౬౬

క. స్మరశశితటిద్దజపవనా, సరవిసుధాసలిలమునిజనస్మారిష్టా
సురమృత్యుజ్వలనజలగు, సురవేశ్యలు గొలిచి పవనసుతు లెవ్వార్లన్.

క. దైవతభటభుజశేఖర, వ్యావల్గద్వక్రపాణవల్లిక లలరెన్
దైవపథవారినిధిసలిలావిష్కృత విషమషీ మహోద్భులుఁ బోలెన్. ౧౬౮

క. నయనత్రిభాగ * వృతిహా, సయుతంబుగ సాధ్యసతులు చల్లిన లాజల్
నయనాయుధతనయాయుధ, చయలతికావళులఁ గుసుమసమత వహించెన్.

తే. వివిధవిబుధస్వనూపురవిజయవిటపి, కుసుమకేసరలసదంసకూటుఁ డగుచు
వేల్పుఁబడవాలు కడువాలు విరియఁబడిన, కందమునఁబొల్చు దుర్గకంఖాణమనఁగ

తే. విబుధమధురాధరాభుజావీజ్యమాన, వినుతచామరనిహసహస్రము లువాలిచె
స్వామియిరుగడఁ బుష్పవర్గములఁ గిలఁకి, సురవిమానమరాళముల్ దెరలెననఁగ,

భుజమధ్యములవారు = భుజమ్ములమధ్యమునసుండువారు. ఈశానియుతులు = అధికశక్తిగలవారు || ౧౬౬ || క్షోణీరేణుకృతంబులు = నేలదుమ్ము చేఁజేయఁబడినవి. అంజనరజో గుచ్ఛాసితంబులు = కాటుకపొడిముద్దలవలె నైనవి. శిఖాశ్రేణులు = కొనలవరుసలు. దూషితపూష భీషణశిఖా = దూషింపఁబడిన సూర్యునికి భయంకరమైన విధమున జృంభించి = విజృంభించి. తూలెన్ = తొలఁగెను. అక్షీణో...గ్రంబులై = తగ్గనివియు నిక్కింపబడినవియు నైనకుమారస్వామి బంటులవెలలయందలి కిరీటములందు ప్రకాశించుచున్న కెంపులవెలుఁగుల గుత్తులయొక్క సమగ్రత్వము (పరిపూర్తి) చేత అపహరింపఁబడిన కొనలుగలవై ||౧౬౭|| స్మర...జ్వలనజలు = మన్మథుఁడు చంద్రుఁడు మెఱుపు బ్రహ్మ వాయువు సూర్యుఁడు అమృతము జలము సప్తమహర్షులు భూమి దక్షుఁడు అరిష్ట దేవతలు మృత్యువు అగ్ని వీరివలనఁబుట్టినవారు || ౧౬౮ || భుజశేఖర వ్యావల్గద్వక్రపాణవల్లికలు = మూఁపులందంతటను చలించుచున్న క్రొత్తకత్తులనెడి తీఁగెలు అలరెన్ = ప్రకాశించెను. దైవపథ...ర్భులు = ఆకాశమనెడి సముద్రజలమునందుండి వెడలినవిషముయొక్క నల్లనిమంటలు || ౧౬౮ ||
నయనత్రిభాగవృత = కంటియొక్క మూఁడుభాగములం గావరించిన. లాజలు = పేలాలు నయనాయుధ = శివునియొక్క || ౧౬౯ || వివిధ...కూటుఁగు = బహువిధములయిన దేవతాస్త్రీలచేత విసువఁబడిన (చల్లఁబడిన) కల్పవృక్షపుఁబువ్వులలోని అకరువులచేత ఒప్పుచున్న శిఖరములవంటి మూఁపులుగలవాఁడు, వేల్పుఁబడవాలు = దేవతల సేనానాయకుఁడు — కుమారస్వామి. విరియఁబడినకందమునన్ = వికాసమును వహించినమూఁపురముచేత దుర్గకంఖాణము = భద్రకాళియొక్క వాహనము — సింహము. వాలున్ = అతిశయించును || ౧౭౦ || విబుధ...

* దరహాస అని పాఠాంతరము,

తే. సామిములనుండి రాజతాచలముదాఁక, సేతు వెత్తినగతి మహాసేనుసేన
రోదసీరంధ్ర నీరంధ్రరూప మగుచు, నడచె గిరిసింధువన సృష్టి పుడమి నడఁగ.

ఉ. పుట్టినమోము లై శిఖరముల్ వెలుఁగొంద, నితంబమండలిం
గట్టినకృత్తి యై నిబిడకాననరేఖ దలిర్ప, లోనఁ జూ
పట్టినవిశ్వమై వెలుఁగుప్రాణికులం బలరన్, గిరీశుఁ డ
ప్పట్టికిఁ గానిపించినప్రభం గలధౌతనగంబు దోఁచినన్. ౧౨౩

క. జైవాతృకబింబము నిజ, జీవాతువుఁ గాంచి ప్రాప్తజీవము లగుచున్
జీవంజీవము లలరెడు, భావంబున బాహులేయుబలములు పొదలెన్. ౧౨౪

తే. పద్మరాగమణీమయపాదలబ్ధి, స్ఫురితగైరికశిఖరచంచూసమృద్ధి
గంధవతియనునొక్కపక్కజమునడుమ, మించునక్కొండకోడమరాయంచఁబోలి.

తే. నీలగళవాహరింఖాఖనిత్రనిహతి, నింగి కెగసిన వెండిరానేలదుమ్ము
ప్రాంతవర్తిష్ణుసప్తర్షిపరివృఢులకు, నొసఁగు నిర్వ్యత్నభసితవిలసిత మచట.

వ. ఇట్లు నిజబలనిఖిలనిరీక్షణ నిస్తంద్రచంద్రికాధీనం బగునగ్గట్టుతేని వైమానిక
సేనాని మానధనుం డగునధికుండు నిజపురుషకారంబునుంబోలె నధిరోహించి.

క. వాహనము డిగి గగనచర, వాహినిఁ దత్కుధరసవిధవనవిహరణాకాం
క్షాహూతహృదయ నటయట, యోహో నిలుమనుచు నిలిపి యుల్లంబరలన్.

ప్రసములు = దేవతాస్త్రీలచేతులచేత వీవఁబడుచున్న అనేకములగువింజామరలు. తలఁకి = భయపడి. తెరలెన్ = వెడలెను ||౧౨౨|| సేతువు = కట్ట. ఎత్తినగతిన్ = కట్టినవిధమున. మహాసేనుసేన = కుమారుని దండు రోదసి = భూమికి ఆకాశమునకు నడుమ నీరంధ్ర = సందులేని సింధు = నది ||౧౨౩|| నితంబ మండలిన్ = నడుముప్రదేశమునందు కృత్తి = తోలు నిబిడ = దట్టమైన రేఖ = చాలు. దలిర్పన్ = ప్రకాశింపఁగా. అప్పట్టికిన్ = ఆ కొడుకునకు కలధౌతనగంబు = వెండికొండ ||౧౨౪|| జైవాతృక బింబమున్ = చంద్రబింబమును నిజజీవాతువున్ = తాము జీవించుమందును ప్రాప్తజీవములు = పొందఁ బడినప్రాణములు గలవి జీవంజీవములు = చకోరపక్షులు ||౧౨౫|| పాదలబ్ధిన్ = పాదములను పొందుట చేత. (పాదము = కాలు, ప్రత్యంతపర్వతము) గైరిక = కొండయందుఁ గలిగెడి ఎఱ్ఱని పచ్చని వర్ణవిశేషముగల చంచూ = పక్షిముక్కుయొక్క. గంధవతి = భూమి కోడమ = జవ్వనముగల. రాయంచన్ = రాజహంసను ||౧౨౬|| నీల...నిహతిన్ = శివునివాహనమైన వృషభముయొక్క గిట్ట లనెడి గుద్దండ్లతాఁకుడుచేత నింగికిన్ = ఆకాశమునకు. వర్తిష్ణు = ఉండుపట్టిస్వభావముగల. పరివృఢు లకున్ = రాజులకు = శ్రేష్ఠులకు. నిర్వ్యత్నభసితవిలసితము = యత్నములేని విభూదియొక్క ప్రకాశము ||౧౨౭|| నిస్తంద్ర = తగ్గని గట్టుతేనిన్ = పర్వతరాజును. వైమానికసేనాని = దేవతల సేనానాయ కుఁడు పురుషకారము = పురుషప్రయత్నము. అధిరోహించి = ఎక్కి ||౧౨౮|| గగనచరవాహినిన్ = దేవతలదండును. తత్కుధర ... హృదయన్ = ఆపర్వతమువెంబడి తోఁటలయందు విహరించుట

ఉ. ఆ రవి వాలఖిల్యయుతుఁడై విధుగర్భము దూఱెనో యనన్
దారకవైరి సంయమికదంబయుతంబుగ నేఁగుదెంచి ము
క్తారుచిరంధ్రమైన వసుధారథుగేహముఁ జొచ్చునష్టమా
రారియు నిష్కుటాంతరవిహారముహూన్వితుఁడై యొనర్పఁగన్. ౧౭౯

తే. మన్దిరోద్యానఖేలనానష్టవిభవ, మవధరించెడు తారావిటార్ధమౌళిఁ, జివురు
గుత్తుల విరులఁ బూజింపుటకునా, యాఋఋతువులు సన్నిధియయ్యెనచట.

సీ. మరువంపువలపుఁ బల్మఱుఁ గ్రోలి గ్రోలి కన్, గ్రమ్మిచ్చియూరక మేనుమఱచుఁ గొన్ని
యురవిచ్చు తెలిమొల్లవిరులు మూఁతులు సాఁచి, పొదిగూడి తెక్కులఁ బొదువుఁ గొన్ని
గురువిందపూఁదేనె పెరలకై తమలోనఁ, బొత్తుపోవక సారెఁ బోరుఁ గొన్ని
పక్వంబు లగుదాఁకఁ బాటించి మల్లికా, కలికాని కాయంబుఁ గాచుఁ గొన్ని

తే. భోగివశమైన గేదంగిపువ్వునకును, వగచు మదిఁ గొన్ని బన్ధుజీవకలతాన్త
గుచ్ఛములలోననొకకొన్ని కొలువుసేయుఁ, దేఁటులఖిలర్తుమయవనీవాటిఁ గమిచి.

తే. పూవుఁదేనియఁ దడిసినమావిచిగురు, మీఁదనంటిచరించుతుమ్మెదవలిఱ్ఱు, సమ
యమఘాటయుమసినెయ్యసమరిమరుఁడు, త్రుప్పువోఁదోము నీలంపుఁదునుక యనఁగ.

తే. గంధవిరహిత మనుబుద్ధి గనక తేఁటి, మూతివిచ్చినమోదుగుమొగ్గఁ దగిలి
సౌరభాకాంక్షఁ జొచ్చి చెన్నారె కీర, తుండవశమైన నేరేడుపండుఁ బోలె.

క. ఖరకరకరహతి సలసలఁ, దెరలెడు మల్లీమరందదీర్ఘికఁ జుట్టున్
దిరుగు నళి యనుభవమునకుఁ, జొర దతిలోభాగ్రబుద్ధి సొమ్మరయుక్రియన్.

యందలియాళిచేత పిలుకఁబడిన మనసుగలదానిని అటయట = అక్కడనే అక్కడనే. ఉల్లంబు = మనస్సు. అలరన్ = వికాసమునొందఁగా ||౧౭౯|| విధు = చంద్రునియొక్క. తారకవైరి = కుమారస్వామి రంధ్రము = అతిశయించినది వసుధారథు = శివునియొక్క. మారారి = శివుఁడు. నిష్కుటాంతర = ఇంటితోఁ జేరిన శృంగారపుఁదోఁటలో ||౧౮౦|| ఖేలన = క్రీడించుటవలన. అవధరించెడు = ధరించెడు—పొందెడు. తారావిటార్ధమౌళి = అర్ధచంద్రుఁడు కిరీటముగాఁగలవాఁడు—శివుఁడు విరులన్ = పువ్వులచేతను. సన్నిధియయ్యెన్ = చేరెను ||౧౮౧|| వలపు = వాసన క్రోలి = త్రాగి—అనుభవించి. గ్రమ్మిచ్చి = కొంచెముమాసి పొది = గుంపు. పొదువున్ = కప్పును పెర—తెట్టె పొత్తుపోవక = పాలుపోక పాటించి = పొంది—చేరియుండి కలికాని కాయంబున్ = మొగ్గలసమూహమును కాచున్ = కావలికాచును భోగి = పాము. బంధుజీవకలతాంత గుచ్ఛములలోనన్ = మంకెనపూగుత్తులలో. వనీవాటికన్ = తోఁటలోనిచెట్లచాయను ||౧౮౨|| అసిన్ = కత్తిపయి ||౧౮౩|| సౌరభాకాంక్షన్ = పరిమళము నందలి యపేక్షచేత చెన్నారెన్ = అందగించెను. కీరతుండ = చిలుకముక్కునకు ||౧౮౪|| ఖరకరకర హతిన్ = సూర్యకిరణముల సోఁకుటచేత తెరలెడు = తెర్లునట్టి—ఉడుకునట్టి మల్లీమరందదీర్ఘిక = మల్లెపూఁదేనెదిగ్గియ. (దిగ్గియ = నడబావి) అళి = తుమ్మెద. అరయుక్రియన్ = విచారించువిధమున—కని

క. నలువదితొమ్మిదిరూపం,బులు గొనియుఁ బుష్పగంధములు మోవఁగలే
కలసియుఁ దెమ్మెర లానుం,బలుమఱు యువజనము మేనిపలుచని చెమటల్.

చ. విమలమయూఖరేఖయు నవీనతరోత్పలపత్రముఁ బ్రవా
ళమణియు నొక్కటివియ బలాకృతిఁ దాల్చె నటన్న వించు వి
భ్రమశిథిలాంగి యయ్యుఁ గుచభారనితంబకపోలగోపన
క్రమకలనాకులాత్మయయి కన్నుల నీగు నదల్చె గౌరిఁ దున్. ౧౪౭

తే. ప్రావృషేణ్యపయోధరపటలిచేత, గాడ్పు నీహారకరరేఖఁ గప్పుకరణి
ధరణిధరకార్ముకుఁడు శైలతనయఁ బొదివెఁ, బచ్చడంబునఁ బొల్చుపూఁబచ్చడమున

చ. పొదువు పరాగవృష్టి మొగముల్, శ్రమవారిని మేను,భానుదీ
ప్తి దవుల హెచ్చుచన్గడలుఁ, దేజము దాల్చెనె కాని యొప్పు గుం
దదు నగపుత్రికష్టు భసితంబున వర్షముచేత నగ్నిపైఁ
గదురుట నద్దముల్ లతయుఁ గాంచనకుంభములుల్ బెడంకునే? ౧౪౮

మ. బొమ లెక్కించినవిల్లు వంచు నునుఁజూపుల్ పంచలాచంచల
క్రమరేఖ న్నిగిడింప శాతవిశిఖౌఘంబుల్ మెయిన్ నించు నె
య్యములన్ బల్కఁగ నల్క మీఱి చటులజ్యాఘోషముం జేయు స
య్యమప్రాపొంది రతీశ్వరుండు హరుబిట్టోడింప నుట్టాడుచున్. ౧౪౯

చ. చిగురులు దేరఁజేసి విరిచిక్కనిచక్కనిపువ్వుగుత్తులన్
బిగువుచనుంగవం బొదివి వ్రేలెడుచిల్కలఁ జోపి తేనియల్
బొగవినపల్కులం బొగడి భూతపతిన్ బతి మెచ్చఁజేసె న
య్యగజ తదుద్యమార్హవినయానునయాభినయానుకూలతన్. ౧౫౦

పెట్టియుండురీతిని ||౧౪౬|| కొనియున్ = పొందియు గంధములు = వాసనలు తెమ్మెరలు = మంద మారుతములు. ఆనన్ = త్రాగును ||౧౪౭|| విమలమయూఖరేఖ = చంద్రవంకయును ||౧౪౮|| ప్రావృషేణ్యపయోధరపటలిచేతన్ = వర్షాకాలమునందలి మబ్బు లెగలచేర గాడ్పు = గాలి (ఇదికర్తృపదము) నీహారకరరేఖన్ = గిఱగాఁగనఁబడెడు చంద్రుని. ధరణిధరకార్ముకుఁడు = శివుఁడు. డంబునన్ = కాంతిచేత. పచ్చడమునన్ = కప్పెడు వస్త్రముచేత ||౧౪౯|| పొదువు పరాగవృష్టిన్ = ఆవరించు నట్టి పుప్పొడివెలుఁగుచేత. శ్రమవారిని = చెమటచేత భానుదీప్తి = సూర్యప్రకాశము. చన్గడలు = స్తనసన్నివేశములు కుందదు = తగ్గదు భసితంబునన్ = విబూదిచేతను. కదురుటన్ = కలుగుట చేతను—వ్యాపించుటచేతను. బెడంకునే? = చలించునా? ||౧౫౦|| బొమలు = కనుబొమ్మలు. ఎక్కించినన్ = పైకినిక్కించినను నునుఁజూపులు = సోఁకిసోఁకనిచూపులు రేఖన్ = విధమున. నిగి డింపన్ ప్రసరింపఁజేయఁగా శాతవిశిఖౌఘంబులు = వాఁడిబాణముల సమూహములు. మెయిన్ = దేహమునందు. నించున్ = నిండించును. చటులజ్యాఘోషమున్ = చలించుచున్న అల్లెత్రాటిధ్వనిని.

క. ఈరీతి ప్రమదవిపినవి,హారం బొనరించి హిమనగాత్మజయుం గం
జారిరవిశిఖినయనుఁ డుప,చారంబులు సమదయువతిజన మొనరింపన్. ౧౯౧

ఉ. నాకవిభూషలోత్కరకనచ్ఛిఖరావృత మైన యొక్క ప
ద్మాకరతీర కేళికనకాద్రిసుఖస్థితి నుండునంతఁ బుం
జీకృతతారహారముగ శేషవిభూషణుసంఘ్రికిఁ నమో
వాక మొనర్చి యిట్లను శివాకలకంఠి సమంజసోక్తులన్. ౧౯౨

సీ. విజ్ఞానమయ! మహాప్రాజ్ఞ! యోసర్వజ్ఞ!, ప్రార్థింతు నిన్నొక్క యర్థమేను
నిర్వాణఫలద మై నీ కున్కిపట్టైన, క్షేత్రంబు దేవతాసింధుముఖ్య
తీర్థంబుల జయించుతీర్థంబు నత్యుత్కటప్రభావంబుల దీప్ర మైన
దైవతంబును గూడి దర్శనస్నానపూజనముల కలుషభంజన మొనర్పఁ

తే. జాలునిమ్మాఁడునొకచోట మేళవించి, యుండునో కాక వేర్పడియుండునొక్క
దీనిచందంబుసకలంబుఁ దేటపడఁగ, హృదయగమ్యంబుచేసి నన్నేలు మనుడు.

మ. లవలీపల్లవపాండురంబు లగుగల్లక్షోణులం జంద్రికా
లవలీలం దరహాస మింపెసఁగఁ గేలన్ వైళ మగ్గోలచే
లవరీతిం గొని తెచ్చి యంకకదళాలంకారముం జేసి బా
లవిధూత్తంసుఁడు పల్కె మాధవకథాశ్లాఘాసుఖాసక్తుఁడై. ౧౯౪

ప్రాపు = ఆశ్రయము. బిట్టు = శీఘ్రముగ. ఉట్టాడుచున్ = పొంచిపొంచి తిరుగుచు ॥౧౯౦॥ చిక్కని = దట్టమయిన. చోపి = తఱిమి. పొగపిన = పక్వము చేసిన. తదాద్యమార్గి = ఆయన ప్రయత్నమునకుఁ దగిన ॥౧౯౧॥ ప్రమదవిపిన = స్త్రీలువిహరించెడి శృంగారపుఁ దోఁటయందు. కంజారిరవిశిఖినయనుఁడు = చంద్రసూర్యాగ్నులు కన్నులు గాఁగల శివుఁడు. సమద = యౌవనమదముతోఁ గూడిన ॥౧౯౨॥ నాక...వృతము = ఇంద్రనీలమణుల సముదాయముచేత ఆవరింపఁబడినది. కేళికనకాద్రిన్ = క్రీడార్థముగాఁజేయఁబడిన బంగారుకొండయందు. పుంజీకృతతారహారముగన్ = రాశిగాఁజేయఁబడిన ముత్యాలపేరులుకలుగునట్టుగా. శేషవిభూషణుసంఘ్రికిన్ = శివునియడుగునకు. నమోవాకము = నమస్కారము. శివాకలకంఠి = పార్వతీదేవి. సమంజసోక్తులన్ = మనోజ్ఞములయిన మాటలతో ॥౧౯౩॥ విజ్ఞానమయ! = విశేషజ్ఞానస్వరూపుఁడా! మహాప్రాజ్ఞ! = గొప్పపండితుఁడా! అర్థము = విషయమును. నిర్వాణఫలదము = మోక్షఫలమునిచ్చునది. దేవతాసింధు = గంగానది. అత్యుత్కట = మిక్కిలి ఎక్కువైన. దీప్రము = ప్రకాశించునది. కలుషభంజనము = పాపముయొక్క చెఱుచుటను. వేర్పడి = వేఱువేఱై. గమ్యంబు = పొంగినది ॥౧౯౪॥ లవలీపల్లవపాండురంబులు = వెన్నెల తీఁగయందలి చిగుళ్లవలె తెల్లనివి. గల్లక్షోణులన్ = చెక్కిలిప్రదేశములందు. చంద్రికాలవలీలన్ = వెన్నెల లేశమువిధమున. వైళము = శీఘ్రముగ, అగ్గోల = ఆముగ్ధస్త్రీయొక్క. లవరీతిన్ = లేశము విధమున. అంకకదళాలంకారమున్ = తొడయనెడి అరఁటిబోదెయొక్క అలంకారమును. బాలవిధూత్తంసుఁడు =

క. కించిద్వలగ్న! మిక్కిలి, మంచిది నీ ప్రశ్న మిది సమర్థముగా వి
న్పించెద నను నాలోనన, కంచుకు లరుదెంచి ఘటితకరకిసలయులై. ౧౯౨

క. దేవ! యగస్త్యాదికముని, సేతుఁడై వచ్చినాఁడు సేనాని భవ
త్సేవార్థి యగుచు నతఁ డిట, రావచ్చునొ యనుచు రాగరసభరితమతిన్.

వ. దేవీసహితుండై యద్దేవదేవుండు తదాగమనం బనుమతించుటయు వల్లె యని
సౌవిదల్లనికరంబు నిజకరంబులం బుక్కడిబెత్తంబు లంబురుహచుంబితతరుణ
తరణికిరణంబులం బురణింప మరలిపఱచి శరవణప్రభవునకు భవానీపతి యను
గ్రహించుటం దెలియ విన్నవించుటయు నతండు. ౧౯౪

సీ. వీడియం బెడలించి విధురత్నకనకాలు, కాంచితాంబువు పుక్కిలించి యుమిసి
యుదిరిబంగరుప్రావతపహాంబట్టువలెవాటు, సడలించి వెసఁ గటిస్థలిని జుట్టి
యనుయాయిపృథుకహ స్తాంతరన్యస్తోప, గోచితార్థము తాని యుద్వహించి
యంగుళీసంజ్ఞ సంయములఁ బ్రత్యేకంబు మునుమున్న లోనికిఁ జన నొనర్చి

తే. ద్వారపార్శ్వ స్థవేదికావలుల జరర,రక్షివర్గంబు టంక్రియారభటి వఱలు
పలయమకుటాదికంబుగ నిలిచి మ్రొక్క, నగవుఁజూపులఁజూచు మనగరుసొచ్చి.

ఉ. వచ్చి పయోజపత్రముల వ్రాలెడు తుమ్మెదదొమ్మిమూఁకలన్
దచ్చననేయుచున్ బిత్రుపదంబులఁ గూఁకటు లంట దర్శనం
బిచ్చుట మున్నుగాఁగ నుతియించుచు మ్రొక్కుడుఁ గేలు సాఁచి వే
గ్రుచ్చి కవుంగిలించి వలిగుబ్బలిపట్టియు వాఁకదాల్పుడున్. ౧౯౬

తే. సమ్మదాశ్రులు కనుఁగవఁ గ్రమ్ముదేరఁ, నాఱుమోముల శాలు నిజాన్తరమున
నిలుప నతఁడొప్పెరోహిణీజలజవిమత, మధ్యమునున్న తారాకుమారుఁబోలె.

శేఁతచందురుఁడుశిఖయందుఁగలవాఁడు మాధవకథా = విష్ణుదేవునికథయొక్క ||౧౯౨|| కించిద్వలగ్న = సన్నినడుముగలదానా! కంచుకులు = అంతఃపురపు కావలివారు = బెత్తాలవారు ఘటితకర కిసలయులు = చేర్పఁబడిన చిగుళ్లనుబోలిన చేతులుగలవారు ||౧౯౩|| భవత్సేవార్థి = మీసేవను కోరినవాఁడు; ||౧౯౪|| చుంబిత = ముద్దుగొనుచున్న — తాఁకుచున్న తరణి — సూర్యునియొక్క. పురణింపన్ = సరిపోలఁగా ||౧౯౫|| వీడియంబు = తమ్మ ఎడలించి = తొలఁగించి—ఊఁచివేసి. విధు రత్న...బువు = చంద్రకాంతమణులచేతఁ జేయఁబడిన గిండియందలి మంచిజలము ఉదిరిబంగరు = పుటముదీరినబంగారు. కటిస్థలిని = నడుమునందు, అనుయాయి...తార్థము = వెంబడివచ్చునట్టి పిన్నవాని చేత నున్న కానుకకుఁ దగినవస్తువును ఉద్వహించి-వహించి = తీసికొని. జరరరక్షివర్గంబు = ముసలికావలి వారి సమూహము. వఱలు = ఒప్పునట్టి ||౧౯౬|| పయోజపత్రములన్ = తామరాకులపైని. దొమ్మి మూఁకలన్ = సందడిగుంపులను. తచ్చన = ఎగతాళి, కూఁకటులు = పెల్లజుట్లు — జాలుపాలు. దర్శనం బిచ్చుట = కనిపించుట. వలిగుబ్బలిపట్టి = హిమవత్పర్వతముకూఁతురు — పార్వతి. వాఁకదాల్పుడు =

క. నిటలాక్షువలన నప్పుడు, ఘటసంభవముఖ్యమునులు గని రెంతయు ము
చ్చటఁ బిలిచి పీఁటయిడి యు,త్కటకృపతో నొసఁగు పరమగౌరవమంతన్.

సీ. అలవోక కనకాద్రి సెలయు నో విఱిగిన, హరివరాహముదంష్ట్ర నవతరించె
నెద్ది మున్నపరంజి యినుకరానేలలఁ, జరియించు గంధర్వపరిబృఢునకుఁ
జిత్రాశ్వునకు నెద్ది చేకూరె నెద్ది త, చ్ఛుద్ధాంతకామినీసురతిఖేద
మపనయింపఁగఁజాలెఁ దపవాసరంబుల, నంచయై గరుదంచలానిలముల

తే. నెద్దిప్రాపించె నాఖేచరేంద్రుఁగెలువు, గొన్న తారకునకు వాని గుహుఁడుమునిమి
తెచ్చెఁదానెద్దియమ్మూర్తియిచ్చెనచల, సుతకు శితికంధరునకు నిచ్చ్యుటయు నలరి.

చ. హరుఁడు శిరంబునం జెవిఁ గరాంబురుహంబునఁ దాల్పఁ జంద్రికాం
కురపరభాగ మైయురగకుండలమై స్ఫటికాక్షసూత్రమై
గిరిజకచాళిఁ గర్ణమునఁ గేల వహింప బ్రసూనమాలికా
కరిరదపత్రవిభ్రమశుకంబులు నై మణి యుల్లసిల్లుచున్. ౧౦౩

వ. వెండియు నక్కొండరామాలియు ఖండపరశుండునుం జెండంబుల నెద్ది
యభిలషించి రమ్మెయ్యరూపంబు లాపరమరత్నంబు ధరియించి తదాదరణ
చరితార్థం బయ్యె నంత. ౧౦౪

క. మత్స్వామిహృద్యమునకు నీ,సత్సంయమివరులు నీవుఁ జను దెంచుట కో
వత్సా! యెయ్యది కత మని, వాత్సల్యము గదుర పంచవదనుఁడు పలుకన్.

సీ. తనతండ్రిఁ బలుకుఁ గ్రౌంచనిషూదనుఁడు చంద్ర,పరిపన్నిరుద్ధనీరరుహముకుళ
భాతి మోడుపుఁగేలు ఫాలాగ్రవీథికి, విలసిల్లియలర నో వృషభగమన!

గంగానదినిధరించిన వాఁడు—శివుఁడు ||౧౦౦|| సమ్మదాశ్రులు = ఆనందబాష్పములు క్రమ్మదేరఁగ = క్రమ్మఁగా. నిజాంతరమునఁ = తనమనమున. జలజవిమతి = చంద్రునియొక్క ||౧౦౧|| కనిరి = పొందిరి ||౧౦౨|| అలవోకఁ = వేడుకగా. సెలయుచోఁ = పొడిచి యెగఁజిమ్మునపుడు. దంష్ట్రికఁ = కోఱకొమ్మునందు. చేకూరెఁ = దొరకెనో. తచ్ఛుద్ధాంత... ఖేదము = ఆచిత్రాశ్వుని యంతఃపుర స్త్రీలయొక్క క్రీడవలని శ్రమమును. అపనయింపఁగఁ = పోఁగొట్టను తపవాసరంబులఁ = వేసంగి దినములయందు. గరుదంచలానిలములఁ = ఱెక్కలకొనలవలనిగాలిచేత ప్రాపించెఁ = పొందెనో ఆఖేచరేంద్రుఁ = ఆగంధర్వరాజును ఎద్ది = దేనిని. అలరి = సంతోషించి ||౧౦౩|| కచాళిఁ = కొప్పునందు ప్రసూనమాలికా = పూలదండయు. కరిరదపత్ర = దంతపుఁగమ్మయు. విభ్రమశుకంబులును = విలాసార్థముచేతనుంచుకొన్న చిలుకలు మణి = ఆముత్తెము. ఉల్లసిల్లుచున్ = ప్రకాశించుచు ||౧౦౪|| కొండరామాలి = పార్వతి అభిలషించిరి = కోరిరో. అపరమరత్నంబు = సర్వోత్కృష్టమయిన యాముత్తెము. తదాదరణచరితార్థంబు = వారియాదరణకుఁదగిన నడవడికి విషయమయినది ||౧౦౫|| కతము = కారణము ||౧౦౬|| చంద్రపరిపన్నిరుద్ధనీరరుహముకుళభాతిఁ = చంద్రులసమూహము

నాపేర స్కాందంబు నాఁదగు నొకపురాణము నీదుకరుణకలిమి రచించి
యిమ్మునీంద్రులకెల్ల నెఱిఁగింప నందు వీరలు సురక్షేత్రతీర్థములకథలు

తే. చాల వినివిని సర్వాతిశాయి యైన, దేవుఁ డేనియు నటువంటితీర్థమేని
నట్టిసుక్షేత్రమేని భోగాపవర్గదాయి గలదేని యెఱిఁగింపు తడయ కనిన.

వ. సర్వోత్కృష్టంబు లగుతీర్థక్షేత్రదైవతంబుల మహాప్రభావంబు మదీయభావ
దర్పణంబునం బ్రతిఫలింపఁజేసి.

క. నీవలనన కడముట్టిన, దైవతమహిమయును క్షేత్రతత్త్వము తీర్థ
శ్రీవిభవము శ్రుతిమార్గసు, ధావిష్కృతి గాఁగ వినుటకై ముద మొదవన్.

ఉ. ఈకలశోద్భవప్రముఖు లేనును వచ్చితి మీహితార్థల
క్ష్మీకర! దీని మాకు నెఱిఁ గింపు మనంబున నున్న సంశయో
త్సేకము మానిపింపు కృపఁ దేలెడుచూపులఁ జూడు మన్నఁ దా
రాకమనార్ధమౌళి మధురంబు బ్రియంబును గాఁగ నిట్లనున్. ౨౦౯

మ. మము నీయర్థము వేఁడుచున్నయది యుష్మన్మాతి యోపుత్త్రి! యీ
యుమకు న్నీకు నెఱుంగఁజెప్పెద వినుం డూహించి యేతచ్చరి
త్రము సర్వంబు కరోదరస్ఫటికరత్నశ్రీఁ బ్రకాశింప గో
ప్యము సేయఁదగు దీని విన్నపిదపన్ బ్రాణంబుగాఁ జూచుచున్. ౨౧౦

తే. శఠమతికి నాస్తికునకుఁ బాషండునకును, గర్వముగుఱించియాచించు గర్వితునకు
నీపరమగోప్య మోపుత్త్రి, యోపురంధ్రి! తప్పిదారియు నెఱిఁగింపఁదగవు కాదు.

క. అని నిజతనూభవునకును, దనమగువకుఁ దీర్థదైవతక్షేత్రము లొ
క్కొనెలవునన భువనత్రయి, వినుతిఁగనుట దెలుపఁగడఁగి విధుమౌళి మదిన్.

చేత ఆక్రమింపఁబడిన తామర మొగ్గవిధమున. ఫాలాగ్రవీథికిన్ = నొసటి ప్రదేశమునందు. సర్వాతిశాయి = అన్నిటినిమించినది. భోగాపవర్గదాయి = భోగమును మోక్షమును ఇచ్చునది ||౨౦౭|| మదీయభావ దర్పణంబునన్ = నామనస్సనెడి యద్దమునందు ప్రతిఫలింపఁజేసి = తోఁచునట్లుచేసి ||౨౦౮|| శ్రుతిమార్గసుధావిష్కృతి = చెవిరంధ్రములందు అమృతమును విడుచుట ||౨౦౯|| ఈహితార్థలక్ష్మీకర = కోరినవిషయములను కలుఁగఁజేయువాఁడా. సంశయోత్సేకము = సందేహము యొక్క అధిక్యము తారాకమనార్ధమౌళి = శివుఁడు ||౨౧౦|| యుష్మన్మాత = మీతల్లి. కరోదరస్ఫటికరత్నశ్రీన్ = అరచేతియందలి పటికపురాతికలిమిచేత ||౨౧౧|| శఠమతికిన్ = మూర్ఖబుద్ధిగలవానికిని నాస్తికునకున్ = వేదప్రామాణ్యము లేనివానికిని, దేవుఁడు లేఁడు అనువానికిని. పాషండునకున్ = వేదాచారముల నిందించువానికి ||౨౧౨||౨౧౩|| వెడఁద = విశాలమైన. శ్వేతలన్ = గొల్లపడుచులను. వలపించు = మోహింపఁజేయు. నెరవు = నేర్పు. చిప్పకూఁకటి = పిల్లజుట్టు. చిన్ని = మనోహరమైన. పించియము = పించెము. నెమలియీఁకలకుచ్చు. పులుఁగుల్ త్రుడి = పక్షివాహనము, పొడ

సీ. వెడఁదకన్నులవాని వెయినామములవాని, శ్రీవేతలవలపించునెరవువానిఁ
జిప్పకూఁకటివానిఁ జిన్నినవ్వులవానిఁ, జెరివినమందిగించియమువానిఁ
బులుఁగుతత్తడివానిఁ బొడవులతుదవానిఁ, బొక్కిట వెలిదమ్మిపూవువాని
మినుటకుటూర్పులవాని మిసిమిమేఁతలవాని, మెఱుఁగుఁజామనిచాయమేనివాని

తే. దిస్సమొలవానిఁ బసిఁగానఁద్రిప్పువాని. మురళిగలవాని ముప్పంకమురువువాని
విట్ఠలాధీశుఁ దలఁచి తద్విపులమహిమ, నొగుఁబ్రామట్టిక్రీనీడవిడిదిప్రోడ. ౨౧౩

శా. సారాచారవిచార! చారణవధూసంస్తూయమానప్రభా
ధారోదారవిహార! హారసుషమాధన్యస్ఫురత్కీర్తిక
ర్పూరాలంకృతదిక్క! దిక్కరికరాభోగస్ఫురద్బాహుశా
ఖారారబ్ధదశేషభూభరణదక్షా! దక్షజిద్వైభవా! ౨౧౪

క. నారాయణపదసేవా,పారాయణ! బంధులోకపాలనదీక్షా
ప్రారంభకల్పభూరుహ!, భారతరామాయణాదిపరమార్థజ్ఞా! ౨౧౫

మాలిని. సకలసుజనవంద్యా! శాంభవాహార్యధైర్యా!
సుకవివినుతకీర్తీ! శుద్ధతత్త్వప్రవర్తీ!
ముకురనిభకపోలా! ముగ్ధలక్ష్మీవిశాలా!
కకుబధిపసమానా! గౌరవశ్రీనిధానా. ౨౧౬


గద్యము. ఇది శ్రీమత్పరమేశ్వరనాథ నిరవధిక కృపాపరిపాకపరిచిత సరసకవితా సనాథ రామకృష్ణకవిరాజప్రణీతం బయిన పాండురంగమాహాత్మ్యం బను పరమభాగవతచరిత్రమునందుఁ బ్రథమాశ్వాసము. ౨౧౭

వుల = ఆకృతులయొక్క-ఎల్లప్రాణులయొక్క (లేక) ఉన్నతముల — పూజ్యములైన వానియొక్క. మినుటకుటూర్పులు = వేదనిశ్వాసములు మిసిమి = మెఱుఁగు—వెన్న. దిస్సమొల = దిగంబరత్వము, పసి = ఆవులగుంపు. మురళి = పిల్లనఁగ్రోవి ముప్వంక = మూడువంకలచేనైన. మురువు = అందము. ప్రామట్టిక్రీనీడ = ప్రాఁతదైన మట్టిచెట్టుక్రిందినీడ విడిదిప్రోడ = విడియుచోటుగాఁ గలవాఁడు ॥౨౧౪॥ చారణవధూ = చారణులనెడి దేవజాతిస్త్రీలు, ఉదార = ఈవియందు. హార... దిక్క = ముత్యాలపేరులయొక్క మేలయిన ప్రకాశమువంటి ప్రకాశముగల కృతార్థమై ప్రకాశించునట్టి కీర్తియనెడి కర్పూరముచేత అలంకరింపఁబడిన దిక్కులుగలవాఁడా! దక్షజిత్ = శివుఁడు ॥౨౧౫॥ ॥౨౧౬॥ శాంభవాహార్య = శివునిదైన వెండికొండవలె చలింపని శుద్ధతత్త్వప్రవర్తీ = పరిశుద్ధమయిన స్వభావముచేత వర్తించువాఁడా! ముకురనిభకపోలా = అద్దములనుబోలిన చెక్కిళ్లుగలవాఁడా! ముగ్ధలక్ష్మీవిశాలా = మనోజ్ఞమయిన సంపదచేత అధికుఁడా! కకుబధిప = దిక్పాలకులతోడ, గౌరవశ్రీనిధానా = గొప్పతనము కలిమికి నిధియైనవాఁడా! ॥౨౧౭॥ నిరవధిక = మేరలేని. పరిపాక = పక్వమయిన. పరిచిత = వాడుకపడిన. సనాథ = కూడిన.

శ్రీ పాండురంగవిట్ఠలస్వామినే నమః

పాండురంగ మాహాత్మ్యము

ద్వితీయాశ్వాసము



శ్రీదయితచరణసేవా
ప్రాదుర్భవదఖిలవిభవభాసుర! సరసా
హ్లాదక! వితరణవిద్యా
వేదీ! రామానుజేంద్రవేదాద్రీశా!

వ. ఆకర్ణింపు మాగోకర్ణకుండలుండు సకుమారంబుగాఁ గొండరాచూలిం గనుంగొని.

—: శివుండు పార్వతీకుమారులకుఁ బౌండరీకక్షేత్రమాహాత్మ్యంబుఁ జెప్పుట :—

సీ. శైలజ! విను విను షట్కంధర! కరవీరకుశపల్లవంబులఁ గొమరు మిగులు
ఘర్మవీరానది గలసె నెచ్చట నట్టి భైమిదక్షిణతీరభాగమునకు
యోజనంబున సమస్తోన్నతం బగుతీర్థమును క్షేత్రమును జాలఁ బొగడువడయుఁ
బౌండరీకము లన భాసిల్లు నచట నద్వైతోత్తముఁడు లక్ష్మీవరుండు
తే. భక్తరక్షణదాక్షిణ్యసక్తబుద్ధి, యఖిలనిగమౌఘగిరిగుహాహరిపృథుకము
పాండురంగండు సాకృతిబ్రహ్మలీల, నిలిచియున్నాఁడు భువనవర్ణితవిభూతి.

వ. ఆదికల్పంబునందలి పదునెనిమిదవద్వాపరంబుకడకందువ శతానందాది బృందారక సందోహ శిర శ్శిఖర మణిగణ మయూఖచ్ఛటాటోపారోప మహనీయ చరణనఖరశిఖరుండగు పుండరీకాక్షుండు పాండురంగాహ్వయంబునం బుండరీకుం డను నొక్క భూసురపుండరీకునకుఁ బ్రత్యక్షంబై భక్తపక్షపాతంబునఁ దక్షేత్రతీర్థంబులకుఁ బౌండరీకంబు లన నామకల్పనం బాచరించి యాచతుర్భుజుండు

శ్రీదయిత = విష్ణుదేవునిదైన. ప్రాదుర్భవత్ = పుట్టుచున్న, సరసాహ్లాదక = రసికులను సంతోషింపఁజేసెడి. వేదీ = తెలిసినవాఁడా ||౧|| గోకర్ణకుండలుండు = పాములు చెవిపోగులుగలవాఁడు — శివుఁడు. కొండరాచూలిని = పార్వతిని ||౨|| షట్కంధర! = కుమారుఁడా! భాసిల్లుం = ప్రకాశించును. సక్త = ఆసక్తమైన. నిగమౌఘ = వేదసమూహము అనెడి. హరిపృథుకము = సింహపుపిల్ల. సాకృతి = ఆకృతితోఁగూడిన ||౩|| కందువ = కాలమునందు. శతానంద = బ్రహ్మ. శిరశ్శిఖర = తలలయందలి కిరీటముల. మయూఖచ్ఛటా = కాంతిసమూహముయొక్క. ఆరోప = కూర్చుటచేత. మహనీయ = పూజ్యమయిన. నఖరశిఖరుఁడు = గోళ్ళకొనలుగలవాఁడు. పుండరీకునకు = శ్రేష్ఠునకు.

నేఁడు నచ్చోటన యున్నవాఁడు. అవ్వెన్నునిచరిత్రంబు మీకు శ్రోత్రరసాయనంబు చేసెద వినుండు. ఇది మీ యిద్దర ప్రశ్నంబులకు నుత్తరం బయ్యెడు నని మృడుండు మునిసన్నిధానంబునఁ గుమారుండు వినుకొన గిరికుమారిం గటాక్షించి ద్రాక్షారస సపక్షంబు లగునక్షరవిక్షేపంబు లొలయ నిట్లనియె. ౪

—: పుండరీకమహామునిచరిత్రము :—

చ. అలికులవేణి! విన్ము గరిమాఖిలపుణ్యుఁ డశేషగణ్యుఁ డ
త్యలఘువివేకపాకఖని యార్యజనస్తవనీయచర్యుఁ డు
జ్జ్వలగుణరత్నరత్ననిధి సత్యదయార్జవశాంతిదాంతిమాం
సలగతి పుండరీకుఁ డనుసన్ముని పొల్చు నొకండు పెంపునన్. ౫

సీ. చలిచీమ నేనియుఁ జాఁ ద్రొక్క శంకించుఁ బలుకఁ డెన్నఁడు మృషాభాషణములు
కలుషవర్తనులున్న పొలముపొంతఁ జనండు కలిమికుబ్బఁడు లేమికలఁగఁ డాత్మఁ
దలయెత్తి చూడఁ డెవ్వలనఁ బరస్త్రీల ధైర్యంబు విడఁ డెట్టిదద్దఱుటల
నొరులసంపదకునై యుపతపింపఁడు లోన నిందింప డెంతటి నీచు నైన

తే. మిన్నకయుచూడఁ డాఁకలికన్న కసవు, సర్వభూతదయాదయోత్సవ మొనర్చు
నిగమఘంటాపథైకాధ్వనీనబుద్ధి, బ్రహ్మవిద్యానవద్యుండు బ్రాహ్మణుండు. ౬

చ. హరిహయదేశికాభుఁ డగునమ్మహిదైవతమాళియందు బం
గరువునకున్ మృగీమదసుగంధము సంధిలుభాతి నంబుజో
దరచరణారవిందసతతస్మృతిలోలుప మైనబుద్ధియున్
బరిణతిఁ గాంచె సంపదలపై మఱియున్ జనియించు సంపదల్. ౭

కల్పనంబు = కలుగఁజేయుటను వెన్నుని = విష్ణుని శ్రోత్రరసాయనంబు = చెవులకు ఇంపును. మృడుండు = శివుఁడు వినుకొనన్ = వినఁగా ద్రాక్షారససపక్షంబులు = ద్రాక్షపండ్లరసమునుబోలినవి అక్షరవిక్షేపంబులు — మాటలు ||౪|| అత్యలఘువివేకపాకఖని = మిక్కుటమైన తెలివియొక్క పరిపాకమునకు గని. స్తవనీయచర్యుఁడు = పొగడఁదగిననడవడి గలవాఁడు. ఉజ్జ్వలగుణరత్నరత్ననిధి = ప్రకాశించునట్టి మేలైనగుణము లనెడి రత్నములకు నిధి. ఆర్జవ = ఋజుభావము మాంసలగతి = బలసిననడవడిగలవాఁడు ||౫|| చాన్ = చావ మృష = అబద్ధమయిన. కలుషవర్తనులు = పాపపునడవడి గలవారు. పొలముపొంతన్ = తావువెంబడిని అలగఁడు = చలింపఁడు. దద్దఱుటలన్ = సంకటములందు ఉపతపింపఁడు = సంతాపమునొందఁడు. నిగమఘంటాపథైకాధ్వనీనబుద్ధి = వేదమార్గ మనెడి పెద్దబాటయందు ముఖ్యముగ వర్తించునట్టి బుద్ధిగలవాఁడు ||౬|| హరిహయదేశికాభుఁడు = బృహస్పతినిబోలినవాఁడు మహీదైవతమాళియందున్ = బ్రాహ్మణశ్రేష్ఠునియందు. బంగరువు = బంగారు. మృగీమద = కస్తూరియొక్క. సంధిలు = కూడు. భాతిన్ = విధమున. సతతస్మృతిలోలుప = ఎల్లప్పుడును తలఁచుటయందు ఆసక్తము. పరిణతి = పరిపాకము ||౭|| బరాబరి = హెచ్చరిక.

సీ. మొదలఁ గామక్రోధముల బరాబరిచేసి సత్యవాఙ్నియమంబు సంగ్రహించి
సాత్త్వికస్వల్పభోజనలబ్ధిఁ గ్రొవ్వాఁగి యష్టాంగకాసక్తి హావణుపఱచి
తరిచి ముప్పదిరెండు తత్త్వంబు లూహించి మది సత్త్వసంపద మస్తరించి
తెలిసి ముద్రాసనంబుల మేని పనిగొని పాపపూరుషుఁ బటాపంచచేసి

తే. యతఁడు మూలాలవాలగహ్వరకరండ, కుండలీస్థానగోకర్ణకులకలాప
తత్త్వదర్శనవర్ణాధిదైవతదళ, నిర్ణయం బెంత యంతయు నిజము గాంచి. ౮

చ. మనుహరరాజయోగములమర్మ మెఱింగి తదర్థసిద్ధి నె
మ్మనము దలిర్చి హృజ్జలజమానససౌరభషట్పదంబు న
ర్జునరథభూషణంబు వెలిఁ జూడనినిద్దపునిట్టచూపునన్
మునుకొని చొక్కు లోన నిజమూర్ధగళత్సుధ సేద దేర్పఁగన్. ౯

మ. శతపత్రాక్షము శిక్యసఖ్యభృతి చంచన్మౌళిసన్నాహ ము
న్నతనాసాముకుళంబు పూర్ణతర చంద్రస్నిగ్ధముగ్ధాననం
బతసీసూనసవర్ణవర్ణ మతిసౌమ్యం బబ్జనాభంబు శ్రీ
శ్రితవక్షంబు మహోమహం బొకఁడు పర్వెం దన్మనఃపేటికన్. ౧౦

వాఙ్నియమంబు = మాటలనియమము. సాత్త్విక = క్రొవ్వును కలుగఁజేయని. లబ్ధిన్ = కలుగుటచేత. ఆఁగి = అణఁచి హావణుపఱచి = పొందుపఱిచి. తరిచి = చక్కఁగావిచారణచేసి. మస్తరించి = లోఁగుపఱుచుకొని. మేనిపనిగొని = దేహమును శ్రమపెట్టి పటాపంచ = అగోచరము—నాశము. మూలా...నిర్ణయంబు = మూలాధారచక్రమనెడి గుహారూపమయిన బరణియందలి కుండలీస్థానమునం దుండు సర్పసమూహమునకు ఆభరణమువంటి శేషునిదైన తత్త్వమును, అనఁగా విష్ణుతత్త్వమును కనఁబఱచునట్టి బీజాక్షరములు అధిదేవతలు దళములు వీనియొక్క నిర్ణయము ||౮|| మను = మంత్రము. తదర్థసిద్ధిన్ = దానివలని ప్రయోజనముయొక్క నెఱవేఱుటచేత. హృజ్జలజమానస సౌరభషట్పదంబున్ = హృదయకమలమునకు మనస్సనెడి సరోవరమునందలి పరిమళముతోఁ గూడిన తుమ్మెదను వెలిన్ = బయట. నిద్దపునిట్టచూపునన్ = స్నేహముతోడి చలింపనిచూపుచేత. మునుకొని = ముందుమించి. నిజమూర్ధగళత్సుధ = తనతలనుండి జాఱుచున్న యమృతము. సేద = శ్రమను ||౯|| శతపత్రాక్షము = కమలమువంటి కన్నులుగలది. శిక్య ... సన్నాహము = ఉట్టియొక్క మైత్రిని ధరించునట్టి మనోజ్ఞమైన శిఖాకవచము (కిరీటము) గలది. నాసాముకుళంబు = మొగ్గవంటిముక్కు పూర్ణతరచంద్రస్నిగ్ధముగ్ధాననంబు = నిండుచంద్రునివలె కళలుదేఱుచున్న అందమయిన మొగము. అతసీసూనసవర్ణ వర్ణము = నల్లగిసెపువ్వుయొక్క వర్ణమువంటివర్ణముగలది. అతిసౌమ్యము = మిక్కిలి యొప్పిదమయినది. అబ్జనాభంబు = తామరబొడ్డుగలది. శ్రీశ్రితవక్షంబు = లక్ష్మీదేవిచేత ఆశ్రయింపఁబడిన ఱొమ్ముగలగియు నైన. మహోమహంబు = గొప్పదియగు తేజస్సు. తన్మనఃపేటికన్ = అతని మనసు అనెడి పెట్టెయందు. పర్వెన్ = వ్యాపించెను ||౧౦|| అంతర్వాణి

సీ. సనకసనందనాదినిఖిలాంతర్వాణిహృల్లీనభావంబు సల్లపెట్టి
విశ్వంభరాభోగవివిధమూర్త్యంతరస్ఫురితానుభావంబు బుజలువైచి
శింశుమారాకృతిస్వీకృతి వైకుంఠపట్టవిహారంబు జాఱవిడిచి
క్షీరోదమధ్యస్థలీరత్ననగగుహాగర్భనివాసంబు కచ్చువదలి

తే. పుండరీకేక్షణుండు శిఖండిబర్హ, మండితశిఖండకుఁడు నళాఖండలుండు
పుండరీకునిమానసాంభోజపీఠి, మిండతుమ్మెదవైయుండు నిండుకొలువు. ౧౧

ఉ. అన్వహముల్ ప్రవృద్ధ మగునంబుజనాభ పదారవిందభ
క్తి న్వహిఁ కెక్కుచుం వసుమతీసురవంశవతంస మెల్లవా
రు న్వినుతింపఁ బెంపెసఁగు ప్రోది యొనర్చుచుఁ దల్లిఁ దండ్రి నెం
దు న్విధానురూపతనుదోహదభోజనపూజనాదులన్. ౧౨

క. హరిభక్తియు గురుభక్తియు, నురురక్తియు బుటము గాఁగ యోగీంద్రశిఖా
భరణము ముక్తామయతా, స్ఫురణము భువనప్రశస్తముగ జిగి మీఱెన్. ౧౩

సీ. మునుమీనగుటఁబట్టి మునులు వైచినబత్తి వలఁబోలెఁ జిక్కి వహాదలఁదలిర్చ
వెలితిగాఁ జవిగొన్న వెన్నముద్దయుఁబోలె శంఖంబు వామహస్తమునఁ దనర
జగదండపహకాలచక్రభ్రమణహేతు దండమై నిజధేనుదండ మమర
పంచఁ బట్టిన పద్మజాతాండములలీల వలకేల గ్రచ్చకాయలు ఘటిల్లఁ

హృల్లీలభావంబు = తత్త్వశాస్త్రము నెఱిఁగినవారి మనస్సులందు లయించియుండుటను. సల్లపెట్టి = సల్లించి—వదలి. విశ్వంభరా ... అనుభావంబు = సర్వమును భరించునట్టిగొప్పవియు నానావిధము లైన రామకృష్ణాది మూర్తులచేత ప్రకాశించునట్టి మహిమను. బుజలువైచి = నున్నలం పెట్టి – మాని. శింశుమారాకృతిస్వీకృతిన్ = మొసలిరూపమును పొందుటచేత – మత్స్యావతార మెత్తుటచేత నని తోఁచెడి. క్షీరోద = పాలసముద్రముయొక్క. గుహాగర్భవాసంబు = గుహాలోపలి యునికియందలి. కచ్చు = అపేక్ష. శిఖండిబర్హ మండితశిఖండకుఁ = నెమలిపింఛముచేత అలంకరింపఁబడిన పిల్లజుట్టుగల వాఁడు. నళాఖండలుండు = గ్రమెుక్కనయింద్రుఁడుగలవాఁడు. మానసాంభోజపీఠిన్ = మనఃకమల మనెడి సింహాసనమునందు. మిండ = మగఁడైన ॥౧౧॥ అన్వహముల్ = ప్రతిదినమును. ప్రవృద్ధము = పెరిఁగినది. వహిన్ = ప్రసిద్ధికి వతంసము = శ్రేష్ఠుఁడు. పెంపెసఁగు = మిక్కిలి యతిశయించునట్టి. ప్రోది = రక్షణము. అనురూపతనుదోహద = తగిన నలఁగుపెట్టి స్నానముచేయించుట ॥౧౨॥ ఉరురక్తి = అధికమైన యనురాగము. పుటముగాఁగన్ — హెచ్చఁగా. ముక్తామయతాస్ఫురణము = ముత్తెపువికారముగల ప్రకాశము. భువనప్రశస్తముగన్ = లోకమునందు శ్లాఘ్యముగ. జిగి = నిగనిగనికాంతి ॥౧౩॥ బత్తి = భక్తి. చవిగొన్న = రుచిచూచిన—భుజించిన. జగదండ ... దణ్డమై = బ్రహ్మాండమును వహించినకాలచక్రము తిరుగుటకు కారణమైన కఱ్ఱయై ధేనుదండము = పసులను దోలెడికఱ్ఱ. లీలన్ = విధమున. వలకేలన్ = కుడిచేతియందు. చాయన్ = విధమున. మంద ... పండు = గొల్లయిల్లాండ్రయొక్క స్నేహమనెడి వృక్షమునందు పండినపండు—బాలకృష్ణుఁడు ॥౧౪॥ నియమాంతం

తే. గలయఁ బూచిన కల్పవృక్షంబుచాయ, సరసవనపుష్పమాలికాభరసమగ్ర
విగ్రహముతోడ విలసిల్లు విప్రు నెదుట, మందిరోద్యానసీమ నా మానినియును.

క. నియమాంతంబున సత్యా, ప్రియరూపముతోడఁ గూడఁ బెనఁచిన యంత
ర్నయనము సడలిచి పితృపా,దయుగార్చాధీనబుద్ధిఁ దహతహ వెలుఁగన్. ౧౪

ఉ. పావనదృగ్విలాసములు బాహ్యగతిం బచరించి చంద్రికా
శ్రీవిభవంబులం బలుచసేయు ముఖప్రభ లుల్లసిల్లఁగా
మై వదలించి పూర్వ మగునట్టును గాడ్పును సాగనిచ్చి పైఁ
గావలియుడ్డ శక్తుల సగౌరవదృష్టిఁ బరిగ్రహించుచున్. ౧౫

సీ. తనువుతోఁ జరియించు ధర్మదేవతఁబోలె మెలఁకువ వనవాటిఁ గలయఁ దిరిగి
గణనమీరిన శాఙ్గీగుణములు హృదయసంపుటి నించుక్రియ విరుల్ బుట్టఁ బెట్టి
తనకుఁ బవిత్రవర్ధనమె కృత్యం బను కరణి నూతనకుశోత్కరముఁ గూర్చి
యపవర్గఫలసిద్ధి హదనైనఁ జేపట్టు కైవడి బహుఫలోత్కరము లొడిచి

తే. యోగయాగంబు సలుపుచో నూర్మిపశువి,శసన మొనరించుటకు యూపసమితిఁ దెచ్చు,
భాతిసమిధలుగొని మహాప్రాజ్ఞుఁడతఁడు, వచ్చె లేఁబగటి కినిజావాసమునకు.

క. విహితమతిం బరిచారక, సహస్ర మయి పితృయుగంబు సంభావించున్
గృహమేధివతంసము నిజ,మహిళామణి యప్రతీపమతిఁ దోడ్పడఁగన్. ౧౭

సీ. ఆపాదమస్తంబు నంటు నూనియఁ గాంచి నయముగా నుద్వర్తనం బొనర్చి
జలకమార్చు నఖంపచస్వచ్ఛజలములఁ దడియొత్తు గడు మెదుగుడులఁబొదవి

బున = సమాధితీరిన పిమ్మట. సత్యాప్రియ = కృష్ణునియొక్క. అంతర్నయనము = లోచూపు—యోగదృష్టి తహతహ—తమకము||౧౪||బాహ్యగతిన్ = బయటిసంచారమునందు. పచరించి=ప్రసరింపఁజేసి. పలుచ = అలక్ష్యము మై వదలించి = దేహమును ఆసనబంధమునుండి సడలవిడిచి. శక్తులన్ = ఇచ్ఛాదిశక్తులను ||౧౫|| మెలఁకువన్ = మెలఁకువతో. హృదయసంపుటిన్ = మనస్సనెడిపెట్టె యందు. కుశోత్కరము = దర్భలసమూహమును. అపవర్గ = మోక్షముయొక్క. హదను = సమయము. ఊర్మిపశువిశసనము = (ఆఱు) ఊర్ములు అను పశువులను చంపుటను. యూపసమితిన్ = యాగపశువులఁగట్టెడికంబము సమూహమును భాతిన్ = విధమున. లేఁబగటికిన్ = తెల్లవాఱి పదిగడియల ప్రొద్దెక్కినప్పటికి. నిజావాసమునకున్ = తనయింటికి ||౧౬|| పరిచారకసహస్ర మయి = పరిచారకులయొక్క సహస్రముకలవాఁడై — అనేక పరిచారకులమాఱు తానే అయి. పితృయుగంబున్ = తల్లిదండ్రులను ఇద్దఱను గృహమేధివతంసము = గృహస్థులలో శ్రేష్ఠుఁడు. మహిళామణి = స్త్రీరత్నము. అప్రతీపమతిన్ = అనుకూలబుద్ధితో ||౧౭|| ఆపాదమస్తంబు = తల మొదలు కాళ్ళదాఁక. ఉద్వర్తనంబు = నలఁగు జలకమార్చున్ = స్నానముచేయించును. నఖంపచ = గోరు వెచ్చనైన. మెదుగుడులన్ = మెత్తనిగుడ్డలతో. లఘుధౌతవసనపల్లవములు = తేలికలై పరిశుద్ధము

లఘుధౌతవసనపల్లవములు గట్టించు, శిరసార్చ్చ మృదులీల సురఁటి విసర
చేయూఁత యొసఁగి వేంచేయించులోనికి, ద్వారావతిగలంటిఁ దాన యొసఁగుఁ

తే. దెలుపు సంధ్యాసమాధివిధిప్రయుక్తి, నగ్ని వేల్పించు విష్ణుసహస్రనామ
పార మొనరించుతఱిఁ దోడుపడుగురునకు, కవలువోకుండఁ(బుత్త్రిఁ)డోకలువకంటి!

తే. చూపుచాలమి వివిధరూపోపకరణ వితతిఁ దడవాడుజనకునానతి శిరమునఁ
దాల్చి నిద్దంపుబుద్ధిఁ దద్దారకుండు, చక్రహస్తార్చ్చనమున కుపక్రమించు. ౨౦

సీ. అభిషేక మొనరించు నాకాశవాహినీజననకారణపాదజలరుహునకు
వైచుఁ దోమాలియ వైజయంతీకాంతివలయితవక్షఃకవాటునకును
గౌశేయ మర్పించుఁ గాంచనమయపటపల్లవారుణకటిబంధురునకుఁ
జందనం బలఁదు నీళేందిరాకుచకుంభసంగికుంకుమపంకిలాంగునకును

తే. రత్నహారంబు సాతు నిర్యత్నసిద్ధ,కౌస్తుభోదర్చిరభిరామకంధరునకు
ధూపకల్పన మున్నుగా దీపమిచ్చుఁ దెరవ యాతఁడు త్రైలోక్యదీపకునకు. ౨౧

క. నిడుదచిగురనఁటియాకున, నిడి వివిధాన్నములు భూసురేశ్వరుఁ డొసఁగున్
బడి ఘంట మొరయఁజేయుచు, జడనిధితల్పునకుఁ బూర్ణసంకల్పునకున్. ౨౨

క. భూమిసురసూతి సాలగ్రామశిలావారిఁ గంబుగర్భస్థము ది
వ్యామోదశ్రీతులసీ,కోమలదళసురభితంబు గురునకు నొసఁగున్. ౨౩

మ. తిరువారాధన మిట్లొనర్చి ధరణీదేవాన్వయశ్రేష్ఠుఁ డా
హారి కర్పించుటఁ బావనంబు లగుకళ్యాన్నంబులున్ నేతులున్

లైన చిగుళ్లవంటి వస్త్రములను. సురఁటి = విసనకఱ్ఱ. ద్వారావతి గళంతిక = ద్వారముతోడిముక్కుగల గిండి చెంబుచు అనగా జారిచెంబును. కవలువోకుండక = ముందు పఠించిన(?)గి మరల పారమునందుఁగలయకుండ ||౧౯|| తడవాడు = తడవుకొను. ఆనతి = ఆజ్ఞ. నిద్దంపు = ప్రేమతోడి. తద్దారకుండు = ఆచిన్న వాఁడు. చక్రహస్తార్చ్చనమునకున్ = విష్ణుదేవుని ఆరాధనమునకు ||౨౦|| ఆకాశవాహినీ = మిన్నేటి యొక్క. తోమాలియ = వనమాల. వైజయంతి = వైజయంతి యనెడి పూమాలికచేత. కౌశేయము = పట్టుపచ్చడము. కటి = నడుముచేసి. బంధురునకున్ = ఒప్పిదమైనవానికి. సంగి = అంటిన. పంకిల = అడుసైన. సాతున్ = ధరింపఁజేయును. నిర్యత్న...ధరునకున్ = యత్నములేకయే సిద్ధించిన కౌస్తుభమణియొక్క మిక్కుటపు ప్రకాశముచేత మనోజ్ఞమయిన మెడగలవానికి ||౨౧|| అనఁటి = అరఁటి. బడిన్ = వెంబడిని. మొరయఁజేయుచున్ = వాయించుచు. జడనిధి = సముద్రము ||౨౨|| కంబుగర్భస్థమున్ = శంఖములో పోయఁబడినదానిని. దివ్యామోదశ్రీ = మంచివాసనయొక్క కలిమిగల. సురభితము = పరిమళము కలుగఁజేయఁబడినది. గురునకు = తండ్రికి ||౨౩|| తిరువారాధనము = దేవతార్చ్చనము. పూపములు = పిండివంటలు. సెట్టనన్ = సమృద్ధిగా ||౨౪|| అఖిల = పటుత్వములేని. జనయిత్రి

వరుగుల్ చేరులు పప్పు లప్పడములుఁ దాలింపులుం బూపముల్
పరమాన్నంబులుఁ బెట్టు నెట్టన భుజింపన్ దల్లికిం దండ్రికిన్. ౧౪

వ. ఇట్లతివృద్ధులు శిథిలబుద్ధులు నగు జనయిత్రీజనయితలఁ గని మని నడచుచు నడుగులకు మడుఁగు లొడ్డుచు నడుగునెడఁ బులిజున్నెనియుం దెచ్చియిచ్చుచు నిచ్చఁ గ్రొత్తయగుమచ్చికం గచ్చువదలక గోము మెఱసి యోమనగాయలంగా నోముచుఁ గాలోచితంబు లగు నోములు నోమించుచు సద్ధరామరనందనుండు జగదభినందితుండై యుండి వెండియు. ౧౫

క. పరలోకావాససుఖా, దరపరతం జనినతల్లిదండ్రుల కొసఁగెన్
గురుభక్తి నిగుడుకొడు కతి, కరుణామతి గంగ నస్థి గయఁ బిండంబున్. ౧౬

క. ప్రేయసివలనఁ బ్రబోధవి, ధేయమతులఁ సుతుల గాంచి తీర్చెఁ బితౄణం
బాయయ్య తదీయం బగు, ప్రాయపుఁబొద్దంతఁ గొంత పడమరఁదిరిగెన్. ౧౭

క. భాషావిభునిభుఁ డమ్ముని, యీషణదూషణ మొనర్చి యిలు మఱచి మదిన్
శేషఫణిశయనుఁ గను నభి,లాషోన్నతిఁ జేయుఁ దప మిలాధరతనయా! ౧౮

సీ. మిసిమింతుఁడునుగాక వసియించుఁ గుత్తుకబంటినీరను బుండువంటిచలిని
మోముదమ్మికిఁ దేటిమొత్తమై పొగపర్వ వ్రేలు గ్రిందలగాఁగ వృక్షశాఖ
వేరు వెల్లఁకి కాయ గూర పం డని కోరి కుదరాగ్ని గాడ్పుచే నుజ్జగించు
నేచి యీచెవిగాడు పాచెవిఁ బోవంగ నుబ్బి లింగముఁబోలెనుండు నెండ

తే. నంతరాయాన్ధకారంబు లలమికొనిన, నడచు నిజధైర్యసూర్యోదయంబుచేత
దానవారినిగుఱిచేసి తనకు బోదు, నాకుఁ బోదని నమ్మి సుశ్లోకుఁ డతఁడు,

ఉ. ఓ గజరాజగామిని! మహోగ్రపునోములు నోఁచుచున్న య
య్యోగివరేణ్యునేమమున నుల్లము వెన్నవలెం గరంగ హృ

జనయితలన్ = తల్లిదండ్రులను అడుగులకు మడుఁగులొడ్డుచు = క్రిందపడవనీయక (జాతీయము) మచ్చికన్ = మరులుచేత కచ్చు = ప్రీతి గోము = ప్రేమ మెఱుఁగమి ఓమనగాయలంగాన్ — చేతుల మీఁదనే త్రిప్పటగా ఓముచున్ = పోషించుచు జగదభినందితుండు = లోకులచేతఁ బొగడఁబడిన వాఁడు ||౧౫|| పరలోకావాసఁ సుఖాదరపరత = లోకాంతరమునకు వెళ్లిన ||౧౬|| ప్రేయసి = ప్రియురాలు — పెండ్లాము ప్రబోధవిధేయ మతులన్ = విశేషజ్ఞానము వినయము వీనితోడిబుద్ధిగలవారిని. పితౄణము = పితృదేవతల ఋణమును ||౧౭|| భాషావిభు = బ్రహ్మతోడ. ఈషణ = పెండ్లాము బిడ్డలు ధనము వీనియందలియాశను. ఇలాధ తనయా! = పార్వతీ ||౧౮|| మిసిమింతుఁడు = అలసినవాఁడు. క్రిందల = తలక్రిందు. ఉజ్జగించున్ = పోఁగొట్టును — అణఁచును. గాడ్పు = గాలి అంతరాయాంధకారంబులు = విఘ్నములనెడిచీఁకట్లు = తనకుఁబోదు, నాకుఁబోదు, అని = తపముచేయుట తనకు, వరమిచ్చుట దేవునికి తప్పదని (సామెత) ||౧౯|| నేమమునన్ = నియమముచేత. హృద్రాగ సమగ్ర గోపవనితా జనతాపరిరంభ సంభ్రమోద్యోగకళా ప్రవర్తికిన్ = అతిశయించిన ప్రేమతో మంద

ద్రాగసమగ్రగోపవనితాజనతాపరిరంభసంభ్రమో
ద్యోగకళాప్రవర్తికిఁ జతుస్స్మితవంచితధూర్తకీర్తికిన్. ౩౦

సీ. యతిమనోగృహదీపికాంకూర మగులీల గోవర్ధనాచలగుహ మెలఁగుచు
గిరికూటతటరటత్కేకిరాజమురీతి రాధ చన్గవఁబూఁద వ్రాలి నగుచుఁ
జిత్రాభ్రములనేఁ సుత్రాముకైవడిఁ బలువన్నెయాలమందల మెలఁపుచుఁ
గమలాసనమధ్యకలహంసవిభుభాతిఁ గూర్మినెచ్చెలిపిండు గొని చెలఁగుచుఁ

తే. జన్మబింబంబునకు మృదుస్వనముగ నవ్వు, రచనసంజ్ఞాన్వీక్షమూఁదుచు వొనర్చు
న పటలన్నియుఁ జాలించి యరిగెఁ దపసి, పద్మశాలలకు దేవకీతర్ణకంబు. ౩౧

చ. లలితశిరీషపుష్పమృదులంబులు నీ చరణంబు లక్కటా
యిల యిది రూక్ష మిట్టు లలయించుట గా దని ప్రార్థనామృదూ
క్తులు సెలఁగంగ వెన్ పొదివి తొల్చదువుల్ తగువిన్నపంబులం
బలుమఱుఁ జేయుచందమున బంగరుటందియ లుగ్గడింపఁగన్. ౩౨

క. మెత్తగ నూఁటినచుట్టుం, గత్తిన్ మధుకైటభోరుకంధరము లలనా
వొత్తిన హత్తినచెన్నుం, దిత్తులక్రియఁ దొడలయుద్దతిత్తులు వ్రేలన్. ౩౩

క. మాయావృతుఁ డగునాత్మని, సోయగమునఁ దెగడుతీఁగసోగలు ముచ్చ
ట్టై యునికి నంగరహితం, బయ్యెన్ గాకున్న జఘన మభిరామ మగున్. ౩౪

క. ఇట నభ మిట భూవలయం, బిట బలిసద్మంబు నుండునిరవు లని యనన్
బటువు లగువళులచెలువునఁ, బుటపుటనై యున్న చిన్నిబొజ్జ గదలఁగన్. ౩౫

చ. తులసికిఁ బచ్చరాకుదుర తోయదవాహనరత్నవేది య
క్కలిమిమెఱుంగుఁబోఁడికిని గౌస్తుభఘర్మగభస్తికిన్ నభ

ప్రోయాంద్రలను కాఁగలించు కళలో నేర్పుకలవానికి ధూర్త = మోసపు ||౩౦|| దీపికాంకూరము = చిగురుమొగ్గవలెఁ దోఁచెడిదీపము. రటత్ = కేకలు వేయుచున్న వ్రాలి = ఒఱఁగి. చిత్రాభ్రములన్ = నానావర్ణములుగల మేఘములను సుత్రాముకైవడిన్ = ఇంద్రునివలె. మెలఁపుచున్ = త్రిప్పుచు—కాచుచు పిండు = సమూహము చెలఁగుచున్ = సంతోషించుచు. రచనన్ = విధమున. దేవకీతర్ణకంబు = దేవకీదేవిబిడ్డ—కృష్ణుఁడు ||౩౧|| శిరీష = దిరిసెనపు మృదులంబులు = మిక్కిలి మెత్తనివి. రూక్షము = కఠినము కాదు = తగదు. వెన్ పొదివి = వెంబడించి. తొల్చదువులు = వేదములు. ఉగ్గడింపఁగన్ = ప్రమోఁగఁగా ||౩౨|| నూఁటిన = పదును పెట్టిన హత్తిన = అంటిన. చెన్నుందిత్తులక్రియన్ = అందమైన సంచులవిధమున తొడల యద్దతిత్తులు = తొడలప్రక్కలనున్న గ్రచ్చకాయల సంచులు ||౩౩|| మాయావృతుఁడు మాయచేత ఆవరింపబడినవాడు. సోయగమునన్ = అందముచేత. తెగడు = తిరస్కరించు ||౩౪|| బలిసద్మంబు = పాతాళము ఇరవులు = చోట్లు. బటువులు = గుండ్రనివి. వళులచెలువునన్ = ముడుఁతలయందముచేత పుట పుటనై = క్రమముగా పెరుఁగుచున్నదై ||౩౫|| పచ్చరాకుదుర = పచ్చలు కావిన కుదురు. తోయద వాహనరత్నవేది = ఇంద్రనీలమణులయరుఁగు.

స్తలము ననంగఁ బొల్చి నిరతంబు కృపావిభవంబు నింటికో
ర్తలువుఁ దలంపుసేయుచు నురంబు గరంబు పరిస్ఫురింపఁగన్ ౩౬

క. కలుషఖగవధవిధానా, కలితఘుటికలనఁగ గ్రచ్చకాయలు వలచే
నెలకొను నల జిలిబిలివ, న్నెలవన్నెలసంచి నిండి యింపలరారన్. ౩౭

క. లలితనిజవామకరతల, కలితకనత్కంబుకాంతి కలకల నవ్వన్
గలువల చెలిగిలిగింతల, నలు వగుకాలన్ బిసాళినలువగుకాలన్. ౩౮

క. నిజధైర్యౌదార్యములను, గజములకుం బాడమునిడుదకరములుఁబోలెన్
భుజములు పోషితభక్తవ్రజములు కరవిజితపుష్కరజములు పొదలన్. ౩౯

క. వదనైకస్తంభకనక, సదనము సిరికొఱ కొనర్చు స్రష్టనిలువు న
మ్మొదలింటికిశంఖశంకువో, యిది యనఁగాఁ గంబుకంఠ మింపు వహింపన్. ౪౦

క. బింకపుప్రాఁతలవాతెర, మంకెనపూఁదేనె తేట మానక పైఁబై
నింకఁగ నింకఁగఁ బల్మఱుఁ, బంకించుటఁబోలె మోవిబచ్చెన పెచ్చున్. ౪౧

క. తళుకుమొగము నెలపదకము, నెలవున నిడుదీరు గాఁగ నిలిపినయాఖం
డలనీలకళికక్రియ నిట్టల మై స్ఫుటనాసికాపుటము దీపింపన్. ౪౨

తే. తళుకుఁజెక్కులు మకరకుండలకలాప, మరకతద్యుతిరించోళి హరిణలక్ష్మ
మండలంబుల లాంఛనమంజిమములు, గానిపించువిధంబునఁ గలయఁ బ్రాఁక.

చ. తరళమసారసారనిభతారకముల్ సితపద్మపత్రబం
ధురములు రాధికాహృదయతోయజకోరక బోధనక్రియా

ఘర్మగభస్తికిన్ = సూర్యునికి నభస్తలము = ఆకాశప్రదేశము బోర్తలంపున్ = పెద్దతలంపును. పరిస్ఫురింపఁగన్ = చక్కఁగా ప్రకాశింపఁగా ||౩౬|| ఆకలితఘుటికలు = గ్రహింపఁబడినగుండ్లు. జిలిబిలి = చిన్న. వన్నెలసంచి = అందమైనతిత్తి ||౩౭|| లలిత = మనోజ్ఞమైన కలిత = కూడిన. కనత్కంబు = ప్రకాశించునట్టి శంఖముయొక్క కలువల చెలిగిలిగింతలన్ = చంద్రునిచక్కిలిగిలిగింతల చేత—సోఁకుటలచేత. నలువు = ఒప్పిదము కాలన్ = చంద్రకాంతమణులను. బిసాళినలువగుకాలన్ = ప్రకాశించునట్టి హంసలను ||౩౮|| కరవిజితపుష్కరజములు = అఱచేతులచేత జయింపఁబడిన తామరలు గలవి పొదలన్ = అతిశయింపఁగా ||౩౯|| సదనము = ఇల్లు స్రష్ట = బ్రహ్మ. శంకువో = మేకో ||౪౦|| బింకపు = నిక్కుగల. పంకించుట = పూయుట బచ్చెన = వర్ణము ||౪౧|| ఆఖండలనీలకళికక్రియన్ = ఇంద్రనీలపు మొగ్గవలె. ఇట్టలము = హెచ్చినది ||౪౨|| రించోళి = సమూహము. మంజిమములు = మనోజ్ఞతలు. కలయఁబ్రాఁకన్ = అంతటను వ్యాపింపఁగా ||౪౩|| మసార = ఇంద్రనీలమణులయొక్క. తారకములు = కంటినల్లగ్రుడ్లు. బంధురములు = ఒప్పిదములైనవి. బోధనక్రియా = తెలియఁజేయు వ్యాపారముచేత అర్కరుక్ = సూర్యకాంతిచేత, సక్త = పొందిన. కోణభాస్వరములు = కొనలచేత ప్రకాశించునవి. పక్ష్మములు = ఱెప్పలుగలవి, పాళిక =

తరుణతరార్కరుగ్విలసితస్ఫుటరక్తిమసక్తకోణభా
సర్వములు సూక్ష్మపక్ష్మములు వాలికకన్నులు చెన్ను మీఱఁగన్. ౪౪

తే. అలకతిమిరంబుతనుగప్పననుభయమున, ముఖసుధాసూతినను వెల్గుములికిఁ గూర్చి, సవదరించినసింగిణిచాయ నొసలి, వంకచూపునఁ దగఁ గఱివంకబొమలు.

కం. బలభిదుపలాద్రిమాళిన్, పలపలగాఁ గొమువు ముదిరపటలముపగిదిన్
లలితోత్తమాంగతలమున, జిలుగుం దళుకొత్తుచలిగిచిక్కము దనరన్. ౪౬

శా. దిగ్వాసుం డురుపింఛలాంఛితశిఖోదీర్ణుండు వర్షాపయో
ముగ్వర్ణుండు నవాంబుజాహితలతాముక్తాంగదుండున్ సుధా
రుగ్విస్మేరముఖుం డనంగశతజిద్రూపాధికుం డగ్రభూ
వాగ్వర్గోద్భవభూమి శ్రీవిభుఁడు శ్రీవత్సాంకవక్షుండు నై. ౪౭

కం. నోడువులపడఁతుక మగనికిఁ, బాడచూపనితనసురూపు పొడగనిపించెన్
జడనిధిశయనుఁడు కొంగున, ముడిచినమణి గాదె భక్తముఖ్యుల కెల్లన్. ౪౮

కం. నిగనిగని విదళకదళీ, యుగళి న్నగి జిగి నొలంకుసూరులఁ గని చొ
క్కుగదురఁ జేయుజగత్పతి, దగిలి కనుంగొనుచు మునిమదావళ మెలమిన్.

తే. విపులవీక్షణశక్తిచే వెండి, కుండలీంద్రతలిమాంగరుచిసుధ యొత్తి క్రోలి
సంతతవ్రతకల్పనాజాయమాన, దుస్తరక్లేశ మంతయుఁ దొలఁగఁ ద్రోచి ౫౦

దీర్ఘములైన ||౪౪|| అలకతిమిరంబు = ముంగురులనెడి చీఁకటి. సుధాసూతి = చంద్రుఁడు నను వెల్గుములికిన్ = కొంచెపుప్రకాశమనెడి బాణమును సవదరించిన = పట్టిన సింగిణిచాయన్ = వింటివిధమున. కఱ = నల్లనైన ||౪౫|| బలభిదుపలాద్రిమాళిన్ = ఇంద్రనీలమణులకొండకొమ్మనందు, పలపలగాన్ = విరళముగా ముదిరపటలము = మేఘసమూహము. లలితోత్తమాంగతలమున్ = మనోజ్ఞమయినతలమీఁద. జిలుగుందళుకొత్తు = కొంచెపు వెలుఁగుదోఁచునట్టి ||౪౬|| దిగ్వాసుండు = దిగంబరుఁడు ఉరు...దీర్ణుండు = గొప్పనెమిలిపించెచేత గుఱుతిడఁబడినసిగచేత అధికుఁడు. వర్షాపయోముగ్వర్ణుండు = వానకాలపు నల్లమబ్బువన్నెగలవాఁడు నవాంబుజాహితలతాముక్తాంగదుండున్ = క్రొత్త (లేఁత) చంద్రరేఖవంటి ముత్యాలభుజకీర్తులుగలవాఁడు. సుధారుగ్విస్మేరముఖుండు = చంద్రుని వలె వికాసమునొందినముఖముగలవాఁడు. అనంగ...ధికుండు = మన్మథులను అనేకులను జయించెడి చక్కఁదనముచేత అధికుఁడు అగ్రభూవాగ్వర్గోద్భవభూమి = తొలిపలుకులు అనఁగా వేదములు పుట్టిన చోటు ||౪౭|| నోడువులపడఁతుక = సరస్వతి పొడగనిపించెన్ = చూపెను ||౪౮|| విదళ = ఆకులు లేని. జిగినొలఁకు = కాంతి అతిశయించెడి చొక్కుగదురన్ = పరవశత్వముకలుగఁగా. మదావళము = ఏనుఁగు—శ్రేష్ఠుఁడు ||౪౯|| కుండలీంద్ర...సుధ = శేషశయ్యయొక్క ప్రకాశమనెడి అమృతమును ||౫౦|| అగ్రావనిన్ = ఎదుట. ఇందీవిభున్ = లక్ష్మీభర్తను. అవిల = కలఁకఁబాఱిన.

ఉ. ఆవు నదల్చు పచ్చవెదు రంఘ్రియుగాంతరవీథి నూఁదియ
గ్రావనిఁ దేజరిల్లుకటిహస్తసమన్వితుఁ గౌస్తుభాంకు నిం
దీవిభు నింద్రనీలనిభదేహుఁ గనుంగొని హర్షవర్షధా
రావిలమానసుం డగుచు నమ్ముని కృత్యవిమూఢబుద్ధి యై. ౫౧

చ. విలిఖితమో శిలాకృతియొ విస్మృతి రూపు వహించెనో యనన్
జలనవిదూరుఁ డయ్యెఁ దొలుసావిపయోధరధారఁ దోఁగు న
య్యల తళుకొత్తుక్రొత్తపులునేపున వే పులకల్ తనూలతన్
మొలవఁగ నున్న నవ్వి యదుముఖ్యుఁడు తాపసముఖ్యు నిట్లనున్. ౫౨

ఉ. నిచ్చలు నిచ్చలోఁ బొదలు నీపితృభక్తికి జ్ఞానశక్తికిన్
మెచ్చితి నిచ్చితిం గరము నీయెః నీయెడ యేల? వేఁడుకొ
మ్మిచ్చెదఁ జెచ్చెరన్ వలయునీప్సితముల్ శతమేని దీన నే
పొచ్చెము నొచ్చెముం బొరదు భూసురకేసరి! నమ్ము నావుడున్. ౫౩

శా. భస్మోద్ధూళనపాండురంగము రమాప్రాణేశుపాదద్వయిన్
విస్మేరాంబుజగామిహంస మిది నా వే వ్రాల్చుచున్ లేచి "దే
వాస్మాకం శరణం త్వమేవ గతి రన్యో నాస్తి దుర్వాసనా
పస్మారం హర" యంచుఁ బల్కె మఱియున్ భక్తుండు భక్తిస్పృహన్, ౫౪

సీ. పొదలు నీపొక్కిటిపువ్వుకాన్పునఁ గదా, పెనుమాయ పిల్లలఁ బెట్టు టెల్లఁ
బొడము నీ మొదలియూర్పులనేర్పులన కదా, చదువుసంధ్యలుగల్గి జగము మనుట
కెరలు నీయడుగుఁదామరల తేనియఁ గదా, పాపంపుఁబెనురొంపి పలుచనగుట
పొనఁగు నీ తెలిచూపుపస గదా యిది రాత్రి, యిదిపగలను మేర లెఱుఁగఁబడుట

కృత్య = తాను చేయఁదగిన కార్యములయందు ||౫౧|| విలిఖితమో = వ్రాయఁబడినదో—చిత్తరువో. విస్మృతి = స్మృతిలేమి. తొలుసావిపయోధరధారన్ = తొలకరిమబ్బువలని నీటిధారలచేత. తోఁగు = తడియు. తళుకొత్తు = ప్రకాశించు పులునేపునన్ = గడ్డియొక్క యాధిక్యముచేత పులకలు = గగుర్పాటులు ||౫౨|| ఇచ్చలోన్ = మనసునందు ఇచ్చితిం గరము = అభయహస్తము నిచ్చితిని. ఎడ = అవకాశము ఈప్సితములు = కోరికలను, పొచ్చెము = తక్కువ ఒచ్చెము = అనుమానము ||౫౩|| ఉద్ధూళన = దుమ్మెగయఁ బూయుటచేత. విస్మేరాంబుజగామి = వికసించినతామరను పొందునది. అస్మాకంశరణంత్వమేవ = నాకు రక్షకుఁడవు నీవే. గతిః = దిక్కు. అన్యః = ఇతరము. నాస్తి = లేదు. దుర్వాసనాపస్మారంహర = చెడ్డవిషయాపేక్షయనెడి పిచ్చినిపోఁగొట్టుము. స్పృహన్ = ఇచ్ఛచేత ||౫౪|| పొదలు = వర్ధిల్లు. కాన్పునన్ = ప్రసవముచేత. ఊర్పుల = శ్వాసముల. కెరలు = అతిశయించు తెలి = తేటయైన. భవనఘటనకున్ = ఇల్లుకట్టుటకు. నిట్టనిలుచున్కి = నిలువున నిలిచియుండుట. నెట్టుకొనియెన్ = అతిశయించెను—తేటపడియెను. గెంటు

తే. భవనఘటనకు మొదలికంబమునుబోలె, భువనములకెల్ల నీ వాదిభూతుఁ డగుట
నిట్టనిలుచున్కి చేఁగాదె నెట్టుకొనియె, గెంటుఁ గుంటును లేక లక్ష్మీకళత్ర! ౫౫

చ ముదమున సోమకాసురుఁడు మ్రుచ్చిలి యచ్ఛల మారఁగొన్న ప్రాఁ
జదువులు తెచ్చి తజ్జరరసాంద్రతరాంత్రము లంట నంటు బల్
గదురు దొలంగఁ గీర్తి యనుగంగఁ దొలంచి విధాతృవిస్ఫుర
ద్వదనసరోజగంధకలితంబులు చేసితిగా జగన్నిధీ! ౫౬

ఉ. కోపనశాపనవ్యశిఖి గోర్మసఁగం గసుగంది మ్రంది తి
త్తాపము నాఁప లేక తిమిధామజలభ్రమిఁ గూలి తూలుజం
భాపహరాజ్యలక్ష్మి వెర వారఁగఁ దేల్చవె యీఁత కాయయై
పై పృథుకర్పరం బమర నాశ్రితరక్షణ దక్షిణేక్షణా! ౫౭

ఉ. ఆ పెనువెల్లిఁ ద్రెళ్లు మకరాకరమేఖల నీవు దేర్చి య
ష్టాపదటంకవిభ్రమవిడంబిని యీ నిజదంష్ట్రిఁ గూర్చుతి
ద్రూపము దీపితం బగు సరోరుహలోచన! సప్తజిహ్వాజి
హ్వోపరిభాగధూమవలయోపమ మై విలయోపలబ్ధులన్. ౫౮

చ. అలఘుజగద్విషద్విపఘటాంకుశశాతనఖాంకురాగ్రలాం
గలముల మున్ను నీ వసురఘస్మర! వైరిభూజాంతరాళజాం
గలమహిఁ జాలువట్టి పయిఁ గ్రొమ్మొదు నెత్తురు నీరు వెట్టి యం
దలుకవె కీర్తిపూర్తికలమాంకుర మింద్రరమాఫలార్థివై. ౫౯

= కదలిక. కుంటుతగ్గు ||౫౫|| అచ్ఛలము = ఉత్సాహము. ప్రాఁజదువులు = వేదములను. ఆంత్రములు = ప్రేగులు బల్గదురు = అధికమైనసీచుగబ్బు తొలంచి = కడిగి. విస్ఫురత్ = వికసించుచున్న ||౫౬|| కోపనశాపనవ్యశిఖి = కోపస్వభావముగల దుర్వాసుని శాపముచేనైన క్రొత్తనిప్పు. గోర్మసఁగన్ = మిక్కిలి రేఁగఁగా. కసుగంది = మిక్కిలితపించి మ్రంది = సోలి. తిమిధామజలభ్రమిన్ = సముద్రజలముయొక్క తిరుగుడునందు తూలు = చలించు జంభాపహ = ఇంద్రునిదైన. ఈఁతకాయ = ఈఁదుటకు అనువుగానుంచుకొనెడు ఎండుసొరకాయ. కర్పరము = వీఁపుచిప్ప. దక్షిణేక్షణా = దాక్షిణ్యముతోడి చూపుగలవాఁడా! ||౫౭|| మకరాకరమేఖలన్ = భూమిని. అష్టాపదటంకవిభ్రమవిడంబిని = బంగారుసునఅతుకునట్టి యులీయొక్క విలాసమును పోలినది. సప్తజిహ్వా = అగ్నియొక్క. జిహ్వోపరి = నాలుకలైన మంటలకొనలందు. విలయోపలబ్ధులన్ = ప్రళయములు కలుగునప్పుడు ||౫౮|| అలఘు... లాంగలములన్ = అధికులైనలోకశత్రువులనెడి యేనుఁగుల గుంపునకు అంకుశములై వాఁడులైనగోళ్లకొనలనెడి నాఁగేళ్లచేత. అసురఘస్మర = అసురులను నశింపఁజేయువాఁడా! వైరి—మహిన్ = పగవానిరొమ్ము అనెడి అడవినేలను. చాలువట్టి = చాళ్ళేర్పడదున్ని. కలమాంకురము = వరిమొలక ||౫౯|| కొండిక = చిన్న ||౬౦|| కఠోర = కఠినమైన. గళద్రుధిరారుణా

క. దండితబలి వై జగములు, నిండఁ బెరుఁగుచున్న వేళ నీయడుగున భూ
మండల మతిసూక్ష్మాకృతి, గొండికమచ్చయును బోలెఁ గొమరొందు హరీ!

ఉ. మాతృకరోరకంఠబిలమార్గగళద్రుధిరారుణాననం
బై తళుకొత్తుదోఃపరశుహంసికి మేఁత యొసంగవే రిపు
వ్రాతలనాథ మేచకకచాకుచహారమృణాళనాళసం
ఘాతము నూతనైణమదకర్దమవర్ధనసంప్రభూతమున్. ౬౧

ఉ. దారుణబాణపాతమదధారలు గాఱఁగఁ గ్రాలుదోర్ధను
ర్వారణరాజుఁ గొల్చి దశవక్త్రముఖాంబుజవాటిఁ గూల్చి బృం
దారకహృత్సరోజములు దాననచేసి వికాసమానరా
కారత నొందఁ జేసినప్రగల్భత నీక తగుఁ దగుఁ హరీ! ౬౨

మ. వికటోత్తంభితసీరభోగపటలీవిస్ఫూర్తిమన్మూర్తికం
చుకనిర్మోకభయానకంబు వికృతాశుక్ష్వేళ మగ్నిచ్ఛటా
వికిరత్క్రూరనిరీక్షణంబు నగునీ వేషంబు శేషానుకా
రికళన్ గ్రాలదె! క్రోలదే! సమదవైరిప్రాణవాతూలముల్. ౬౩

ననంబు = కారుచున్న నెత్తుటిచేత ఎఱ్ఱనైన మొగముగలది. దోఃపరశుహంసికిన్ = చేతులయందలి గండ్రగొడ్డలియనెడు ఆఁడుహంసకు మేచకకచా = స్త్రీలయొక్క. ఏణమద = కస్తూరియనెడి. కర్దమవర్ధనసంప్రభూతమున్ = బురదయందువర్ధిల్లునదియయి పుట్టినదియును ||౬౧|| దారుణబాణపాత మదధారలు గాఱఁగన్ = క్రూరములైన బాణములు పడుటయనెడి మదజలధారలు కారుచుండఁగా. క్రాలు = ప్రకాశించునట్టి. దోర్ధనుర్వారణరాజున్ = భుజములయందలివిల్లనెడియేనుఁగుల రాజును. కొల్చి = పురికొలిపి. దశవక్త్రముఖాంబుజవాటికన్ = రావణునివైనముఖములనెడి కమలములవరుసను. బృందారకహృత్సరోజములు = దేవతలమనస్సులనెడి కమలములు. వికాసమానరాకారతన్ = వికాసముచేత అతిశయించిన యాకృతికలిగినతనమును ప్రగల్భత = నేర్పరితనము ||౬౨|| వికట = వంకరైన ఉత్తంభిత = మీఁదకెత్తఁబడిన. సీరభోగపటలీ = నాఁగేలనెడి పడగలయొక్క సమూహముచేత. విస్ఫూర్తిమత్ = ప్రకాశించుచున్న మూర్తి = ఆకృతి. కంచుకనిర్మోకభయానకంబు = కుబుసము విడుచుటచేత భయంకరమైనది. వికృతాశుక్ష్వేళము—వికృత = వికారమైన ఆశు = వడితోడి. క్ష్వేళము = విషముగలది; సింహనాదముగలది అని అర్థాంతరము. అగ్నిచ్ఛటావికిర క్రూరనిరీక్షణంబు = నిప్పులసమూహమును వెదచల్లునట్టి క్రూరమైన చూపుగలది. శేషానుకారి = శేషునిఁ బోలుచున్న కళన్ = ప్రకాశముచేత. క్రాలదె = ప్రకాశింపదా. క్రోలదే = త్రాగదా. సమదవైరిప్రాణవాతూలములు = మదముతోఁగూడిన శత్రువుల ప్రాణవాయువులను ||౬౩|| లంఘనపు రాయిడిన్ = దాఁటిపోవునట్టి యుపద్రవముచేత. నెట్టన్ = మిక్కిలి. పుతపుతమంచున్ = అదురుచు

చ. ప్రతిదిన కేశలుంఛనవురాయిడి నెట్టన బట్టగట్టి పైఁ
బుతపుత మంచు నున్నకుఱుబోడతలన్ ధరియింప నోడియున్
సతిముగ సొమ్ముగాన నిడఁ జాలవుగా శిఖిపింఛవల్లి సౌ
గతమతధుర్య! దాని గటిఁ గట్టుము పుట్టము మిన్న కేటికిన్. ౯౪

చ. కలి హిమవేళ శోభనపుఁగమ్మవిరుల్ సకలంబు డుల్చి భూ
వలయవనంబుఁ గప్పికొని వర్తిలుజాడ్యపుటీఁద పర్వఁగా
నలరులకారులీల భవదాగమనం బటఁ గల్గ రోషపా
టల మగుసీకనుంగడలడాలు నగున్ జిగురాకునాకృతిన్. ౯౫

సీ. నీటిలోఁ జివుకక నిలిచి క్రమ్మఱుపూన్కిఁ, గరినకర్పరపుఁజూక్కానుబిగువు
దంష్ట్రి నెత్తినమహీతలపుగాడుపుఁజీర, యురుదారుకలనయం దుదయమగుట
పరులకుఁ దనకట్ల బలిమి చూపువిధంబు, పులిమిన నెత్రుగుగ్గిలపుసూనె
ద్వీపాంతరమునకుఁ దెగువమైఁ జనుపెంపు, చేముట్టునాఁగంటిజీనుతగులు

తే. సౌగతాగమమాలిమిశాస్త్రసరణి, వల్లువల్లనచిత్రధావనము గల్గు
నిన్నుఁదరిచేసి భవవార్ధి నిస్తరించి, దరిఁదఱియకున్నఁగలదె మోదముమురారి!

చ. లలితకళావళీమృదుపలాశపరీతసుధామరందపి
చ్ఛిలసుషమాప్రబోధగుణజృంభితపూర్ణసుధాంశుబింబపు

కుఱుబోడతలన్ = కుఱుచయైన బోడితలయందు. సతముగన్ = శాశ్వతముగ. శిఖిపింఛవల్లిన్ = తీఁగవంటి నెమిలిపురిని సౌగతమతధుర్య = బుద్ధుఁడా! పుట్టము = వస్త్రము ||౯౪|| కలిహిమవేళన్ = కలియుగమనెడి మంచుకాలమునందు శోభనపుఁగమ్మవిరులు = మేలులనెడివాసనతోడి పువ్వులను. డుల్చి = రాల్చి. భూవలయవనంబున్ = భూమండలము అనెడి అడవిని. వర్తిలు = ఉండునట్టి. జాడ్యపుటీఁద = మూఢత్వమనెడి చలిగాలి అలరుకారులీలన్ = వసంతఋతువు విధమున. అటన్ = అంతట. రోషపాటలము = కోపముచేత ఎఱ్ఱనైనది కినుంగడలడాలు = కడకన్నులకాంతి ||౯౫|| కర్పరపు = వీఁపుఁజిప్పయనెడి. గాడుపుఁ జీర = గాలికి ఎత్తెడుచాఁపగుడ్డ దారుకలనయందున్ = భ్రమానిపొందునందు. చేముట్టు — ఆయుధమైన. జీనుతగులు = లంగరు తగిలించుట. సౌగతాగమమాలిమిశాస్త్రసరణి = బౌద్ధమతాగమ మనెడి ఓడనడపుశాస్త్రరీతి వల్లువల్లనచిత్రధావనము = చక్కనైనవల్గితమనెడి విచిత్రమయిన గుఱ్ఱముదవుడు పాఱుట. తరిన్ = ఓడనుగా. నిస్తరించి = దాఁటి. దరిఁదఱియకున్నన్ = గట్టుచేరకుండిన. మోదము = సంతోషము — ఈ పద్యమునందు విష్ణుని దశావతారములను ఓడపరికరములుగా వర్ణింపఁబడియున్నవి. అందులకు అనుగుణముగా అర్థాంతర మూహించుకొనవలెను ||౯౬|| లలిత — ఆయతన = ఒప్పిదములైన కళలనమూహమనెడి మెత్తనిఆకులచేత చుట్టఁబడి యమృతమనెడి పూఁదేనెమీఁగడయొక్క మేలైనకాంతి విశేషమును తోఁపించెడి గుణముచేత రేఁగిన నిండుచంద్రునిబింబముయొక్క కొఱఁతలేని తెల్లనైన జలప్రదేశమును (పాలసముద్రము) ఇల్లుగాఁగలవాఁడా. షట్చరణేంద్ర... కంచుకా = శ్రేష్ఠమైన తుమ్మెద, నూతన

ష్కలసితపుష్కరాయతన! షట్చరణేంద్రన వేంద్రనీలకృ
జ్జలజలజాప్తజాజలనిజద్యుతివంచక! కాంతికంచుకా! ౭౭

క. ఉత్పత్తిస్థితివిలయో, త్పాదక విట్పలాహ్వాయోన్నత! సత్రా
జిత్పుత్రీశాతృష్ణగ్వ, గుప్తిబ సుఖదాపఘనవపుర్ఘనశాలీ! ౭౮
గ్రస్నీ, అండజాధీశవాహా! జగద్గేహా! దోర్దండచండారినిర్దారితారీ! నతా
ఖండలా! గండరింఖన్మణికుండలా!, పుండరీకేక్షణా! ప్రోవు వర్గ సుక్షణా! ౭౯

చ. అలికులభాగకుంతలము సందపుముద్దుమొగంబుఁ జేరలం
గొలువఁగవచ్చుకన్నులుఁ జిగుర్నగుమోవి మెఱుంగుఁజెక్కులుం
వలమురియట్టు లే మొసలివాగడపోఁగులు లోఁతుపొక్కిటం
మొలచిన తెల్లదమ్మి బలుమూఁపులు నీలవినీలదేహమున్. ౮౦

చ. కలిగినవాని ప్రా బలుకుఁగమ్మనియూర్పులవాని నెందునే
వెలుఁగునుగాని పెన్వెలుఁగు వెంబడినిం జనువాని నంతటం
వెలసినవాని నిం గనని వెంబరపుట్టువు జాతిపుట్టువుం
బలె గతి గానలేఁడు యతిమానసహంసక! కంసహింసకా! ౮౧

చ. ఛత్రితశేష! నా యెడఁ బ్రసన్నుఁడవయ్యెదవే; కృతోగ్రశ
త్రుత్రపమైనయాలలితరూపముతో నిచటం వసింపు మే
క్షేత్రము నెట్టితీర్థమును జెందనియున్నతిఁ బొందుఁగాక యీ
క్షేత్రము తీర్థముం గడుఁ బ్రసిద్ధిమహాహ్వయలబ్ధిఁ బొందుచున్. ౮౨

మయిన యింద్రనీలమణి, కాటుక, యమునానదియందలిజలము వీనిని తన కాంతిచేత తక్కువపఱచునట్టి దేహకాంతియనెడు కవచముగలవాడా ||౭౭|| ఉత్పాదక = కలిగించువదియైన. ఉన్నత = అధికుఁడా. సత్రాజి...శాలీ = సత్యభామయొక్క ఆశతోడిచూపులకు నిక్కపానము చేయుటవలని సుఖమునిచ్చునట్టి దేహమనెడి మేఘముచేత ఒప్పినవాడా ||౭౮|| జగద్గేహా = లోకమే యిల్లుగాఁగలవాఁడా. దోర్దండ...తారీ = కఱ్ఱలవంటిచేతులయందలి వాఁడియైన చక్రముచేత తెగనఱకఁబడిన శత్రువులుగలవాఁడా. నతాఖండలా = మ్రొక్కిన యింద్రుఁడుగలవాఁడా. గండరింఖన్మణికుండలా = చెక్కిళ్ళయందు నటించుచున్నరత్నముల చెవిపోఁగులుగలవాఁడా. సుక్షణా = మంచియుత్సవము గలవాఁడా ||౭౯|| అలికులభాగ కుంతలములు = తుమ్మెదలనుబోలిన ముంగురులు. చిగుర్నగుమోవి = చిగురును పరిహసించునట్టి పెదవి. వలమురియట్టు = శంఖమువంటి మెడ. లే మొసలివాగడపోఁగులు = కొత్తవైనమకరకుండలములు. తమ్మి = తామర ||౮౦|| వెంబరి = దుష్టునియొక్క. యతిమానసహంసక = యతులయొక్క మనస్సనకు హంసయైనవాఁడా ||౮౧|| ఛత్రితశేష = గొడుగుగాఁజేయఁబడిన శేషుఁడుగలవాఁడా. అయ్యెదవే = అయ్యెదుపక్షమున. కృతోగ్రశత్రుత్రపము = చేయఁబడిన క్రూరశత్రువులభయముకలది — క్రూరులైన శత్రువులకు భయముకలుగఁజేయునది. మహాహ్వయ

తే. క్షేత్రకులరాజ మైన యీక్షేత్రమునకుఁ, దీర్థకులరాజ మైన యీ తీర్థమునకు
నిఖిలసురనాథ! కర్తృత్వనియతిఁ బొదలి, యీవిభవసించుటయు వరంబిచ్చు
టనుడు.

సీ. అనుకంపపెనుమోపు గనుసొంపునకు వింత, చెలువంబు మొలిపింపఁ జిగురుమోవి
పవడంపుఁగొన దంతపఙ్క్తి ప్రభలు పుష్పి, తముగాఁగ హాగి పల్కు ధరణిదివిజ
నివహావరేణ్యు నోనిఖిలధర్మధురీణ!, యనుసట్లు భవదాహ్వాయము వహించు
ని తీర్థమున వసియించెద నగుచక్కు, నీకుఁ జేతఃప్రీతి నెలకొనంగ

తే. భీమఘర్మాంబుసంభూత భైమి నీదు, క్షేత్రమును తీర్థమును నిజోత్కృష్టసలిల
వేణి సంప్లావితమ్ము గావింపఁగలదు, నాకు నెంతయు నిష్టమొనర్పఁగడఁగి. ౭౪

వ. ప్రకటనుప్తాకారంబునం బశ్చిమాభిముఖుండ నై సర్వోత్తమత్వంబు నిర్వహింప
నే నిచ్చట ముచ్చటం దవిలి వర్తించెద. సకలక్షేత్రతీర్థోత్తమంబు లగు నీ
క్షేత్రతీర్థంబులుం బౌండరీకంబు లై పాండురంగాహ్వాయుండ నగునాకు నెక్కా
లంబును శ్వేతద్వీపసుధాసాగరంబులకంటెఁ బ్రియంబు లై నిత్యనివాసంబు లై
యత్యంతవిభవంబుల నభిరామంబు లయ్యెడు. నీకోరినయట్ల యిచ్చితి నని
యచ్చతుర్భుజుండు పుండరీకునిఁ జేకొనియె. ౭౫

శా. శీతాహార్యకుమారి! విస్మితులు లక్ష్మీజాని వాచంయమి
వ్రాతశ్రేష్ఠునకుం వరం బొసఁగి సాంద్రప్రీతి నవ్వేన మ
ద్వ్యతీర్థంబున నున్నవాఁ డిపుడు భుక్తికి ముక్తి నీఁజాలువి
ఖ్యాతిం దాల్చి విచిత్రరత్నచయరమ్యస్వర్ణహర్మ్యంబునన్. ౭౬

చ. నలువమొగింబు లెట్లు సృజన ప్రథమాహామునం దలిర్చు న
న్నలువున సిద్ధసాధ్యనరనాగమరుద్వరయోగిమండలీ
కలకలగుంభితంబు లయి కాంచనచారువు లైననాల్గువా
కిళుల వెలుంగు నున్నతనికేతన రాజమునం బ్రసన్నుఁ డై. ౭౭

లబ్ధికి = నాపేరుకలుగుటకు ||౭౨||౭౩|| అనుకంప = దయ. వింతచెలువంబు = క్రొత్తయందము
చక్కుక = చోటను. చేతఃప్రీతి = మనస్సంతోషము. భీమఘర్మాంబుసంభూత = శివునిచెమట
నీటివలనఁ బుట్టినది. నిజో—సంప్లావితమ్ము = తనదైనమంచినీటిపాయచేత చక్కఁగాఁ దడుపఁబడిన
దానిఁగా ||౭౪|| సుప్త = నిద్రపోయినవాని. తవిలి = ఆసక్తుఁడనై ||౭౫|| లక్ష్మీజాని = విష్ణువు. వాచం
యమివ్రాత = మునులసమూహమునందు భుక్తి = ఇహలోకసుఖము||౭౬||అన్నలువునన్ = అవిధమున.
మరుత్ = దేవతలు. మండలి = సమూహముయొక్క. గుంభితంబులు = కూడినవి. కాంచనచారువులు
= బంగారుచేత మనోహరములు. నికేతనరాజమునన్ = శ్రేష్ఠమైనయింటియందు || ౭౭ || ౭౮|| కంబు

తే. పుండరీకుండు క్షేత్రపాలుండుఁ గొలిచి,యుండ నవ్యక్తముఖ్యసంయుక్తుఁ డగుచుఁ
బాండురంగం డు భక్తకల్పద్రుమీల, నిష్టఫలసిద్ధిఁ దోరహత్తించు నింతి! ౭౮

క. ఆ కంబులలితకరు బుధ, కోకంబులపాలి హేళిఁ గొలుతు రబల! ము
ల్లోకంబులవారలు బరి, పాకంబుల నాత్మసుకృతపరికర మొప్పన్. ౭౯

వ. అర్ధయోజనవిస్తారంబును దదర్ధాయామసంయుతంబును నై కంబుకంధరునకు నాకుం బ్రియజనకంబై సనకసనందనాదిసజ్జనచింతితార్థప్రదం బై సర్వోత్తమంబైన యమ్మహాక్షేత్రరాజంబు పుష్కరంబునకంటెఁ ద్రిగుణంబును కేదారంబునకంటె షడ్గుణంబును వారణాసికంటె దశగుణంబును శ్రీశైలంబునకంటె ననంతంబును నై పుండరీకుని పేరం బౌండరీకం బన మహీమండలమౌక్తికుండలం బగుచు నుండు నప్పరమధామంబు నే నధిష్ఠించి. ౮౦

ఉ. ఆ యదుభర్త నాహలధరానుజు నానవనీతచోరు నేఁ
బాయనిభక్తితోఁ గొలుతుఁ బ్రత్యహముల్ గృహదైవతంబుగా
నోయరవిందకోరకసహోదరచారుపయోధరాఢ్య! ని
శ్శ్రేయసకాంక్షఁ దక్కొరులు చేరి భజింతు రనంగ నేటికిన్. ౮౧

క. ఇతరక్షేత్రస్థితదై, వతపూజలఁ గలుగుఫల మవశ్యముఁ గలుగున్
శతదశకగుణిత మైయూ, ర్జితమతిఁ దత్క్షేత్రపూజ సేయు నరునకున్. ౮౨

క. నరుఁ డెఱువది వేలేఁడు లి,తరదైవతదర్శనమునఁ దాఁ గనుఫలమున్
బొరయు నలవోకవలె శాం,కరి! యాక్షేత్రోత్తమంబుఁ గనుఁగొన్నంతన్. ౮౩

క. సకలక్షేత్రావాసము,నకంటె నం దునికి యొప్పు నరునకు మృగడిం
భకనయన! యేకదినవా,సకృతికి వేనోరకుఁ గాన సాయుజ్యంబున్. ౮౪

లలితకరున్ = శంఖముచేత ఒప్పుచున్న చేయిగలవానిని. బుధకోకంబుల = విద్వాంసులనెడి చక్రవాకపక్షుల. పరికరము = ఉపకరణము ||౭౯|| ఆయామ = వెడలుపుతోడ చింతితార్థప్రదంబు = కోరినదాని నిచ్చునది. త్రిగుణంబు = మూండంతలు షడ్గుణంబు = ఆఱంతలు, అనంతంబు = తుదలేనిది, ధామంబు = ఆలయము అధిష్ఠించి = ఉనికిచేసికొని ||౮౦|| అరవింద ... రాఢ్య = తామరమొగ్గలను బోలిన యొప్పిదములగు స్తనములుగలదానా! నిశ్శ్రేయసకాంక్షన్ = శుభమునందలి యపేక్షచేత. తక్కొరులు = తక్కినయితరులు. భజింతురు = సేవింతురు ||౮౧|| శతదశగుణితము = వేయంతలుగా పెరుగునది. ఊర్జితమతిన్ = స్థిరబుద్ధితో ||౮౨|| పొరయున్ = పొందును. అలవోకవలెన్ = అనాయాసముగ. శాంకరి = పార్వతీ! ||౮౩|| మృగడిభకనయన = జింకపిల్లకన్నులవంటికన్నులు కలదానా! సాయుజ్యంబు = మోక్షముకి ||౮౪|| దొరకు = కలుగు. భైషజ్యము = మందు. చిఱువాయనపు వేల్పుఁగొలము = చిల్లరదేవరలసమూహమును దుర్వాసనలఁ బెట్టుదొసఁగులు = దుష్టములయిన విషయాపేక్షలనెడి గొప్పయాపదలను. అధ్యాత్మవాసనన్ = తత్త్వవిచారాపేక్షచేత. అలఘుట =

సీ. దొరకు జన్మమునకుఁ బరమశైవజ్ఞ మా,నాల్పకసు గ్రాసాసమాధి యొకటి
చిలువాయనవు వేల్పుఁ గొలముఁ గొల్వక వాసు, దేవు నారాధించు తెలి యొకటి
దుర్వాసనలఁ బెట్టు బోసఁగులు విడఁదన్ని, యధ్యాత్మగానన నలరు నొకటి
యుర్విజీవుల కెల్ల నుదయించియుదయించి, తుది ముక్తిఁ బ్రొద్దు పుట్టువనవియొకటి

తే. కాలమున వచ్చునర్థులకాంతుయొక్కఁగొల్ల స్నానదానఁగలుగంగఁ జెరుగునొకటి
దుర్లభంబొట్టు లట్లతిదుర్లభంబు, మగువ! యక్షేత్రవాసులౌ మానవులకు. ౧౫

చ. వినవె యజస్రమున్ గులపవేళ తుషారోపహారఁగా గార్చి నే
త నెపరు వెట్టి వండుకలధౌతపుఁగూడు పసిండిపళ్ళ భో
జన మిడి యొండుచోఁ బడయఁ జాలెడుపుణ్య మగణ్యమైన ఘుటి
ల్లు నెలఁత! పౌండరీకమహిలో మెతుకొక్కటి పెట్టువానికిన్. ౧౬

మ. నియతిం బాతిక యెత్తు కాంచనముగానీ వెండిగానీ జగ
త్త్రయపూజ్యం బగుపాండురంగవసతిన్ దానంబు గావించువు
ణ్యయుతుం డుండు నఖండలీలఁ గలధౌతాహార్యపర్యాత్మక
ప్రియగేహంబులలో భవాంతరమునన్ బృథ్వీధరేంద్రాత్మజా!, ౧౭

శా. ప్రావారాజినరాజిఁ గంబళతతిన్ బట్టాంబరాళిన్ దయా
ప్లావస్నిగ్ధమతిన్ జలిన్ గృపణవిప్రశ్రేణిపైఁ గప్పఁ బో
యేవాఁడేనియు బౌండరీకమహిఁ వాఁ డిందుప్రభాకుందవి
శ్రీవిభ్రాజియశంబులం బొదువు ధాత్రీదిఙ్నభస్సీమలన్. ౧౮

ఆనందించుట. పదవి = భాగ్యము ॥౧౫॥ అజస్రమున్ = ఎల్లప్పుడును తుహినవేళన్ = అపరాహ్ణసమయమునందు. నేతిన్ = నేతితో. కలధౌతపుఁగూడు = వెండియున్నము పసిండి = బంగారు. ఒండుచోన్ = ఇతరస్థలమునందు. అగణ్యమై = ఎంచరానిదై, ఘటిల్లున్ = కలుగును. పౌండరీకమహిలోన్ = పుండరీకక్షేత్రమందు ॥౧౬॥ వసతిన్ = ఊనికిపట్టునందు కలధౌతాహార్యపర్యాత్మకప్రియగేహంబులలోన్ = శ్రేష్ఠమయిన వెండికొండగల (అనఁగా) వెండికొండనుబోలిన యిష్టములయిన యిండ్లయందు. భవాంతరమునన్ = ఇంకొక జన్మమునందు పృథ్వీధరేంద్రాత్మజా = పార్వతీ ॥౧౭॥ ప్రావారాజినరాజిన్ = తోలు ఉత్తరీయపు సమూహమును పట్టాంబరాళిన్ = పట్టువస్త్రముల సమూహమును. దయాప్లావస్నిగ్ధమతిన్ = మిక్కిలి దయచే నున్న బుద్ధితో. జలిన్ = చలికాలమునందు. కృపణ = దరిద్రులయిన. ఇందు ప్రభాకుందవిశ్రీవిభ్రాజియశంబులన్ = వెన్నెలమొల్లలకలిమిచేత వెలుఁగునట్టి కీర్తులచేత ధాత్రీదిఙ్నభస్సీమలన్ = భూమియొక్కయు దిక్కులయొక్కయు ఆకాశముయొక్కయు మేరలయందు ॥౧౮॥ వృత్రవిరోధి = ఇంద్రుఁడు. త్రవిష్టప స్థితిన్ = స్వర్గమునందలి యునికిచేత. కావు = కలుగవు. పత్రరథాధిప ధ్వజున్ = గరుడవాహనుని చన్నటి = నీచమయిన నీఁగు = తొలఁగు ॥౧౯॥

ఉ. వృత్రవిరోధిముఖ్యు లగువేల్పులుఁ బుట్టఁదలంతు రో లతా
గాత్రి! త్రివిష్టపస్థితిసుఖంబులు గావని కర్మభూమిపైఁ
బత్రరథాధినాథరథ శాంగ, వవత్సలుఁ బౌండరీకసు
క్షేత్రపరున్ భజించి తమ చెన్నఁటిపుట్టువు నీగుఁ గోరికన్ ౮౯

సీ. పితరు లుబ్బుదురు హవ్యగ్గతుల నాత్మకులోద్భవుం డెవ్వఁడేనియుఁ బౌండరీక
మునకు నేఁగకయున్నె యనియందు నొసఁగుహవ్యముఁ గవ్యమున మేయమై
ఫలించు
నవదరింపఁగ లేరు సాత్త్వికం బగు భావ, మే నొక్కఁడును దక్కనివల నవల
భక్తు లెవ్వరు రజఃప్రకృతి దాల్తురు కాన్ని, పౌండరీకేశు శాంబరికతమునఁ [గుఁ

తే. దలఁపమానసమునఁ గల్గుకలుషమడఁగుఁ, బొగడమాటలనగుదోషములుదొలఁ
గనుఁగొనఁగఁ జేతఁబుట్టునఘంబు లడఁగున మ్మహాక్షేత్రమునకు నెయ్యదిసమంబు.

సీ. కుఱుచలై గుమురులై గొనబులై లేఁ బాఁపఁ గొమ్మఁజుట్టినజడల్ గుమురుకొనఁగ
మెఱవులై మిట్టలై మిక్కిలి బటువులై, ప్రాలుకన్నులచెన్ను గబ్బు దేరఁ
జిక్కనై చెలువమై చిన్నదియై యొప్పు, మోము దంష్ట్రాటంకములఁ దలిర్ప
నీలమై నిబిడమై నిద్దమై నింగిక్రిం దుగ నున్న బలుమేనిసొగసు మెఱయఁ

తే. పత్రిపతికేతనునిపురఃక్షేత్రి మూఁది, యున్న శ్రీక్షేత్రపాలకు యోగిలోక
రమణుముప్పదిరెండక్షరములమంత్ర, రాజము జపించి కొల్వదారకుశుభములు.

ఉ. చేరి చతుశ్శ్రుతుల్ చిలుకచేఁ జదివించుచు నక్షమాలికా
ధారిణియై తనుప్రభలు దట్టపువెన్నెలఁ బండఁగాఁ

ఉబ్బుదురు = సంతోషింతురు హవ్యగ్గతులన్ = మనసులందు ఆత్మకులోద్భవుఁడు = తమకులమునందుఁ బుట్టినవాఁడు. ఉన్నె = ఉండునా హవ్యమున్ = దేవతలకియ్యఁదగినయన్నమును కవ్యమున్ = పితృదేవతలకియ్యఁదగిన యన్నమును అమేయము = ఇంతమాత్రమని యూహించిచెప్పరానిది నవదరింపఁగ లేరు = సహింపఁజాలరు సాత్త్వికంబు = సత్త్వగుణముకల్లదైనది రజఃప్రకృతిన్ = రజోగుణభావమును. శాంబరి = మాయ కలుషము = కలవరము అఘంబులు = పాపములు ||౯౦|| గుమురులు = గుబురులు గొనబులు = అందములు బటువులు = గుండ్రనైనవి ప్రాలు = ప్రకాశించు చెన్ను = అందము. గబ్బుదేరన్ = గర్వముతోఁ బెంపఁగా చిక్కన = సన్నులేని చెలువమై = అందమై. దంష్ట్రాటంకములన్ = కాసెయులవంటి కోఱలచేత తలిర్పన్ = ప్రకాశింపఁగా నిబిడము = దట్టము. నిద్దము = నిగనిగలాడునది. బలుమేనిసొగసు = గొప్పదేహముయొక్క నిక్కు పత్రిపతికేతనుని = గరుడధ్వజముగల పాండురంగవిట్ఠలుని పురఃక్షేత్రము = ఎదుటిప్రదేశమును ఊఁది = అవలంబించి ||౯౧|| ధారిణి ధరించినది. తోయజగర్భునిరాణి = బ్రహ్మయొక్క పట్టపుదేవి నీహారమయూఖజిన్ముఖు = చంద్రుని జయించునట్టిముఖము గలది ||౯౨|| లింగతనువైభవము = లింగదేహముయొక్క కలిమి. రదన

దూరపువాకిటన్ వెలయు తోయజగర్భనిరాశి వాణి నీ
హారమయూఖజిహ్మఖ దశాక్షరమంత్రమయుం గనం దగున్. ౯౨

ఉ. శ్రీరమణీమనోరమణుచేతఁ బ్రతిష్ఠితుఁ డౌట దక్షిణ
ద్వారమునందు లింగతనువైభవ మొప్ప మహేశ్వరీవిభుల్
గౌరి భజించువారకులఁ గాంగుధనం బగు వేణుముద్రతో
నారదుఁ డున్నవాఁడు రదనచ్ఛదభర్త్సితవిద్రుమద్రుమా! ౯౩

ఉ. శౌరి భజించుచున్ భుజగసద్మమునన్ విహరించు వాఙ్మనో
హారిణు లైదుగోటులు మహామహిమాన్వితు లర్థి దక్షిణ
ద్వారమహిన్ విహారరతి వర్తిలి యవ్విభుఁ జేర నొన్నఁడో
యారతు లిచ్చినారఁట తదాయతధామము నేఁడుఁ బర్వెఁగున్, ౯౪

క. చేడియ! యాద్వారమె యదు,చూడామణి క్రీడలాడు చోటమ్మహితా
క్రీడనభూస్థలి హరిఁ గూడాడుఁజుమ యమరపల్లభావళి నేఁడున్. ౯౫

ఉ. సేచనముఖ్యకర్మములనేఁతకు నూతన మైనయచ్చటన్
శ్రీచరణంబు లున్నయవి సింగము వెన్నున నంటి వానికి
న్వే చని మ్రొక్కి పూజనము నేమముతో రచియించెనేని శీ
తాచలపుత్త్రి! పూరుషుఁ డిహంబుఁ బరంబుఁ గరంబునం గనున్. ౯౬

చ. మరలఁగఁ బట్టఁ గట్టఁగ సమస్తమరుత్కరిఁ దన్నుఁ గూర్చి యు
చ్చరిక ధరింపఁ బోలు నన శాతముఖాంకుశపాశముల్ వికా
స్వరరుచిఁ దాల్చి పశ్చిమపువాకిట హ్రీంకృతిమంత్రరూపభా
స్వర భువనాధినాయిక లసద్రసనాయిక యొప్పు నెప్పుడున్. ౯౭

ఛదభర్త్సిత విద్రుమద్రుమా = పెదవిచేత తిరస్కరింపఁబడిన పగడపుమ్రానుగలదానా! ||౯౩|| భుజగసద్మమునన్ = నాగలోకమునందు. వాఙ్మనోహారిణులు = మాటలచేత మనోజ్ఞులగువారు. రతిన్ = ఆసక్తిచేత. వర్తిలి = ఉండి తదాయతధామము = దానిదైన విశేషప్రకాశము ||౯౪|| యదుచూడామణి = కృష్ణుఁడు. అమ్మహితాక్రీడనభూస్థలిన్ = లెస్సగా క్రీడించుటకుఁదగిన ఆపూజ్యమయిన ప్రదేశమందు ||౯౫|| సేచన = స్నానము చేఁతకున్ = చేయుటకు||౯౬||మరలఁగఁబట్టన్ = తిరుగఁబట్టుటకును. కట్టఁగన్ = కట్టివేయుటకును సమస్తమరుత్కరిన్ = ఎల్లదేవతలలోను పేరుగైన—ప్రధానదేవతయైన తన్నున్ = పాండురంగనిని. శాతముఖాంకుశపాశములు = వాఁడిమొనగల అంకుశమును త్రాటిని. వికస్వరరుచిన్ = వికాసముతోడి ప్రకాశముతో భువనాధినాయిక = లోకముల యేలికసాని. లసద్రసనాయిక = ఒప్పిదములైన రసములకు నాయకురాలు—సరస్వతి ||౯౭|| హారి = మనోహరమయిన, కీకస వర్గ = ఎముకలరాశిగలది. నాగారిముఖోనవాహ్య = సింహమనెడి రాజవాహనముగలది. పూప =

ఉ. హారిపఘాధిరూఢమహిపాసురకీకసవర్గ దుర్గ నా
  గారిమహాశోపవాహ్య సదశాక్షరమంత్రవిశేష యుత్తర
  ద్వారమునందు నుండు నిరతంబును దా ఫలపూపపాయసా
  హారములం దనుఁ దెలచునయ్యలగోడ్డికి వేల్పుగిడ్డియై. ౯౮

క. ఇవి నాలుగుద్వారంబులు, ధవళేక్షణ! ద్వారదేవతలు నల్వురు వీ
  రవధానబుద్ధి నేత న్నవిశేషార్చన మొనర్ప సంపద లొదవున్. ౯౯

తే. సమరసన్నద్ధరక్షోనిశాతహేతి, పాతజాతక్షతవ్రాతభూతిఁ దనరు
  పరమపదనాథునెమ్మేనఁ బరఁగువర్ణ,రాజి యక్షలంబు శ్రీమంత్రరాజ మబల!

మ. అహారారంభమునందు రక్తుఁడయి మధ్యాహ్నంబునన్ శుభ్రుఁడై
  గ్రహారాడస్తమయంబునం దసితుఁడై గాయత్రియుఁ బోలి యా
  య్యహిపర్యంకుఁడు మూఁడుమూర్తులకు నిమ్మై యొప్పఁ బూజింతు ర
  న్వహముం గోమలి! మూఁడుమంత్రముల నిత్యానందకాంక్షన్ మునుల్.

క. మూర్తిత్రితయమయత్వ,స్ఫూర్తిన్ వర్తించుచిహ్నములు మంత్రము శ్రీ
  భర్తకృప నే నెఱుంగుదుఁ, గార్తికరాకాసుధాంశుకమనీయముఖీ! ౧౦౨

మ. గద సారించి త్రిదంష్ట్రనాముఁ డగురక్షఃపాలుఁ డొక్కింక బి
  ట్టదరుల్ పాఱ మురారియొక్కబరి గ్రేయన్ దాన నద్దిక్కు నొ
  చ్చె దళింపంబడియెన్ దదుగ్రహతిగాసిన్ క్షుల్ల కాశిక్యమున్
  మృదుసంరంభముతోడ నవ్వుచును దున్మెన్ వాని నద్దేవుఁడున్. ౧౦౩

పిండివంట. తెలచు = ఆరాధించు అయ్యలగోడ్డికిన్ = ఉత్తమజనులసమూహమునకు. వేల్పుగిడ్డి = కామధేనువు ||౯౮|| అవధాన = ఎచ్చరికతోడి ||౯౯|| సమర.. భూతిన్ = యుద్ధమునకు సిద్ధపడిన రాక్షసులవాఁడియైన ఆయుధములపాటువలననైనగాయముల సమూహముయొక్క కలిమిచేత. వర్ణరాజి = అక్షరములపఙ్క్తి ||౧౦౦|| అహారారంభమునందున్ = ప్రాతఃకాలమునందు రక్తుఁడు = ఎఱ్ఱనివాఁడు. శుభ్రుఁడు = తెల్లనివాఁడు. అసితుఁడు = నల్లనివాఁడు అహిపర్యంకుఁడు = విష్ణుదేవుఁడు. ఇమ్ము = ఉనికిపట్టు. అన్వహమున్ = ప్రతిదినము ||౧౦౧|| స్ఫూర్తిన్ = తోఁచుటచేత కార్తికరాకాసుధాంశు = శరత్కాలమునందలి పున్నమనాఁటి చంద్రునివలె. కమనీయ = సుందరమైన ||౧౦౨|| సారించి = చాఁచి, బిట్టు = మిక్కిలి అదరులు = నిప్పురవలు పాఱన్ = ప్రవహింపఁగా — రాలఁగా. బరిన్ = ప్రక్కను. గ్రేయన్ = కొట్టఁగా దళింపంబడియెన్ = కొట్టఁబడియెను. తదుగ్రహతిగాసిన్ = ఆక్రూరమయిన దెబ్బవలని బాధచేత. క్షుల్లకాశిక్యమున్ = సూక్ష్మమైనచిక్కము మృదుసంరంభముతోన్ = కొంచెపు త్వరతో నవ్వుచున్ = ఏగతాళిచేయుచు. తున్మెన్ = చంపెను ||౧౦౩|| ధాత్రీధరాత్మజ = ఓపార్వతీ! మూన్నెలవులయందున్ = మూఁడుస్థానములయందు. కౌశేయ = పట్టు. కల

సీ. ధాత్రీధరాత్మజ! మిత్రాత్ముఁ డనఁగఁ దీప్తాత్మ యనంగ మూర్త్యాత్మ యనఁగఁ
త్రివిధమూర్తులు దాల్చి దీపించు నతఁడు మా, న్నెలవుల యొఁ బూజనీయుఁ డగుటఁ
గంబళ శాటీ కలధౌత కాంచన, గంధసింధుర తురంగమ శతాంగ
కర్ణికా గ్రైవేయ కటక కన్యా గంధ, కాశ్మీర కస్తూరికా గవాజ్య

తే. ధాన్యవాసాది బహుపదార్థంబు లచటఁ, బేదలకు వేదవిదులకుఁ బ్రీతి నొసఁగ
క్షేత్రమయమూర్తి యగు దేవకీసుతునకుఁ, శార్ఙ్గరక్షాధిపతికతిప్రమ మొదవు.

ఉ. చేడియ! తీర్థహర్మ్యకడఁ జేయఁదగున్ మనుజుండు సేచనా
క్రీడనముల్ మహీవిబుధకేసరులన్ బరమాన్నశర్కరా
పాడబగోఘృతేక్షురసశాకములన్ ఫలపానకాదులన్
వీడెములన్ బ్రమోదపదవీమదలిప్సఁ జెలంగఁ జేయుచున్. ౧౦౫

క. ప్రణుతమతి నర్హ్యపూజార్పణము సన దత్తీర్థమూర్తి భజియించు సుధీ
మణులకు నభిముఖుఁడై బర్హిణబర్హాకల్పుఁ డొసఁగు నిహాముం బరమున్.

వ. అని మూర్త్యర్చనవిధానకథనోన్ముఖుం డై పంచముఖుండు శిఖరినందనతో
నిట్లనియె. ౧౦౬

సీ. మంత్రపూతము గాఁగ మజ్జనం బొనరించి, ప్రన్ననిశుభ్రాంబరములు గట్టి
ఘనసారమిశ్రితగంధసార మలంది, పరిమళం బుడివోని విరులు ముడిచి
సిగరలతోడ గోక్షీరపూరముతోడ, బహువిధం బగుఫలప్రతతితోడఁ
బిండివంటలతోడ ఖండశర్కరతోడ, నేతులతోడఁ జేనియలతోడ

తే. దధులతోఁ గూడఁ దగు నివేద్యములఁ జూపి, వనధివనధాముఁ బీతాంబరు నిరమాకు
చరజనివిలిప్తు శిఖిబర్హధరు మఖాంశభోక్తఁ బూజింపఁదగుఁ జైత్రమున
శుభాఙ్గి!

ధౌత = వెండి. గంధసింధుర = మదపుటేనుఁగు. శతాంగ = రథము. కర్ణిక = చెవికమ్మ. గ్రైవేయ = మెడలో ధరించెడి యాభరణము. కటక = [illegible]. గవాజ్య = ఆవునెయ్యి. ప్రమదము = సంతోషము ||౧౦౪|| సేచనాక్రీడనములు = జలకమాడుటలు. కేసరులన్ = శ్రేష్ఠులను. పాడబ = [illegible] ములతోఁ గూడిన పదార్థములు. ఇక్షు = చెఱకు. ప్రమోదపదవీమదలిప్స = సంతోషమార్గము చేత మత్తతనొసనట్టియిచ్ఛ. చెలంగన్ = అతిశయింప ||౧౦౫|| బర్హిణబర్హాకల్పుఁడు = నెమిలిపింఛెయలంకారముగాఁగలవాఁడు-కృష్ణుఁడు ||౧౦౬||౧౦౭|| ప్రన్నని = మనోజ్ఞమయిన. గంధసారము = మంచి గంధముల. ఉడివోని = తగ్గని. సిగర = తాలింపుచేసినమజ్జిగ. పూరము = ప్రవాహము. వనధివనధామున్ = సముద్రజలము ఉనికిపట్టగువానిని. రమాకుచరజనివిలిప్తు = లక్ష్మీదేవిచన్నులమీఁది గంధపురేణువులచేత పూయఁబడినవానిని. శిఖిబర్హధరున్ = నెమిలిపింఛెను ధరించినవానిని. మఖాంశభోక్తన్ = యజ్ఞభాగమును భుజించువానిని ||౧౦౮|| ఓలలార్చి = అభిషేకముచేసి. ధార్తరాష్ట్రియున్ = ల్లనిముక్కు కాళ్లుగలహంసను. మున్నీటిన్ = సముద్రమును. కమిచి = కమ్మి. శాద్వలమహి =

సీ. గంగఁగాటుకకొండఁ గప్పునొప్పిదము దళ్కొత్తనావులపాల నోలలార్చి
బలితంపుమఱపుఁగొంపము ధార్తరాష్ట్రింబుఁ, జుట్టినక్రిషఁ దెల్లపట్టు గట్టి
ముదురువెన్నెలయొప్పు మున్నీటఁ గమిచి పట్టినగోఁగ్రాలఁ జందనముఁ బూసి
వడగండ్లుపొదుపు శాద్వలమహిఁ బోఁల్చుపోల్చుగ మల్లెపువ్వులఁ బూజ చేసి

తే. మందువేసవి వాసవి మను ..కాపు, విబుధతతిపాలి వీడర వెల్లప్రమాఁకు
భక్తసులభునిఁ దెలిచి పూర్వోక్తభూరి, భక్ష్యభోజ్యాను లర్పింపభద్ర మొదవు.

సీ. వృష్టిగా శుద్ధాంబుం వేశి మజ్జన మూర్చి, శిఖరిమేఘముగ మంజిడి ఘటించి
కరకపాతంబుగా విరిగొజ్జఁగల బూన్చి, క్షమపంకిలతగఁ గుంకుమముఁ బూసి
మఘవగోపములుగా మణిహార మర్పించి, సలుమెఱుంగులుగ దీపమ్ము లెత్తి
గర్జితంబులుగ శంఖకాహళములు చూపి, పచ్చికగా ధూపపటలిఁ బెనిచి

తే. యుత్పిబంబుల భుక్తిగా నుష్ణతైల, పక్వగుడమిశ్రపిష్టనూపపరమాన్న
రాసులొసఁగంగఁదగు గారు రాక హారికి, నట్టి ఋతుధర్మములుచూపు నంద
మొంద.

సీ. మహి నాలపాఁడి ముమ్మరముగాఁ బ్రభవింప, నవనవోజ్జ్వలపధిస్నానవిధియు
శుభ్రాభ్రపటలంబు లభ్రంబుపైఁ బర్వ లఘుధౌతవిమలచేలములకప్పు
సితకుశేశయకాశశతకరద్యుతి హెచ్చ, దొరకినయుచితంపువిరులపూజ
శాలిపాకస్ఫూర్తిగ్రాల గోరోచనా, సమ్మిశ్రచర్చికాసంఘటనము

తే. ప్రజ భూజాభోజనములు క్రొంబంటవంట, కములు గావింప గోధూమఖండఖండ
శర్కరాఢ్యసుపక్వభోజ్యములు నెఱపి, విష్ణుఁబూజింపఁదగు శరద్వేళయందు.

సీ. పాథోధివిహృతిసంభవతనూజాడ్యంబు, సంతప్తగోఘృతస్నానరచనఁ
దులసిదండయు కాని కలుగనితక్కువ, మరువక కుంద కుట్మల సమృద్ధిఁ

పచ్చికనేల. వీడరవెల్ల ప్రమాఁకు = ముంగిటనుండెడి కల్పవృక్షము తెలచి = మ్రొక్కి. భూరి = అధికమైన భద్రము = మేలు ||౧౦౯|| శుద్ధాంబువేణిక = తేటనీటిధారచేత మజ్జనమార్చి = స్నానము చేయించి. మంజిడి = పీతాంబరము కరకపాతంబుగాక = వడగండ్లుపడుటగా. విరిగొజ్జఁగలక = విరిసినగొజ్జంగి పూవులను. క్షమపంకిలతగక = నేలబురదగా మఘవగోపములు = పట్టుపురుగులు. కాహళములు = ధ్వనులు ఉష్ణతైలపక్వగుడమిశ్రనూప = కాఁగిననూనెలో వండఁబడిన బెల్లముకలిసిన పిండివంటలుపప్పు కారు = వర్షాకాలము ||౧౧౦|| ముమ్మరముగాక = అధికముగా. నవనవోజ్జ్వల = మిక్కిలిక్రొత్తదై ప్రకాశించునట్టి శుభ్రాభ్రపటలంబులు = తెల్లనిమేఘముల సమూహములు. ధౌత = మడుఁగైన. సితకుశేశయ...ద్యుతి = తెల్లదామరలయు రెల్లుపువ్వులయు చందమామయు కాంతి. శాలిపాకస్ఫూర్తి = వరిపంటయొక్క ప్రకాశము. చర్చిక = పచ్చిగందపుపూఁత. గోధూమఖండ = గోదుమ

గరిపక కచ్చరపీతకౌశేయనిర్బంధ, మభిరామచిత్రాంబరార్పణమున
ముదురువెన్నెలఁ జేయు మదరపోషణవృత్తి, సద్యదివ్యాన్న పానప్రశస్తి
తే. నుజ్జగింపించి తెందాన కుబ్బునర్చి, నిశలఁ గుంకుమ మగలు మైనిండ నలఁది
గేహమున ధూపధూమమెక్కించి కుధర, ధరుని హేమ స్తమునఁగొల్వ
గౌరకుముక్తి.

క. శిశిరాగమవాసరముల, యశోదగారాబుపట్టి నర్చింపఁ దగుక్
శశిముఖి! తత్కాలోచిత, కుశకుసుమపటాంగరాగకూర్పాసాదిక్. ౧౧౩

క. ఋతువుల నాఁటిట నీక్రియఁ, బ్రతిదినము భజింపఁ బరమపదనాథుఁడు వాం
ఛితఫలము లొసఁగి భక్త,వ్రతతుల మన్నించు భక్తపరతంత్రుండై. ౧౧౪

తే. మురవిభఞ్జను శ్రీ క్షేత్రమూర్తి తీర్థ,మూర్తి మూర్తులకడ నేమమున నొనర్చు
నర్చభాగవిశేషంబు లానుపూర్వి, వినుము వినిపింతుఁ బరమాణువిభవమధ్య!

తే. పరమపదనాథుఁదిరిగి రానిరుప దేసు, చేతులప్రమాణమునఁ గల్గుభూతలంబు
ముక్తికరియైన శ్రీక్షేత్రమూర్తియందు, నర్చభాగంబుసుమ్ము చంద్రార్ధనిటల!

క. సకలోత్కృష్టోన్నతిఁ బా,యక యెయ్యాది కీర్తి వడయు న త్తీర్థము పొ
ల్తుక! యర్చాభాగంబై, యకుటిలగతిఁ దీర్థమూర్తియందు వెలుంగుస్.

క. ఏనేల మూర్తియం ద,ర్చానియమవిభాగమునఁ బ్రశస్తంబగు నా
స్థానము నర్చింపక యె,వ్వానికిఁ దాఁ జేయుపూజ వమ్మగు బువ్వా. ౧౧౭

వ. కావున క్షేత్రమూర్తి తీర్థమూర్తి మూర్తిమూర్తులయందలి యర్చాభాగంబు
లెఱింగి యర్చించుచు ననుచితాచరణవిముఖుం డగుపుణ్యనిధికి సుముఖుండై
పాండురంగ డఖండానందం బాపాదించు నని యాపరమేశ్వరుండు పార్వతితో
వెండియు నిట్లనియె. ౧౧౯

సూక. అర్ఘ్య = కలిగిన పక్వభోజ్యములు = వండఁబడిన భుజించువస్తువులు ||౧౧౧|| పాథోధివిహృతి = సముద్రమునందలి విహారము జాడ్యంబు = జడత్వము. సంతప్త = కాఁగిన. స్నపనరచనక్ = స్నానము చేయించుటచేతను, కుందకుట్మల = మొల్లమొగ్గలయొక్క, కచ్చర = మురికియైన. పీతకౌశేయ నిర్బంధము = పచ్చపట్టుకట్టు చిత్ర = నానావర్ణమయిన ముదురువెన్నెలక్ = పూర్ణచంద్రునికిరణముల చేత_అమృతముచేత. దివ్య = మనోజ్ఞమయిన ఉజ్జగింపించి = విగిపించి. తెందానకుక్ = మఁనస్సునకు. ఉబ్బు = సంతోషము. నిశలక్ = రాత్రులందు. అగలు = అగరుగంధము ఎక్కించి = అతిశయింపఁ జేసి. కుధరధరునిక్ = విష్ణుమూర్తిని ||౧౧౨|| పటాంగరాగకూర్పాసాదిక్ = వస్త్రములు గంధపు పూఁతలు కుబుసములు (అరచొక్కాలు) మొదలగువానిచేత ||౧౧౩|| ౧౧౪|| అనుపూర్విక్ = మొదట నుండి క్రమముగా, పరమాణు విభవమధ్య = పరమాణువువంటి (సన్నని) నడుముగల ||౧౧౪|| కరి = సాక్షి. అర్చభాగంబు = పూజించుభాగము నిటల = నొసలుగలదానా! ||౧౧౫|| నేల = చోటు వమ్ము = వ్యర్థము ||౧౧౬||౧౧౭||ఆపాదించుక్ = కలిగించును||౧౧౯||శుభోత్కరపద్మంబు = శుభసమూ

మ. హరిపశ్చాద్దిశ నూఱువిండులప్రమాణాసక్తికల్గెఁ శుభో
త్కరపద్మం బగుపద్మమార్గ మనుమార్గం బొప్పున వ్వేళ సు
స్థిరతన్ శంఖము పద్మమన్ నిధులు వర్తించుండపో దీపితుల్
నరనారాయణు లున్నవా రచట శ్రీలోలా! పిప్పలాకారులై. ౧౨౦

సీ. సమధికజ్ఞానవిభ్రమముతోఁ గూడంగ, హరిమేన నవతార మైనవారు
మదము వోవఁగ నిండుమనసుతోఁ గూడంగ, బ్రహ్మచర్యము చిక్కఁబట్టువారు
పరపురుషార్థసంపదతోడఁ గూడంగ, ధనురాదిశస్త్రము ల్దాల్చువారు
దుష్టనిగ్రహవిధాధురతోడఁ గూడంగ, బుధరక్షణోన్నతిఁ బూనువారు
తే. మహితగాంభీర్యధైర్యసామగ్రితోడఁ, గూడ సౌజన్యరమఁ గూడి యాడువారు
ఘుస్రపతిబింబనిభులు సహస్రకవచ, కవచనిర్భేదనులు వారు ధవళనయన!

క. ఏపట్టునఁ జూపట్టుదు, రాపట్టున నూఁటికోటు లమరాంగన ల
ష్టాపదపాత్రవిహితమణి, దీపకళిక లగుచు శ్రీపతి భజించుటకై. ౧౨౨

ఉ. దోశ్శమితారి శౌరి తనతొడ్వినకుండలముల్ నిజక్షమా
న్తశ్శిలలోన దాఁపఁ బ్రమదా! యొకతీర్థము కుండలాఖ్యమై
దుశ్శకునాదిసంజనితదోషశతంబు హతంబు సేయు న
మ్భశ్శుచితన్ బ్రసిద్ధ మగుఁ బన్నగశాయికి నీశుదిక్కునన్. ౧౨౩

క. వరసింహమధ్య! యచ్చో, నరసింహుఁడు కుంజరాశనతఁ దాల్చుట న
ప్పొరువున దేవుఁడు నిజమం, త్రరాజపూజైకతానతాయుతుఁ బ్రోచున్. ౧౨౪

క. ఓరాజవదన! యచటన, నీరాజన లబ్జనాభునికి నీ నున్నా
రేరాశము హరివల్లభ, లారామలఁ గొల్వవలయు నయకాములకున్. ౧౨౫

శా. అంశేందూద్వహదేవి! హ్రీంకృతిధ్రువం బై యున్న యచ్చోటికిన్
ద్రింశచ్చాపమితోర్వి నుత్తరమునన్ దీపించు తీర్థంబు మున్

హాయులనెడు పదములుగలని పిప్పలాకారులు = రావిచెట్టురూపము నొందినవారు ||౧౨౦|| విభ్రమము తోన్ = విలాసముతో చిక్కఁబట్టు = పరిగ్రహించు దుష్టనిగ్రహవిధాధురతోడన్ = దుష్టులను శిక్షించుటయను భారముతో సౌజన్యరమన్ = మంచితనపుకలిమి ని ఘుస్రపతిబింబనిభులు = సూర్యబింబమును బోలినవారు నిర్భేదనులు = చక్కఁగా భేదించువారు ||౧౨౧|| ౦ ట్టు = స్థానము చూపట్టుదురు = కనఁబడుదురు అష్టాపదపాత్రనిహిత = బంగారుపళ్లెరములందుంచఁబడిన ||౧౨౨|| దోశ్శమితారి = భుజములచేత అణఁపఁబడినశత్రువులుగలవాఁడు నిజక్షమాంతశ్శిలలోన్ = తనభూమి లోనిరాతియందు. అంభశ్శుచితన్ = నీటిపరిశుద్ధతచేత ||౧౨౩|| కుంజరాశనతన్ = రావిచెట్టురూపు. ఏకతానతా = ఇతర విషయములందు బుద్ధిని చొరనియ్యకుండుట—ఏకాగ్రత ||౧౨౪|| నీరాజనలు = ఆరతులు ఏరాశము = లెక్కలేనివారు. అయకాములకున్ = మేలుకలిమిని కోరువారికి ||౧౨౫|| అంశేందూద్వహా =

భ్రంశం బొందక వెన్క దత్సలిలధారం గూడెం బుష్పావలీ
సంశుద్ధాంబువు లాయెడం దగు జపస్నానార్ఘ్యదానక్రియల్. ౧౨౭

సీ. భర మానుతఱిఁ దోడుపడవచ్చుగతిఁ గేలి,తోఁ గిరమూలజద్యుతులు సాఁగ
నెలకులంబులచల్వ నేర్చునవార్కాంశు లనఁ గపోలముల దీపాంశు లంటఁ
గొడెఁబుట్టు కాళిమాంకురపు మేఘములకు, మెఱుఁగులై చూపుఁగ్రొమ్మించులలర
స్నేహంబు పాత్రనిక్షిప్త మాటకు నుబ్బు,పగిదిఁ జాలిండ్లు నిబ్బరము నిక్క

తే. హారికిఁ బలువంకలను దగ నగ్రవీథి, నిలిచి శతకోటిసంఖ్యల నియమపరత
నారతులొసంగుదివ్యకన్యకలు ధన్య,మతులు గ్రీడింతు రయ్యుత్తమస్థలమున. ౧౨౮

ఉ. గోపిక యొత్తు తొల్లి హరిఁ గూర్చి తపం బొనరింప దానిని
ష్ఠాపరతన్ మదిం గరఁగి శార్ఙ్గియుఁ దోఁచినఁ జూచి వేడ్కతో
నాపసిగాపుపూపవయసాకె త్రిలోకవిమోహనక్రియా
రోపనిరూపణం బగుసరోరుహలోచనురూపుఁ జూచుచున్. ౧౨౯

తే. వైషమేషవవిషమేషుశోషణమున, వేష మొకరీతిగా నిర్నిమేషనయన
యగుచు నెరగొంటఁగదలని పొగరుమీను,దోయిఁ జూపట్టు సుప్తసిద్ధువును బోలె.

తే. శ్లేషపాశంబుతోఁ గూడఁ గేశపాశ, మురుల బర్హావతంసుండు కరుణ నిచ్చు
నీవి యొఱుఁగక యొక్కింత నీవి జాఱఁ, దచ్చరణములు మదినంట మచ్చెకంటి.

కళామాత్రమయినచంద్రుని వహించిన హ్రీంకృతిన్ = హ్రీంకారము చేత ధ్రువంబై = శాశ్వతమై. త్రింశచ్చాపమితోర్వినన్ = ముప్పదివిండ్లపట్టుకొలఁదిగల నేలను. పుష్పావళీసంశుద్ధాంబువులు = పువ్వుల సముదాయముచేత పరిశుద్ధమయిన జలములు ||౧౨౭|| భగవు = బరువు కేలితోన్ = విలాసముతో కరమూలజద్యుతులు = చంకలనిగనిగని వెలుఁగులు సాఁగన్ = సడదిరాఁగా నెలకులంబుల = చంద్ర సమూహములయొక్క. చల్వ = చల్లఁదనమును నవార్కాంశులు = క్రొత్త (ఉదయ కాలమునందలి) సూర్యకిరణములు కపోలములన్ = చెక్కిళ్లయందు కొడిన్ = దీపపుశిఖయందు కాళిమాంకురపు = నల్లఁదనపుమొలకలనెడి మెఱుఁగులై = మెఱపులై క్రొమ్మించులు = క్రొత్తమెఱపులు. అలరన్ = ప్రకాశింపఁగా. స్నేహంబు = మైత్రి; నూనె పాత్రము = యోగ్యుఁడు; గిన్నె మొదలగు నది. నిక్షిప్తము = ఉంచఁబడినది. ఉబ్బు = సంతోషించు—ఉబుకు పాలిండ్లు = స్తనములు నిబ్బరము = మిక్కిలి అగ్రవీథిన్ = ఎదుటను ||౧౨౮|| ఓష్ఠు = ఒకత తోఁచినన్ = ప్రత్యక్షము కాఁగా. ఆ పసిగాపుపూపవయసాకె = ఆగొల్లపడుచు ||౧౨౯|| వైష.. మునన్-వైషమేషవ = మన్మథునియొక్క. విషమేషు = బేసిబాణములవలని. శోషణమున్ = చిక్కుటచేత నిర్నిమేష నయన = రెప్పపాట్లులేనికన్నులుగలది ఎరగొంటన్ = ఆహారమును తీసికొనుటచేత. పొగరుమీను దోయిన్ = మత్తుగొన్నచేఁపలజంట తో ||౧౩౦|| శ్లేషపాశంబుతోన్ = తపస్సువలనిశ్రమమనెడి త్రాటితో. కేశపాశము = కెంధ్రుకలముడి. ఉరులన్ = జాఱఁగా బర్హావతంసుండు = కృష్ణుఁడు.

సీ. ఊరకుండినఁ జూచి యొక్కింత నగి కృష్ణుఁ, డిది యేమి నీ వన్న నిందువదన
కుంచితావయవభంగురవృత్తిఁ దత్పాద,బిసరుహంబులు కేల బిగియఁబట్టి
మచ్చిత్తహరము లో మధువైరి! నీపాద,వనరుహంబులు వీని వదలఁజాల
వీనిలావణ్య మీ వేషభూషణముగా, నస్మత్కరార్పితం బగుట నడుగఁ
తే. గవ యిది సలాంఛనం బగుఁగాత మనుడు, నట్లయగుఁగాక సర్వంబు నతివ! నీవ
నంబరవు ముక్తకేశివి నఖిలభూష,ణాంచితాంగివి నై యుండు మనియె శౌరి.
ఆ. అదియు నట్ల యగుచు నభిరామమూర్తియై, తనపసిండిజడ దలఁగఁ ద్రోచి!
యానతార్ధమూర్తియై క్షేత్రమునకు నీ,శాన్యమున వసించుఁ జంద్రవదన
క. ఆమహనీయక్షేత్రశి,ఖామణిపైఁ బిదపఁ బవ్వెఁ గామిని! నానా
భూములను నిగిడి మదగజ,భైమి బహుళలహరిగహనభయదాకృతియై. ౧౩౩
సీ. జడధి చల్లిన గందవొడి నేత్రములఁ బద్మ,గతిఁ దామరలపరాగంబు గ్రమ్మఁ
దదితరక్షేత్రముల్ తమయందు నిలుమన్న,నొడ్డించుటలువోలె నూర్ములెసఁగఁ
బంకదంభమునఁ బాపముల మ్రింగినసీటి, పెద్దనవ్వులలీల ఫేన మమరఁ
బెటవాహినులమీఁదఁ బెరిఁగినమత్సరా,వేశంబు లన గ్రాహవికృతు లడర
తే. భానుభూమైకజనిభూమి భైమి నడచి యమ్మహాక్షేత్రమట డాసి యధికభీతిఁ
జొరక గిరిరుద్ధగతి యైనకరణి ఘూర్ణ,నంబు నొందుడు శ్రీజగన్నాథుఁ డెఱిఁగి.
ఉ. ఏటిగుఱించి పల్కు విను మేటికి నీభయ మో శుభాంగి! యె
వ్వాట భవత్సమాన మగుపాటి సరిన్నికరంబు లేదు వాః
పాటవ మొప్ప మత్పదముపైఁ బ్రవహింపు మదాజ్ఞ నన్న న
చ్చోట సపాటయై కడలిజోటియుఁ గొల్చె నిజప్రవాహమున్. ౧౩౫

ఈవి = దానమును—కోరికను నీవి = పోఁకముడి తచ్చరణయుగం = ఆకృష్ణుని పాదములు ||౧౩౦|| కుంచితావయవభంగురవృత్తిన్ = కుంచింపఁబడిన అవయవములయొక్క వంపుతో. బిసరుహంబులు = కమలములను. సలాంఛనంబు = గుఱుతుతోఁగూడినది అంబరవు = వస్త్రము లేనిదానవు. ముక్తకేశివి = ముడివీడిన వెంట్రుకలు కలదానవు అంచిత = ఒప్పిదమయిన ||౧౩౧|| పసిండిజడలు = జడగంటలు ||౧౩౨|| మదగజభైమి = మదించిన ఏనుగులకు భయము కొలుపునది ||౧౩౩|| జడధి = సముద్రము. పరాగంబు = పుప్పొడి ఒడ్డించుటలు = దాటిపోవుటలు ఊర్ములు = అలలు దంభమునన్ = నెపముచేత. లీలన్ = విధమున పెటవాహినులమీఁదన్ = ఇతర నదులమీఁద. మత్సర = ఈర్ష్యయొక్క గ్రాహవికృతులు = ప్రాణిహింసచేయు మత్స్యములు వికారములు. అడరన్ = అతిశయింపఁగా. భానుభూమైకజనిభూమి = సూర్యునియొక్క (లేక) ప్రకాశములయొక్క ఆధిక్యమునకు ముఖ్యమయిన జన్మస్థానము. భైమి = భైమీనది డాసి = సమీపించి. గిరిరుద్ధగతి = కొండచేత అడ్డగింపఁబడిన గమనముగలది. ఘూర్ణనంబున్ = తిరుగుడుఁబాటును. ఒందుడున్ = పొందఁగా ||౧౩౪|| ఎవ్వాటన్ = ఏవిధముచేతను. సరిన్నికరంబు = నదీసమూహము. వాఃపాటవము = జలసమృద్ధి. సపా

తే. నక్షత్రమునకై మిన్నిల్చి పొల్చిన ప్రదేశ,మున జనాభీష్టసంపాద్యమును జతుర్ము
ఖాదిసేవ్యంబు నగు నృసింహాఖ్యతీర్థ, మమరుఁ ద్రింశద్ధనుఃప్రమాణమున మెఱసి.

సీ. ఉక్కుఁగంబము వ్రచ్చి యుదయించె నే వేల్పు, దరణి నుద్భవ మొందు నగ్నికరణి
వాలారుగోర మేల్ నాలాము చేసె నే, వేల్పు హిరణ్యాసుశిశుకమునకు
భక్తవృద్ధుఁడు గాఁగఁ బాలించె నే వేల్పు, ప్రహ్లాదుఁ గడుఁ బాలపండ్లనాఁడ
నిజసింహాతకుఁ దగ సుజనహృద్గుహాలందుఁ, గ్రీడించె నే త్రిలోకీనియంత

తే. యానృహర్యక్షవర్యుండు యక్షపక్ష, ఖచరగంధర్వకిన్నరగ్రామణీశి
రోమణీఘృష్టచరణసరోజుఁ డగుచు, నుండు ముప్పదిరెండు బాహులను గలిగి.

శా. ఆకుంభప్రభవుం డొకానొకతపం బత్యుగ్రతం జేసి ము
న్నో కుంభస్తని! యీజలాంతరమునం గుప్పించి నే దివ్యలిం
గాకారంబున నిల్చె నట్టిదె యగస్త్యాఖ్యాకతీర్థంబు త
ద్వ్యాకోచాకృతి సప్తసప్తతికరాయామావృతిన్ మిన్నగున్. ౧౩౮

మ. నవనీతప్రియుఁ గొల్చి విఘ్నపతి తన్మంత్రాంగతిం దాల్చి యే
యవధిం బోని గణాధిపత్యపదవిం బ్రాపించి యద్దాని చెం
త వసింపం గదదాహ్వయంబునను గాణాపత్య మానట్టి తీ
ర్థవతంసంబు నగస్త్యతీర్థమున కావ్యం బండ్రు విద్యాధికుల్. ౧౩౯

సీ. నగపుత్త్రి! యట్టి గాణాపత్యతీర్థంబు,నకుఁ బూర్వమై మజ్జనం బొనర్చు
వారికి మఱి వారివారికి నపవర్గ,వర్గంబు నీఁజాలువారి గలిగి
యచట సంకర్షణాహ్వయతీర్థరాజంబు, వెలయు నచ్చో మున్ను హాలధరుండు
తీర్థయాత్ర యొనర్చు త్రిమ్మటమై వచ్చి, యవగాహవేళఁ బ్రత్యక్షమైన

టము = మట్టము కదలిగోటి = ఏఱు. కొల్పెన్ = వ్యాపించినది ||౧౩౬|| పొల్చిన = ఉన్న. త్రింశద్ధనుఃప్రమాణమునన్ = ముప్పదివిండ్లపట్టుకొలఁదిని ||౧౩౭|| వ్రచ్చి = పగుల్చుకొని అగణిన్ = నిప్పుత్రచ్చెడుసాధనమునందు వాలారుగోరు = వాఁడిమొనదే అతిశయించినగోటిని హిరణ్యాసుశిశుకమునకు = హిరణ్యకశిపుని ప్రాణము నెడి యులుచమిూనునకు త్రిలోకీనియంత = మూఁడులోకముల సముదాయమును నియమించువాఁడు. నృహర్యక్షవర్యుండు = నృసింహోత్తముఁడు గ్రామణీ = శ్రేష్ఠులయొక్క ఘృష్ట = రాయఁబడిన ||౧౩౮|| తద్వ్యాకోచాకృతి = దానివికాసముతోడి యాకారము. సప్తసప్తతికరాయామావృతిన్ = డెబ్బదియేడుచేతుల విశాలపు యావరణముచేత. మిన్నగున్ = అందగించును ||౧౩౯|| నవనీతప్రియుఁన్ = కృష్ణమూర్తిని. అవధిన్ = మేర ||౧౪౦|| పూర్వము = తూర్పు. అపవర్గంబు = మోక్షము. త్రిమ్మటమైన్ = త్రిప్పటతో. అవగాహ = స్నానముచేసెడి

తే. పాండురంగాధిపతికృప వడసి తద్వ,రాప్తి నిజనామ మది తీర్థ మధిగమింపఁ
జేసి కార్తార్థ్యమునఁ బొందె శ్రీసఖుండు, నంత నంతర్హితుం డయ్యె నచ్యుతముని.

శా. ఆ సంకర్షణతీర్థరాజము పవిత్రాద్యంబై సమస్తోదని
శ్వాసంబై తనదైర్ఘ్య మంతయును బంచాశద్ధనుర్మేయమై
భాసిల్లన్ నిజవారి మజ్జదఖిలప్రాణీప్సితత్యాగదీ
క్షాసన్నద్ధ మనం బ్రసిద్ధి వడయున్ జాహ్నవీతీర్థం బిలన్. ౧౪౧

క. అత్తీర్థము నంతరమున, వృత్తస్తని! బ్రహ్మతీర్థ మభినుతిసం
పత్తి విలసిల్లు శతదోర్వ్యాప్త్యాకృతి కాంత! దానివ్యాప్తిఁ బెల్లన్. ౧౪౨

క. అందు వసియించు యదుకుల, నందనసేవావిధాననందస్మతి యై
కుందవిశదరదన! శతానందుఁడు వాణీవధూసనాథుం డగుచున్. ౧౪౩

తే. బ్రహ్మతీర్థంబునకు దండపాణియాశఁ, గులశిఖరిపుత్త్రి! దీపించుఁ గలశతీర్థ
మేనుబారలనిడుపున దీని మిగిలి, యదియు నమృతాంబికాదేవి కాస్పదంబు.

తే. బ్రహ్మతీర్థంబుఁ గలశతీర్థంబుఁ బొగడ, నేర రెవ్వారుఁ జంద్రికాగౌరమయ్యుఁ
దత్పయోధరముక్తినిధానమునకు, నంజనచ్ఛాయమై తోఁచు టసహ్యతంబు ౧౪౫

ఉ. శ్రీపురవాసి! యమునకు దక్షిణదిక్కున సప్తదోర్మితా
యామ మయాతయామగుణమై యొసఁగున్ బితృతీర్థ మచ్చటన్
దా మొనరించుదానములుఁ దానములున్ గడుఁ జేయుసత్క్రియా
స్తోమము లై పితృప్రియముఁ జొన్ప సుఖంపుదు రెల్లవారలున్. ౧౪౬

ఉ. దానికి దక్షిణాశ వసుధాధరనందన! యొప్పు బ్రహ్మవి
ద్యానిధిసేవితంబు నవహస్తమితం బగుచక్రతీర్థ మ

తద్వరాప్తిన్ = ఆయనవలన వరము బొందుటచేత. అధిగమింపన్ = పొందఁ. కార్తార్థ్యమునఁ బొందెన్ = కృతార్థత్వమును పొందెను. అంతర్హితుండు = అంతర్ధానముఁ బొందినవాఁడు ||౧౪౦|| దైర్ఘ్యము = నిడివి. పంచాశద్ధనుర్మేయము = ఏఁబదివిండ్లపట్టుకొలఁదిగలది. మజ్జత్ = స్నానము చేయుచున్న. ఈప్సిత = కోరికలను. దీక్షాసన్నద్ధము = నియమముచేతసిద్ధపడినది ||౧౪౧|| అంతరమునన్ = నడుమను. శతదోర్వ్యాప్త్యాకృతి = నూఱుచేతులమేర గుండ్రని యాకారము. వృత్తము = ఉనికి ||౧౪౨|| నందస్మతి = సంతోషించుచున్న బుద్ధిగలవాఁడు. కుందవిశదరదన = మొల్లమొగ్గలవలె స్వచ్ఛమైన పలు (పరుస) గలదానా! శతానందుఁడు = బ్రహ్మ ||౧౪౩|| దండపాణియాశ = దక్షిణదిక్కు. కులశిఖరిపుత్త్రి = కులపర్వతముకూఁతురా! దీని = మనికిని ||౧౪౪|| చంద్రికాగౌరము = వెన్నెలవంటి తెలుపుగలది ||౧౪౫|| సప్తదోర్మితాయామము = ఏడుచేతులకొలఁది నిడివి గలది. అయాతయామ = విడువఁబడని. తానములు = స్నానములు ||౧౪౬|| ఆశన్ = దిక్కునందు.

చ్ఛా నలవోకయుంబలె విశుద్ధజలంబులఁ గ్రుంకి మాధవ
ధ్యానము సేయుమానవుల కబ్రము లే యపవర్గదుర్గముల్. ౧౪౬

క. చక్రస్తని! తజ్జలములఁ, జక్రాలంకృతశిలాని చయ ముదయించున్
శక్రముఖాఖిలమఖభు, క్చక్రము గొనియాడుఁ దత్ప్రశస్తగుణంబుల్. ౧౪౭

శా. ఆ తీర్థంబునకుం గృతాంతదిశ నాద్యం బార్తినైద్యంబు ల
క్ష్మీతీర్థం బన నొక్కతీర్థము ప్రకాశించున్ రమాదేవి వీ
తాతంకస్థితి నచ్చటం దపము సేయన్ నేర్చెఁ గా తొల్లి యీ
దై తేయారిభుజాంతరాళమణిసౌధం బెక్కఁ బెన్మక్కువన్. ౧౪౮

సీ. ఘూతాఘ మైన లక్ష్మీతీర్థమునకు దక్షిణమునఁ గౌమోదకియును బద్మ
మును శంఖమును జక్రమును నిజనామచిహ్నములుగా వెలయు తీర్థములు వోలుచు
మెలఁత! యీనాల్గు లక్ష్మీతీర్థమునఁ గూడి శక్తిపంచకనామసంప్రయుక్తిఁ
దళుకొత్తు వీనివిస్తారంబు షష్టిపంచప్రమాణం బనఁ జాలియుండుఁ

ఆ. బరమపావనంబు పాతకనిర్మూల, నైకకర్మఠంబు లోకనుతము
తత్ప్రభావ మనురదమనున కీరేనుఁ, బ్రాణధనము లగుచు బ్రణుతి వడయు.

ఉ. ఆమధువైరిదివ్యతను వై సకలోన్నతమూర్తి యై దశ
వ్యామవిశాల మై పరమ మై భువనత్రితయాభిగమ్య మై
యామును విన్నతీర్థముల కెక్కువ చూపుమఁ బౌండరీక మ
హామగుణాభిరామ మనఁగా వినఁగాఁగనఁగాఁ దగుంఁ దగున్ ౧౫౧

సీ. నిడువాలుఁగనుచూపు నిగిడినచో నెల్ల, బిటెండ రేయెండఁ బెండ్లియాడ
నిశ్వాసపవనంబు నెలకొన్నచో నెల్లఁ, బ్రామినుక సెత్తావు లాముకవియఁ
బొక్కిటితమ్మిపుప్పొడి యొల్కుచో నెల్ల బ్రహ్మాంకురంబులుపాదుకొనఁగ
నడుగు లేఁజిగురాకు లంటినచో నెల్ల, వివిధతీర్థశ్రేణి వెల్లివొడువ

అలవోకయుంబలె = స్వేచ్ఛగా అబ్రము = వింత దుర్గములు = పొందరానికోటలు|| ౧౪౬|| మఖభుక్చక్రము = దేవతాసమూహము ||౧౪౭|| కృతాంతదిశన్ = దక్షిణపుదిక్కునందు వీతాతంకస్థితిన్ = పోయినభయముగలయునికితో భుజాంతరాళమణిసౌధంబు = రొమ్మనెడిరత్నాలమేడ||౧౪౮|| ఘూతాఘము = తొలఁగింపఁబడిన పాపములుగలది. వోలుచున్ = కలవు. సంప్రయుక్తిన్ = కూడికతో షష్టి = అఱువది కర్మఠంబు = కార్యమును నెఱవేర్చునది. ఏను = అయిదు. ప్రణుతి = పొగడ్త ||౧౫౦|| దశవ్యామవిశాలము = పదిబారలవిరివిగలది. అభిగమ్యము = పొందఁదగినది. అహ్మామ = లక్ష్మి ||౧౫౧|| వాలు = వాఁడియైన. బిటెండ = తీక్ష్ణమైనయెండ. రేయెండ = వెన్నెల. నెల కొన్న = నిలిచిన—ఉన్న. ప్రామినుకసెత్తావులు = వేదవాసనలు. ఆముకవియన్ = ఆవరించుకొనఁగా. పొక్కిటితమ్మి బొడ్డుతామర. చిల్కు = చిందు. బ్రహ్మాంకురంబులు = బ్రహ్మలయొక్క

తే. బర్హామణిబంధ మావేల్పు పచ్చవెదుఱు, గ్రచ్చకాయలతిత్తియుఁ గంబుశక్తి
గలిగి విహరించుఁ బొంపరీకంబునందు. నందులేఁబట్టి ప్రాలేయనగముపట్టి!

వ. అఖిలతీర్థరాజం బగునమ్మహాతీర్థంబునకు జముదిక్కున ధిక్కృతావిముక్తంబగు ముక్తకేశితీర్థం బఖిలార్థప్రదం బై యుండు, మున్నట్లు వెన్నునివలనం దీక్షాపత్యంబును ముక్తిదాయిత్వంబునుం గాంచినయమ్ముక్తకేశియు నవ్వోటనచ్చవెన్నెలఁ దోచ్చెంబు చేసి యెసఁగునిసుకదిన్నెలపై నున్నయది యట్లగుటం జేసి. ౧౫౩

క. పులినోపరితలగత న్నాతలోదరిని శిథిలవసనధమ్మిల్ల మహో
జ్జ్వలభూషణభూషిత ని,శ్చలపదవీప్రద భజింపఁ జను గుహజననీ! ౧౫౪

శా. భక్తిం డెవ్వఁడు ముక్తకైశికపయఃపానంబు గావించి ని
ర్ముక్తక్లేశకు ముక్తకేశికిఁ గరంబుల్ మోడ్చి సత్యామన
స్సక్తిం గన్గొను వాఁడు గన్నయదివో జన్మంబు మేఁదాల్చియున్
ముక్తుం డాతఁడు భావికాలజననంబుల్ వానికిం బూజ్యముల్. ౧౫౫

చ. హరి మును సంగమాహ్వయమహాసురు నాసురవృత్తిఁ ద్రోచి వే
ఱరవడి వానిపై నడుగు లూఁదఁ దదంకము లెట్టిచోట గో
చర మగుఁ జూడ్కి కాస్థలము సన్నిధివెన్నిధి వానిపేరిటం
బరఁగెడుతీర్థ మొప్పుఁ గలభాషిణి! యీషణశోషణస్థితిన్. ౧౫౬

క. ప్లావితభూతల యగుపు,ష్పావతి యనునేఱు గలదుఁ బావన మై యో
దేవీ! సంగమతీర్థం, బావిర్భూతాఖిలాద్భుతార్థత వెలయున్. ౧౫౭

సీ. ఆ తీర్థమునకు నాద్యము సోమతీర్థంబు, సోమలోకావాససుఖకరంబు
దానికి దేవతీర్థము పూర్వమై యుండు, దేవతాభోగోపదేష్ట యగును
నందున కటమున్న యవతరించిన సూర్య,తీర్థంబు సౌరసిద్ధిప్రదంబు
తత్తీర్థమునకుఁ బ్రాక్తనము సరస్వతీ,తీర్థంబు వాఙ్మయోద్దీపకంబు

మొలకలు. వెల్లివోడువడ్ = ప్రవహింపఁగా ||౧౫౨|| జముదిక్కునన్ = దక్షిణదిక్కునందు. ధిక్కృతావిముక్తంబు = తిరస్కరింపఁబడినకాశిగలది తోచ్చెంబు = తుచ్ఛముగా ||౧౫౩|| పులినోపరితలగతన్ = ఇసుకదిన్నెమీఁదనున్నదానిని శిథిలవసనధమ్మిల్లన్ = వీడినవస్త్రమును కొప్పును గలదానిని ||౧౫౪|| ముక్తకైశికపయఃపానంబు = ముక్తకేశతీర్థమునందలి జలమును ద్రాగుటను మే = దేహమును. పూజ్యములు = మన్నలు ||౧౫౫|| ఊఁదన్ = మోపఁగా తదంకములు = అడుగులు. సన్నిధివెన్నిధి = దగ్గఱనుండెడిగొప్పనిధి. ఈషణశోషణస్థితిన్ = ధనాదులయందలి యిచ్చను తొలఁగించునట్టియునికితో ||౧౫౬|| ప్లావిత = తడుపఁబడిన ||౧౫౭|| సౌరసిద్ధిప్రదంబు = సూర్యలోకసిద్ధి నిచ్చునది. ప్రాక్తనము = పురాతనము. వాఙ్మయోద్దీపకంబు = వాగ్రూపమై ప్రకాశించునది. ఆడినన్ =

తే. పీఁనాల్గింటనాడి పీఁవిమహిమ, బ్రస్తుతించిన వీనివైభవముఁ గన్నఁ [గొల్ల.
  బ్రాజ్యనాగు జ్యసామ్రాజ్యపూజ్యసిరి, భోగిములు పం పజనులకుఁ గొనలుఁ

స్రగ్ధర. పూర్వద్వార స్థల సితకంజభుసవినుత ఆంభోరుహాభ్రూరాణీ
  బర్వేందుస్పర్ధివక్త్రా భగవతి ముల్చ పాణిస్మూర్తి వాణీ
  దూర్వాశ్రీపద్మమల్లీతులసిదళశ సమిధాపదీపాపశోనూ
  గుర్వాజ్యక్షీరసారల్ గొని కొలిచి యుచ్చోఁ గోరుకోర్కుల్ ఫలించున్. ౧౫౯

పృథ్వి. తరణ్యయుతదీప్తిభాధగధగాయితానంతరుం
  డరణ్యమృగధూమికాన్యధితదానవస్తోమతుం డా
  హిరణ్యకశిపుప్రమహఁ తెపుకు నుండు నిచ్చో నమ
  చ్ఛరణ్యపదపద్మఁడై చలదళాకృతిస్వీకృతిన్. ౧౬౦

క. నీ వడిగినఁ జెప్పితి నో, దేవ! చతుర్ముఖముఖులకుఁ దెలియఁగరా దీ
  దైవతతీర్థక్షేత్రమ, హావిర్భావములు చింతితార్థప్రదముల్. ౧౬౧

ఉ. ఈచరితంబు విన్నఁ బఠియించి వ్రాసినఁ బుత్త్రపౌత్త్రల
  క్ష్మీచతురాంగనాదికవిశేషము లిమ్మెయి గాంచి నూఁదటకా
  జూము నరుండు ప్రాముసులు చూచిని చక్కనియిక్కనిక్క మో
  మేచకమేఘసంసహపమేయశిరోజ! సరోజదృక్కృపన్. ౧౬౨

క. అని శివుఁడు కుధరకన్యకు, వినిపించినయట్టిపరణి వినిపించె సుహా
  మునులకు ననుపమితతపో, ధనులకుఁ గథకుండు తత్త్రితయమేళనమున్. ౧౬౩

స్నానము చేసినను. ప్రాజ్య...భోగములు ప్రాజ్య = అధికమైన సాంగురాజ్య = భుపంపనిలో కూడిన యొసెడి. సామ్రాజ్య = మంపలేశ్వగిత్వముపలని పూజ్య = గౌరవించదగిన భోగములు = సుఖాను భవములు పంచజనలకు = మనుష్యులకు కొల్ల = కొల్లగా పొపలుక = కలుగును ||౧౫౮|| అంభోరుహాభ్రూరాణీక = సగసృశిసు పర్వేందుస్పర్ధి వక్త్రాక = పున్నమనాఁటిచంద్రుని గెలిచెడి ముఖముగలదానిని. శ్రీమూర్తిక = లక్ష్మీరూపమయిన దానిని ||౧౫౯|| తరణ్యయుతదీప్తిభా = పది వేల సూర్యులవంటి లుపట్టి తేజస్సుచేత. అనాంతరుఁడు = దిక్కులమధ్య ప్రదేశముగలవాఁడు భూమికా = వేషముచేత ప్రమహుఁడు = శత్రువు. సమచ్ఛరణ్యపద పద్మఁడు = సేవించువారికి పొందఁ దగిన పాదపద్మములు గలవాఁడు. చలదళ = అశ్వత్థము యొక్క ||౧౬౦|| ముఖులకును = మొదలగు వారికి. చింతితార్థప్రదములు = కోరినకోరికలనిచ్చునవి ||౧౬౧|| ఇమ్మెయిన్ = ఈ దేహమునందు— ఈజన్మమునందు. చక్కనియిక్కన్ = మంచిచోటును. మేచక మేఘసంసదుపమేయశిరోజ = నల్ల మబ్బులకూటువ ఉపమేయముగాఁగల తలవెండ్రుకలు గలదానా! సరోజదృక్ = విష్ణుదేవునియొక్క

క. వినిపించిన విని శౌనక మునిప్రముఖనిఖిలమును లమోఘానందం
బున మనములఁ దాల్చిరి నెల, కొను నిజతనుఫలక పులకకులకలనమునన్. ౧౨౪

క. ఆశౌనకుండు మఱియు బి, శేషయుతలిమోపఘానలీలాలోల
స్వాశయుఁడు పరమపదబ,ద్ధాశుఁడు నై రోమహర్షణాత్మజుఁ బలుకున్. ౧౨౫

చ. దమనిధి! విట్ఠలేశ్వరుఁడు దైవతరత్నము భైమి తీర్థర
త్నము నలపౌండరీకవసుధాతల మన్నది క్షేత్రరత్న మిా
త్రిమణులు సూక్తిసూత్రవితతిన్ గుది గ్రుచ్చితి మచ్ఛ్రవోవిధే
య మగుచు నున్కి నకువలయాకృతి నీకృతి యొప్పు నెప్పుడున్. ౧౨౬

క. చతురభవదుక్తిముకుర, ప్రతిఫలదఖిలేశగుణపరంపర కలుషో
జ్ఝిత మగునంతర్దృష్టిన్, సతతము నీక్షింపఁ దనివి సనదు మహాత్మా! ౧౨౭

—: సూతుఁడు శౌనకాదిమునులకు శ్రీకృష్ణదివ్యచరితముల వక్కాణించుట :—

మ. హరి యాద్యుం డఖిలాండనాయకుఁడు నందాపత్య మే లయ్యెఁ? ద
చ్చరితం బెయ్యది? రాధ యెవ్వతె? తదిచ్ఛావృత్తి యేరీతి? శం
కరు దేహంబున భైమి యెట్లొదవె? శ్రీకాంతాంగజాతాత్మరో
త్కర మేమంత్రరహస్య? మింతయును వక్కాణింపు మాకింపుగన్. ౧౨౮

ఉ. నావుడు సూతుఁ డిట్లనియె నారదవానికి మున్ను మేచక
గ్రీవుఁడు పుండరీకునిచరిత్రము దెల్పెఁ దదర్థవైభవం
బే వినిపింతు మిారు వినుఁ డిందఱు నందియు మెల్ల డింద ల
క్ష్మీవిభుదివ్యలీల లఱచేతఁ గనం దగు దీన దీనుగన్. ౧౨౯

క. అని సూతుఁడు వెండియు నర్జునసూతువిహారములు నిరూఢోక్తుల వి
న్ననువొప్పఁ జెప్పఁదొణఁగెను, మును వేదవ్యాసువచనమున వినియునికిన్.

||౧౨౨|| సరణిన్ = విధమును ||౧౨౩|| తనుఫలకపులకకులకలనమునన్ = తమ దేహము లనెడిపలకల యందు గగుర్పాటుకూటమితోడి కూడికతో ||౧౨౪|| విశేషయ...స్వాశయుఁడు = పాముపానుపుగను దిండుగాఁగల విష్ణుదేవుని లీలలయందు ఆసక్తమయినతనమనసు గలవాఁడు ||౧౨౫|| దమనిధి = ఇంద్రియనిగ్రహమునకు ఉనికిపట్టయినవాఁడా!. సూక్తిసూత్రవితతిన్ = మంచిమాటలనెడిదారములచేత. గుదిగ్రుచ్చితివి = గుత్తిగా కూర్చితివి మచ్ఛ్రవోవిధేయము = మా చెవులయందు పొందినది ||౧౨౬|| భవదుక్తి—పరంపర = నీమాటలనెడియద్దమునందు తోఁచుచున్న సర్వేశ్వరునిగుణముల పఙ్క్తులు. కలుషోజ్ఝితము = పాపముచేతతొలఁగింపఁబడినది. అంతర్దృష్టిన్ = లోచూపుచేత తనివిసనదు = తృప్తికాదు ||౧౨౭|| నందాపత్యము = నందునిబిడ్డ ||౧౨౮|| మేచకగ్రీవుఁడు = శివుఁడు. డిందన్ = తిఱుగా. దీనన్ = ఈచరిత్రమును వినుటచేత ||౧౨౯|| విన్ననువు = నేర్పు ||౧౩౦|| ప్రమదా ప్రమదార్థముగాన్ = భార్యయొక్క సంతోషముకొఱకు. ఉపన్యసించిన = చెప్పిన. ప్రుతిసీమలఁగాన్ =

చ. ధనపతిమిత్త్రుఁ డట్లు ప్రమదాప్రమదార్థముగా నుపన్యసిం
చినవచనామృతంబు శ్రుతిసీమలఁగా దిగి బోధభూజసే
చన మొనరించుటన్ సఫలసంభ్రము లై సమయూర రాజవా
హనముగ నాను లబ్ధిజల మానుఘనంబులలీల నేఁగఁగన్. ౧౭౧

సీ. జాలపాదమునంఘ్రిఁ గీలితం బగుసితా, బ్జముఖాతిఁ గుంచె హస్తమునఁ గ్రాల
బిరుదంబుఁ బొగడు శ్రీశ్వేతశంఖ మనఁ జాలి, తన్నామముఖరకంధర దనర్ప
రజతాద్రికూటగర్జత్కాళికాకృతి, బృహదంసమున నిద్ధమహతి పలుక
నిగిడి సుషుమ్న యానినపిల్ల వెలుఁగుల, వడువున నెఱసంజజడలు నిక్కఁ

తే. దిగినచుక్క ధరణికి నేతెంచుకరణిఁ దరణిజిత్ప్రభతో మేఘసరణి డిగ్గి
నందనీట శతానందనందనుండు, మజ్జనం బాడి బాలేందుమౌళిఁ బాడి. ౧౭౨

చ. తటపుటబిల్వభూరుహవితానలతానవపుష్పనిష్పత
జ్జటిలమధూళిధూళిభవసౌరభ మార భ్రమింపఁజొచ్చె ని
చ్చట వనదేవతోద్ధతకుచద్వితయశ్రితయక్షకర్దమ
చ్ఛటలఁదటాలునన్ వెడలుసారపుఁదావులు ద్రోవ లాఁగుచున్. ౧౭౩

తే. ఉచితనేపథ్యయుత లయ్యె నురగసతులు, నిఘ్ననిజమౌళిమణిఘృణివిఘ్నలబ్ధి
నభికసంకేతములకు రే లరిగియరిగి, తిరుగు మొగమైరి చిక్కుల తెరువు లివిర.

ఉ. వ్యాలకరాళకుంభములు వ్రచ్చుట గ్రుచ్చుటఁ బోలెఁ బచ్చిము
త్యాలు నఖాగ్రధారలకు నాభరణాచరణం బొనర్ప నీ
శైలగుహాగృహస్థలులఁ జల్పెడు నిద్దుర తీర గట్టురా
చూలివయాళివాపురము సూడుకుఁ బట్టుమహోగ్రసింహముల్. ౧౭౫

చెవిమార్గములగుండా. బోధభూజసేచనము = జ్ఞానవృక్షమునకు తడుపుటను సమయూరరాజవాహనముగన్ = కుమారస్వామితోఁగూడ ఆను = త్రాగునట్టి ||౧౭౧|| జాలపాదము = హంస. కీలితము = కూర్పఁబడినది. ముఖర = మోరియుచున్న. కంధర = మెడ కూట = శిఖరమునందు. గర్జత్కాళికాకృతిన్ = ఉఱుముచున్న నల్లమబ్బులసమూహమువిధమున. బృహదంసము = పెద్దమూఁపు. ఎఱసంజజడలు = ఎఱ్ఱనిసంధ్యారాగకాంతిగలజడలు తరణిజిత్ప్రభతోన్ = సూర్యునిజయించునట్టి వెలుఁగుతో ||౧౭౨|| నిష్పతత్ = పడుచున్న జటిల = ధారారూపమైన. మధూళి = పూఁదేనె యొక్క. ధూళి—తుంపరలవలన. భవ = పుట్టిన ఉద్ధత = నిక్కిన యక్షకర్దమచ్ఛటలన్ = కర్పూరాదులతోఁజేయఁబడిన కలపముల తెగలచేత ఆఁగుచున్ = అడ్డగించుచు. ||౧౭౩|| నేపథ్యయుతలు = వస్త్రములు మొదలగునలంకారములతోఁ గూడినవారు. నిఘ్న = స్వాధీనములై యుండెడి. నిజమౌళి = తమతలలయందలి మణిఘృణివిఘ్నలబ్ధిన్ = రత్నకాంతులవలనవిఘ్నము కలుగుటచేత అభిక = కాముకులయొక్క. తెరువులు = మార్గములు ||౧౭౪|| వ్యాలకరాళకుంభములు = దుష్టగజ

సీ. కాఁబోలు నివి గణగ్రామణీకల్పితా, నల్పవిహార గేహాంగణములు
కాఁబోలు నివి చరత్ఖచరచారుస్తనీ, సమ్మర్దగళితభూషాస్రజములు
కాఁబోలు నివి దక్షకన్యాంఘ్రివిన్యాస, ధన్యాసకృత్కేళిమాన్యగుహలు
కాఁబోలు నివి మోదక ప్రియప్రబలదం, తప్రాసనిర్భిన్నధాతుఖనులు

తే. తెలియఁగాఁబోలు నివి వహ్ని తిలకచలక, పర్దనిర్దోషసురసరిత్ప్రవాహశీలహరి
గహనకుసుమాయమానశీకరనిపాత, శీతలత్వోత్థలోధ్రద్రుపోతకములు. ౧౭౩

తే. రాజతాహార్యగోరాజరాజమునకుఁ, జంద్రశేఖరవరకకుద్మాదువునకు
నీమహాసింధు వుపకంఠసీమ నిగిడి, డాలు దీపించె నిదె గంగడోలుఁ బోలె.

ఉ. ఈపృథివీధరంబున నిభేంద్రకటోదితదానధారలై
ద్వీపవతీతరంగతటవిస్ఫుటశైవలకందళంబులై
తాపసబాలికాశ్రవణదత్తయవాంకురభూషణంబులై
రేపు దమంబు సేయు శబరీకబరీనిబిరీసనీలిమల్. ౧౭౫

క. ఇటులనుచుఁ ద్రోచి చనిముం, దట ముని గనుఁగొనియె వేల్పుదళములు గొలువన్
ఘుటవటుకప్రముఖమహా, జటిలులతో వచ్చునాభుజగభుగ్వాహున్. ౧౭౬

మ. కని యేకారణ మేఁగుదెంచిరొకొ యీ కామాధరుం డీమునుల్
కనఁ జిత్రం బగుఁ గంటిఁ గంటి స్వకృతన్యక్కందోక్తియం దావహి

ములయొక్క విశాలములయిన కుంభస్థలములను. ప్రచ్ఛుట = భేదించుట. నఖాగ్రధారలకున్ = గోటికొనల మొనలకు గట్టురా...మహోగ్రసింహములు = పార్వతీదేవియొక్క విహారమునకు అర్హమైన వాహనమగు సింహముతో విరోధింపఁదగిన భయంకరములయిన సింహములు ||౧౭౨|| గణగ్రామణి = ప్రమథ గణశ్రేష్ఠుని. అంగణములు = ముంగిళ్లు చర...స్రజములు = సంచరించుచున్న గంధర్వస్త్రీల రాయిడివలన రాలిన అలంకారములైన హారములు దక్షకన్యా...గుహలు = పార్వతీదేవి అడుగులు పెట్టుటచేతకృతార్థములగు ఒకానొకప్పుడు క్రీడించెడిశ్లాఘ్యములయినగుహలు మోదక...ఖనులు = వినాయకునియొక్క మిక్కిలి బలముగలదంతములపెడి యీఁటెలచేత భేదింపఁబడినమణిసిల మొదలగు వాని గనులు. వహ్నితిలక...కములు = శివునియొక్క కదలుచున్న జడముడియందలి దోషములేనిదైన గంగయొక్క మిక్కుటమైన ప్రవాహమునందలి అడవిలోని పువ్వులవలెఁ దోఁచుచున్న తుంపరలు పడుటచేత చల్లనైన నేలయందుఁబుట్టిన చిఱుచెట్లు ||౧౭౩|| కకుత్ = ఎద్దుమూఁపురము. సింధువు = ఏఱు ఉపకంఠసీమన్ = సమీపప్రదేశమునందు గంగడోలు = ఎద్దుమెడక్రిందవ్రేలాడుతోలు. ||౧౭౪|| ఇభేంద్రకటోదితదానధారలు = శ్రేష్ఠములైన యేనుఁగుయొక్క చెక్కిళ్ళయందుఁబుట్టిన మదపు నీటిధారలు. ద్వీపవతీ = ఏఱు. విస్ఫుట = ప్రకాశించునట్టి శైవల కందళంబులు = పాఁచిమొలకలు. శ్రవణదత్త = చెవులయందుఁబెట్టఁబడిన రేపు = రేపటివేళ. శబరీకబరీనిబిరీసనీలిమలు = బోయపడుచుల కొప్పులవలని మిక్కుటమైన నల్లఁదనములు ||౧౭౫|| త్రోచి = ముందుమించి. ఘుటవటుక = అగస్త్యుఁడు. జటిలులతోన్ = జడలుదాల్చినమునులతో ||౧౭౬|| కామాధరుఁడు = కుమారస్వామి. హాళిన్ =

ల్లినసందేహముఁ దండ్రిచేఁ దెలియువాలి స్వైరిఁ గోకొంచుఁ గ్రాం
చనగోద్భేదియు వచ్చె నిట్లగుటకున్ శంకింప నింకేటికిన్. ౧౮౦

క. శరవణభవయుతు లగునీ, పరమమునులు శ్రోతలంట యపారప్రజ్ఞా
కరుఁడు నిశాకరశిశుశే, ఖరుఁడు హరుఁడు వక్తయంట యగమ్యము గలదే.

తే. అతిరహస్యంబు శుద్ధంబు నాజవంజ, వార్తిహరణంబు నగునద్ది యడిగెనొక్క
కొడుకు సర్వజ్ఞ విజ్ఞానకుశలు ధర్మ, మర్మనిర్ణయవాఙ్మయమహితుఁ దండ్రి.

మ. మును పుట్టెన్ బ్రకృతిం దమంబును రజంబున్ సత్త్వమున్ నాఁగ నం
దు నిలింపాదులు తామసాత్మకులు మర్త్యుల్ రాజసుల్ సాత్త్వికుల్
దనుజద్వేషణు లందఁ బూజ్యులు నితాంతఖ్యాతి నాజానుజుల్
ఘనుఁ డం దింద్రుఁ డుపేంద్రుఁ డీశుఁ డమరుల్ గారెవ్వరుం దత్సముల్.

ఉ. దక్కనవిష్ణుభక్తియు దృఢంపువిరక్తియుఁ గల్గునమ్మురు
ద్విట్కటకున్ భజించుమతి పుట్టక కంపలఁ బస్తకాకి నై
యక్కట మోసపోయితిఁగదా పెనుత్రిమ్మట నెంతవారికిన్
జిక్కనె ముఖ్యసౌఖ్యము విశిష్టజనంబులసఖ్య మంగమిన్. ౧౮౪

స్రగ్ధర. ఏనం గానిమ్ము నన్నీయతిగురుఁడు విడం జాప్తభృత్యుండుగా స
న్మానాధీనుండుగా వైష్ణవసుఖదుఁడుగా మత్కృపాపాత్రభూతుం
డై నంచున్ బ్రోచి గోప్యం బగునది తెలుపున్ బ్రార్థితుం డై మురారి
ధ్యానానూనాశయుల్ తుల్యదృశులు దమశిష్యాళి భావింతు రెందున్. ౧౮౫

క. కావున శరణము వేఁడెద, నావైష్ణవసార్వభౌము నడిగెద నాకున్
గావలసినయర్థము లా, దేవుండును దెలుపు తేట తెల్లము గాఁగన్. ౧౮౬

క. అని నిశ్చలతరనిశ్చయ,మున నారదుఁ డరిగె సురసమూహావాసం
బునకుం గైలాసమునకు, ననుబింబితశాంభవాట్టహాసంబునకున్. ౧౮౭

ఆసక్తిచేత ||౧౮౦|| శ్రోతలు = వినువారు. వక్త = చెప్పువాఁడు. అగమ్యము = తెలియరానిది ||౧౮౧|| ఆజవంజవార్తిహరణంబు = సంసారదుఃఖమును మాన్పునది. వాఙ్మయమహితున్ = మాటలయొక్క మహిమగలవానిని ||౧౮౨||౧౮౩|| మరుద్భుక్కటకున్ = సర్పాభరణములుగలశివుని. త్రిమ్మటన్ త్రిప్పటచేత||౧౮౪||యతిగురుఁడు = యతులకు ఆచార్యుఁడు. సన్మానాధీనుండు = సన్మానించుటకుఁదగినవాఁడు. పాత్రభూతుఁడు = పాత్రమైనవాఁడు. మురారిధ్యానానూనాశయులు = విష్ణుధ్యానమునందు తక్కువపడని మనసుగలవారు. తుల్యదృశులు = సమదృష్టిగలవారు ||౧౮౫|| తేటతెల్లము = మిక్కిలి స్పష్టము||౧౮౬||నిశ్చలతర = మిక్కిలిచలనములేని. అనుబింబిత = మాఱుమ్రోఁగుచున్న. శాంభవ = శివునిదైన||౧౮౭|| నగధన్వి = కొండధనుస్సుగాఁగలవాఁడైన శివునియొక్క. మహోక్షణములు = గొప్ప

సీ. నగధన్వివాహానం బగుగోవృషముఱింకె, లనఁ బొల్చుఘంటామహాక్వణములు
హరశిరశ్శశిరేఖయపరావతారంబు, లనఁ బొల్చుసేవాగతాబ్జముఖులు
కాద్రవేయాకల్పకంఠమూలచ్ఛాయ, లనఁ బొల్చునగరుఘూపాయతంబు
లీశానభూషాహిస్ఫుటామణికాంతు, లనఁ బొల్చురత్నదీపాంకురములు

తే. ఖండపరశుతనుప్రభాఖండదుగ్ధ, జలధిజలశీకరము లనఁ బొలుచువేల్పు
టేలికలుచల్లుపూవుదోయిళ్లుగల్గు, నగము మునిముఖ్యునకుఁదృగానంద మొసఁగె.

సీ. ఆకొండ నెత్తాన హైమసాలావళీ, వేల్లితం బగుబలువీడు గాంచె
నావీటినడుచక్కి నభిరామశుభవిభా, ధగధగాయిత మొక్క నగరుఁ గాంచె
నామహాప్రాసాద మల్లనల్లన డాసి, వాకిట నొకకీశవదనుఁ గాంచె
నాకపిలపనుచే ననుమతుం డై చొచ్చి, చని యొక్కముత్యాలచవికఁ గాంచె

తే. నందు విధుకాంతవేదికాభ్యంతరమున, ద్వీపిచర్మోపరిస్థలదీపి తార్క్ష
కోటినిభ మైనయొకని రాఘాటనిరఘు, నిరుపమప్రభఁ గాంచె నిర్నిమిషదృష్టి.

ఉ. కాంచి విరించినందనుఁడు కన్నులు బిమ్మిటి నొంద డింది యొ
క్కించుక కొంకుదేఱి కనియెం దదుదగ్రమహోగ్రదీప్తిలోఁ
బంచముఖుం శిఖిక్షణవిభాసిలలాటు మరుజ్ఝరీధరుం
సంచితసత్కృపారసవశంవదు నాదికపిం వృషాకపిన్. ౧౬౦

చ. విడువనివై రవృత్తిఁ దఱి వేచి రతీశుఁడు చేతికత్తి నె
క్కుడురభసంబునం శిరసు గ్రుద్దిన నయ్యలుఁ గెల్లఁ బోయి లో

ధ్వనులు. కాద్రవేయాకల్ప = సర్పభూషణములుగల శివునియొక్క. స్ఫటామణి = పడగలయందలి మణులయొక్క. దుగ్ధజలధి = పాలసముద్రమునందలి వేల్పుటేలికలు = దేవతాప్రభువులు. దృక్ = చూపులకు ||౧౫౮|| నెత్తానన్ = విశాలమైన సమప్రదేశమునందు. హైమసాలావళీవేల్లితంబు = బంగారు ప్రాకారముల పఙ్క్తులచేత చుట్టబడినది బలువీడు = పెద్దపట్టణమును. చక్కిన్ = స్థానమునందు. ఆమహాప్రాసాదము = ఆగొప్పనగరు కీశవదనున్ = కోఁతిమొగముగలవానిని కపిలపనుచేన్ = కోఁతిమొగమువానిచేత అనుమతుఁడు = అంగీకరింపఁబడినవాఁడు విధుకాంతవేదికాభ్యంతరమునన్ = చంద్రకాంతపురాల అరుఁగునడుమ ద్వీపి = పెద్దపులి. నిరాఘాట నిరఘు నిరుపమప్రభన్ = మేరలేనిదియు దోషములేనిదియు ఈడులేనిదియునైన ప్రకాశముచు. నిర్నిమిషదృష్టిన్ = ఱెప్పపాటులేని చూపుతో ||౧౫౯|| బిమ్మిటి = సంకోచము డింది = పరవశత్వము నొందినవాఁడై కొంకు = సంకోచము. శిఖిక్షణ విభాసిలలాటున్ = నిప్పుకంటిచేత ప్రకాశించెడినొసలుగలవానిని మరుజ్ఝరీధరున్ = దేవనదినిధరించిన వానిని ఆదికపిన్ = ప్రధానచైతన్యమైనవానిని వృషాకపిన్ = శివుని ||౧౬౦|| తఱివేచి = సమయము కనిపెట్టి. రభసంబునన్ = వేగిరిపాటుతో బహిస్థతస్సరుపథార్పితనూరదంష్ట్ర) = బయటనుండెడిదాని పిడితోలి యుండుంచఁబడిన పందికోఱ. పెదచల్లఁగన్ = వ్యాపింపఁజేయఁగా. (దీనికి కర్మపదము పెన్ను

నడఁగ బహిస్స్థితత్సరసపథార్పితసాకరదంష్ట్రికై వడిన్
జడముడిఁ జంద్రరేఖ వెద చల్లఁగఁ జల్లనిచిన్నివెన్నెలల్. ౧౯౧

ఉ. కుంకుమపంకశోణ యగుకొండలమండలనాథుపట్టి వా
మాంకము దాకొనన్ ఘుణఘుణారవభూరిక పాలమాలికా
లంకృతు లోంకృతుల్ నొడువులా గడరన్ దటవిద్రుమద్రుమ
క్రేంకృతికారి సారసపరీతసుధానిధిరీతిఁ గ్రాలుచున్. ౧౯౨

చ. ఉమ పసుపాడి మోముతడి యొత్తిన హత్తినతన్నిశాంకదృ
క్కమలదళాంజనాంకకులకంబుగ నిమ్మగుచేలఁ గేలివి
భ్రమరతిఁ గప్పినాఁ డనఁగఁ బచ్చనినల్లనిచారలన్ మనో
రమ మగుద్వీపిరాడజినరత్నము యత్నము మీఱఁ దాల్చుచున్. ౧౯౩

ఉ. దండనమస్క్రియాభిరతిఁ దండము లై బలభిన్ముఖామరుల్
తండుసువర్ణదండముఖ తాడనభిన్నకిరీటు లయ్యుఁ బెన్
జండితనంబునన్ మిగుల సందడి సేయుచుఁ జొచ్చిరాఁ గృపం
బండిననిండుచూపు పయిఁ బర్వఁగ వారల గారవించుచున్. ౧౯౪

తే. చరణపీఠోపకంఠనిషణ్ణవృషభ, రాజకకుదర్పితాంఘ్రిసరోజుఁ డగుచు
నిందుకొలువున్న దేవతామండలేశు, నీశు డగ్గఱి మ్రొక్కె యోగీశ్వరుండు.

క. కనదధరకాంతిపల్లవ, మును దశనద్యుతిలతాంతమునుగా వాక్పూ
జన మొనరించెఁ బురారికిఁ, దనివి సనక మానికులవతంసుఁడు వేడ్కన్.

లను) ॥౧౯౧॥ కుంకుమపంకశోణ = కుంకుమపువ్వుకలపముచే ఎఱ్ఱనైనది. కొండలనాథుపట్టి = పార్వతి దాకొనన్ = చేరఁగా. ఓంకృతులు = ఓంకారములు. నొడువులాగు = చెప్పునట్టి విధము. అడరన్ = అతిశయింపఁగా. క్రేంకృతికారి = క్రేంకారముచేయునది — క్రేం అనిధ్వనించునది సారసపరీత = తామరచేత చుట్టఁబడిన. సుధానిధిరీతిన్ = చంద్రునివిధమున ॥౧౯౨॥ ఉమ = పార్వతి. పసుపాడి = పసుపుపూసికొని స్నానముచేసి. హత్తిన = అంటిన తన్నిశాంకదృక్కమలదళాంజనాంకకులకంబుగన్ = ఆపసుపుగులుతుతోడి తామరవంటి కన్నులయందలి కాటుకగురుతులకు మేలిమిగా చేలన్ = వస్త్రమును. విభ్రమరతిన్ = విలాసేచ్ఛచేత. ద్వీపిరాడజినరత్నము = శ్రేష్ఠమైన పెద్దపులితోలు ॥౧౯౩. దండనమస్క్రియాభిరతిన్ = కట్టవలె సాగిలఁబడి మ్రొక్కుటయందలి యాసక్తిచేత తండములై. గుంపులై బలభిన్ముఖామరులు = ఇంద్రుఁడు మొదలగు దేవతలు. పండిన = ఫలించిన ॥౧౯౪॥ చరణ... సరోజుఁడు = పాదపీఠమునకు సమీపమందుండెడి నందిమొక్క మూఁపురమునందు ఉంచఁబడిన పాదకమలములుగల వాఁడు ॥౧౯౫॥ కనత్ = ప్రకాశించుచున్న. దశనద్యుతిలతాంతము = పండ్లకాంతియనెడి పువ్వులు గలది. వాక్పూజనము = మాటలచేతఁ బూజించుట ॥౧౯౬॥ కడిఁది = అసాధ్యమయిన. తమము = చీఁకటి; తమోగుణము, రజము = పుప్పొడి; రజోగుణము. సత్త్వభృతి = బలమును దాల్చుట; సత్త్వ

తే. కాళరాత్రీశుఁ డగునీకుఁ గడిఁదితమము, పుండరీకాభుఁ డగునీకు భూరిరజము
సత్కృపాంభోధియగునీకు సత్త్వభృతియు, ననుగుణంబులు మూర్తిత్రయైకనిలయ

ఉ. వేదవివాదగోష్ఠిఁ బడి వృద్ధులబుద్ధులఁ గొల్పవచ్చు శ్రీ
గాదిలి యై మెలంగఁ గలకాలము గ్రాలఁగవచ్చు నిచ్చలుం
బ్రోదికునవ్యభవ్యసుఖముల్ మఖమూల్యము లొందవచ్చుఁ గా
కేదార కేటికిన్ దొరకు నీవు విషాగ్నుల నానఁబెట్టుటల్. ౯౭

క. అని పలుకుసిద్ధసంయమిఁ, గనుఁగొని కృప మీఱ నీలకంఠుఁడు రార
మ్మని కూర్చుండుటకుం దగ, ననుజ్ఞఁ గావించె హాససాంద్రాధరుఁడై. ౯౮

క. కలహాశనముని చెన్నగు, నలికేక్షణుసవిధవసుధ నాసీనుండై
వలిమలపురోధరిత్రిన్, వెలుంచిన ప్రత్యంతకుధరమునకుఁ దరం బై. ౧౦౦

చ. హరుకృప నిట్లు గన్గొని తదాననదత్తనిరీక్షణాబ్జుఁడై
సురముని పల్కె నోపురనిషూదన! నీయనుజీవి నేను మీఁ
దరయక మోసపోయితి గుహాన్వితు లై ముని లర్థి వేడ ను
స్థిరమతి మీరు తత్త్వమును దెల్పెడుచో నిట నుండఁగల్గమిన్. ౧౦౧

ఆ. సాధుజనులతోడిసంసర్గ మురివిన, హాని భయము క్లేశ మావహిల్లు
నెంతవారికైన నిది నిక్కమనుమాట, నన్ను వోచివచ్చె నాగహార! ౧౦౨

తే. దండితానంగ! నీదండనుండియుండి, యిపుడు నేఁజన్న నింతలో ఋషులువచ్చి
యెద్ది ప్రార్థించిరో మీర లేవిధమున, నుత్తరం బిచ్చితిరొ వారియుక్తులకును.

క. కాలీఁచపషఁ జరింపుదు, నీలోకమునందు నెల్ల నీహితబోధ
శ్రీలాభబుద్ధి నెవ్వరుఁ బోలరు తత్త్వంబుఁ దెలుపుపోలుపున నిన్నున్. ౧౦౪

గుణమును దాల్చుట. అనుగుణంబులు = యుక్తములు ||౯౬|| గాదిలి = ప్రియము ప్రోదిడు = వృద్ధిపొందించునట్టి. మఖమూల్యములు = యజ్ఞము చెలగాఁగలవి ||౯౭|| సిద్ధసంయమికి = నారదుని ||౯౮|| అలికేక్షణు = శివునియొక్క సవిధ = సమీపమునందలి వలిమలపురోధరిత్రిన్ = మంచుకొండయొక్క ముందరి ప్రదేశమునందు. ప్రత్యంతకుధరమునకున్ = దగ్గఱనుండు చిన్నకొండతోడ. తరంబై = పోల్పఁదగినదై ||౧౦౦|| తదాననదత్తనిరీక్షణాబ్జుఁడు = అతనిముఖమునందుంచఁబడిన చూపులనెడి కమలములు గలవాఁడు. అనుజీవికి = అనుసరించిబ్రదుకువాఁడను ||౧౦౧|| సంసర్గము = కూడిక. ఉరివినన్ = విడిచినను వోచి = వహించుకొని ||౧౦౨|| దండ = సమీపమునందు ||౧౦౩|| ఈఁచపడక = నిస్సత్త్వమును పొందఁగా. పోలుపునన్ = విధముచేత ||౧౦౪|| అలఁత = శ్రమము ||౧౦౫|| లాలసుఁడు = మిక్కిలి యాసక్తిగలవాఁడు ||౧౦౬|| అనశ్వరంబు = చెడనిది ||౧౦౭|| తరిత్రాడు = తరచునట్టి

ఉ. కావునఁ గ్రౌంచభేదియు నగస్త్యుఁడుఁ దక్కుమునుల్ త్రిలోకర
క్షావశబుద్ధి నిన్నడిగి కాంచినయర్థము లానతిచ్చి నన్
బ్రోవఁగఁ గాక యట్లగుటఁ బోష్యులు శిష్యులు నైనవారలన్
దేవరవంటివా రలఁత దీర్చి కృపారసదృష్టిఁ దెల్పరే. ౨౦౫

క. అని పలికి యూరకుండిన, మునిముఖ్యునివినయవాక్యముల కలరి మనం
బునఁ గృష్ణు నిలిపి పురమ, ర్దనుఁ డిట్లనుఁ దత్కథాకథనలాలసుఁడై. ౨౦౬

చ. విను మునినాథ! స ఋషులు వేడినయర్థము బోధతీర్థ మ
త్యనఘ మనంతపుణ్యఫలదాననిదాన మనశ్వరంబు వి
శ్వనుతము దీనిపెంపు గనఁ జాలరు తక్కినవార లెవ్వరున్
దనుజరిపుప్రసాదజనిత ప్రతిభానిధి నేను దక్కఁగన్. ౨౦౭

సీ. తరిత్రాడుసీద్రంపుఁబోర లంటి గాలిచే, జడియుచందమున నంచలు భ్రమింప
సురలుబంతులుసాగి సుధమిథస్స్పృహంద్రాగు, తీంద్రఁ దేఁటులు పూవుదేనెలాన
నామహోవిష మాను నామూర్తు లన జంబుఫలములం దెల్లచిల్కలు భుజింప
నాశ్రితాభ్రములభ్రమతిని గూఁకలు పెట్టు, క్రియ మయూరంబులు కెరలిపలుక

ప. నబ్ధి మథియింప నొక్కట నవతరిల్లు, నాఁటిసిరి పోల్చుచాడ్పున నవనవర్తు
లక్ష్మిదిలకింప మదికి నుల్లసన మొసఁగు, మన్దరంబున మున్నె నుమయునుగూడి.

ఉ. లాలితలీల నైందవశిలాస్థలి నాస్థ లిగుర్పఁ గ్రాలుచో
నాలలితాంగిఁ జూచి 'విను మద్రిజ! నామదిఁ గూలముద్రుజం
బై లలి నిల్చె నీదగువిహారము తోరము గాఁగ వేఁడు మి
వ్వేళ వరంబు లిత్తు నిదె వేళమ' నా విని దేవి యిట్లనున్. ౨౦౯

ఉ. సేవకకల్పభూరుహము శిష్టసుధాంబుధి భక్తరోహిణ
గ్రావము దేవముఖ్యుఁ డనఁగాఁ దగువేలు పసల్పరక్తి నీ
సేవకురాలి కిట్లు దయచేసినయావర మిప్పు డొల్ల నేఁ
గావలె నన్న నాఁ డొసఁగఁగాఁ దగు నాదగువిన్నపంబునన్. ౨౧౦

త్రాడైన సీద్రంపుఁబోరలు = పాముయొక్క కుబుసములు జడియు = చలించు మిథస్స్పృహన్ = అన్యోన్యము ఆసక్తిచేత. తీంద్రన్ = చొరవతో కూఁకలు = కూఁతలు. కెరలి = విజృంభించి మథియింపన్ = తరువఁగా ఒక్కటన్ = ఒకసారిగా. తిలకింపన్ = ప్రకాశింపఁగా ఉల్లసనము = ఉల్లాసము|| ౨౦౮|| ఐందవశిలాస్థలిన్ = చంద్రకాంతపురాల నేలయందు. అస్థలు = కోరికలు కూలముద్రుజంబు = గట్టు నొరయునది — మిక్కుటమయినది లలిన్ = ఒప్పిదముగా. తోరము = అధికము|| ౨౦౯|| రోహిణగ్రావము = రత్నపర్వతము.

క. అని పలికి కొంతకాలము, చన నేఁ డుపవనవిహారసమయమునందుం
 మును నాకడ నున్నవరము, గొని వేఁడెఁ గుమారజనని గురుతత్త్వనిధీ! ౨౧౧

సీ. కాశి గుహాటవి గయ కురుక్షేత్రంబు, సైంధవంబును నైమిశంబు పుష్క
 రంబును దండకారణ్యంబు చంపకా,రణ్యంబు గాంచనారణ్యకంబు
 కేదార మనుమహాక్షేత్రంబు గంగ య,మున సరస్వతిఁ గూడి మొనసి మెలఁగు
 నెలవును మొదలుగాఁ గలక్షేత్రములు వేన,వే లుర్విఁ బొగడొందు వీనిలోనఁ

తే. గాపురము సేయఁగొన్నింటఁగలుగు మేలు, మహిమఁగొన్నిటఁ జేకుఱు మైతొరంగ
 నిట్టి క్షేత్రంబులకు నెక్కు డెద్ది యెద్ది, గనఁ బరం బిచ్చు నేక్షేత్ర మునికి నీకు ?

సీ. నీరజగర్భుండు నీవు నింద్రుండు భా,స్కరుఁడు చంద్రుఁడు బృహస్పతియు దక్ష
 ముఖ్యప్రజేశసమూహంబు మన్వాది, చక్రవర్తులు మునుల్ సాధ్యసిద్ధ
 మనుజ మహోరగ దనుజ సరీసృప, పశు కీట మృగ పక్షిపరికరంబు
 స్థావరజంగమాత్మక మగుభూతికం, బెవ్వనిచేఁ బుట్టు నెవ్వనికృప

తే. నిలుచు నెవ్వని కినుకచే విలయ మొందు, నమ్మహాశక్తిసంపన్నుఁ డమ్మహాత్ముఁ
 డమ్మహానందుఁ డెచ్చోట నధివసించు, నట్టివాఁ డమ్మహావిష్ణుఁ డిందుమకుట!

క. గంగాదితీర్థమహిమ మ,హిం గా దనుతీర్థ మెద్ది? యిమ్మాఁడు సదా
 సంగతి నెచ్చో నుండు? న,నంగాహిత! దీని నెఱిఁగి యానతియీవే. ౨౧౪

మ. అని దాక్షాయణి వేఁడ నుత్తరము నెయ్యం బొప్ప నీ నున్నయం
 త నగస్త్యాదులు గొల్వ వచ్చి శిఖిమీఁదం బొల్చి సేనాని యే
 ననుపన్ స్కాందపురాణ మమ్మునులకున్ వ్యాఖ్యానమున్ జేయు ముం
 చని వారల్ శ్రుతతీర్థులై యదియ కాంక్షన్ వేడఁ దాఁ గానమిన్. ౨౧౫

తే. వచ్చి శ్రీక్షేత్రతీర్థదైవతచరిత్ర, మన్ముఖంబున మానిసమన్వితముగ
 నెఱిఁగి వారలుఁ దా నిప్పు డిట్ల యరిగె, నంత నీ వేఁగుదెంచితి వజతనూజ!

ఉ. నా విని శంకరుం బలుకు నారదుఁ డోమదనారి! భూరికా
 ర్యావహబుద్ధిఁబోలె భువనాళిని హాళిఁ జరింతు భ్రాంతి యుం

అనల్పరక్తిన్ = హెచ్చైన యనురాగముతో॥ ౨౧౦॥ చనన్ = కడవఁగా. కుమారజనని = పార్వతి॥ ౨౧౧॥ వేనవేలు అనేకములు. మై = దేహము. తొరంగన్ = విడువఁగా. పరంబు = మోక్షమును॥ ౨౧౨॥ భూతికంబు = భూతసమూహము. కినుకచేన్ = కోపముచేత. అధివసించున్ = ఉండును॥ ౨౧౩॥ సంగతిన్ = చేరికతో. అనంగాహిత = మన్మథునికి శత్రువైనశివుఁడా! ॥ ౨౧౪॥ నెయ్యంబు = స్నేహము. శిఖి = నెమిలి॥ ౨౧౫॥ అజతనూజ! = నారదా! ॥౨౧౬॥ భువనాళిన్ = లోకపంక్తియందు-అన్నిలోక

కావిరి వావిరిం దగిలి కాళుల ధావతి యయ్యె క్షేత్రముల్
దేవుఁడుఁ దీర్థ మొక్కకడఁ దీవ్రతరప్రభ నిల్చె ఁగనన్. ౨౧౭

తే. క్షేత్రదైవతతీర్థచారిత్ర మెవ్వఁడు, గరళకంధరు యొకచోటఁగలసియునికి, యా వతియొసంగి నన్నుఁ గృతార్థుఁ జేయు,మనుఁడుఁ గలహాశిఁ బలుకు నమ్మనసిజారి.

చ. తనమది వల్చు భామినికి దక్కనినిక్కపుమోహిఁ బోలె నే
మనుజుఁడు బుద్ధి నిల్పు మురమర్ధనదివ్యకథానుభూతిపై
ననిశము మత్ప్రియుం డతఁడ యట్లగుటన్ వినిపింతు నీకు నేఁ
గని విని యున్నగోప్యము నగమ్యము నైన యధఃప్రపంచమున్. ౨౧౯

ఉ. ఈసముదగ్రతత్త్వపద మే నొకరుండ నెఱుంగుదున్ సరో
జాసనుఁ డొక్కరుం డెఱుఁగు నబ్ధితనూజ యొకర్తె యెఱుంగు న
వ్వాసవుఁ డొక్కరుం డెఱుఁగు వాఙ్మనుభోగిపతార్క్ష్యు లాత్మఁ బ్రా
గ్వాసనమై నెఱుంగుదురు గాని తదన్యు లెఱుంగ రెవ్వరున్. ౨౨౦

తే. డాఁపఁదగువాని బిక్కలిడాఁపఁగలిగి, క్షేత్రములకెల్లఁ బరమమై కీర్తివడయు నిమ్మహాక్షేత్రరాజంబు నెఱుఁగఁజాలు,ప్రాజ్ఞుఁడగువాఁడు మునుఁగఁడు పాపజలధి.

క. పుడమికి వితస్తిమాత్రపుఁ,బొడువున నాక్షేత్రరాజము విరాజిల్లున్
నడుమన జ్యోతిర్యానము,వడువునఁ దేజోమయాభివర్ణితమూర్తిన్. ౨౨౨

క. ఆక్షేత్రమునకు సురసద్మక్షితిపాతాళముల సమం బై బుధలో
కక్షేమంకర మగునది, యేక్షేత్రముఁ గాఁగయుంగు సిద్ధవిభూతిన్. ౨౨౩

క. ఏవంవిధబహుమహిమై,కావాసం బైన యమ్మహాక్షేత్రమునం
దే వసియింపుదు విను వను, దేవసుతార్చావిధేయధీయోగమునన్. ౨౨౪

ములయందును. హాళిన్ = ఆసక్తితో. కావిరి = నలుపు—చీఁకటి. వావిరిన్ = క్రమముతో. ధావతి = త్రిప్పట॥ ౨౧౭॥ కలహాశిన్ = నారదుని, మనసిజారి = శివుఁడు॥ ౨౧౮॥ వల్చు = కోరు. మోహి = మచ్చికగలవాఁడు. అనుభూతి = అనుభవము. అనిశము = ఎల్లప్పుడు. అగమ్యము = దుర్లభము. అధఃప్రపంచమున్ = కడచినసమాచారమును॥ ౨౧౯॥ అబ్ధితనూజ = లక్ష్మీదేవి. వాఙ్మను భోగిప తార్క్ష్యులు = సరస్వతి మనువు ఆదిశేషుఁడు గరుత్మంతుఁడు. ప్రాగ్వాసనమైన్ = పూర్వవాసనచేత॥ ౨౨౦॥ పరమమై = శ్రేష్ఠమై॥ ౨౨౧॥ వితస్తిమాత్రపుఁబొడువునన్ = జేనెఁడుకొలఁదిపొడుగున. విరాజిల్లున్ = ప్రకాశించును, జ్యోతిర్యానము = విమానము. వడువునన్ = విధమున॥ ౨౨౨॥ సురసద్మ = స్వర్గము. బుధలోకక్షేమంకరము = పండితసమూహమునకు మేలుచేయునది. ఇద్ధ = ప్రసిద్ధమైన॥ ౨౨౩॥ ఏకావాసము = ముఖ్యమైన ఉనికిపట్టు. ధీయోగమునన్ = బుద్ధితోడిజాడికతో॥ ౨౨౪॥ సహ్య...దన్వయమునకున్ = సహ్యపర్వతము వెంబడిచిన్నకొండలయందుఁ బుట్టిననదుల

సీ. సహ్యపాదోద్భూతసరిదన్వయమునకు, నేను ధాతయును లక్ష్మీశ్వరుండు
నభిమానులము గాన నందుఁ గృష్ణుఁడు కృష్ణ, బ్రహ్మ గౌతమి నేను భైమిఁ గాచి
యధివసింతుము దండకాటవి మొదలు పంప తుదగాఁగల క్షేత్రపటల మెల్ల
నజునకు హరికి నా కాయత్తమై హత్తు, భైమి విష్ణుక్షేత్రభూమిఁ బఱచి

తే. వైష్ణవియనంగఁదగునందువలన నాదు, క్షేత్రమున నిల్చి శైవినా ధాత్రి వెలయుఁ
దామరససంభవక్షేత్రతలము నంటి, బ్రాహ్మియైయొప్పునిప్పాటబ్రహ్మపుత్రి!

తే. పుణ్యగుణగణ్య పాతకారణ్యహేతి, బహుళపుణ్యద్విజవ్రజపిహితకూల
దీపితాకృతి బుధబోధదీపకళిక, యఖిలలోకవిపచ్ఛాంతి యాస్రవంతి. ౨౨౬

తే. నడచి భగవంతుక్షేత్రంబునడుమఁజొచ్చి, విరజయనుసిన్ధువెచ్చోటవిడిసియుండు
నృహరి ప్రత్యక్షమైయుండు నెట్టిచోట, నట్టిచోటను వైష్ణవి యనఁగఁ బరఁగు

తే. కృష్ణవేణి ప్రకాశించు నెంతమేర, నంతమేర మదీయమై యతిశయిల్లు
భైమియటమున్న జలజసంభవునియదియ, కానమూర్తిత్రితయమయాకారయయ్యె.

సీ. చలిదిచిక్కపుజిల్లుసాలుముల్ కాసుపై, నొయ్యారముగ పింఛ మొయ్యఁ జెరివి
భాస్కరాంశులు దూఱ పాఱుఁ బ్రేల్వేనుల, వెలలేనిమకరకుండలము లునిచి
మోచేతివంపుగా ముడిచి పట్టిన కేల, వరదాభయంబు లావటము చేసి
పొరలేనియరఁటుల నిరసించుమృదులోరు, యమళమధ్యమున గోయష్టి నిలిపి

తే. నిగమనూపురములు మ్రోయ నిరుకుళముగ, సిగ్గువాసిన కటి ప్రకాశింపనురము
కెంపు లేయెండఁ గ్రక్కఁ జెక్కిళ్ల నగవు, మొలవ నత్తీర్థమున నిల్చి పొల్చుఁ జక్రి.

తే. తీర్థహారంబునకు వాసుదేవమూర్తి, నీలతరళాకృతిస్ఫూర్తి నెలవుకొనఁగ
నత్తొడవునకు సంగమాఖ్యాకతీర్థ, తలము దళుకొత్తు హత్తినకొలికిఁ బోలె.

సముదాయమునకు. అయత్తమై = అధీనమై. హత్తుఁగా = చేరును. పఱచి = ప్రవహించి ॥ ౨౨౫॥ పుణ్యగుణగణ్య = మంచిగుణములచేత ఎన్నఁదగినది. పాతకారణ్యహేతి = పాపము అనెడి అడవికి గొడ్డలి. పిహితకూల = కప్పఁబడినతీరములచేత. బుధబోధదీపకళిక = పండితుల తెలివికి దీపజ్వాల. లోక = జనులయొక్క. స్రవంతి = ఏఱు॥ ౨౨౬॥ విడిసి = ప్రవహించి॥ ౨౨౭॥ కృష్ణవేణి = కృష్ణానది॥ ౨౨౮॥ మురుఁకు = అల్లిక. ఒయ్యఁగ = తిన్నగా. చెరివి = చెక్కి. అంశులు = కిరణములు. ప్రేలు = ప్రేలాడు. వరదాభయంబులు = వరమిచ్చుటవలనిభయములేములు. ఆవటముచేసి = పొందుపఱచి. నిరసించు = తిరస్కరించు. మృదుల = మిక్కిలి మెత్తనైన. ఊరుయమళ = తొడలజంటయొక్క. గోయష్టి = ఆవులను తోలెడికఱ్ఱ. నిరుకుళముగ = అడ్డములేక. లేయెండ = ప్రాతఃకాలమునందలి యెండ. పొల్చుఁ = ఉండును॥ ౨౨౯॥ తరళ = నాయకమణియొక్క. స్ఫూర్తి = ప్రకాశము. అత్తొడవునకుఁ = ఆయాభరణమునకు. తళుకొత్తుఁ = ప్రకాశించును॥ ౨౩౦॥ ఖరనఖరాగ్ర నిర్దళిత

చ. ఖరనఖరాగ్రనిర్దళితకర్బురరాజభుజాంతరుండు శ్రీ
నరహరి యుండు సంగమమునన్ జలమాడి నృసింహునంఘ్రిపం
కరుహయుగంబు గాంచి తనకల్గినమాత్రము దాన మిచ్చు నే
నరుఁ డొకపూఁట వాఁడును గనంగలఁ డాదిమవిష్ణుధిష్ణ్యమున్. ౨౩౧

క. కలుషవనప్లోషదవా,నలకీలావలయ మైననరహరిక్షేత్ర
స్థలపుణ్యమహిమ లెన్నఁ, గలుగున్ సుక్షేత్రముఖ్యగమనఫలంబుల్. ౨౩౨

తే. అపునరావృత్తిశాశ్వతవిపులసౌఖ్య,సిద్ధి ప్రహ్లాదునికి దయచేసినట్టి [గాంచు.
యానృహర్యక్షవిభుక్షేత్రమధిగమించు,జనుఁడు పాపంబువలన మోచనముఁ

శా. ఆక్షేత్రస్థలి క్రోశపంచకమితం బై యుండుఁ దత్రత్యులన్
వీక్షించున్ దివినుండి వేల్పుగమి దిగ్వేదండశుండాకృతా
రక్షుద్రేతరదోశ్చతుష్టయులఁగా రాజీవరాజీవస
చ్చక్షూరమ్యులఁగా హిరణ్మయపటీసక్తోరులంగా మహిన్. ౨౩౪

ఉ. వంచన యింత లేక బహువారము లెంతయుఁ గ్రొంచితిర్త్యుఁ ప్ర
పంచజనుండు పంచవిధపాతకముల్ మును చేసెనేనియున్
బంచత శ్రీనృసింహుకుడిభాగమునం గనుఁ బుణ్య మొక్కఁడున్
గాంచినఁ జాలు విష్ణుపదగామి యగున్ గులకోటితోడుతన్. ౨౩౫

ఉ. దేవునివామభాగమున దేహము నూడ్చిన సార్వభౌముఁ డా
దేవునివెన్క మేల్కనినత్రేనువు గైకొన నాకవాసి యా
దేవునిమ్రోల దక్షిణపుదిక్కున నీల్గినయేని ముక్తుఁ డౌఁ
గావున మానవుం డెపుడుఁ గాపుర మాయెడఁ జేయఁగాఁ దగున్. ౨౩౬

కర్బురరాజభుజాంతరుండు = తీక్ష్ణములైనగోళ్ళయొక్క కొనలచేత భేదింపఁబడిన రాక్షసరాజైన హిరణ్యకశిపునిదైనఱొమ్ముగలవాఁడు. జలమాడి = స్నానముచేసి. ధిష్ణ్యమున్ = స్థానమును॥ ౨౩౧॥ కలుషవనప్లోషదవానలకీలావలయము = పాపములనెడి అడవిని కాల్చునట్టి కార్చిచ్చుమంటల ఆవరణముగలది॥ ౨౩౨॥ అధిగమించు = పొందునట్టి. మోచనము = విడుపు॥ ౨౩౩॥ క్రోశపంచక = అయిదుకోసుల. తత్రత్యులన్ = అచ్చటివారిని. దిగ్వేదండశుండాకృతారక్షుద్రేతరదోశ్చతుష్టయులఁగాన్ = దిగ్గజములతొండములవలెఁ గలుగఁజేయఁబడిన వడిగల విశాలములయిన నాలుగుచేతులు గలవారినిగాను. రాజీవరాజీవసచ్చక్షూరమ్యులఁగాన్ = తామరలపంక్తికి ఉనికిపట్టులగు కన్నులచేత అందగించువారినిగను. హిరణ్మయపటీసక్తోరులన్ = బంగారుపట్టువస్త్రముతోఁ గూడుకొనిన తొడలు గలవారినిగాను॥ ౨౩౪॥ బహువారములు = పలుతడవలు. పంచజనుండు = మనుష్యుఁడు. పంచతన్ = చావును. ఒక్కఁడున్ = ఒక్కండే॥ ౨౩౫॥ ఊడ్చినన్ = విడిచినను. సార్వభౌముఁడు = చక్రవర్తి. మేల్కనినత్రేనువు = మేలుపొందుటవలని తేఁపు—చావు. నీల్గినయేనిన్ = చచ్చినపక్ష

క. యతిపతి ! యేతత్క్షేత్రో, ర్జితచరితం బ్రకటనంబు చేయఁగఁ దగున
య్యితిహాస మొకటి గల దది, శ్రుతిపేయము చేయుమనుచు రుద్రుఁడుపల్కెన్.

శా. అంభోరాశిగభీర ! భీరహితచిత్తాభోగ ! భోగావళీ
సంభారామరరాజ ! రాజకృతపూజాయోగ్య ! యోగ్యర్థిమి
త్రాంభోజాహిమధామ ! ధామహితనిత్యావాసలక్ష్మీసము
జ్జృంభాలంకృతవక్త్ర ! వక్త్రభిముఖశ్రీమద్గుణప్రాభవా ! ౨౩౮

క. శరమరనవంశవర్ధన, కరినకురారాగ్రదళితగర్వితవిద్వి
డ్జరరమునితుల్యవితరణ, పరనకళాభ్యాసవిభవపారీణమతీ ! ౨౩౯

మాలిని. కవిశుకసహకారా ! కల్పవృక్షావతారా !
సవినయనిజమూర్తీ ! సర్వదిగ్వ్యాప్తికీర్తీ !
భువనహితచరిత్రా ! పుణ్యదాక్షిణ్యమిత్రా !
నవరసికవతంసా ! నవ్యసూక్తిప్రశంసా ! ౨౪౦

గద్యము. ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచిత సరస కవితా సనాథ రామకృష్ణకవినాథప్రణీతం బైన పాండురంగమాహాత్మ్యం బను పరమభాగవతచరిత్రంబునందు ద్వితీయాశ్వాసము.

ముక్త. ముక్తుఁడు = మోక్షమును పొందినవాఁడు॥ ౨౩౬॥ ఏతత్క్షేత్రోర్జితచరితము = ఈ క్షేత్రము యొక్క శ్లాఘ్యమయినచరిత్రమును. ప్రకటనంబు = ప్రసిద్ధము ఇతిహాసము = పూర్వకథ. శ్రుతిపేయము చేయుము = వినుము॥ ౨౩౭॥ భీరహితచిత్తాభోగ = భయములేనిమనస్సుయొక్క వైశాల్యముగలవాఁడా! భోగావళీ . పలుభోగములను అనుభవించుటయందు ఇంద్రుఁడా ! యోగ్యర్థిమిత్రాంభోజాహిమధామ = యోగులు యాచకులు స్నేహితులు ననెడితామరలకు సూర్యుఁడా ! ధామహితనిత్యావాసలక్ష్మీసముజ్జృంభాలంకృతవక్త్ర = ఇంటికి మేలయి యెల్లప్పుడు వసించునట్టి లక్ష్మియొక్క విజృంభణముచేత అలంకరింపఁబడిన ముఖముగలవాఁడా ! శ్రీమద్గుణప్రాభవా = సంపద్గుణములతోడిప్రభుత్వముగలవాఁడా ! ॥ ౨౩౮॥ కరినకురారాగ్రదళితగర్వితవిద్విడ్జరరమునితుల్యవితరణ = కఠోరమయిన గండ్రగొడ్డలిమొనచేత భేదింపఁబడిన గర్వించినశత్రువులకడుపులుగల మునియైన పరశురామునితోఁ బోల్పఁదగిన దాతృత్వముగలవాఁడా ! పరనకళాభ్యాసవిభవపారీణమతీ = చదువుటవలని శాస్త్రాభ్యాససంపత్తిచేత పారమును పొందినబుద్ధిగలవాఁడా ! ॥ ౨౩౯॥ కవిశుకసహకారా = కవులనెడి చిలుకలకు తియ్యమామిడియైనవాఁడా ! సర్వదిగ్వ్యాప్తికీర్తీ = ఎల్లదిక్కులకు వ్యాపించినట్టి కీర్తిగలవాఁడా ! పుణ్యదాక్షిణ్యమిత్రా = ధర్మము, దయ అనెడిమిత్రులుగలవాఁడా ! నవరసికవతంసా = తొమ్మిది రసములు తెలిసినవారిలో శ్రేష్ఠుఁడా ! లేక నవీనులయిన రసికులలో శ్రేష్ఠుఁడా ! నవ్యసూక్తిప్రశంసా = శ్లాఘ్యములయిన మంచిమాటల పొగడ్తగలవాఁడా ! ॥ ౨౪౦॥

శ్రీ పాండురంగవిట్ఠలస్వామినే నమః.

పాండురంగమాహాత్మ్యము

— ౦ —

తృతీయాశ్వాసము

శ్రీరమ్యచరణతిలలా
క్షారసరాగాభిరమ్యకింశావహదృ
గ్ధార! సమారాధితరఘు
వీరా! రామానుజయ్య వేదాద్రీశా! ౧

వ. ఆకర్ణింపు మాయర్ణవతూణీరుండు వీణామునిం గనుంగొని యిట్లనియె. ౨

ఉ. ప్రాసఁగువిత్తువంటినెఱపాఱుకొలంబునఁ బుట్టి వేదముల్
వోసినగాదె శాస్త్రములు పుట్టినయిల్లు కళాకలాపముల్
డాసినరచ్చ యంచు నఖిలంబుఁ దనుం గొనియాడ నొప్పు న
ద్భాసితభాసితద్యుతి సభాపతి నా నొకఁ డాహితాగ్ని యై. ౩

వ. అతండు కళింగదేశాభరణం బగుపీఠికాపురం బధిష్ఠించి సకలమహీసురశ్రేష్ఠుండై వెలయునంత. ౪

తే. ఆమహీసురు లేమకు నతులనిష్ఠ, నింగివేల్పుల నేలకు నేలవేల్పు [దయుమహిమ.
కొలము నింగికిఁ దెచ్చుచుఁ గొలువఁ బుత్త్రుఁ, డొక్కఁ డుదయించెఁ దత్కృపాభ్యు

నిగమశర్మోపాఖ్యానము

మ. వనితామానససూనసాయకుఁడు జీవత్తాతపాదుండు భూ
జనసమ్మాన్యవిశుద్ధవర్తనుఁ డుదంచత్త్యాగశీలుండు చం

లాక్షారస = లత్తుకవలని, రాగ = ఎఱ్ఱఁదనముచేత, దృగ్ధార = కంటిగీరలుగలవాఁడా! ॥౧॥ అర్ణవతూణీరుండు = సముద్రములు అమ్ములపొదులుగాఁగలవాఁడు. వీణామునిన్ = నారదుని॥ ౨॥ ప్రాసఁగువిత్తు = రాజనపువరివిత్తనము. నెఱపాఱుకొలంబునన్ = ఉత్తమబ్రాహ్మణవంశమునందు. కలాపములు = సమూహములు. డాసిన = సమీపించిన. రచ్చ = సభ. ఉద్భాసిత = మిక్కిలి వెలిఁగింపఁబడిన. భా = వెలుఁగుచేత. సితద్యుతి = చంద్రుఁడు. ఆహితాగ్ని = ఎల్లప్పుడును అగ్నిహోత్రములు చేయువాఁడు॥ ౩॥ పీఠికాపురంబున్ = పిఠాపురమును. అధిష్ఠించి = ఉనికిచేసికొని. మహీసురశ్రే = బ్రాహ్మణులలో॥ ౪॥ లేమకున్ = భార్యకును, నింగివేల్పులకున్ = ఆకాశమునందలి దేవతలకును, నేలవేల్పుకొలమున్ = బ్రాహ్మణసమూహమును॥ ౫॥ సూనసాయకుఁడు = మన్మథుఁడు, జీవత్తాతపాదుండు = బ్రతికియున్నతండ్రిగలవాఁడు. లేఁగొనబుంబ్రాయపుఁబోఁడిమాన = లేఁతదియు మనోజ్ఞము

ద్రుని పెన్నుద్ది సమగ్రకాంతిమహిమన్ నూనూఁగుమీసాలచే
గొనబుం బ్రాయపుఁ దేజుకూన యతఁ డుత్కోచుండు వాచాలతన్. ౭

వ. అజ్జగతీసుపర్వసంభవునకుఁ బితృదత్తం బగునిగమశర్మాభిధానంబు ప్రసిద్ధం బై యుండు నెండియు. ౮

తే. అతఁ డనూచానసంతతి నవతరిలియు, సకలనిగమశిఖారహస్యములు గనియు
మనసుఁ దార్తీయపురుషార్థమునకె తార్చి, దైవఘటనావశంబున నొకపళింద్ర!

చ. తలగడు గంగమర్దనము ధౌతపటావరణంబు సంస్కృతో
జ్జ్వలకలమాన్నభోజనము చందనచర్చ ప్రసూనదామకం
బును గపురంపువీడ్యమును భూమణపఙ్క్తులుఁ గల్గి నిచ్చలున్
బులుకడుగంగఁబడ్డ నునుముత్యముఁ బోలుచు వాలుచుం బురిన్ . ౯

సీ. కలదు లేదనువాదముల కొర్చి మీనుమీ, నమువంటిరొంటిజం దెము మెఱవఁగ
బహుసంకుమదపంకపాణింధమం బై న, తాళిగోణపుఁజుంగు నేల జీరఁ
గడలేనివీడ్యంపుఁగప్పు చందురుకావి, మోవి పల్లొత్తుల ముసుఁగుదన్న
సానతాఁకులు గల్గు నూనాస్త్రిశంఖంబు, గతి నఖరేఖాంకగళము దనర

తే. సఖులు పరిహాసకులు వెంటఁజనఁగయువతి,భుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁ డగుచు
నగరఘంటాపథంబున నగుచుఁ దిరుగు,నొఱపుగలరీవి జాతిమాత్రోపజీవి. ౧౦

గీ. భార్యపాలింద్లురిక్తకుంభములు రోయి, వెలఁదిచనుదోయినిండుకుండలుకులంబు
తరుణిఫాలంబు చవితిచందురుఁడు వేశ్య, నుదురు వానికిఁ బ్రతిపదిందుండు నయ్యె.

నయిన యౌవనపు తేజస్సుగలబిడ్డ. ఉత్కోచుండు = అధికుఁడు॥ ౭॥ ౮॥ అనూచాన = అంగముల తోడ వేదాధ్యయనముచేసిన బ్రాహ్మణునియొక్క. అవతరిలి = పుట్టి. నిగమశిఖారహస్యములు = వేదాంతరహస్యములను. తార్తీయపురుషార్థమునకె = మూఁడవ పురుషార్థమయిన కామమునకె. తార్చిన్ = చేర్చెను॥ ౯॥ తలగడుగు = తలకునూనెయంటి స్నానముచేయుట. ధౌతపటావరణంబు = మడుఁగువస్త్రము కట్టుకొనుట. సంస్కృతోజ్జ్వలకలమాన్న = పక్వముచేయుటచే ప్రకాశించునట్టి వరియన్నము. ప్రసూనదామకంబులు = పూవుదండలు. నిచ్చలున్ = ఎల్లప్పుడును. పులు = (ముత్యముల) ముత్తికి. వాలుచున్ = మీఱుచు - అతిశయించుచు॥ ౯॥ సంకుమద = జవ్వాజిచేసైన. పాణింధమంబు = కొలిమితిత్తియైనది-వ్యాపింపఁజేయునది. తాళిగోణము = మూలగోఁచి. చందురుకావిమోవి = సిందూరవర్ణముగల పెదవి. పల్లొత్తులన్ = దంతక్షతములచే. ముసుఁగుదన్నన్ = మఱుఁగుపడఁగా. నఖరేఖాంకగళము = గోటినొక్కులగుఱుతులుగల మెడ. యువతిభుక్తనిర్ముక్తపరిధానయుక్తుఁడు - యౌవనస్త్రీలు అనుభవించి విడిచిన కట్టువస్త్రముతోఁగూడినవాఁడు. ఒఱపు = చక్కఁదనము - అందము. రీవిన్ = వైభవముతో॥ ౧౦॥ రోయి వెలఁది = భోగముది. కులంబుతరుణి = పెండ్లాము॥ ౧౧॥

సీ. ఉష్ణాని హోమాగ్ని నూఁదనొల్లఁడు గాని, విరహజ్వరార్తుఁడై వెచ్చనూర్చు
సంధ్యకుఁ బ్రార్థనాంజలి ఘటింపఁడు గాని, యెరఁగు నీర్ష్యాకషాయితల కర్థి
నాగమవాదంబు లాఁగా దనఁడు గాని, విటవాదములు తీర్చు వేగి లేచి
కంబుభృత్పాదోదకంబు గ్రోలఁడు గాని, యౌవతాధరసీధు వాని చొక్కుఁ
తే. బుణ్యచిహ్నంబు లపఘనంబున ఘటింప, సిగ్గుపడుఁ గాని కరనఖశిఖరలిఖిత
జాతనూత్నక్షతాంకముల్ సమ్మతించు, నారజము మీఱి యాదుర్విహారహారి.
తే. నిగమశర్మాభిధానంబు నేతిబీఱ, కాయయునుబోలె నయథార్థగాథఁ దాల్ప
వైదికాచారదూరప్రవర్తనముల, వీట విహరించుచుండు నవ్విటబ్రోగు. ౧౩

క. వెడవెడ దుర్వ్యవహారపు, నడవడి గడిదేఱి గురుజనము శిక్షింపన్
గడుసువడి విప్రతనయుఁడు, సడి కోరిచి వంకపరక చాటున్ మానెన్. ౧౪

తే. తాత ముత్తాత తండ్రులు తరతరంబు, చీమవలెఁ గూడఁబెట్టి యూర్జితముసేయు
విత్త ముడివోయెఁ దత్కరాయత్తమగుచు, నురగదష్టుని మేని నెత్తురునుబోలె. ౧౫

సీ. దినవెచ్చమునకునై తనమేనఁ గలసొమ్ము, కొదుకక బచ్చింటఁ గుదువవైచు
నిందుగీసినరీతి నించుకించుక చేరి, గిలుబాడుఁ దల్లిపైఁ గలపసిండి
తండ్రికి నిడ్డపత్రములు దొంగిలిపోయి, పోయినంతకు నిచ్చి పొరయు * విత్త
మిడ్డవడ్డికి నోర్చి మృత్యురూపము లైన, సాహులచే ఋణగ్రాహి యగుచు

ఘటింపఁడు = చేర్పఁడు. ఎరఁగున్ = నమస్కరించును. ఈర్ష్యాకషాయితలకున్ = ఇతర సాంగత్యమును ఓర్వలేక కన్నులెఱ్ఱచేసికొన్న స్త్రీలకు. అర్థిన్ = ప్రీతితో. ఆగమవాదంబులు = వేదవాదములు. వేగి = తెల్లవాఱి. కంబుభృత్ = శంఖమును బూనిన విష్ణుదేవుని. యౌవతాధరసీధువు = యౌవతస్త్రీసమూహముయొక్క మోవితేనెను. ఆని = త్రాగి. అపఘనంబునన్ = దేహమునందు. కర.. క్షతాంకములు = చేతిగోటివాఁడికొనలు గ్రుచ్చుటవలనఁగలిగిన క్రొత్తగాయపు గుఱుతులను. ఆరజము = ఇంపు. దుర్విహారహారి = చెడ్డనడతలు గలవారిలో అందగించువాఁడు॥ ౧౨॥ అయథార్థగాథన్ = అబద్ధపుకథను. విటబ్రోగు = కొల్లలరాశి - దుర్వ్యయము మిక్కిలి చేయువాఁడు॥ ౧౩॥ వెడవెడ = కొంచెముకొంచెము. గురుజనము = తండ్రిమొదలగు పెద్దవారు. గడుసువడి = అసాధ్యుఁడై. సడికిన్ = నిందకు. వంకపరక = వంకరపుల్ల॥ ౧౪॥ ఊర్జితము = దృఢము — నానాఁటస్థిరపడినది. ఉడివోయెన్ = ఉడిగిపోయెను-నశించెను. తత్కరాయత్తము = వానిచేత చిక్కినది. దష్టుని = కఱవఁబడినవాని॥ ౧౫॥ కొదుకక = సంకోచపడక. ఇందుగీసినరీతిన్ = చిల్లగింజ రాచినవిధమున. గిలుబాడున్ = అపహరించును. పోయినంతకున్ = ఎంతధనమునకు ప్రుచ్చుకొందురో అంతధనమునకు. పొరయున్ = పొందును. ఇడ్డవడ్డికిన్ = ఎంతయిచ్చువడ్డి యేర్పరచినను అంతవడ్డికిని. సాహులచేన్ = సాహుకారులచేత. ఋణగ్రాహి = అప్పుతీసికొన్నవాఁడు. గుడ్డవృత్తులు = చేనిసేద్యపుఁబనులు.

---

* ‘గొంత, మిండవడ్డికి’ నని పాఠాంతరము. మిండ = అధికము,

తే. గుడ్డవృత్తులు వృత్తులు గొలుచు గుత్త, చేలు గ్రామాంశములు నాధనేల లెల్లఁ
జనవరుల కమ్మఁజూపు నిచ్ఛావిహార, వర్తి వాఁడేమి గానున్న వాఁడొమీఁద.

క. అతఁడు కళింగోద్భవుఁ డగు, కతమునఁ దొ వ్రేలఁ జూపఁ గనుగందక యో
గ్యతమస్వీకారమునకు, నితరుం డై యుండె మునికులేశ్వర! వింటే. ౧౬

తే. పొందుఁబట్టుల నప్పులు పొడిచిపొడిచి, దొంతనఁ బునఁ జట్టాలఁ దిరిసితిరిసి
నలఁగి శిశ్నోదరపరాయణత్వమునకుఁ, బార మొఱుఁగక పెరుగునా బ్రాహ్మణుండు

చ. తనచెలు లిండ్లయం దదవద్రావుడు త్రావుచు నింటి కెన్నఁడున్
జనక దురోదరార్జితము చౌర్యహృతం బనృతోపపన్నముం
జెనఁటిపిసాళివెచ్చములఁ జేర్చుచుఁ దొల్లిటివైభవంబు లె
ల్ల నడఁగ నవ్వెడంగు కడు లాఘవవృత్తికిఁ జొచ్చె నిచ్చలున్. ౧౮

క. మితి గడచిన ఋణదాతలు, వెతవెట్టఁగ నూరు దొరక వెలివెలిఁ దిరుగన్
దతిఁ గూడు లేక యాఁకటఁ, గుతిలపడు నతండు గువ్వగుత్తుకతో పెన్. ౨౦

క. వలువకుఁ గూటికినై నీ,చుల వేడన్ బోడచౌరవఁ జొచ్చె నతఁడు పూ
వులు ముడిచినయంగళ్ళను, కలకల వీ డెల్ల నవ్వఁ గట్టెలు మోసెన్. ౨౧

తే. పదనుదివిసిన కస్తూరి ప్రాఁచి యలరు, పాయఁబాటినకూడు నీర్వట్టుమడుఁగు
గళితమణియగుసొమ్మునై కానఁబడియె, దుర్విదగ్ధుండు గౌరవదూరుఁ డగుచు.

క. ఆలో నొకనాఁ డాదు, శ్శీలరతునియక్కయోత్త శిక్షించెద నీ
బాలిశు నని తనమగనిన్, బాలురఁ గొనివచ్చె మాతృభవసంబునకున్. ౨౩

వృత్తులు = మాన్యపుఁజేలు. కొలుచు = ధాన్యము. గుత్తచేలు = ఒకరియొద్ద ధాన్యపుగుత్తకు తీసికొన్న చేలు. చనవరులకున్ = మిత్రులకు॥ ౧౬॥ కళింగోద్భవుఁడు - కళింగదేశమునందుఁ బుట్టినవాఁడు. వ్రేలఁజూపన్=చూచినవారెల్లను వీఁ డిట్టివాఁ డని వ్రేలితో నితరులకుఁ జూపుచుండఁగా. కను గందక=కొంచెమయినసుజంకక. యోగ్యతమ స్వీకారమునకున్=మిక్కుటమయిన యోగ్యులయొక్క అంగీకారమునకు. ఇతరుఁడు = అన్యుఁడు - సరిపడనివాఁడు॥ ౧౭॥ పొందుఁబట్టులన్ = సరిపడిన తావులందు. పొడిచి=తీసి. తిరిసి = యాచించి - అడిగి. పారము = దరి॥ ౧౮॥ చెలులిండ్లయందు = స్నేహితుల యిండ్లయందు. అదవద్రావుడు = చెడ్డత్రాగుడు. దురోదరార్జితము = జూదమున సంపాదింపఁబడినది. అనృతోపపన్నము=బొంకుచేత లభించినది. చెనఁటి=వ్యర్థము. పిసాళి = దొంగ యొత్తుగలది. వెడంగు = అవివేకి. లాఘవవృత్తికిన్ - చులకఁదనమునకు॥ ౧౯॥ మితి = గడువు. వెత = వ్యథ - శ్రమము. తతిన్ = సమయమునందు. కుతిలపడన్ = బాధపడుచు. గువ్వ కుత్తుకతోడన్ = హీనస్వరముతో॥ ౨౦॥ బోడచౌరవన్ = సన్న్యాసి చొచ్చునట్టిచౌరవతో॥ ౨౧॥ పదను = తడి. తివిసిన = తీసిన-పోయిన. ప్రాఁచి - ప్రాఁతదైన. నీర్వట్టు = నీరు ఇంకినట్టి. గళిత = జాఱిన. దుర్విదగ్ధుఁడు = దుర్వ్యాపారములందు చౌరవగలవాఁడు॥ ౨౨॥ బాలిశున్ =

వ. ఇట్లు పంచయోజనమాత్రదూరంబగు తనయూరినుండి వచ్చి పితృభవనంబు చొచ్చి యచ్చటం గొన్నిప్రొద్దులు గడపి కొడుకు చెడుటవడికి నడలుకడలిం బడి సుడివడియెడు తల్లిదండ్రులం దీండ్రగిలవచనరచనాచమత్కారంబుల నుదారముదారోపణకరణోపచారంబులం గొంతికొంతి వంతకుం దొలంగించుచు మందిరముకుందారాధనాతిథిసంతర్పణంబులు నేర్పుగా నుపచరింపించుచు జనయిత్రీదర్శితంబగుమూలవిత్తంబు నష్టావశిష్టంబు గానెఱిగి గుప్తంబు సేయుచుం బహుశిశుదాసదాసీజనంబులం దిగనాడిగా మొఱంగించి నలంకువలకుం దొలంగించుచుం బుస్తకభాండాగారంబు నిజభర్తృహస్తాంతరంబున నాశుశుక్షణిశిథిలబంధనయాచకప్రముఖోపద్రవంబులవలనం గాంచి ప్రోచుచు విగళితసన్నాహంబగు గేహంబు యథాపూర్వనిర్వహణమనోహరంబుగా ననుసంధింపించి చదువు గంత సాగించి నడపించుచు నిజానుజుదుర్వ్యసనంబువలన గాసిం బొందనిరాజానుగ్రహాలబ్ధంబు లగునేకభోగగ్రామంబు లాత్మాధీనంబులుగా నొనరించుచుం దప్పిదారిన మడిమట్ట చేనుచెట్లున్నపట్లరసి తన పట్టులం గావు పెట్టుచు గుట్టిక నలంగియు నత్తమామలచిత్తంబు వచ్చునట్లు భక్తిశక్తులు మెఱసి పాటులం బడు మఱందలిసౌందర్యంబు ననివార్యజృంభణంబగుయావనారంభంబును వనచంద్రికావైభవంబును వనకేళీపలాశదోహదంబు నగుటకు వగచివగచి తెగచి కడుపుచుమ్మలుచుట్టి కన్నీరుట్టిపడం బొట్టుపొరలగుచుండు నంతం జుక్క తెగిపడినవడువున నెక్కడనుండియో యాకస్మి

మార్గుని॥ ౨౩॥ ప్రొద్దులు = దినములు. అడలుకడలిఁ — దుఃఖసముద్రమునందు. సుడివడియెడు = కలఁతపడునట్టి. దీండ్ర = చొరవ. ఉదారముదారోపణకరణోపచారంబులన్ = మిక్కిలి సంతోషమును హెచ్చించునట్లు చేసెడియుపచారములచేతను. వంతకున్ = దుఃఖమునకు. ముకుందారాధన = విష్ణుపూజ. ఉపచరింపించుచున్ = చేయించుచు. జనయిత్రీదర్శితంబు = తల్లిచేత చూపఁబడినది. నలంకువలకున్ = కష్టములకు. పుస్తకభాండాగారంబు = గ్రంథాలయము. ఆశుశుక్షణి = నిప్పు. కాంచి = తొలఁగించి. విగళితసన్నాహంబు = తొలఁగిన వస్తువులుగలది. అనుసంధింపించి = జతపఱచునట్లు చేసి. దుర్వ్యసనంబువలనన్ = దుష్టవిషయమునందలి యాసక్తివలన. ఆత్మాధీనంబులు = తనకు అధీనమైనవి. తప్పిదారిన = పొరపాటుచే తప్పిపోయిన. మట్ట = మళ్లలో చీలికగా నేర్పడిన పాది. పట్టులన్ = బిడ్డలను. కావు = కావలి. గుట్టిక = రహస్యము బయలుపఱుపక. నలంగియున్ = శ్రమనొందియు. అనివార్యజృంభణంబు = అడ్డగింపరాని విజృంభణముకలది. యావనారంభంబు = క్రొత్తప్రాయము. వనచంద్రికావైభవంబు = అడవిగాసినవెన్నెలకలిమి. అడవికి చేసిన. దోహదంబు = ఆకాలమునందు చిగిర్చి పూచుటకై చెట్లకు చేయుక్రియ. తెగచి = కలతపడి. చుమ్మలుచుట్టి = వేదనపడి. ఉట్టిపడన్ = కాఱఁగా. పొట్టుపొరలగుచుండునంతన్ = సంకటపడు

కంబుగ నింటికిం జలిదివంటకంబుఁ గుడువం జనుదెంచి తన్నుఁ గాంచి డెందంబునం గొంచియుం బోరాక చేరి నమస్కరించి తల వంచికొన్న తమ్మునిం గని కదిసి కొదమనెలవంకల వంక లొత్తుచు నెత్తురులు చిలుకుచుం గుకవిపదబంధంబునుంబోలె నసకలప్రవృత్తంబు లయి మదోన్మత్తమత్తకాశినీదత్తంబు లగునఖాంకంబులకతనఁ గర్కశం బగునతనిశరీరంబు గౌఁగిలింప నగ్గలించి శంకించి యాసీమంతిని యొక్కింత ఋజుస్వాంతి యైయాదుర్విదగ్ధుని విదగ్ధాలాపంబు లోలయ సీమంతిపుఁబెండ్లికొడుకవు గమ్మని హేతుగర్భితంబుగా నాశీర్వదించి యతండు తమకంబుగమకంబునం బోవ నుంకించిన వానిసోఁకోర్వమి యెఱింగి తరంగితవినయ సౌహార్ద మార్దవ మధురంబు లగుమాటల తేటలం బందిరివెట్టి యిందుబింబంబునుంబోని నిజనందనుం జెఱుతవాని మేనల్లుని నిందమని చంక కిచ్చి యెచ్చటి కేఁగెదవు మీబావబంతి నారగింతువుగాక శాకపాకంబులు నిమిషంబులోనం గావింతు నని నిలిపి వెనుకదెస నెడగలసియున్న తత్కళత్రంబునకు నేత్రసంజ్ఞ యొసంగుటయును. ౨౪

క. ఆపైదలి ప్రాణేశ్వరు,శ్రీపాదద్వయము గడిగె శీతలవారిన్
వ్యాపృతనిజనిశ్శ్వాసజ, తాపంబునఁ గొంతకొంత తప్తము గాఁగన్. ౨౫

క. విను వేల్పునకును మెచ్చొఁ, లయనిబలువిందునకుఁబోలె నఖిలాన్నంబుల్
కనుగీటినంతలోన నె, యనుజునకుఁ దదగ్రజాత యమరించి తగన్. ౨౬

చ. తల గడిగించి ధౌతపరిధానము గట్టఁగ నిచ్చి లెస్సగా
నలకలయందుఁ గల్గుతడి యాఱిచి క్రొవ్విరు లావటించి పై

చుండఁగా. వడువునన్ = విధమున. ఆకస్మికంబుగన్ = తటాలున. కుడువన్ = భుజింపను. కొంచి = జంకి. కొదమనెలవంకలన్ = బాలచంద్రరేఖలను. పదబంధంబు = పదములయొక్క కూర్పు. మత్తకాశినీ = క్రొవ్వినస్త్రీలచేత. నఖాంకంబుల = గోటినొక్కుల. కర్కశంబు = బిఱుసైనది. అగ్గలించి = పూని. సీమంతిని = ముత్తయిదువ. ఋజుస్వాంత = సరియైన మనసుగలది. విదగ్ధాలాపంబులు = నేర్పుమాటలు. హేతుగర్భితంబు = లోపలనణఁగిన హేతువుగలది. తమకంబు గమకంబునన్ = మోహముయొక్క ప్రయత్నముచేత - మోహసంబంధమయిన ప్రేరేపణచేత. ఉంకించి = యత్నించి. సోఁకోర్వమి = తాను చెప్పినమాటను వినసహింపమి. తరంగిత = హెచ్చింపఁబడిన. సౌహార్ద = స్నేహముతోడి. మార్దవ = సులభోచ్చారణముగల. ఎడగలసి = ఎడపై. తత్కళత్రంబునకున్ = వానిభార్యకు॥ ౨౪॥ పైదలి = ఇల్లాలు. వ్యాపృత...బునన్ = వ్యాపింపఁజేయఁబడిన తన నిట్టూర్పులవలనితాపముచేత. తప్తము = వెచ్చచేయఁబడినది॥ ౨౫॥ మెచ్చొఁలయని = మెప్పులేని. బలువిందునకున్ = గొప్పచుట్టమునకు. అగ్రజాత = అక్క॥ ౨౬॥ ధౌతపరిధానము = మడుఁగు

మలయజచర్చ సేసి గృహమేధవదత్తమనోజ్ఞభోజనం
బు లొసఁగెఁ జెల్లి తండ్రి నిజపుత్త్రులు భర్తయుఁ దో భుజింపఁగన్. ౨౭

ఉ. ఇష్టము లైనవంటకము లిట్లు భుజించి యతండు వార్చి సం
తుష్టమనస్కుఁ డై యెనయఁ దొయ్యలి వీడ్యము చుట్టి యీ మహా
శిష్టుఁడుఁబోలెఁ దిన్నెపయిఁ జేర్చి నమెప్పఁగఁ గూరుచున్నచోఁ
బుష్టి సమస్తముం గడపెపుచ్చి తదగ్రజ పూర్ణచిత్తయై. ౨౮

క. ఇంతలు నంతలు నగుంతన,సంతోసము చంట వెంట సందడి సేయన్
భ్రాంతమున నిలిచి తమ్ముని,కుంతలబంధంబు విడిచి కుశలాశయ యై. ౨౯

తే. ఎలయుసీకాయముల తోఁ బసల్లిగ్గుచ్చ,యుంగరాసంగతులుపరిగించియుంట్లఁబోడిచె
గోరువెచ్చల దిగసివ్వి సూతుపెత్తి. నెఱులఁ గలిగినపేల నన్నింటిఁ దిగిచె.

క. మొసపెనున్న నలఁచి తలకలు, ముసిగోని నిజపాదపద్మములు గరగరగాఁ
గడిగికొని తనదు ముఱఁగలు, పిసె మూసఁగుచుఁ బసినిపసి నీవీన కీవన్.

తే. చేటికానీతపేరికాసీన యగుచు, బద్మకర్ణికఁ గొలువున్న పద్మవోలెఁ
గుడివలననింత యోరగాఁ గొప్పు మెఱస, శిష్టచనుఁ ద్రావ సిట్లను బిసరుహాక్షి.

శా. ప్రారంభించినవేదపఠనమునకున్ బ్రత్యూహ మా నంచునో
యేరా తమ్ముఁడ! నన్నుఁ జూడఁ జనుదే వెన్నాళ్లనోయుండి చ
క్షూరాజీవయుగంబు వాఁచె నినుఁ గన్గొకున్కి మీబావయున్
నీరాకల్ మదిఁ గోరుఁ జంద్రుపొడువున్ నీరాకరంబుంబలెన్. ౩౩

శా. శ్రీలాలిత్యము నిత్యశుద్ధియు గుణోత్సేకంబునుం గల్గి యు
ద్వేలస్ఫూర్తిఁ దలిర్చుతండ్రి యనునబ్ధిం జంద్రుఁడై తోఁచినన్

తోవతి. అలకలయందున్ = తలవెండ్రుకలయందు. క్రొవ్విరులు = అప్పుడు పూఁచినపువ్వులు. అవటించి = పెట్టి. గృహమేధవదత్త = ఇలువేలుపైన విష్ణుదేవునికి నివేదనచేయఁబడిన॥ ౨౭॥ వార్చి = ఆచమనముచేసి. తొయ్యలి = ఆఁడుది - పెండ్లాము. పుష్టిన్ = ఉత్సాహముతో॥ ౨౮॥ భ్రాంతమునన్ = వెంబడిని. కుంతలబంధంబు = తలవెండ్రుకలముడి. కుశలాశయ = మంచి మనసుగలది॥ ౨౯॥ అంట్లన్ = అంటుపేలను. నెఱులన్ = మట్టె వెండ్రుకలందు॥ ౩౦॥ గరగరగాన్ = నిర్మలముగా॥ ౩౧॥ ఆనీత = తేఁబడినది. పేరికా = పేటయందు. పద్మకర్ణికన్ = తామర దుద్దునందు. పద్మ = లక్ష్మీదేవి॥ ౩౨॥ ప్రత్యూహము = విఘ్నము. చక్షూరాజీవయుగంబు = కనుదామరలజంట - రెండుకన్నులును. నీరాకరంబున్ = సముద్రమును॥ ౩౩॥ ఉత్సేకంబు = ఎత్తు-అధిక్యము. ఉద్వేలస్ఫూర్తిన్ = అధికప్రకాశముచేత. తలిర్చు = అతిశయించునట్టి. పోలన్ = తగును. భవాదృశుండు = నీవంటివాఁగు. ఇతరుఁడు = అన్యుఁడు - అక్రమప్రవర్తకుఁడు. ఘనిన్ =

గోలుంగాక భవాదృశుం డితరుఁ డై పుణ్యంబులం బాసినన్
సాలగ్రామఖనిన్ జనించునెకదా? జాత్యల్పపాషాణముల్. ౩౪

క. ఏ నమ్ముడుగడవఁగఁ దత్సూనులు కనుఁగందు లగ్రజుండవు నీ వి
క్లైనతతి నెంత దుఃఖమొ?, యానీప్రోపాసపడెడు నిరుగురువులకున్. ౩౫

సీ. పరమేష్ఠినుండి నీతరముదాఁక విశుద్ధతర మైనవంశంబు దలఁచవైతి
దటిఁద్రొక్కియున్న యీతల్లిదండ్రులఁ జాలఁ బఱచవై సంతోషపఱచవైతి
వహ్నిసాక్షిగఁ బెండ్లియాడినయిల్లాలి, నిల్లాలితాకార నొల్లవైతి
ధర్మశాస్త్రార్థవి త్తముల వి త్తములచే, నలరించి విఖ్యాతి నందవైతి

తే. శీల మఖిలంబు నిది పిల్లిశీల మనుచుఁ, జదువు లివియెల్లఁ జిల్కచదువులనుచుఁ
దోడివారలు నవ్వ నాహోడ! యేల, బేలవైతివి యీగుణం బేల? నీకు. ౩౬

వ. అని తదీయదురాచరణస్మరణసంతప్తస్వాంతయై యక్కంఠీరవమధ్య యమర్షో త్కంఠ కలకంఠకులకంఠకాకలీపాకలీలాపహం బగు నెలుంగు చెలంగం గలంగి కుంఠితప్రబోధుం డగునాశుంఠుని గెరలి పలికియు నలుక మగిడించి యుదంచిత ప్రయోజనఘటనాపారవశ్యంబున సామరస్యంబు మీఱ ని ట్లనియె. ౩౭

చ. పడఁబడఁ బాఱుచున్ వడఁకుపట్టినతల్లిని దండ్రి నేల లో
వెడలనితమ్ముఁగుఱ్ఱల నవీనకులాంగన నోరు లేనియా
తోడుకులబంటుఁ బైడ విడఁ ద్రోవక ప్రోవఁగ నెందు నీక పా
ల్పడినది కర్ణునాదలను భారతసంహిత నిల్చుచాడ్పునన్. ౩౮

గనియందు॥ ౩౪॥ అమ్ముడుగడవఁగ = ఒకరియధనము కొఁగా. తత్సూనులు = వారికొడుకులు - తక్కిన కొడుకులు. కనుఁగందులు = మిక్కిలిపసిపిడ్డలు. ప్రోపు = పోషణయును. ఇరుగురువులకున్ = తల్లిదండ్రులిద్దఱికిని॥ ౩౫॥ తటేఁద్రొక్కి = (చావు)సమయమును సమీపించి. పఱచవు = అల్పుఁడవు. ఇల్లాలితాకారన్ = ఈ మనోజ్ఞమయిన యాకృతిగల దానిని. విత్తములచేతన్ = ధనములచేత. హాహోడ = నాసహోదరుఁడా! బేలవు - మూఢుఁడవు॥ ౩౬॥ దురాచరణస్మరణసంతప్తస్వాంత చెడుపనులు చేయుటను తలఁచుటచేత సంతాపము నొందినమనసుగలది. కంఠీరవమధ్య = సింహము నడుమువంటి నడుముగలది. అమర్ష = కోపముకలని. ఉత్కంఠ = గొంతెత్తి పలుకుటచేత. కలకంఠకుల కోవెలల సమూహముయొక్క. కంఠ = గొంతునుబోలి. కాకలీ = సూక్ష్మమైన యవ్యక్తమధురధ్వనియొక్క. పాక = పరిపాకముయొక్క. లీలా = విలాసమును. అపహము = తొలఁగించునది. చెలఁగన్ మ్రోఁగఁగా. కుంఠితప్రబోధుండు = మొక్కపోయిన తెలివిగలవాఁడు. శుంఠునిన్ - మూఢుని. కెరలి = కోపించి. అలుక - కోపము. ఉదంచిత ప్రయోజనఘటనా పారవశ్యంబునన్ = మేలైన ప్రయోజనముయొక్క సమకూర్చుటయందలి పరవశత్వముచేత. సామరస్యంబు = సమరసత్వము॥ ౩౭॥

ఉ. నాడుసహోదరుండు సుజనస్తవనీయనయప్రసక్తి బ్ర
హ్మాదుల మెచ్చఁ జే నతనియజ్ఞమునం గడుఁ బూజ్యురాల నై
వేది యలంకరింతు నని వేవురిలోపల నాడుకొందు నీ
వేదియు లేక సర్వగుణహీనుఁడ వౌట యెఱుంగఁ దమ్ముఁడా! ౩౯

శా. వీరావేశము దాల్చి సర్వధనము న్వెచ్చింతు గా కేమి ము
క్కారుం బండునఖండసేతువృతిముల్ కాశ్మీరఖండంపుఁ గే
దారంబుల్ తెగనమ్మఁగాఁ జనునె? నిర్దారుండవే? వెన్క నె
వ్వారున్ లేరె? సహోదరాదులు కులధ్వంసంబు నీ కర్మమే? ౪౦

ఉ. కామవికార మాత్మ నవగాఢతఁ దాల్చిన యేని నిర్ఝర
శ్రీ మెఱయంగ రూపగుణశీలకులోన్నతి గల్గువిప్రక
న్యామణులన్ సహస్ర మయినన్ వరియించి రమించరాదె? యే
మీ మును లై గృహస్థులు రమించుట యొగ్గె? కులాంగనాతతిన్. ౪౧

శా. లోలత్వంబున మత్తకాశినుల కిల్లుం బొల్లునుం జెల్లఁగా
నేలా? వెచ్చము సేయ నెవ్వలన మన్నీలాఢ్యులుం జాలరే?
కోలంబా జనియింప వేఁడినను వీడ్కో లాభ మో తండ్రి! దు
శ్శీలాగారము వారయోషావ్రజము నిస్సీ! మేటి వాటించునే? ౪౨

సీ. నర్మగర్భోక్తులు నక్కుటక్కులు వింత, నయగారములు బహునాటకములు
పిలుపిచ్చవిద్యలు పీఁకవన్నియలును, బెలుచఁదనంబులు ప్రేలడములు
వక్రభావంబులు వలకారిబాగులు, వలసిరియొల్లములును వట్టిపసలు
కేరడంబులు సాళగింపులు కిల్బిషా, క్రీడనంబులు నడకించువగలు

తే. బాసపోసనములు విడంబములు భ్రమలు, లేనిమచ్చికలివి యాదిమైనవివిధ
దుర్గుణంబులప్రోవులు ద్రోహమతులు, వారకాంతలఁ దడవిన వచ్చుఁ గీడు.

తోడుతులన్ = ఆవులను. బంటుఁబైదలన్ = కొలువుచేకాండ్రను బిడ్డలను॥ ౩౮॥ నయప్రసక్తి = నీతియొక్కకూడిక ॥ ౩౯॥ కేదారంబులు – వరిమళ్లు. నిర్దారుండవే = పెండ్లాములేనివాఁడవా ?॥ ౪౦॥ అవగాఢతన్ = అతిశయమును. నిర్ఝరశ్రీ = గొప్పసంపద॥ ౪౧॥ మన్నీలు = రాజులు. కోలంబా = కేఁగులా ? దుశ్శీలాగారము = చెడ్డనడతకు ఉనికిపట్టు. వారయోషావ్రజము – భోగము పడుచులగుంపు. ఇస్సీ = చీ॥ ౪౨॥ నయగారములు - మోసపుమెత్తదనములు. పిలుపిచ్చ మిక్కిలిపిచ్చము. పీఁకవన్నియలు – పైపైమెఱుఁగులు. బెలుచందనము – కఠినత్వము. ప్రేలడము = పలవరించుట. వలకారిబాగులు = వలపించునట్టి యలంకారములు. కేరడంబులు = పరిహాసములు. సాళగింపులు = కలగలుపుఁదనములు. కిల్బిషాక్రీడనములు – తప్పుడుఆటలు. అడకించు వంచించు. బాసపోసనములు =

చ. విను మిఁక నైన యిట్టియవివేకము మామకబుద్ధిపద్ధతిన్
నడుమము నీకుఁ గావలసెనా హరికౌస్తుభ మైనఁ దెచ్చెదన్
గడుసరియచ్ఛకూళ పలుగాకుల పీడుము చేయిమీఁదుగా
నడచినపూర్ణ కాముఁడవు నాయనుజన్ముఁడ విట్లు సేయుదే? ౪౪

తే. అక్క యీరీతి నయము ప్రియంబు గలుగ, నానతిచ్చిన సద్బుద్ధి యాదరించెఁ
జాలదినములనుండియు మైలవడిన బడుఁగుఁ గావున వాఁ డన్నపానకాంతు.

సీ. రాజాలయమునకు రాకపోకలు సేయు, మానిన చదువులు మరలఁ జదువు
నిన్నాళ్లనెచ్చెలు లెదురైనఁ దలవంచుఁ, గులవధూరత్నంబుఁ గుస్తరించు
నాచార్యజనముఁ బ్రత్యహము సంభావించు, నర్చావళికి నుపహార మిచ్చు
నర్చించుఁ గుతపవేళాగతాతిథికోటిఁ, బసి నేదు దర్శించుఁ బైరు పచ్చఁ

తే. దండ్రియుద్గమనీయంబు తానె యుదుకు, నత్తికాభర్తతో నవ్వు నల్పసరణి
గ్రామకార్యంబు దీర్చు నంగడికి వచ్చి, తేనెపూసినకత్తి ధాత్రీసురుండు. ౪౫

వ. అతం డొక్కనాఁడు. ౪౬

సీ. గోమేధికోపలాంకురమానితంబులు, పుష్యరాగచ్ఛటాపుంఖితములు
వైడూర్యసంధానవర్ణనీయంబులు, హరినీలకీలనాభ్యంచితములు
కురువిందసందర్భగురుతరంబులు, చతుర్విధవజ్రదళసమావేల్లితములు
మహనీయతరహరిన్మణిపరీతంబులు, నకలుషస్థూలముక్తికయుతములు

తే. పద్మరాగపరీరంభభాస్వరములు, దస్తవిద్రుమకృతసముద్గకభృతములు [రించి.
మాతృభూషలు నత్తికామణ్డనములు, నిజయువతి దాల్చుసొమ్ము లన్నియు హ

ప్రసంగింపుమాట. తడవినన్ = తలఁచినను॥ ౪౩॥ గడుసరి - కరిసులైన. అచ్ఛకూళపలుగాకులన్ = అచ్ఛపుఁగ్రూరత్వముగల దుష్టులను॥ ౪౪॥ బడుగు - చిక్కినవాఁడు॥ ౪౫॥ మానిన = మఱచిన. కుస్తరించున్ - దూఱడించును. సంభావించున్ = గౌరవించును. ఉపహారము = కానుక. కుతపవేళ = పగలు రెండున్నరజామునకు పిమ్మటికాలము. పసిన్ = పసులమందను. ఏదున్ = కాపాడును. ఉద్గమనీయము = దోవతి. అత్తికాభర్తతోన్ = తోడఁబుట్టినదాని పెనిమిటితో. అంగడికిన్ = రచ్చకు॥ ౪౬॥ ౪౭॥ ఉపల = ఱాయి. అంకురము = మొలక - పొడి. మానితంబు = గౌరవింపఁబడినది. ఛటా = సమూహము. పుంఖితము = పొదుఁగఁబడినది. సంధాన = కూర్పుచేత. కీలన - చెక్కడము. అభ్యంచితములు = మిక్కిలియొప్పినవి. కురువిందము = ఒకవిధమైన కెంపు. సందర్భము = కూర్పు. సమావేల్లితములు - చక్కఁగా మెఱయునవి. హరిన్మణిపరీతంబులు = పచ్చలచేతఁ బొదుగఁబడినవి. అకలుష = దోషములేని. పరీరంభ = పొదుఁగుటచేత. భాస్వరములు = ప్రకాశించునవి. సముద్గకభృతములు = బరణులయం దుంచఁబడినవి. అత్తికామండనములు = అక్కసొమ్ములు॥ ౪౮॥

క. ఒకనాఁటిరాత్రి పడుపడు,కకుఁ జెప్పక యిల్లు వెడలి గాఢతరతమో
నికరమ తనదగుతోడుగ, నొకరుఁడు పేరడవిత్రోవ నూఁడని బాడెన్. ౪౯

సీ. శోకించు వృద్ధభూసురుఁ డాత్మపితృదత్త,దర్భముద్రికకుఁ జి త్తంబు గలఁగ
నత్తగా రిచ్చినహరిసుదర్శనపుఁ బేరునకు ముత్తయిడువ వనటఁ బొందు
గ్రొత్తగాఁ జేయించుకొన్నముక్కఱకునై, యడలు నార్యారత్నమై యాఁడుబిడ్డ
జామాత వెతఁ బొందు వ్యామోహియై నవ,గ్రహకర్ణవేష్టనభ్రంశమునకు

తే. నెంతిదుర్బుద్ధి యెంతదుర్భ్రాంతి యహహ, సర్వధనములు నష్టదురాచారశీలుఁ
డూఁచముట్టుగ నిలువదోఁచియుఁ జేసెనుట, యెఱుఁగరో కాక యెవ్వ రెఱుకగలరె?

ఉ. మోవఁ దరంబు గానిధనముల్ బెనుమోపుగ వాఁ డమర్చి యే
త్రోవయుఁ గానిపేరడవిఁ దూఱి హుటాహుటి నొక్కరుండు లోఁ
జావున కంగవించి వెలుచం జనుచుండఁగ నొక్కనాఁటి సం
ధ్యావసరంబునం దొకపురాంతికఘోరవనాంతరస్థలిన్. ౫౧

మ. కరుణాదూరులు చోరు లంధతమసాకారుల్ పరార్థాపహృతి
త్వరితాంతఃకరణుల్ దురాసదులు విశ్వద్రోహు లుద్బాహులై
తెరు వొక్కుమ్మడిఁ గ్రమ్మి ఱొమ్మగల సందీప్తాసుగశ్రేణి నే
సిరి ధాత్రీసురసూనుఁ గార్ముకరవాశ్లిష్టాశులై యీసునన్. ౫౨

క. కాయంబునఁ బెదపెదపలు,గాయంబులు చేసెఁ గాని కడువాఁడిమినై
నాయమ్ము లమ్మహీసురు,నాయమ్ములు దాఁకవయ్యె నాయుర్మహిమన్. ౫౩

క. ఒకనెత్తురుబొట్టున కుఱ,రక యసురులు వేఁపు రొడియుక్రమమున దొంగల్
బకనిభు లాపతితుని దోఁ,చికొని రయం బడరఁ జనిరి చెట్టొకరుఁడై. ౫౪

పడు = పండుకొన్న. గాఢతరతమోనికరము - మిక్కిలి దట్టమయిన చీఁకటియొక్క సమూహమే. ఊఁడని బాడెన్ - పాఱిపోయెను॥ ౪౯॥ పేరునకున్ హారమునకు. వనట - దుఃఖము. జామాత = అల్లుఁడు. వెత = వ్యథ—దుఃఖము. కర్ణవేష్టనము - చెవిపోఁగు. ఊఁచముట్టుగన్ - కొంచెమయిన మిగులకుండ॥ ౫౦॥ హుటాహుటిన్ = మిక్కిలి వేగమున. అంగవించి - సాహసించి॥ ౫౧॥ అంధతమసాకారులు - కటికిచీఁకటివంటి యాకారముగలవారు. పరార్థాపహృతి త్వరితాంతఃకరణులు = ఒకరి సొత్తును అపహరించుటయందు వడిగల మనస్సుగలవారు. దురాసదులు = అసాధ్యులు. అగలన్ = పగులఁగా. సందీప్తాసుగశ్రేణిన్ = మిక్కిలి వెలిఁగెడి బాణములపఙ్క్తులను. కార్ముకరవాశ్లిష్టాశులు = ధనుస్సుయొక్క ధ్వనితోఁగూడిన దిక్కులుగలవారు - దిక్కులందు ప్రతిధ్వని పుట్టునట్టుగా వింటిని ధ్వనింపఁజేసినవారు. ఈసునన్ - కోపముతో॥ ౫౨॥ కాయము - దేహము. ఆయమ్ములు = అవాంతములు - మర్మస్థానములు॥ ౫౩॥ ఒడియుక్రమమునన్ = పొంచి కమ్ముకొనెడి విధమున॥

క. కాపురుషుం డొక్కరుం డా,కాపురుషుం దెచ్చె నింటికడ కనుకంపా
టోపోద్దీపితబుద్ధిఁ ద,దాపద్వినివారణక్రియాభిముఖుం డై. ౫౪

సీ. పితృపరిత్యాగవర్ధితకిల్బిషము వోవ, నెత్తి కై వడి వ్రేళ్ళ నెత్తు రొత్తి
కూర్కు ప్రాణముల మేల్కొలుపు చొప్పున గంట్ల, శాకినీకాండంబు సరిపె చూచి
సమయంబు గాదని శమనుదూతలఁ ద్రోయు, టాడ మైనాటుశస్త్రములు పెట్టి
పతయాళువగు బొందిఁ బడకుండుటకు గండ్ర, పురులిచ్చు గతిఁ జాలఁ బొత్తు లునిచి

తే. వట్టికూడును వేఁడ్ల్ల పెట్టి యొత్తు, గలుగు నీడ్యంబు లిప్పించి వలతి యైన
వెజ్జు నెచ్చరించి యరయించె విప్రసూనుని, కంట వత్తిడఁ గొని సైరికప్రభుండు.

క. నిరనిలసంచారస్థల, నరయిక సుస్నేహపూర మాయుస్థితి యా
యిటు దెలఁగుబలిమి దుర్దశఁ, గొరయక దీపమ్ము పగిది భూసురుఁ డెసఁగెన్.

ఉ. తాన ప్రసంగముల్ డిగిచి తత్పరుఁడై దన పెంపు పెద్దగాఁ
బూని వచించు నక్కపటపూరుషు నిక్కము నమ్మి నెమ్మదిన్
జానపదాగ్రగామి తనజాతియు నాతియుఁ గూడి దేవునిం
గా నిజదేశికోత్తమునిఁ గాఁ బరమాప్తునిఁ గాఁ దలంచుచున్. ౫౭

క. తలలో పల నాలుక పూ,సలలో దారంబు పాలఁ జల్లిన నీరున్
బలె వెలివెట్టఁగక మనసులు, గలసి యభేదమునఁ గాఁపుకడ నతఁ డుండెన్.

క. కల దాశూద్రవసతి శశి,కల దా ననఁ జాలు నొకవికారవుఁ గోడల్
చలదాలోలకటాక్షాం, చలదామనిబద్ధతరుణజనఖంజన యై. ౬౦

౫౪॥ కాపురుషున్ = నీచుని. అనుకంపాటోపోద్దీపితబుద్ధిన్ - దయాతిశయముచేత వెలుఁగునట్టి బుద్ధితో. ఆపద్వినివారణక్రియ = ఆపదను తొలఁగించునట్టి వ్యాపారము ॥౫౫॥ వర్ధిత కిల్బిషము = వృద్ధిపొందిన పాపము. కూర్కు = నిద్రించు. గంట్లన్ = గాయములందు. శాకినీకాండంబు = పత్తుల సమూహమును. సరిపి = చొప్పించి. పై = దేహమున. పతయాళువు - పడునట్టి స్వభావము గలది. బొంది = దేహము. గండ్రపురులు = ఊఁతకోలలు. పొత్తులు = పొత్తిగుడ్డలు. ఒత్తు = కారము. వెజ్జున్ = వైద్యుని. ఎచ్చరించి = ఎచ్చరించి—ఎచ్చరికచేసి. కంటవత్తిడుకొని—ఏమఱక. సైరిక ప్రభుండు = కాఁపుదొర ॥౫౬॥ నిరనిల = గాలిలేని. అరయిక = విచారణ. సుస్నేహపూరము = (మొదటి యందలి) మంచిచమురుయొక్క సమృద్ధి. దుర్దశన్ = చావును. ఎసఁగెన్ - అతిశయించెను ॥౫౭॥ పెంపు = పెంచుట. జానపదాగ్రగామి - పల్లెపట్టులయందుండువారిలో ముఖ్యుఁడు—కాఁపువాఁడు. జాతి = కులమువారు-చుట్టములు. నాతి = పెండ్లాము. దేశికోత్తమునిఁగాన్ = గురుశ్రేష్ఠునిఁగా ॥౫౮॥ ॥౫౯॥ వసతిన్ = ఇంటియందు. శశికళ = చంద్రకళ. చలదా ... ఖంజన = చలించుచున్నవియు అంతట తిరుగుడుపడునవియు నైన కడకంటి చూపులనెడి యువతులచేత కట్టఁబడినయౌవనపురుషు లనెడి కాటుకపిట్టలు గలది ॥౬౦॥ అఁక = నిర్బంధము. కందు = వర్ణహీనమగు, తళుకులు = తళతళ

ఉ. ఇంతికి నిష్ఠ [illegible] లేక [illegible]
[illegible] కందళించు [illegible] గలవాని [illegible]
గంటికి నించువాని చెలికన్నులనాని [illegible]
బంటది [illegible] ౬౧

సీ. [illegible] కారంబులు [illegible] గలగల్పు [illegible] ప్రాకట [illegible]
దమకంబు [illegible] [illegible]
[illegible] పాలింపన్ [illegible]
సేరాలిపట్టి [illegible] చెక్కిలి [illegible]
తే. దండసకి మొడ [illegible] బుంజాలదండి [illegible] పెట్టు [illegible] కాదు
వనిత చిన్నారిపొన్నారి [illegible] ప్రసంగ [illegible]

క. దుర్లలితాతనువిలసన నిర్లజ్జస్వాంత [illegible] గంభీరయుగ
చెర్లాట మాగు మోహము, [illegible] ౬౩
తే. దృష్టి [illegible] బట్టి [illegible] పట్టు [illegible] చేల
నిజియందలగట్టి [illegible] మీద.

ఉ. తేలెడుకన్నుగోయి వడ [illegible] సాటె గై
వ్రాలెడు గొప్పకొప్పు వసివాడెడు నన్నువకౌను [illegible] కలం
దూలెడు లేతమేను [illegible] నాలి నాళికా
గా లఘువర్తనుం [illegible] నలంచుతన్. ౬౫

క. ఎవ్వనికి [illegible] రవ్వ [illegible] తే
నవ్వులు ముడిచినపుష్పముల రవ్వలు [illegible] సమధిరూఢము [illegible] ౬౬

కౌంతలు. ఇంచు = ఇంపగు. పిసాళి = [illegible]. [illegible] - చిలుకను ॥౬౧॥ గలగల్పు = [illegible] మత్త్వము. తమకంబు గమకంబు [illegible] యొక్క ఆస్యము. [illegible] పొంది. పజ్జ - ప్రక్కను. ఏరాలిపట్టి = తోడికోడలిబిడ్డను. ఓట్టు మిక్కిలి. దండసకి మొడ = దగ్గఱనుండి చెలికత్తె యొక్క మెడను. పుంజాలదండ [illegible] ధరించెడి యొకవిధమయిన యాభరణము. తెగి = తెగబడి. కళాదుక = అగసాలెవానిని. చిన్నారిపొన్నారి [illegible]. [illegible] ఆసక్తురాలు ॥౬౨॥ దుర్లలితాతనువిలసన నిర్లజ్జస్వాంత [illegible] యొక్క [illegible] మన్మథ [illegible] లజ్జలేని మనసుగలది. చెర్లాటము - పరిహాసము ॥ ౬౩ ॥ [illegible] - [illegible]. [illegible] = కొంటెగా ॥౬౪॥ వడ = తాపము (లేక) బడలిక. వసివాడు = మిక్కిలివాడు. అన్నువకౌను = సూక్ష్మమయిననడుము. కాక = తాపము. నాలి = కుత్సితము. లఘువర్తనుడు = నీచప్రవర్తనము గలవాడు ॥౬౫॥ రవ్వ = అల్లరి. రువ్వు = విసరివాటు. సమధిరూఢములు = చక్కగా ఎక్కినవి ॥౬౬॥

మ. ఓరీ! తేఁటిపిఁ దేర దక్కి సొ శిబుగాఁదుకొల పొంగుఁ దు
కలు దాఁటించుచుఁ గెంపుమోవి దొరకంగా గుబ్బపాలిండ్ల బి
ట్టులమంగా ముఖగంధవారణము సేయంగాఁ గిటోసేఁప ను
త్పలపత్రాళి ఘటింపఁగాఁ దివుఁరు మిత్రద్రోహి మోహాంగ్రతన్. ౬౮

సీ. పిలువంగఁ గిడిగించి లిపి బ్రతిలించెఁగా, యుతవిఁ దొరాసాటం దైనఁ దెచ్చి
కన్నబిడ్డలకన్న గారవంబునఁ జన, విచ్చెఁగా నిచ్చలు నింటిలోన
గ్రాసవాసః క్లేశకశ్మలత్వ మడంచి, యనురక్తిఁ బనిచెఁగా ననుదినంబు
గురువుగా వేల్పుగాఁ గూర్చుచుట్టంబుగా, భావించి కొలిచెఁగా భక్తియుక్తి
తే. నెవ్వఁ డారెడ్లయింటికి నెగ్గు చాలఁ, జేయు గుడినుండి గుడి గాల్చి దీయుకరణిఁ
గపటనటనానాటకుఁ బ్రాఁటిఁ గట్టుబోయ, కాయజామేయసాయకాఘాతభీతి.

చ. కరఁగిన చందముల్ విడువు గానసికోర్కులు పారవశ్యముల్
బొరసిన నిట్టచూపులు గుముర్కొను ముత్పులకాంకురావళుల్
చిరిఁగిన సిగ్గులుం గలిగి చీఁకటి వేఁకటి రేలఁ జాల వా
లిరి తలిరాకుఁబోఁడియు నళికవిశిష్టుఁడు దుష్టచేష్టలన్. ౬౯

క. మతిఁ గాప మనక ప్రాణ, చ్యుతికర మగుతెగువ కలఁగు వారఁబజె "నరకే
సతి కో దోషో? మరణే, సతి కిం భయ?" మన్నచదువు చదువంబోలున్.

ఉ. అద్దమరేయిదాఁక పొల మారసి సారశిఖల్కు గాపాన్
నిద్దురఁ గాచియున్నమగనిన్ జగసిలిపిసాళిజంత యు
మ్ముద్దియ సేవసేయ దొరకముచ్చట యాడదు మూఁగవోలె నే
సుద్దియు లేక కన్మొగిచి చూచు మనోగతిఁ దోఁచుచెల్వునిన్. ౭౧

తోఁదుకంగాన్ = గ్రహింప. అలమంగా - ఆక్రమింపను—పట్టను. తివురు = యత్నించును॥ ౬౮॥ చనవు = స్వాతంత్ర్యము. గ్రాసవాసఃక్లేశకశ్మలత్వము = అన్నవస్త్రములకై కష్టపడుటయనెడి మైలను. కూర్చు = ప్రియమైన. బ్రాఁటిఁగట్టుబోయ (బ్రాఁటిగట్టు అనగా యజ్ఞోపవీతధారి అనగా) బ్రాహ్మణులలో బోయవానివంటివాఁడు. కాయజామేయసాయకాఘాతభీతిన్ = మన్మథునివైన మేరలేని బాణముల దెబ్బలవలని భయముచేత ॥౬౯॥ పారవశ్యము - చొక్కు. నిట్టచూపులు = చలింపని చూపులు. ముత్పులకాంకురావళులు = సంతోషమువలని గగుర్పాటులకలపములు. చిరిఁగిన - చినిఁగిన-పోయిన చీఁకటి వేఁకటిరేలన్ = చీఁకటిగల రాత్రులంగు. వాలిరి - ఒఱగిరి. అళికవిశిష్టుఁడు - నొసటమైనదేశాగ్ర కలవాఁడు॥ ౬౯॥ నరకేసతి = నరకమగుచుండఁగా. కోదోషః = ఏమిదోషము. మరణేసతి = చావు అగుచుండఁగా. కింభయమ్ - ఏమిభయము ॥౭౦॥ అద్దమరేయి = అర్ధరాత్రము. జగసిలిపిసాళిజంత = మిక్కిలి మాయచేష్టలను వ్యాపింపఁజేసెడి ధూర్తురాలు. చెల్వునిన్ = విటుని॥ ౭౧॥ నంద్రికవాని = ఎఱ్ఱఁదనము గల నాభగలవు. ఆఁగని వసంతబుతువు. చిగంబు. *

సీ. పొన్నాకుపై తేనె సన్న చంద్రిక మోవి, మాధుర్యమనక వేమాఱుఁ బొగడి
యామని బుగబుగ లంగి చంపకదామ, గంధం బనక పెక్కు గతుల నెన్ని
పడ నున్న పండ్ల సంపద పెంపు పాలిండ్ల, బీరం బనక సారెసారె దలఁచి
తెలియ నభ్రచ్ఛాయ వలమానకచభర, ప్రకటనం బనక నొసలికెదిని మెచ్చి
తే. దినదినంబును గసికాటు చెనకువలను, దప్పిదీఱని తమకంబు దెప్పరంబుఁ
బాప సమకట్టె బొరుఁ బాప్పాఱుఁ బసలి, నెత్తుకొనిపోవ నిందందు నెడఁ వేచి.
క. ఆతతిఁ దన్నగరీపతి, జాతర సాధించెఁ బశువిసర మనితరసా
ధ్యాతతవాలాయముఁ, నిర్ఘాతాపాతిఁ దూల గాలిగంగల శేల్పన్. ౮౩
సీ. కోర్వెచ్చ చసుమ రంగుచెంగొనిర ఫలస్తబకముల, జలకమాడిరి నిశామిళితాంగ
పట్టిరి చిట్టిపొట్టి నైవేద్యమ్ములు, కొంగులుకట్టిరి కన్నెగుంపులు
దిద్దిరి నెంనొసటికలకుంకుమ బొట్టులు, నిక్కి కొప్పుల సురుల్ ముడిచిరి
నింబప్రవాళమాల్యంబులు పూవిరి, చుట్టి పెట్టిరి ఫలంబులు బట్టులు
తే. దరుణధావనధగధగద్దళనమణుల, హత్తుకొలిపిరి లేఁతవీడ్యముల
పర్వదినములఁ బామరప్రమద లుబిగ, నియమసంభావనారంభసిద్ధి
క. ఎడ్డతనపుఁ గయిసేఁతల, దొడ్డలు సహచర పురస్సరద్భార్యముగా
గుడ్డంబు వక్కిఁ గట్టం, బడ్డ మహాశక్తిదివ్యభవనంబునకున్. ౮౫
వ. అమ్మహోత్సవం బజప్రధానం బగుట విబుధసభయుం బోలియు మహాసురో
దారంబును, తమోవికృతివిధేయం బగుట విధుబింబంబునుం బోలియుఁ దారా

బిసువు. అభ్రచ్ఛాయ మబ్బునీడ, వలమానకచభర ప్రకటనంబు వట్రువగాఁ జుట్టఁబడుచున్న కొప్పుయొక్క ప్రసిద్ధి. కసికాటు = తగిలీతగలక కఱచుట-కొంచెపు అనుభవము. చెనకు - తాఁకుట తమకంబుదెప్పరంబు = మోహాతిశయమును. అసలి - ఱంకులాఁడి యగు నా కొఁవుదానిని. ఎడరు = సందు. వేచెన్ = కనుపెట్టెను ॥౮౨॥ అనితర...పాతిన్, అనితరసాధ్య = ఇతరముచేత సాధింపరాని. ఆతత = విశేషమయిన. వాలాయము - గాలిదుంటుతెవు లనెడి. నిర్ఘాతాపాతిన్ = పిడుగుదెబ్బచేత. గాలిగంగలకున్ = పిశాచరూపిణులైన క్షుద్రస్త్రీదేవతలకు॥ ౮౩॥ నిశామిళిత = పసుపుకలసిన. బటువుగాన్ = వట్రువగా. నింబప్రవాళమాల్యంబులు = వేఁపచిగురుదండలను. చిట్టిపొట్టి = చిన్నచిన్న సొమ్ములను. తరుణధావనధగధగద్దళనమణులన్ = తగిన సమయమునందుఁ దోముకోఁబడిన ధగధగప్రకాశించెడి రత్నములవంటి పండ్లయందు. హత్తుకొలిపిరి = కూర్చిరి. డాలు = కాంతి. పామరప్రమదలు - గ్రామ్యస్త్రీలు, నిభృత = దిద్దఁబడిన॥ ౮౪॥ ఎడ్డతనపుఁగయిసేఁతలన్ = మోటుతనపు అలంకారములతో. పురస్సరద్భార్యముగాన్ = ముందు నడుచుచున్న భార్యలు కలుగునట్టుగా. గుడ్డంబుచక్కిన్ = చేనిపెంబడి॥ ౮౫॥ అజప్రధానంబు = మేఁకపోతులు ముఖ్యముగాఁగలది - బ్రహ్మముఖ్యముగాఁగలది. విబుధసభ = దేవసభ. మహాసురోదారంబు = అధికమైన

వియోగముచేతంబును, బహుళధ్వనిపరీతం బగుట సత్కావిత్వంబునుం బోలియు
నసాధువర్ణసంబాధబంధురం బయ్యె నయ్యెడ. ౭౬

సీ. అంభోధరము క్రింద నసియాడు నైరావ,తంబుఁగఁ బోలె సిడిగ్రేలెఁ బెలుప యొక్కర్త
చెందమ్మికొలఁకఁ దంటిల్లునంచయుఁబోలె, నిప్పుగొటుఁ జరించె నెలఁత యొక్కర్త
తొలుసంజయందు వర్తిలుజక్కవయుఁబోలె, సోఁగెఁ బందిరగుండ మింతి యొక్కర్త
జలనీలిపై నెక్కు కలువమొగ్గయుఁబోలె, ననఁటాకు నర్తించె నబల యొక్కర్త
తే. కాంత యొక్కర్తు మూఁపునఁ గండలిచ్చె, మాడు గాలిచ్చె నొకసుధామధురవాణి
లలన యొక్కర్తు నోరికాళంబు నిచ్చె, శక్తిపూజి సద్భక్తశక్తి మెసఁగ. ౭౭

క. ఒత్తులు సునువాకత్తుల నెత్తఁగ పసుసమజముండములు చండములౌ
నెత్తురుధారలు ఘోరనిపత్తిమిరనవాభ్రప్రభలు ప్రబలంగన్. ౭౮

తే. పెలుచఁగాఁ [illegible] చెలువలాతలపు నెక్కఁ
[illegible]
దేవిగుడిలోన నొక్కొక్క దవియ దోఁపఁ
[illegible] నొక్కొక్క [illegible] మింట. ౭౯

క. ఎవరగుట దెలిసి పాయుంబోఁడువఁడు గాని చనియె మాతృభూమికి నట సం
దడిఁ [illegible] సంజ్ఞ చేసి, వసువున గసుగాఁపుఁబూఁపవయసుమిటారిన్.

మంచిపాసత్తొడ యూర్వుల ప్రసరణముయొక్క అడ్డములేని చుఱుకుగలదారి. పోని = వంటి. బింబఫలంబు = దొండపండు. నిమ్నభావంబు = పల్లము. దోనివిల్లు = అల్పధనుస్సు. పల్లవకరవాలు = మన్మథునియొక్క. సామి = సగము. చంపకకోరకంబు = సంపెఁగమొగ్గ. ఉల్లక్షిత = మీఁదికినిక్కిన. నాసికాశిఖరంబు = ముక్కుమొన. సఖము = మిత్రము. ఎక్కసక్కెంబు = పరిహాసము. వంగడంబు - వంశము. గారసంబు తలపడుట—అతిశయము. ఒఱపు = అందము. కోపు = విధము. వినూత్రితంబులు = సూత్రములేనివి. పతయాళువులు = పడునట్టి స్వభావముకలవి. విలోల - మిక్కిలిచలించెడి. ఓజ = విధము. విలసనము ప్రకాశము. పాణింధమ - ఊఁదుతిత్తి. అంబురుహాబింబంబుల = చంద్రబింబముల. నోక - విధము. ఒమ్మిక = ఇమిడిక. పోసరించి - బలిసి. శ్రుతిశష్కులికలు = చెవులనెడి చక్కిలములు. నిబిడంబులు - నిండుకొన్నవి. నిద్ధంబులు = మెఱుఁగుగలవి. నీరంధ్రంబులు = సందులేనివి. సొంపులు = అందములు. ఆమతించు - పూజించునట్టి. నెఱి = వంకరగల. వలరాజు నెత్తపలకతళుకునన్ - మన్మథుని సొగటాలాడు పలకయొక్క ప్రకాశముచేత. ఏపారు - అతిశయించి. ఆపాదమేదుర = పరిపుష్టి

తే. అంబుజాననసందోహ లరిది [illegible], [illegible] గిలిగిన [illegible]భరము
వలనిపై త్రుళ్లు [illegible] [illegible] [illegible]సినరీతి [illegible] [illegible].

క. మది రాత్రిజంఘు లంగ[illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible]నుకోసనతి [illegible] [illegible] [illegible] [illegible] [illegible]? ౧౯౧

తే. కిరికరింబాలుత్వగ్గోపి [illegible], [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible] [illegible]

తే. [illegible]సీమ [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible]. ౧౯౪

సీ. [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible]

ఉ. [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
ద్వారసమున్నత[illegible] [illegible] [illegible] [illegible]
గా[illegible] వచ్చుకుంభములు [illegible] [illegible]కుంభ[illegible]
[illegible] [illegible] [illegible] పల్లభ[illegible] [illegible] [illegible] [illegible]. ౧౯౬

తే. [illegible]లులా[illegible] [illegible] [illegible] [illegible] [illegible] [illegible]
[illegible] [illegible] [illegible], [illegible] [illegible] [illegible] [illegible] [illegible].

తే. ముదితకరముకులములయొప్పు ముచ్చిలించి
యాకయుంచినచో[illegible] నాళికభవుండు
[illegible]గణంబులం దదోభాగపద్మరాగ
[illegible]మున [illegible] [illegible] [illegible]. ౧౯౮

[illegible]యము [illegible] ॥౧౮౯॥ ౧౯౦॥ [illegible]భరము [illegible]త్తి ॥౧౯౧॥౧౯౨॥ త్వక్ [illegible] = [illegible]లువలని [illegible]. [illegible] [illegible]; [illegible]. [illegible] - ఆసక్తిని — సంబంధమును. [illegible] [illegible]. [illegible] - [illegible] ॥౧౯౩॥ కాంతి [illegible]; ఒక పట్టణము. మాయ ఇంద్రజాలము — లేమి, ఒకపట్టణము. ద్వారవతి ద్వారములుగలది; ఒకపట్టణము ॥౧౯౪॥ [illegible] - [illegible]. విష్ణుపదమునకు — విష్ణునిపాదమునందు - ఆకాశమునందు ॥౧౯౫॥ [illegible] - భయపడి. [illegible] [illegible] ॥౧౯౬॥ కంకణము - [illegible]; ముంజేతికడియము. విద్రుమంబు చిగురు; పగడము. మత్స్యరేఖ - చేప గీత; చేపల

ఆ. కంబుపాణి తనకుఁ గాంతుండుగాఁ గల్గ, నొసఁగి కంఠకంబు నింతి దాల్చె
నౌర్ కా? యొప్పుగాదె? యుత్తమసతులకుఁ, బతులు పూనినట్టి వ్రతము దాల్ప.

తే. సోమబింబాస్యదగు ననాసోమతల్లి, యొప్ప చంద్రిక నెఱజాలు గుప్పళించి
నెలుఁగు గలుగనినాసాగ్రవిశేషములకు, దొన్నసుగ్గాగఁ గాదెయటుచటకన్నెకలిమి.

తే. గాలువఁ జేనిచు నాఁచి సమశిఖగల్గి, తిగ్గ-రాటజములు సుధాశాదభూమి
భానుచుఁ బిత్తి మొలచినప్పుడు పెరి, నోసలాగంఁ బూ గని డీపకవిసరి.

తే. దాడిమీబీజరాజి కెందళుకుచెల్లు మొగ్గలపిసాళముగ ముత్యములనుపాణి
కెమ్ముఖవిల్లింగ్ గేలుపుష్ప నెమ్మనముతో, దంతురాలక యుస్నిగ్ధకంఠపఙ్క్తి.

తే. శరశకంఠగణ బ్రహ్మావాదనము కోసలయోష్ఠి
సుస్వాగము లెక్క గొమనోగు సూరి నిత్య, పల్లవగ్రాహిపాండిత్యపరభృతములు.

క. వదనారవిందదళమున మృగమగతికి జనుమందహాసమను చంద్రిక ల
స్మదవందారావగమనకు, నదధిరయ దృక్చకోరయుగహార్దగముల్. ౧౯౪

తే. యువమనోజాంగలక్షేత్రము త్తరించి, గరుసువడ గన్న పసనలాంగలిపు హాలము
కామిపేమణిము కట్టెగ నాకయున్న, నాసికాభరణపుఁగట్టు నాటునోటు.

క. బిసరుహరజమునఁ బైకం, దుసిమిన నగదగ వెలుంగు నుదురాజుక్రియన్
బిసరుహపాణిముఖాంబుజ, మసమాయుధపాగకుంభమై జృంభించున్. ౧౯౬

క. ఆవృత్తోర్మిలులిత రాజీవములకు మరుపతాకజీవంబులకున్
జీవంజీవంబులు కాఁ, జీవంబులు చెలువకన్నుసిరులమెఱుంగుల్. ౧౯౭

తే. వాసుదేవాగ్నినవశక్తివైభవంబు, ఒక్కిసత్యభామలరూపలేఖ [క్రమరు.
యిదియె వహించుచునన నల్వయిడినప్రసుకొంగొంటిలెక్క-నఁ గనుబొమ్మలువిధ

చాలు ॥౧౮౮ ॥౧౮౯॥ కంబుపాణి = విష్ణువు ॥౧౯౦॥ ఉళసవాసోమతల్లి = మేలి పైఁ పెదవి. చంద్రిక = వెన్నెల; కుసుంబావర్ణము. గుప్పళించి = వ్యాపింపఁజేసె. వెలుఁగు = మాణిక్యపైఁ. వాసో విశేషములకున్ = వస్త్రవిశేషములకు. కన్నెకలిమి - నూతనసంపద ॥౧౯౧॥ కేదభూమి = ఆడుకు నేల. పెద = విత్తనాలుజల్లుగమునం దిగవిమునట ॥౧౯౨॥ కెందళుకు = ఎఱ్ఱనికెంపు. పసాశము = వికాసము. సుపాణి = స్వచ్ఛమయిన మెఱుఁగునీరు. దంతురాలక = నొక్కుల పాడివెంట్రుకలుగలిగి ॥౧౯౨॥ గెంటసము = పరిహాసము. ఓటు = ఓటమి - అపజయము. పల్లవగ్రాహి = చిగుళ్లను గ్రహించునది. పాండిత్య = నేర్పుగల. పరభృతములు = కోకిలములు ॥౧౯౩॥ ॥౧౯౪॥ జాంగలక్షేత్రము = బీటిపొలము. గరుసు - మేర — మెత్తని. నాటునోటు = నాటు నా కి॥ ॥౧౯౫॥ రజమునన్ - పుప్పొడిచేత. ఉసిమినన్ = తోమి కడిగివేయఁగా. జృంభించున్ = విజృంభించును ॥౧౯౬॥ లులిత - చలింపఁజేయఁబడిన. మరుపతాక జీవంబులకున్ మత్స్యములకును, జీవంజీవంబులకున్ - చకోరములకును ॥౧౯౭॥ నవశక్తులు — ఇచ్ఛాశక్తి, జ్ఞానశక్తి, క్రియా

చ. పసిఁడిముఖాంశునిమ్నములు భాసురవర్ణలలాటపత్రికం
బిడి ఋణరేఖఁ గైకొనియె నింతఁడు నర్థము సాక్షి గాఁగ నె
న్నఁడొ యలనాఁటి యప్పు జతనంబుగఁ దీర్పనిబల్మి నొక్కఁ జే
రడుసున నీల నెండ నిల నాఁగినఁ దుంగిన నోర్చుచుండెఁ జాల్. ౧౯౯

తే. శ్రితకరశ్రీఁ గరయోరుకాశ్రిని జేయుఁ గాంత మొగి నుని శ్రుతిస్ఫూర్తి పద్మమున
పలువ్రాసినశ్రీకారములఁ గూడి వర్ణనాతీతరుచి నింపుఁ గర్ణయుగళి. ౨౦౦

సీ. ముఖ మంబురుహ మని మొమ్మురంబుగ నప్పు, డచటఁ జేరఁగఁ దేనెటెంకు లనఁగ
నానవచంద్రునియంక కర్దము మొగ కడ నోసరించినపొడవనఁగ
నధరసుధాపూరితాస్య హేమకలశి, మూసినసిలంపు ముద్రయనఁగ
వదనపద్మనిధిపై వ్రాలియుండు మనో, మోహనాంధకారమనఁగ

ఆ. గలుకుఁదనముఁ జాలఁ దలచుఁదనంబును, సొగసులసిరులు గలిగి విరులసిరి
కీర్తి బుగులుకొనఁగ గిసలయాధర గొప్ప, కొప్పు గప్పు మీఱి యొప్పుఁ గొప్పు.

క. వలరాజు కేలివాలుం, బలకయుబలె నలరు వేణి పాణింధమమై
లలితాంగి వెన్ను పట్టియు, ధళధళ మనుకుందసంపదఁ దెగడున్. ౨౦౧

శా. ఈ ధారన్ భువనైకమోహనకళాహేలావిలాసంబులన్
రాధాకన్యక ధన్యకాంతిఁ దనరారన్ దద్వశాకారతన్
గోదుగ్ధాలకదివ్యమూర్తి యగు శ్రీగోవిందుఁ డంభోజినీ
మాధుర్యంబున నగ్గలించు నళిసమ్రాట్కృతిం గైకొనున్. ౨౦౩

క. ఆ రాధామాధవులకుఁ, గోరిక లన్యోన్యపల్లవముకోటరముల నం
కూరితము లయ్యె దినముఖ, వారిజగర్భముల సౌరభవాసనలక్రియన్. ౨౦౪

శక్తి, ఉత్సాహశక్తి, మంత్రశక్తి, సత్త్వశక్తి, రజశ్శక్తి, తమశ్శక్తి ॥౧౯౮॥ నిమ్నములు = పల్లములు, పత్రికంబు = పత్రము. ఆఁగినన్ = అడ్డగించినను. దుఁగినన్ = ఊఁగినను ॥౧౯౯॥౨౦౦॥ మొమ్మురంబునన్ = అధికముగ. అప్పళింప = కప్పినట్టి. తేనియదిండ టెంకలు = తుమ్మెదబంట్లు. ఓసరించిన = తొలఁగించిన. పొడవు = ఆకృతి. హేమకలశి = బంగారుకలశము. విరులసిరికీర్తి = పువ్వులసౌడి కీర్తి. బుగులుకొనఁగన్ = వ్యాపింపఁగా ॥౨౦౧॥ వాలున్ = కత్తియు. పలకయున్ = కేడెమును. పాణింధమమై = చీఁకటియై. తెగడున్ = తిరస్కరించును ॥౨౦౨॥ ఈధారన్ = ఈవిధమున. హేలా = ఒయ్యారముగల. గోదుగ్ధాలక దివ్యమూర్తి = గొల్లపిల్లకాయయొక్క అప్రాకృతమయిన యాకారముగలవాఁడు. అంభోజినీ = తామరయొక్క. అగ్గలించు ఉత్సహించు. అళిసమ్రాట్ = తుమ్మెదరాజుయొక్క ॥౨౦౩॥ కోటరములన్ = తొఱ్ఱలయందు. అంకూరిత

శా. చాణక్యప్రథితప్రభావ ! సుషమాసర్వస్వపుష్పాస్త్ర ! శ్రీ
వాణీనిత్యనివాసనేత్రముఖ ! సేవాసావధానాఖిల
క్షోణీనాథ వసూపసంగస ! భుజాకోదండలంకారి ! ఘన
క్షీణోదర్క ! జితార్క ! సుస్పష్టలలితాశ్వంగా చైత్రాంగకా ! ౨౦౫

క. సకలాస్థానసరోవర వికరమరాళాయమాననిజకీర్తివిభా
ముకురప్రతిఫలితదయా, సుకృతవితరణప్రతాపశుభముఖ్యగుణా ! ౨౦౬

మాలిని. వితరణరణదక్షా ! వేదపద్యాసపక్షా
చతురమతివిశేషా ! సారసంగీతపోషా !
క్రతుభుగధిపభోగా ! కావ్యదత్తానురాగా !
ప్రతిభయభుజగర్వా ! భక్తికాభ్యాసశర్వా ! ౨౦౭

గద్యము. ఇది శ్రీమత్పరమపదనాధ నిరవధిక కృపాపరిపాక పరిచిత సరస కవితా సనాధ రామకృష్ణకవినాధప్రణీతం బైన పాండురంగమాహాత్మ్యం బను పరమభాగవతచరిత్రంబునందుఁ దృతీయాశ్వాసము.

—.◆:—

ములు = మొలకెత్తినవి. దినముఖ = ప్రాతఃకాలమునందు ॥ ౨౦౪॥ ప్రథిత = ప్రసిద్ధమయిన. సుషమాసర్వస్వ = మనోజ్ఞతయొక్క సమస్తమును గల. భుజాకోదండలంకారి = చేత విల్లుపట్టుటయందు శ్రీరాముఁడా ! అక్షీణోదర్క - తక్కువకాని భవిష్యత్ఫలములు గలవాఁడా. జితార్క = (తేజస్సుచేత) జయింపఁబడిన సూర్యుఁడు గలవాఁడా. చైత్రాంగమా = వసంతుఁడా॥ ౨౦౫॥ ౨౦౬॥ సపక్ష = సమానపక్షము గలవాఁడా. క్రతుభుగధిప = దేవేంద్రునియొక్క. ప్రతిభయ = శత్రువులకు వెఱపును గలుగఁజేసెడి. భక్తికాభ్యాసశర్వా = సేవకాభ్యాసమునందు శివుఁడా॥ ౨౦౭॥

—.◆:—

శ్రీ రస్తు నమః

పాండురంగ మాహాత్మ్యము

-- ౦ --

[illegible]

— ౦ —

శ్రీ [illegible]

[illegible]

ప్రద్యోతనసుత ! [illegible]

వేద్యా ! [illegible] ! ౧

వ. ఆకర్ణింపు మాలినింప[illegible] ఘనితోఁ ని ట్లనియె. [illegible] నిగనిగప్రసన్న[illegible] [illegible] [illegible] సాగుచునిశం దనికి [illegible] చలసమీపవర్తి యగుసుఖుణవి[illegible] దపంబు సేయం గడంగి. ౨

సీ. ననల్క్రొందొడిమ యొత్తినం గంటగిలుమ స్తకం, [illegible] లోఁ గ్నెనో [illegible]
కస్తూరితిలకంబు గాలి వాలిననేర్చు న[illegible] [illegible] నిచెనో భసితమునకు
వజ్రాలనూలు నొర్వనికటీ[illegible] [illegible] దర్భదామకాంచి
[illegible] కుమ్మలు [illegible] [illegible] లో గ్నెనో ధాతువస్త్ర

తే. భరణమునకంచు జనము [illegible] [illegible] [illegible]
కడలికఁ [illegible] జగం బడలి [illegible] [illegible]

శా. [illegible]
ప్రోత్తుంగ స్తనని స్తులో[illegible] [illegible]

లయుటక - విద్యోతిత = ప్రకాశింప[illegible] [illegible] [illegible] హామునల. ప్రద్యోతనసుత = కర్ణుఁడా ! ॥౧॥ నిలంప[illegible] = శివుఁడు. పొటకి [illegible] సంభవుని తోఁ = నారగునితోఁ. చే - చేత. తనికి - తపించి ॥౨॥ ననల్క్రొందొడిమ యొత్తినన్ = పువ్వుల క్రొత్తతొడిమ యొత్తుకొనినను. కంటగిలు నొచ్చుకొను. ఏర్చు = మండు. ననిచెనో - అనురాగము నొందెనో. నూలు = [illegible]. దర్భదామకాంచి = దర్భత్రాటి [illegible], [illegible] = సన్ననికట్టుకోక. ఇంత [illegible] = కొంచెము ఒకసికొన్నను. గరుడాల్చు = గగుర్పాటునొందు. ధాతువస్త్రభరణమునకున్ - [illegible]. కొమ్మ - స్త్రీ—రాధ. అడలి = శోకించి. [illegible] = చక్కగా [illegible] ॥౩॥ తత్తాదృ[illegible] = సాటి లేని మదముచేత విజృంభించుచున్న. ప్రోత్తుంగ - మిక్కిలి యున్నతములైన. [illegible] =

చిత్తానందము గల్గఁ భోగిలకు నిస్త్రింశోగ్రసంపాతిస
యోత్తాలం బగుసీతుకందువ కరంబుద్వేగ మొందింపఁగన్. ౪

తే. చంద్రబింబాస్యలును గుబ్బచన్నుఁగవలు, గాఁక నుష్ణ పదార్థముల్ గడిఁది చలికి
నింపు కనుదమ్ములందు చలిగొనుచు, మిఁజినాం బరులు పచరింప మఱటి లెక్క. ౫

సీ. పారదంబునఁ బోఁడిన పసిఁడితీఁగె, యనఁగ రాజిల్లె రాగచంపకసువర్ణ
వల్లి తుమ్మెదపాఱిన తుమ్ముదధవళతుషారపటలకంచుక వెల్లనఘటనఁ గలిమి. ౬

తే. సర్వకాలాగ్నిహోత్రోద్వర్తనముల నిగిడి, వన్నెఁ గాంచఁగ నుష్ణాగ్ని సంభవించె
మతిసముద్రంబులు ధూమానుమానకలన, నగ్ని సాధించితు రచలంబులందు నెపుడు. ౭

తే. సురలు కప్పు తెల్లఁ గ్రోలినసోకులనుపు, కప్పు కుమ్మరించినకనక క్రోవి
పుచ్చఁ దేవతలు పసిఁడిపంచపు టహఁగల, యనఁగ మంచుఁబ్రహ్మాండమగ లేఁజలిని. ౮

క. అగలుం గఁ బచ్చపుఁబ్రావు, గ్రాగిరుచెలువు సిటిఁ క్రోపంగల వే!
సొగ వెనిముర్మురంబులు, మగువల తాలిమ్ముల్ భోగి మహానియంబుల్. ౯

క. పై నిగుడు పుంటిఱువ్వారి, వానలచేఁ దడిసి కమలవనలక్ష్మి హరి
ధ్యాననిమీలితలోచన, గాఁ జాలరాఘాపఘాతి కనుఁగెల మయ్యెన్. ౧౦

తే. కాలుఁగాఁ బనుగెలును గేలు నొవి, నొపయును బార్చి భోగిసమూహముమరి
యూహసేయంగ భోగిసమూహమునకుఁ, బసిఁడిమసకంపుఁబెనఁకువ లెసఁగుఁగాదె. ౧౧

క. శ్యామలకాంతాగురునవ, ధూమ మెదకు సుఖ మొనర్పఁ దోరపుఁగన్నుల్
వే మొగుచుకరఁణ సాధ, స్తోమ మమరెఁ గప్పఁబడినసోరణగండ్లన్. ౧౨

క. అంత వసంతము జిత హేమంతము దీపించె మత్తమధుకరకలభా
క్రాంత మురుపుష్పరస వేశంతము సకలద్రుమములఁ బిసాళము చెలఁగన్. ౧౩

భోగపురుషులకు; సర్పములకు. నిస్త్రింశోగ్రసంపాతి = కత్తియొక్క భయంకరమైనపాటు. ఉత్తాలము = అధికము. సితుకందువ = చలికాలము. ఉద్వేగము = భయమును ॥౪॥ కడిఁది = అసాధ్యమయిన. ఇవముకొనుచుఁ = చలిగొనుచు ॥౫॥ పారదంబునఁ = పారదసమునందు. తుమ్ముద ధవళ = తెల్లగలువతెలుపుగల. తుషారపటల = మంచుసమూహమనెడి. కంచుక = కవచము యొక్క. వెల్లన = చుట్టుకొనుటతోడ. ఘటన = కూడక. కలిమిఁ = కలుగుటచేత ॥౬॥ ఉద్వర్తనము = నలఁగు ॥౭॥ క్రోలిన = త్రాగిన. అగలెఁ = ఛేదిల్లెను ॥౮॥ అగలు = అగడు. చేలలు = వస్త్రములు. ముర్మురంబులు = కుమ్ములు ॥౯॥ అనుగలము = అనుకూలము ॥౧౦॥ మసకంపుఁబెనఁకువలు = సంభోగమునందలి యిచ్చచేఁ బెనఁగులాడుటలు ॥౧౧॥ శ్యామల = చామనచాయగల. తోరపు = విశాలములయిన. సోరణగండ్లఁ = కటికీలచేత ॥౧౨॥ జిత హేమంతము = గెలువఁబడిన హేమంతఋతువుగలది. మత్తమధుకర కలభాక్రాంతము = మత్తుగొన్న కొదమ తుమ్మెదలచేత ఆక్రమింపఁబడినది. ఉరుపుష్పరస వేశంతము = అధికములయిన పూఁదేనెపడి యలు

ఉ. కెంజిగురాకుడాలు దులకించినధాతుపటంబుచాయఁ జే
యం జదుకెక్కుప్రసూనగుల నంటినతేఁటులు భూతిభృజ్జటా
పుంజముఁ బోలఁగా విపినభూములలో మధులక్ష్మి పోల్చె ని
లాంజనవర్ణుఁ గోరి తప మట్లొనరింపను మృగాక్షియై పడిన్. ౧౪

క. ఆవిర్భవించె నీలగ్రీవాలికకీలికీలకేవలసఖ మై
పూవులకారు దుడివోవంగా వేసవి హాసవిపులఖరకర మగుచున్. ౧౫

వ. అప్పు డప్పటుగభస్తి హస్తియుంబోలెఁ బద్మినీప్రమోదావహకరప్రచారం బై, దవదహనంబు కురుమహీవిభుండునుం బోలె స్వగోత్రనిర్భేదననిపుణం బై, మల్లికలపెల్లు కన్నడకవితావితానంబునుం బోలె షట్పదవృత్తవిలాసభాసురం బై, సరసులు గాయకులుంబోలె వనితాభిహారమహాసుకుంభం బై రహి వహించె. అంచలంచలం జంచలాచపలంబులగుచు విపులంబులు నగుపడు మఱిపవనంబులు పొరుగులయుపవనంబులం బెరయఁగు కరువలివాహనంబులకు గమనాధ్యయనగురువులుం బోలె వడి మెఱసి సుడిసి యసిత యగు వసుధఁ గాఁడి నెఱియలువాఱినం దదుదరవిస్ఫురితాంత్రలతామతల్లికల పెల్లునం బాతాళవ్యాళంబులు గానవచ్చె. పెచ్చువెరుఁగు ఖరకరకరనిపాతంబుల

గలది. సకలద్రుముల్ = అన్ని వృక్షములందును. వనాళిము = వికాసము. చెలఁగన్ = అతిశయింపఁగా ॥౧౩॥ డాలు = కాంతి. దులకించిన ధాతుపటంబు చాయన్ = ప్రకాశించిన కావికోక చాయను. చదుకెక్కు = బురదలుదేఱునట్టి. భూతిభృజ్జటాపుంజమున్ = భస్మమును ధరించుచున్న జడలసమూహమును. మధులక్ష్మి = వసంతఋతుసంపద. నీలాంజనవర్ణున్ = నల్లకాటుక వన్నెగలవానిని - కృష్ణుని ॥౧౪॥ నీలగ్రీవాలికకీలికీలకేవలసఖము = శివునినొసటి యగ్నిజ్వాలకు ముఖ్యమిత్రము. పూవులకారు = వసంతఋతువు. తుడివోవఁగన్ = తుడిగిపోఁగా. వేసవి = గ్రీష్మఋతువు. హాసవిపుల ఖరకరము = తేజరిల్లుటచే అతిశయించిన సూర్యుఁడుగలది ॥౧౫॥ పటుగభస్తి = సూర్యుఁడు. పద్మినీప్రమోదావహకరప్రచారుఁడు = తామరతీఁగకు సంతోషముకలుగఁజేయుచున్న కిరణములవ్యాపనముగలవాఁడు. కురుమహీవిభుండు = దుర్యోధనుఁడు. స్వగోత్రనిర్భేదననిపుణము = తనవంశమును భేదించుటయందు సమర్థము; తనదైన పర్వతమును భేదించుటయందు సమర్థము. షట్పదవృత్తవిలాసభాసురంబు = షట్పదముచేత ప్రకాశించునది. సరసులు = కొలఁకులు. రహిన్ = బాగుగా. అంచలంచలన్ = ప్రతిపార్శ్వమునందును. చంచలాచపలంబులు = మెఱపులవలెఁ జలించునవి. కరువలివాహనంబులు = జింకలు. అసిత = నల్లనిది. కాఁడు = నాటు. నెఱియ = పగులు. తదుదర = దానిలోపలిభాగమనెడి కడుపులోని. విస్ఫురిత = ప్రకాశించునట్టి. అంత్రలతా = ప్రేగులతీఁగలయొక్క. మతల్లికల = శ్రేష్ఠముల. పెల్లునన్ = అతిశయముచేత. వ్యాళంబులు =

నాతిప్తంబు లగు నెలవులం దూఱఁగి పఱఁగు వెలఁదివెన్నెల నిర్వట్టు వెన్నెల పిట్టలు పొట్టలు నిండ నాస్వాదించె. రక్కసజవ్వనులు మవ్వంపుమచ్చికల నిచ్చలుఁ గ్రీడింప నాక్రీడావతుల యతులనాభీవివరంబుల నింకినవియుం బోలె నసలయుదకంబు లింకె విచికిలమాలికాలంకృతపార్శ్వభాగులును నారంజితధాతుపటలపంభాగులు నగుభోగులబాగున గ్రుడ్డుమోచు నెఱచీమల చాలు చెమ్మయుమ్ములం గ్రమ్ముం దొడంగె. వ్యాపహారికసత్యత్వంబు ప్రకటించు ప్రపంచంబుచేత వంచితు లగు నెఱుకలేని కఱటులకరణి హరిణంబులు మరీచికావీచికాపానవివశంబులై దిశలం బరిభ్రమించె. ముంచుకొను సంపెంగల సౌరభంబు వశం దాళని గోలాంబంబులరిల వియోగిలోకంబులు వివయవిమూఢంబు లయ్యె. ఇసుకమెత్తు నెలవులం బన్నిన పసువుటాకుంజప్పరంబులలోనం గుప్పళించినకప్పురంబుతోడికురువేరుపరిమళంబులును జాజివిరులవలపును వట్టివేళ్ళవాసనలుం గలప్రపాపాలికాపఘనవర్జితంబు లగు కలశోదకంబులు గ్రోలి సేదదేఱి తెరువరులు తాళవృంతానిలంబుల బలువు కొలిప మున్ను పరిక్షీణంబు లగు ప్రాణపవనంబులం బోసరింపం జేసిరి. అత్తఱి కాలంబున. ౧౬

క. ఆ పద్మిని దినకరకిర, తాపమునకు నోర్చి ఘోరతప మొనరించెన్
శ్రీపతియడుగులగొడుగుల, ప్రాపొదవిన వారిఁ దాపభర మేలంటున్. ౧౭

తే. ఇట్టు లత్యుగ్ర మగుగ్రీష్మ మేసరేఁగి, కాలవశమునఁ దనుఁ దాన తెలుపడియెఁ
బెచ్చు పెరిఁగెట్టిదియు హెచ్చు పేర్చు కల్ల, ప్రస్గుట కెయని లోకోక్తి చాటుఁగాదె.

పాములు. ఖరకరకరనిపాతంబునన్ = సూర్యునికిరణములపాటుచేత. అతప్తంబులు = అంతట తపింపఁజేయఁబడినవి. వెలఁది = స్వచ్ఛమైన. నిర్వట్టువెన్నెలపిట్టలు = దప్పిగొన్న చకోరపక్షులు. ఆస్వాదించెన్ = త్రాగెను. రక్కసజవ్వనులు = వయసుగలరాత్రిస్త్రీలు. మవ్వంపుమచ్చికలన్ = కోమలములయిన యాసక్తులచేత. క్రీడావతి = పిగ్గుగలది.—ఆఁడుది. నాభివివరంబులన్ = బొడ్డుబొక్కలయందు. విచికిల = మల్లెపువ్వులయొక్క. ఆరంజిత = అంతటను ఎఱ్ఱవాఱిన. బాగునన్ = విధమున. చెమ్మయుమ్ములన్ = తడితావులందు. కఱటులకరణి = మూఢులవిధమున. మరీచికావీచికాపానవివశంబులు = ఎండమావులయలలను త్రాగుటకై సోలినవి. మెదువు = మెత్తని. గుప్పళించిన = నిండించిన. వలపు = వాసన. ప్రపాపాలికాపఘన వర్జితంబులు = చలిపందిరులనుండు పడుచుల దేహములనుండి విడువఁబడినవి. సేద = బడలిక. బలువుకొలిపి = బలముగలుగఁజేసి. పోసరింపన్ = బలియ ॥౧౬॥ పద్మిని = పద్మినిజాతిస్త్రీ, తామరతీఁగ ॥౧౭॥ ఏసరేఁగి = మిక్కిలి విజృంభించి. దీలుపడియెన్ = ఒకవిధముగ తగ్గినదాయెను. పేర్చుట = అతిశయించుట. గ్రస్గుటకె = తగ్గుటకె ॥౧౮॥ కోణ్కు = వర్షిల్ల. కైపు = గ్రొంథణము. గపలన్ = సళ్ళఁగా - తగ్గఁగా.

క. దీపములఁ జేకొనియెను. [illegible] కాంతాసమూహ [illegible] [illegible]
[illegible]పోత్సాటమును వేసవి. [illegible] నెపమునఁ [illegible] కారుకాలము దాఁ [illegible] ౧౯

క. ఆకాశత త్త్వ[illegible] [illegible] [illegible]
[illegible]లనీలము జలధర [illegible] పర్యాయవృద్ధిఁ [illegible] . ౨౦

సీ. ధగధగలిడు [illegible] నింగిఁ [illegible], [illegible] క్రొత్త మెఱుంగు
బాల స్త్ర్యుపవనసంపాత [illegible] ప్రీతి, [illegible] శ్రేణుల [illegible] వచ్చెఁ
బ్రథమోదగ్రంపుసంభారంబు [illegible], [illegible]
[illegible]ము మంతురసాని [illegible] నలుమూలల [illegible]

తే. [illegible] సకలించె [illegible], [illegible]
[illegible] [illegible] [illegible].

తే. [illegible] [illegible], [illegible]
క్షేత్రముల వంశవృద్ధి [illegible], [illegible]. ౨౨

తే. ప్రబలుదుపు [illegible] [illegible], [illegible]
వనధిని [illegible] తెరలు [illegible] నల్ల, [illegible] కనఁగ.

తే. మోవి చలువంబు పేదంగి [illegible] కన్నుల [illegible]
బర్హిబర్హప్రభయుఁ జూపి ప్రతిఘటించె, నంబుదాగమకాలసౌభాగ్య మంబుజాక్షి.

కారుకాలము = వానకాలము ॥ ౧౯ ॥ కాళిమ = నల్లదనము. జలదాళి = మేఘములయొక్క. పర్యాయవృద్ధిన్ = క్రమముగా పెరుగుటచేత ॥ ౨౦ ॥ నింగి = ఆకాశము. [illegible] మెఱుంగు = క్రొత్త మెఱుపు. బాల స్త్ర్యుపవనసంపాతజాతప్రీతిన్ = [illegible] పుట్టిన ప్రీతిచేత. [illegible] = ఎండిన. ఎలమి = వికాసము. ప్రథమోదగ్రంపు సంభారంబు = తొలకరి వానచినుకుల సమూహము. మంతురసాని = మంత్రసాని. [illegible] = [illegible]. పల్వలంబు = అడుసుపడియ. వంగడము = వంశము—సమూహము. పనిచెన్ = పూచెను. మేఘోదయంబునందున్ = వానకాలమునందు ॥ ౨౧ ॥ పెటిలి = పెట్టి. నిర్వంశము = వంశములేనిది; కొడుకులులేనిది. భూభృత్కులంబు = రాచవీలము; పర్వతసమూహము. క్షేత్రములన్ = భార్యలయందు; పొలములయందు. వంశవృద్ధి = వంశముయొక్క వృద్ధి; వెదుళ్లవృద్ధి. [illegible] = పొందుటచేత ॥ ౨౨ ॥ పొల్చెన్ = ఒప్పెను. అనన్ = [illegible]. తెరలు = బయలువెడలు. [illegible] = [illegible] ॥ ౨౩ ॥ మోవి = అధరము; ఒకానొకవంక. పేదంగి [illegible] = [illegible] మెఱుగులిడు [illegible] యాభరణము. [illegible] = అందము. [illegible] కన్నుల సొబగు = చలింపఁజేయునట్టి కన్నులయొక్క యందము; చలింపఁజేయఁబడునట్టి నెమిలి పురికన్నులయొక్క అందము. బర్హిబర్హప్రభ = నెమలితురిచెయొక్క ప్రకాశము; దర్భపొ[illegible]చలయొక్క ప్రకాశము. ప్రతిఘటించెన్ = ఎదిరించెను. అంబుదాగమకాల సౌభాగ్యము = వర్షా

క. సలిలంపువృద్ధజలధరములు పూనినయూఁతకోలమొత్తములఁ ద్రయక్
దొలువానకాలు తెసఁగెఁ, గలహంసకులంబు లెల్లఁ గలఁగంబడఁగన్. ౨౫

శా. అద్రిగ్రావము లుర్వి రాల గలఘోషాశంబరంబున్ విరహి
గ్రోహం బొనరింప వారినిధి కెంగేలెత్తఁగా వాహముల్
శుభ్రేభ ప్రతిమానమూర్తి యగుచున్ పాథోదరక్షేశకుం
భద్రోణంబులు గుమ్మరించె వినువీధిం బాకశాసనున్ ౨౭

గీ. పాపట తెరువుప డిగి నా, స్పాకటపయుకాళలప్రవాహం ... రా
ధాపథ్యధువరోదహాముల, పైపైఁ బ్రబధ నాదబిందుపటలము నిగిడెన్. ౨౭

సీ. పెరిఁగి సూచీముఖాభేద్యంబు లగునంధ, కారధారాచ్ఛటల్ గాలుకొనినఁ
గర్ణజ్వరాపాదకంబులై దంభోళి, గంభీరరవములు గడలుకొనిన
ముజ్జగంబుల ముచ్చముణిఁగింపఁగాఁ జాలు, నీదగాడ్పులు బిట్టుదురుకొనిన
దుర్గమకర్దమ స్తోమసంఛన్నభూముల జోనవానలు ముంచుకొనినఁ

తే. జెదర కలకాలఁ గన్నువచ్చినవిధాన, నాథసంకేతములకేఁగు నడికిరేలు
కాయసంభవబాధాసహాయ మగుచు, స్వైరిణీకోటి నిర్భయస్వైరధాటి. ౨౮

క. త్రిదశగురుప్రతిమానులు, నిది పగ లిది రాత్రి యనుచు నేరుపఱుపలే
రు దళితహరినీలమణిచ్ఛదనీలము మొగులు సూర్యచంద్రుల గ్రమ్మఁగన్. ౨౯

క. తరణిలయానంతరమునఁ, గర మమరు దిగంతములను ఖద్యోతంబుల్
మరలఁగఁ దైజసస్పృష్టికిఁ బరమాణువులఁబొలుచు గూడఁబడుచందమునన్. ౩౦

కాలమునయొక్క వర్షోన్నత్వము ॥ ౨౫ ॥ సలిలంపు = నీళ్ళుగల. ఊఁతకోల = ఊతకొనుకఱ్ఱ. వానకాలు = వానచినుకులధారలు ॥ ౨౬ ॥ గ్రావములు = రాతిగుండ్లు. విరహి = విరహి; తలవారి నెడఁబాసినవారు. గ్రోహంబు = చెలుపను. కెంగేలు = ఎఱ్ఱనికరములచేయి. వాహములు = గుఱ్ఱములు. పాథోదరు = మేఘములయొక్క. కుంభద్రోణంబులు = కుండలు తూములునుగా. అంధ = కళ్ళయొక్క । ౨౭ ॥ ౨౮ ॥ సూచీముఖాభేద్యంబులు = సూదిమొనచేతను భే దింపరానివి. ఛటలు = సమూహములు. కాలుకొనినన్ = నిండుకొనఁగా. ఆపాదకంబులు = కలుగఁజేయునవి. దంభోళి గంభీరరవములు = వజ్రాయుధముయొక్క జలితిరవధ్వనులు. ముచ్చముణిఁగింపఁగాన్ = మిక్కిలి ముడుఁగుకొనునట్లు చేయును. నీదగాడ్పులు = శీతవాయువులు. బిట్టు = శీఘ్రముగ. దుర్గమ = అణఁపరాని. కర్దమ = బురదయొక్క. సంఛన్న = చక్కఁగాఁగప్పఁబడిన. జోనవానలు = ముసురువానలు. నాథసంకేతంబులకున్ = ప్రియులయొక్కపాటుకావులకు. నడికిరేలు = అర్ధరాత్రము లందు. కాయసంభవ = మన్మథునియొక్క. స్వైరిణీకోటి = జారస్త్రీల సమూహము. స్వైర - యథేచ్ఛమయిన ॥ ౨౯ ॥ ప్రతిమానులు = సమానులు. మొగులు = మేఘము ॥ ౩౦ ॥ తరణిలయానంతరమునన్ = సూర్యుడస్తమించిన పిమ్మట. ఖద్యోతంబులు = మిణుఁగురుపురుగులు

సీ. ఇంద్రచాపంబు గా దిది వనాళితిలకమున, నవరించుబర్హిపింఛంబు గాని
భిదురఘోషంబు గా దిది పాంచజన్యసం, జాతగంభీరఘోషంబు గాని
బకాశ్రయించినబలాకావళి గా దిది, హారిముక్తాహారయష్టి గాని
యిది క్రొలమెఱుంగునా దుగిరిగంగారంపుఁ, బసిమిగ్రిమ్ముదుపచ్చపట్టు గాని

తే. వృష్టిగా దిది కటాక్షాంబువృష్టి గాని, నీలమేఘంబు గా దిది నీలవర్ణు
డౌర! నాప్రేమలుప్రత్యక్షమయ్యె ననుచు, హర్షపులకితతనువయ్యె నవ్వధూటి.

వ. ఇట్లనవరతధ్యానధారాప్రవాహమగ్నహృదయ యగుగగనావలగ్నకు నిఖిల జగద్వలయంబును విష్ణుమయం బై తోఁచె నంత భక్తవత్సలుం డగు శ్రీవత్సవక్షుండు.

సీ. అలచంద్రునలోనిచిహ్నంబురీతిగనుంబోలె, నుదుటఁ గస్తూరిబొట్టు పదనుకొనఁగ
గగనంబునందలిఖరమరీచియుఁబోలె, నురమునఁ గౌస్తుభం బొఱపుమీఱ
సురభూజశాఖలఁ జుట్టుతీఁగెలుఁబోలెఁ, గేలఁ బచ్చలకడియాలు మెఱయఁ
గౌదమసంపెఁగ మొగ్గలఁ బన్నవిరిఁబోలె, ముక్కునముంగిఱముత్యమమర

తే. నీలగిరిఁ గప్పువెన్నెలనిగ్గుఁబోలె, నవక మగుమేన హరిచందనంబు వొదువ
వివిధమణిభూషణప్రభల్ వెలయ ఫలిత, కల్పతరులీల రాధయగ్రమున నిలిచి.

ఉ. శ్రీ దనరగ్ గృపారసము చిల్కఁ దపోఽనలజాయమానహృ
త్ఖేదము నూనిపించి లస త్కేలను గౌఁగిట మాలిగించి నిర్భరా
హ్లాద మెలర్ప నయ్యెనసి సర్వశరీరము నట్లు ప్రోచె స
ద్యోదనరాజవంశమణి యద్రిజ నేరిన శౌరిపోలికన్.　　౩౪

తైజస = తేజస్సుగలవానియొక్క ॥౩౦॥ బర్హిపింఛము = నెమిలిపురి. భిదురఘోషంబు = పిడుగుల చప్పుడు. బలాకావళి = కొంగలచాలు. హారి — మనోజ్ఞము ఐన. యష్టి = సరము. క్రొలమెఱుఁగు = వంకరలేని మెఱపు. దుదిరి = అపరంజి. హర్షపులకితతనువు = సంతోషముచేత గగుర్పాటునొందిన దేహముగలది ॥౩౧॥ అనవరతధ్యానధారాప్రవాహమగ్న హృదయ = ఎడతెగని ధ్యానముచేయు ధోరణియనెడి ప్రవాహమునందు మునిఁగినమనసుగలది — ఎడతెగక ధ్యానముచేయునది. గగనావలగ్నకు = ఆకాశమువంటి నడుముగలదానికి — రాధకు. జగద్వలయము = వలయాకారమైన లోకము. శ్రీవత్సవక్షుఁడు = శ్రీవత్సమను మచ్చ ఱొమ్మునందుఁగల కృష్ణమూర్తి ॥౩౨॥ పదను కొనఁగన్ = సొమ్మగిల్లఁగా. ఖరమరీచి = సూర్యుఁడు. ఒఱపు = అందము. సురభూజ = కల్ప వృక్షముయొక్క. కౌదమ = తెల్లనైన. విరి = పువ్వు. ముంగఱ = ముక్కర. నిగ్గు = తేటైన కాంతి. నవకము = మృదువైనది. హరిచందనంబు = పచ్చగందము. అగ్రమునన్ = ఎదుట ॥౩౩॥ చిల్కన్ = ప్రసరింపఁగా. జాయమాన = పుట్టుచున్న. ఖేదము = శ్రమము. తొలఁగించి = కదలించి. ఎలర్పన్ = అతిశయింపఁగా. ప్రోచెన్ = పోషించెను ॥౩౪॥ సంగము = చేరికచేత. మగిడునిన్ =

క. రాధాసంగమముదితుని, మాధవుఁ గని యోటువడినమాడ్కిఁ దెరలెఁ గం
పాధరము తనదువర్ణము, బాధిత మగునేని వెలుకఁబాఱు ఘనుండౌన్. ౩౫

క. నీలాంజనవర్ణుఁడు రా,ధాలీలావతిని పెనఁగి తనరెడుకరణిన్
గాలము శరత్సమాగమ,హేలాసౌభాగ్యమహిమ నేపు వహించెన్. ౩౬

సీ. కలఁకనీ రెంతయు గతకల్మషముఁ జేసెఁ, గతకాఫలమురీతిఁ గలశసూతి
పాపట దీర్చె భూభాగంబు నాశ్యాన,శాదంబు శకటౌఘచక్రధార
శిఖితాండవము కళాసికఁ జేసి సడలించెఁ, గటికుటీకలపేరి కాసెబిగువు
లుడిగినజడివాన లుడయించె వెండియుఁ, గరిఘటామదవృష్టి కైతవమున

తే. తెల్లు శోభిల్లె, మంకెన లుల్లసిల్లెఁ, గాలకంధరవాహంబు గజ్జు రేఁగె
ముదితశతగోపకన్యకావదనతులిత లలితరుచిఁ బొల్చె రాకాకళాధరుండు. ౩౭

క. చనుమొలకలుగల కన్యా,జనములఁ బురుడించెఁ బద్మసరసీరేఖల్
ననవిలుతుమిట్టకోలలు, వనరుహముకుళములు గానవచ్చుటకతనన్. ౩౮

క. అల రాధికాధరాధర,దళముల యదుభర్త నినుచుదంతక్షతరే
ఖలుఁబోలెఁ గ్రొత్తమంకెన,యలరులపైఁ దేఁటు లమరె నాసమయమునన్.

తే. పాంచజన్యంబు రాధికాచంచలాక్షి,కంధరకు నోడి యెచటనో క్రాఁగిపోవఁ
దద్గతధ్వని తద్భర్తదాయ యనియొ, చేరె వృషభంబుకంఠరకుటీరవాటి. ౪౦

తే. పుండరీకుని రక్షింప భూమిభార, మణఁప నవనీతలంబున నవతరిలిన
యల్లునిగుఱించివచ్చుదుగ్ధాబ్ధియనఁగ, జంద్రికాపాండుజలధరచ్ఛాయవొదలె.

సీ. కలుగకుండిన నేమి కడిమిపువ్వులతావి, ననిచినమరువ మెంతటికి నోప
దొడవకుండిన నేమి మదకేకినటనంబు, చాలదె యంచలసంభ్రమంబు

సంతోషించినవానిని. ఓటువడిన = జయింపఁబడిన. తెరలెన్ = చలించెను. కంపాధరము = మేఘము. వెలఁకఁబాఱున్ = వెలవెలపోవును. ఘనుండు = గొప్పవాఁడు; మేఘుఁడు ॥౩౫॥ పెనఁగి = కలసిమెలసి. తనరెడు = అతిశయించెడు. శరత్సమాగమ = శరత్కాలమురాకయొక్క. హేలా = విలాసముయొక్క. ఏపు = ఆధిక్యమును ॥౩౬॥ కతకాఫలము = చిల్లగింజ. కలశసూతి = అగస్త్యుఁడు. ఆశ్యానశాదంబు = ఎండిన బురదగల. శిఖి = నెమిలి. కళాసికఁజేసి = నాట్యక్రియావిశేషముచేత. కరిఘటా = ఏనుఁగుగుంపులయొక్క. కైతవము = నెపము. కాలకంధరవాహంబుగజ్జు రేఁగెన్ = వృషభముయొక్కమద మతిశయించెను. కళాధరుండు = చంద్రుఁడు ॥౩౭॥ ననవిలుతుమిట్టకోలలు = మన్మథునివైనకటుబాణములు. వనరుహముకుళములు = తామరమొగ్గలు॥ ౩౮॥౩౯॥ కంధర = మెడ. క్రాఁగి = తపించి. దాయ = శత్రువు. కుటీరవాటిన్ = గుడిసెచాలునందు॥ ౪౦॥౪౧॥ ననిచిన = చిగిరించిన. పొలపము = ప్రకాశము. శాలి = వరిపైరుయొక్క. పోవ = ముసురు,

మెఱవకుండిన నేమి మెఱుఁగులపోలప మే,లన్మాత్రములె శాలిధళధళములు
నుడియకుండిన నేమి సోనవానలపెల్లు, గజదానవృష్టికిఁ గడమ కలదె
తే. శారదకాలానఁ గలిగినగౌరవంబు, చౌక నైఁ గోఁచె శరదృతుసౌష్ఠవమున
నురిలి తొల్లిటిమన్నికారి యోసరలిన, వెనుకయధికారియువికావె విభవకళలు.

ఉ. పాఁడియుఁ బంటయుం గలిగి పంకవిహీనమనోహరాంబువుల్
వేఁడిన నెల్లచోటఁ బ్రభవింపఁగ భానుఁడు శీతభానుఁడున్
గాఁడిన మేఘకాళిమవికారము దూరము సేయ నెంతయున్
నాఁడెము చూపె శారదగుణంబులు నిర్మలసూక్తికాకృతిన్. ౪౩

సీ. రతుల గట్టిరి మహీరమణు లశ్వములకు, భూరిసీరాజనపూర్వకముగ
ఫలకగ్రహణముఁ జౌపదములఁ గరిమం బెఱుఁగ బరఁగె బాలకులకు గురువులిండ్ల
దుమికి చిచ్చులతోరణములు దూఁకిరి వారు దుర్వారకృతాంతుతోరణములు
భుజియించెఁ బ్రజ భుజాభోజనంబులు, సిగబంతిగాఁ దొలిక్రొత్తవంటకముల
తే. సకలదిగ్జయకాంక్షఁ బుష్పాయుధుండు, వెలిగుజాలంబులో వచ్చి విడిదిచేసె
మురళి మ్రోయించెఁ ద్రిభువనమోహనముగ, గాథకింపుగ నాదినారాయణుండు.

వ. ఇట్లు నిజజలనిమజ్జజ్జంతుజాలంబులకు ఋణత్రయవిమోచనహేతు వగునా ఋణవిమోచనతీర్థంబునం దపంబు చేసి రాధ కృతార్థ యయ్యె నయ్యాదవకిశోరంబును గృశోదరీసహాయుం డై మాయాశబలితుం డగునప్పురుషుని పరుసున వివిధభోగపరాయణుం డై పరఁగుచుండె నయ్యెడఁ బుండరీకుని ప్రకారం బాకర్ణింపుము.

క. ఉపమింపఁగ రానితప, స్తపమునఁ గడు వాఁడి మీఱు ధరణీసుమన
స్తపనుఁడు కమలవికాసం, బెపుడును నుడివోనితావి నింపు వహింపన్. ౪౫

కడమ = తక్కువ. శారదకాలానన్ - శరదృతువునందు. ఉరిలి = వదలి. ఓసరిలినన్ = తొలఁగఁగా॥ ౪౨॥ పంకవిహీనమనోహరాంబువులు = బురదలేని తేటయైనమనోహరజలములు. వేఁడినన్ = కోరినను. శీతభానుఁడు = చంద్రుఁడు. శారద = శరత్కాలమునందలి ॥౪౩॥ నీరాజన = అరతులు. ఫలకగ్రహణము = పలకపట్టించుట. చౌపదముల = గిలకలపట్టునప్పుడు పాడుగీతికలయొక్క. చిచ్చరతోరణములు = జ్వాలాతోరణములు. సిగబంతిగాన్ = తలమునుఁగ. వంటకములు = అన్నములు. మురళి = పిల్లనఁగ్రోవి ॥౪౪॥ నిజజలనిమజ్జజ్జంతుజాలంబులకున్ = తననీటియందుమునిఁగినప్రాణిసమూహములకు. ఋణత్రయవిమోచనహేతువు = దేవఋణము ఋషిఋణము పితృఋణమునను మూఁడువిధములయినఋణములను తీర్చుకొనుటకు కారణము. అయ్యాదవకిశోరంబు = ఆయదువంశస్థుఁడైనపిల్లకాఁడు-కృష్ణుఁడు. మాయాశబలితుఁడు = మాయచేతపలురూపములఁగనఁబడినవాఁడు. పరుసునన్ = విధమున ॥౪౫॥ తపస్తపమునన్ = తపస్సనెడి వేసంగియందు. ధరణీసుమనస్తపనుఁడు = బ్రా

క. ఆద్యశివాధిష్ఠిత మై, యుద్యజ్జ్యోతిర్విలాసయుత మై స్వశిరః
పద్యోద్భవ మై కడు నన,వద్యము నా దళశతారవనజమునంటున్. ౮౭

చ. జొటజొట ధారగా వడయుచుం గడ లెత్తుసుధారసంబు గ్రుం
గుటగుట నప్పటప్పటికిఁ గ్రోలుచు నాలుగురెండుమూలలన్
గుటిలత దాల్చుభోగిని గగుర్పొడమించుచు దక్షిణశ్రవ
స్తటవిసరత్ప్రమోదనినదంబునఁ జొక్కుచు మబ్బు గ్రక్కుచున్. ౮౮

ఉ. విచ్చినకమ్మదమ్ములకు విందులు పెట్టువెడందకన్నులన్
బచ్చనిపట్టుఁ బేరురముఁ బ్రాఁకిన మచ్చయుఁ బీలినెట్టెమున్
బచ్చికచాయయుం జిఱుతపాయముఁ గల్గువెలుంగు నిచ్ఛలో
రచ్చ యొనర్ప నందలిపరాత్మునఁ దేలుచు వేడ్క నేలుచున్. ౮౯

చ. గురుజనభక్తియుం గపటగోపకుమారపదాబ్జభక్తియున్
దరులఁగఁ బాపభూరుహవితానము లీనముగాఁ జెలంగు భా
స్వరతరయోగసింధువున సౌఖ్యము నొందుచుఁ జిద్బిసాంకురా
హరణ మొనర్చి భూమిసురహంసము చాలఁ బ్రశంస నొందఁగన్. ౯౦

సీ. తనమొగంబులు ప్రాఁతమినుకుమానికముల,గము లుద్భవిల్లెడుగనులు గాఁగఁ
దనకమండలువారి దనుజారిపాదార్ఘ్య, మలవరించుట కూటచెలము గాఁగఁ
దనమది నెద్ది దోఁచిన నది యొక్కొక్క,రూపాంతరంబునఁ బ్రోది వడయఁ
దన కట్టునజినరత్నము సృష్టిదీక్షకై, కల్పినయదివోలెఁ గప్పు దేర
తే. వీచు వీవనచేఁబూని వెనుకఁదనకుఁ,జిఱుతచనుదోయి యొఱగుగాఁ జేసి పలుకుఁ
జెలువ గొలువంగఁదొలుకారుకలఁకపులుఁగు,మావురాహుత్తు నిలిచె బ్రాహ్మణుని

చ. నిలిచి నిలింపలోకతటినీతటినీరజహేమనీరజో [ప్రోల. ౯౧
జ్జ్వలబిసనాళఖాదనమువంకన పొంకము మీఱుఁ గ్రొవ్వునన్

హ్మణుఁ డనెడిమార్యుఁడు. ఉడువోని = మానని ॥౮౬॥ ఉద్యత్ = వెలుఁగుచున్న. స్వశిరఃపద్యోద్భవము = తనశిరోమార్గమునందుఁ బుట్టినది. దళశతారవనజము = సహస్రారకమలము ॥ ౮౭ ॥ కడలెత్తు = అలలుకొట్టు ॥౮౮॥ పీలినెట్టెము = పికిలిపిట్టయీఁకలుచెక్కినతలపాగ. ఇచ్ఛలోన్ = మనస్సునందు. రచ్చయొనర్పన్ = కొలువుచేయఁగా-వసింపఁగా ॥౮౯॥ తరులఁగన్ = ఒడ్డులుగా. భాస్వరతర = మిక్కిలివెలుఁగునట్టి. చిద్బిసాంకురాహరణము = జ్ఞానమనెడి తామరతూఁడుమొలకను భుజించుట ॥౯౦॥ ప్రాఁతమినుకుమానికములగములు = వేదములనెడి రత్నసమూహములు. ప్రోది = రక్షణము. అజినరత్నము = శ్రేష్ఠమయినచర్మము. ఒఱగు = ఆనుకొనెడుదిండు. పలుకుఁజెలువ = సరస్వతి. తొలుకారుకలఁకపులుఁగుమావురాహుత్తు = బ్రహ్మ. తొలుకారుకలఁకపులుఁగు = వర్షాకాలమున కలఁతనొందుపక్షి; హంస. మావు = గుఱ్ఱము. రాహుత్తు = రౌతు ॥౯౧॥

గళము గదల్పలేనితురగంబుఁ దటాలున డిగ్గి సభ్రమతా
కలితశరీరునిం దిగిచి కౌఁగిటఁ జేరిచెఁ బుండరీకునిన్. ౫౨

ఉ. చేరిచి సేమమే? సితకుశేశయలోచనగోచరాత్మ! నీ
వారికి నీకు నన్న విని వారిరుహాసనుఁ బల్కె నమ్మహో
దారుఁ డమేయభద్రసముదాయనిదానము నీవు వచ్చుటన్
సారసగర్భ! యింకఁ గొనసాఁగుఁజుమీ కుశలంబు మాదెసన్. ౫౩

క. అని పరమాసన మిడి త, న్ననిమిషు లర్చించునట్టు లర్చించె జగ
జ్జననస్థితిలయకారణ,జని నగునిన్ సుజనమతిరజనిరజనీశున్. ౫౪

క. అర్చించి నిలిచి చేతులు, గూర్చి పురస్స్థలికిఁ జాఁచి గోవిందపదా
బ్జార్చారసపానవిదుఁ డ,నర్చితతదితరుఁడు క్షితిసురాగ్రణి పల్కెన్. ౫౫

సీ. విజ్ఞానవంతుఁడ వీవిశ్వనిర్మాత యా, త్మారాముఁడ వీత్రిలోకకారి
భ్రూమధ్యజనితరుద్రుండ వమహామతి, యజ్ఞాత్మ వరయఁగ వప్రాజ్ఞతముఁడవు
సర్వావయవజప్రజావ్రజుం డవేల్పు, ముఖ్యాత్ముఁడ వత్రయీమూలభూతి
దక్షాదికప్రజోద్భవహేతు వీయయ్య, కర్మైకసాక్షి యీనిర్మలుండు

తే. శాశ్వతుం డితఁ డద్భుతైశ్వర్యుఁ డితఁడు, శాంతుఁ డితఁడు వాఙ్మనఃకాంతుఁ డితఁడు
ననఁగ వెలుఁగొందు నీవు నా కతిథివైతి, నేను దొలుమేనఁ జేసిన దట్టినోము.

మ. అరుణావిష్కృతి భాస్కరోదయముఁ బద్మామోద మంభోరుహా
కరముల్ వేలుపువిల్ ప్రవర్షణము నోంకారంబు మంత్రాక్షర
స్ఫురణంబుల్ ప్రకటింపఁగా మొదల నుద్భూతంబు లైనట్టు లీ
శ్వరుఁ డేతెంచుటకున్ ద్వదాగమము హా! సంసూచకం బయ్యెడున్. ౫౭

ఉ. త్వాదృశులందు నందకముఁ దాలుచువేల్పు వసించునట్టు ల
ర్కాదుల నూఁది యుండెఁ డని యాడుదు రట్లగుటన్ సమస్తవ
స్త్వాదయ హేతుభూతి వెలుఁగొందెడుమీ రిట కిట్లు వచ్చుటన్
శ్రీదయితాగమంబు కడుఁ జేరువ యౌ నని నిశ్చయించితిన్. ౫౮

నీరజ = రేణువులులేని. బిసనాళఖాదనముఖకంకన = తామరతీఁగ కాఁడలనుతినెడిప్రక్కినె ||౫౨|| సితకుశేశయలోచన గోచరాత్మ = విష్ణుఁడు విషయమయిన మనసుగలవాఁడా! ||౫౩|| జనిత = పుట్టుకగలవానిని. రజని = రాత్రికి ||౫౪ ||౫౫|| నిర్మాత = నిర్మించువాఁడు. భ్రూమధ్యజనితరుద్రుండు = కనుబొమనడుమఁ బుట్టిన రుద్రుఁడుగలవాఁడు. త్రయీ = మూఁడువేదములసముదాయము. వాఙ్మనఃకాంతుఁడు = సరస్వతికి ప్రియుఁడు ||౫౬|| అరుణావిష్కృతి = అరుణోదయము. హా = ఔరా ||౫౭|| ఊఁది = అవలంబించి. శ్రీదయితాగమము = విష్ణుదేవునిరాక ||౫౮||

క. నా విని నగుమొగమున న, ద్దేవజ్యేష్ఠుండు వాసుదేవప్రియు సం
భావించి సజలజలధర, రావనిభగభీరకంధరధ్వనిఁ బలుకున్. ౫౯

చ. ఒసఁగెద నీకు వేఁడు వర మోపరమవ్రత! యెద్ది యేనియుం
మసలక యన్న నన్నయసమన్వితుఁ డిట్లను నట్టిదేనియుం
బిసరుహగర్భ! దుర్భవవిభేదనుపైఁ దలపుం దదీయసం
గసుఖ మఖండధర్మపరికర్మముఁ గూర్మి నొసంగు నా కొగిన్. ౬౦

చ. అనవుడు నట్ల యిచ్చి కమలాసనుఁ డాశమశాలిఁ బల్కె నో
మునివర! నీవు నేయుతపముం జపముం బెరరేప నెల్లి నే
టన భవదగ్రవీథికిఁ గడారపటుం డిట వచ్చు మున్నె యా
యన నిను నేలినాఁడు చరితార్థుఁడ వీవు చతుర్థసంపదన్. ౬౧

క. నీయాక్షేత్రము నోముని, నాయక! దేవర్షినరగణప్రార్థితని
శ్శ్రేయసవదాన్య మగు నని, పోయెఁ బయోజాతసూతి పోయిన నతఁడున్.

ఉ. ధాతఁ దలంచి మ్రొక్కి యవదాతసరోజదళాక్షుఁ గాంచి లో
బ్రాఁతి పెనంచి యన్నలువపల్కులు సత్యములొక్కొ వాక్కథా
ప్రోతముకుందుఁ డెందు ననుబోఁటికి దక్కునె దక్క కేమి భ
క్తాతురతాపహారి దనుజారి యనా వినమే బుధోక్తులన్. ౬౩

సీ. అవచూడబర్హిబర్హమున నొండొంటిసిక్కము లంటి చల్దిచిక్కము దలిర్పఁ
బంటకార్వెలిదమ్మిదంట గెంటసమాడు, వెడఁదకన్నులకాంతి వెల్లివొడువ
మెఱుఁగుఁజెక్కులమీఁద మిట్టించి మొసలివా, గడమద్దికాయలతళుకు లమర
వక్షస్థలమున శ్రీవత్సకౌస్తుభవైజ, యంతు లిందిరతోడి వంతు వడయు

తే. నిమ్ననాభియుఁ ద్రివళివల్గితజఠరముఁ, గరకలితచిత్రభస్త్రశంఖములు నమర
మన్మనంబున నేప్రొద్దుమలయుచున్న, ధూర్తబాలుఁడు నాముందరఁ దోఁచునొక్కొ.

కంధరము = కంఠము ॥౫౯॥ మసలక = ఆలస్యముచేయక. దుర్భవవిభేదనుపైన్ = చెడ్డజన్మములను చెఱుచువాఁడైనవిష్ణునిమీఁద ॥౬౦॥ పెరరేపన్ = ప్రేరేపింపఁగా. కడారపటుండు = గోరోజనపువన్నెవస్త్రముగలవాఁడు-కృష్ణుఁడు. చరితార్థుఁడవు = కృతార్థుడవు. చతుర్థసంపదన్ = మోక్షముకలిమిచేత ॥౬౧॥ నిశ్శ్రేయసవదాన్యము = మేలునిచ్చునది ॥౬౨॥ అవదాత = తెల్లని. బ్రాఁతి = ప్రేమ. వాక్కథాప్రోత = మాటలచేతను కథలచేతను గూర్పఁబడినవాఁడవు ॥౬౩॥ అవచూడ = సిగయందలి. పంటకారు = శరదృతువు. వెలిదమ్మిదంటన్ = శ్రేష్ఠమయిన తెల్లదామరను. గెంటసమాడు = పరిహసించు. వెల్లివొడువన్ = ప్రవహింపఁగా. మిట్టించి = మీఁదికెగిరి. మొసలివాగడమద్దికాయలతళుకులు = మకరకుండలములకాంతులు. వంతు = సామ్యము. నిమ్న

క. అని యోగితతి మీమాంసావని మానససమ్మృగము ద్రిప్పి నైష్ఠికవర్తి
బునకు నిజపక్ష్మరేఖను, వనజచ్ఛద మదరె శుభనివహంపెసనం బై. ౬౫

తే. నాఁడు మఱునాఁడు నవ్విప్రనందనుండు, ధారెమాటలచందంబు దానవారి
తనకడకు వచ్చురాములుదలఁచితలఁచి, ముచ్చటలయేటితరఁగలమునిఁగిమునిఁగి.

వ. మూఁడవనాఁడు యథాకాలప్రబుద్ధుం డై ప్రాచ్యాశ్రితసిద్ధాశ్రమంబున బద్ధ
పద్మాసనాసీనుం డై. ౬౭

క. కరివదనదేవతాయుత, చతురశ్రాభ విద్యుద్దళ వశషసవర్ణసమన్వితా
ధురయుతమగునాధారాం, బురుహంబునఁ గుబుగుపలపు బుగులుకొనంగన్. ౬౮

క. పూనఁ దటిత్ప్రభసద్దళ, మైన నలువ పసింప బాదిలాంతాక్షరసం
ధానస్ఫుట మగుస్వాధి, ష్ఠానాబ్జమునందు నవల సౌరభముల్. ౬౯

క. డాద్యము ఫాంతికము సునీ, లద్యుతియుతము పురాణపురుషలాలితము సుధీ
వేద్యము నగుదశపత్రస, ముద్యన్మణిపూరకమున మొలవఁగఁ దావుల్. ౭౦

క. శైవము ద్వాదశదళరే, ఖావళితకరంబు కక్రమకనకచ్ఛాయా
శ్రీవహము నౌ ననాహత, మావేళం బడనిగంధ మిగురొత్తింపన్. ౭౧

లోఁనైన. త్రివళి - మూఁడుముడుతలచేత. చిత్రభస్త్రా నానావర్ణములుగలతిత్తి. మలయు తిరుగు|| ౬౪|| మీమాంసావనిన్ పరబ్రహ్మప్రతిపాదకశాస్త్రమనెడుభూమి యందు. వనజచ్ఛదము = తామరరేకువంటికడకన్ను. పెసనంబు తోఁపంబునది ||౬౫|| ౬౬ || ప్రబుద్ధుఁడు = మేలుకొన్నవాఁడు||౬౭|| కరి...యుతము విఘ్నదేవతఁగా, పతియును ఇంమకగొట్టిని కాంతియు నాలుగురేకులునుగలదియు, వశషసవర్ణములతోఁ గూడినదియును. ఆధారాంబురుహంబునన్ = ఆధారకమలమునందు. బుగులుకొనంగన్ నిండుకొనఁగా ||౬౮|| తటిత్ప్రభన్ - మెఱుపుయొక్క వెలుఁగువంటివెలుఁగుతో. షడ్దళము - ఆఱురేకులుగలది. నలువ బ్రహ్మ. బాదిలాంతాక్షరసంధానస్ఫుటము = బభమయరల వర్ణములకూర్పుచేత ప్రకాశించునది. స్వాధిష్ఠానాబ్జము - స్వాధిష్ఠానకమలము. సౌరభములు = మంచివాసనలు || ౬౯|| డాద్యము - డవర్ణము మొదటిదిగాఁగలది. ఫాంతికము = ఫవర్ణము కడపటిదిగాఁగలది. అనఁగా డఢణతథదధనపఫ వర్ణములుకలది. నీలద్యుతి = నల్లనికాంతికలది. పురాణపురుషలాలితము - విష్ణుదేవతాక మగుటచే మనోజ్ఞమైనది. సుధీవేద్యము - పండితులచేఁ దెలియఁదగినది. దశపత్రసముద్యన్మణిపూరకమునన్ = పదిరేకులచే వెలుఁగునట్టిమణిపూరకకమలమునందు. మొలవఁగన్ = పుట్టఁగా. తావులు - పరిమళములు || ౭౦ || శైవము = శివుఁడు దేవతగాఁ గలది. ద్వాదశదళరేఖావళితకరంబు = పండ్రెండురేకులచేత చుట్టఁబడిన కరవర్ణములాద్యంతములుగాఁగలది. అనఁగా కఖగఘఙచఛజఝఞటఠ వర్ణములుగలది. క్రమ కనకచ్ఛాయాశ్రీవహము = ప్రకాశించునట్టిబంగారువన్నెయొక్క కలిమిని వహించినది - బంగారువన్నెగలిగి ప్రకాశించునది. అనాహతము = అనాహతకమలము. ఇగురొత్తింపన్ = చిగుర్చునట్లుచేయఁగా- అతిశయింపఁజేయఁగా ||౭౧|| పదియాఱుసారంబులు = అకారము మొదలుగాఁగల పది

క. పదియాఱు ఱేకులందును, బదియాఱుసారంబు లుండఁ బరమజ్యోతి
ష్ప్రదమై సురమునివశతఁ బొదలు విశుద్ధమునఁ బొంకముగఁ బరిమళముల్.

క. దళయుగమున హంక్షంబులు, పొలుపొందఁ జిదంశ మగుచు భూరిమణివిభా
వలి దగునాజ్ఞాపురమునఁ, గలవాసన లేసరేఁగి కడలుకొనంగన్. ౭౩

ఉ. ఇంతకు నూర్ధ్వమై శిరసునిక్క నధోముఖమూర్తిఁ బొల్చి య
త్యంతవికాసశాలి యయి యాద్యశివాశ్రయ మై సహస్రప
త్రాంతరచిత్సుధారసమహోఝరదుర్దిన మాచరించున
ద్దొంతరపువ్వనం గలుగుతోరపుఁగంపులు పెంపు మీఱఁగన్. ౭౪

చ. కనదరుణప్రభావిభవగర్వ మఖర్వముగా నొనర్చుచుం
దనువు తళుక్కునన్ మెఱవఁ దత్సరసీరుహపఙ్క్తి పేరిని
చ్చెన వడి నెక్కి నిక్కి నిజజిహ్వకఁ జాఁచి లలాటమధ్యసం
జనితసుధామయూఖసుధ సర్వపురంధ్రిక క్రోలి సోలఁగన్. ౭౫

క. హృన్మణిసూత్రాకృతి యగు, చిన్మూర్తిఁ బురాణపురుషు శేషావాసుం
గన్మొగిచి లోనిచూపున, సన్మాన్యుఁ డతండు చూచుసమయమునందున్. ౭౬

దండకము. కడిఁది యసురు ధేనుకున్ ధేనుకుత్కీలదంభోళి సంస్తంభి దోస్తంభ
సంభూతశౌరాగ్ని చేఁ గ్రాఁచి గోలోకముం గాచి గోవర్ధనక్షోణిభృత్కందర

యాఱుచ్చులును. పరమజ్యోతిష్ప్రదము = మేలయినవెలుఁగునకు చోటు. సురమునివశతన్ = నారదుఁడు అధిదేవతగాఁగలదియగుటచేత. విశుద్ధమునన్ = విశుద్ధకమలమునందు. పొంకముగన్ = పొందికైనదికాఁగా ॥౭౨॥ దళయుగమునన్ = రెండుఱేకులను. హంక్షంబులు = హం క్షం అనువర్ణములు. పొలుపొందన్ = పొందుపడఁగా. చిదంశము = జ్ఞానాంశమైనది. భూరిమణివిభావలిన్ = విశేషమయిన మాణిక్యకాంతి పఙ్క్తులచేత. ఆజ్ఞాపురమునన్ = ఆజ్ఞాచక్రమయిన కమలమునందు. ఏసరేఁగి = మిక్కిలిరేఁగి. కడలుకొనంగన్ = అతిశయింపఁగా ॥౭౩॥ ఇంతకున్ = ఈ చెప్పఁబడినవాని కన్నిటికిని. ఊర్ధ్వమై - మీఁదై. శిరసునిక్కన్ = మూర్ధస్థానమునందు. ఆద్య = మొదటివాఁడైన. సహస్ర ..దుర్దినము - సహస్రపత్ర = వేయి ఱేకులుఁగల సహస్రార కమలముయొక్క. అంతర = లోపలి. చిత్ = జ్ఞానరూపమైన. సుధా = అమృతముయొక్క. రస = జలముచేనైన. మహోఝర = దొడ్డసెలయేటివలన. దుర్దినము = మబ్బుకమ్ముటచే సూర్యరశ్మిలేని దినము. ఆచరించునద్దొంతరపువ్వనన్ = చేయునట్టి యా దొంతిపువ్వనంగ. తోరపుఁగంపులు = అధికపరిమళములు. పెంపుమీఱఁగన్ = వృద్ధిచేత అతిశయింపఁగా ॥౭౪॥ అఖర్వము = తక్కువ కానిది. మెఱవన్ = వెలుఁగఁగా. జిహ్వకన్ = నాలుకను. సుధామయూఖసుధన్ = చంద్రుని యందలి యమృతమును. సర్వపురంధ్రిక = ఉత్తమరాలైన సర్పస్త్రీ ॥౭౫॥ చిన్మూర్తిన్ = జ్ఞానస్వరూపుని. మొగిచి = మూసి ॥౭౬॥ కడిఁది = అసాధ్యుఁడైన. ధేనుకుత్కీల = గోవర్ధన పర్వతముచేత. దంభోళీసంస్తంభి = వజ్రాయుధమును నిలిపిన. దోస్తంభ = స్తంభమువంటి భుజమునందు.

క్షోణిఁ గ్రీడించువిన్నాణి పెన్నాటకం బైన క్రాల్గన్నులన్ గల్గుపెందళ్కు-
లన్ నల్గడన్ జిల్కు నెమ్మోముజాబిల్లి శోభిల్ల నుత్ఫుల్లగల్లద్వయిన్ హత్తి
మత్తిల్లి నర్తించుచున్ మాకరాకారరేఖాభిరామంబు లై కుండలంబుల్
సమగ్రప్రభామండలంబుల్ చలింపన్ నిలింపాశుగాసాకృతిన్ మాసరం బైన
మాయూరపింఛంబుతో నైక్యముం బొందుచిక్కంబుచే గొప్పయై కొప్పుగన్పట్టఁ
గన్పట్టఁగా రానివేడ్కన్ మహాఫాలపట్టంబుపై నెట్టుకో, నిగమకమలగంధ
ముల్ సంధిలం జేయు నాసాపుటిన్ బ్రస్ఫుటస్ఫూర్తి వర్తింప దృప్యద్ధనుస్సంప
దల్ పెంపుమీఱంగ రంగద్రుచిన్ శాక్వరస్కంధబంధుత్వగంధంబు రూపించు
మూఁపుల్ పురాయింప నింపారురేఖాత్రయీమైత్రి నేత్రప్రియం బిచ్చుచున్
గంబుపాకంబునన్ బంధురం బై వలత్కంధరం బొప్పఁ గప్పెక్కునీలంపుఁ
గంబంబులం బోలు బల్గేలు లీలావిభూషావళిం జాల భాసిల్ల నుల్లోకసౌందర్యధు
ర్యస్థితిన్ విస్తృతం బౌ నురస్సీమ జీమూత మై హారవర్షోపలశ్రేణి రాణించు
మించుం బురాణింపఁగా జేయు నచ్చోన యుచ్ఛానభానుచ్ఛవిన్ దుచ్ఛముం
జేసి కంజాతవాసాంఘ్రికంజాతలాక్షాంకశంకావహం బైన పంకేజరాగం బిగు
ర్పంగ శ్రీచరణయుగళహాటకం బై కనద్ఘాటికోద్యత్తులాకోటు లూటాడుచున్
జాటువాచాటతం జాటి ముప్పేటగాఁ జుట్టినన్ దీఁగచుట్టుల్ గటిన్ సంఘటిల్లన్

సంభూత = పుట్టిన. శౌర్యాగ్నిచేన్ = శూరత్వపునిప్పుచేత. క్రాఁచి = కార్చి. గోలోకమున్ = గోవుల సమూహమును. క్షోణీభృత్ = కొండయొక్క. కందరక్షోణిన్ = గుహాప్రదేశమునందు. విన్నాణి = నేర్పరి. పెన్నాటకంబు = మిక్కిలిచలించుటగలది. క్రాలు = ప్రకాశించునట్టి. పెఱదుఱ్కులన్ = అధికమయిన తళతళయను కాంతులను. చిల్కు = వ్యాపింపఁజేయునట్టి. ఉత్ఫుల్లగల్లద్వయిన్ = వికాసముగలచెక్కిళ్ళజంటయందు. హత్తి = అంటి. మాకరాకారరేఖాభిరామంబులు = మొసలియాకృతివంటియాకృతిగలరేఖలచేతమనోజ్ఞములయినవి. సమగ్రప్రభామండలంబులు = కొఱఁతలేనివెలుఁగులసముదాయముగలవి. మాసరంబు = అతిశయించినది. మాయూరపింఛంబు = నెమిలియీఁకల కుచ్చు. శాక్వరస్కంధబంధుత్వగంధంబునన్ = ఎద్దుమూఁపురమునుబోలి నిక్కుగల గర్వమును. పురాయింపన్ = విజృంభింపఁగా. కంబుపాకంబునన్ = శంకమువిధమున. బంధురంబై = నిమ్నోన్నతములుగలదై. వలత్కంధరంబు = గుండ్రనిమెడ. ఉల్లోక = లోకాతీతమయిన. హారవర్షోపలశ్రేణి = ముత్యాలపేరులనెడి వడగండ్లచాలు. రాణించు = ప్రకాశించునట్టి. మించున్ = మెఱుపును. పురాణింపఁగాన్ = వర్ధిల్లఁజేయఁగా. ఉచ్ఛాన = దట్టమయిన. భానుచ్ఛవిన్ = సూర్యకాంతిని. కంజాతవాస = లక్ష్మీదేవియొక్క. లాక్షాంక = లత్తుకగుఱుతులనెడి. శంకా = సందేహమును. ఆవహంబు = కలిగించునది. పంకేజరాగంబు = పద్మరాగము-కౌస్తుభమణి. ఇగుర్పంగన్ = చిగిరింపఁగా—ప్రకాశింపఁగా. హాటకంబు = బంగారు. ఊటాడుచున్ = కదలాడుచు. చాటు = చాటించు. వాచాటతన్ = మాటకారితనమును, కటిన్ = మొలను, తటిల్లేఖ = మెఱుపుతీఁగ,

దటిల్లేఖ లేఖర్షభుం జేర రంజిల్లు నా నుల్లలత్కాంతి గోయష్టి యుత్కృష్టమై
హెచ్చుగా నిచ్చలుం వచ్చుచుం గ్రచ్చకాండల్ కరాధిష్ఠితాజాండషండంబు
లోఁ నాఁ గదుం జిత్రభస్త్రంబునం బిల్చినం బొల్పుగాఁ గల్పకస్వచ్ఛగుచ్ఛంబు
సత్యార్థమై నిత్యముం [illegible]త్తగాఁ బూనియున్నాఁ డనం భవ్యశంఖంబు సవ్యా
గ్రహస్తంబునం దిమ్ముగా దివ్యభూసావిశేషార్భటుల్ గ్రమ్మ లేఁదెమ్మెరల్
గ్రమ్మఁగా నమ్రదిక్పాలకక్రమస్తుతుల్ స్వస్థలం బంటఁగా నంటగాఁ రాక రాకా
సుధాభానుభాసూజ్జ్వలజ్జ్వాలకీలాకులప్రేషరీఢాకృదారూఢ గాఢత్విడౌఘంబు
మోఘంబుగా మేనువీఁగెం ధరాధోజగద్ధోరణిం దోరణల్ గట్ట, యాదవ రమ
ణుండు నాభిసంజాతకంజాతజాతుం డఖండాంఘ్రిపీఠీభవద్విశ్వవిశ్వంభరాభాగుఁ
డాభోగవద్భోగిభోగాసనుం డాసవామోదమాధుర్యధుర్యాసురస్త్రీకపోలద్వ
యీపత్రరేఖాపకారక్రియాక్రూరచక్రాంకుఁ డోంకారసర్వస్వనిర్వాహకుం
డుర్విచే దుర్వహాంగప్రభాగుర్విచే నోషధుల్ గన్నపృథ్వాఖ్యపృథ్వీశ
ముఖ్యుండు పుండ్రేక్షుకోదండలక్షాభుఁ డంచద్దరస్మేరసారుం డుదారుం డు
దారోత్తమల్ నీలయుం బాలయుం లక్ష్మియుం పద్మలాక్షీశిరోరత్నముం
భూమియుం భామయుం బ్రేమఁ గామించి వెన్నాడఁగా మించి పంచాబ్దుఁ
డయ్యుం గదుం బ్రోడతా బోడలుం జూడఁగా లేని పెన్నిక్క నిక్కంబ యావి
ష్కృతిం జూపి దీపించియుండన్. ౭౭

లేఖర్షభుఁడు = ఇంద్రుని. ఉల్లలత్ = తళతళలాడుచున్న. గోయష్టి = ఆవులను తోలెడుకఱ్ఱ. కరాధిష్ఠిత = చేతియందుంచఁబడిన. షండంబులు = సమూహములు. చిత్రభస్త్రంబునన్ = రంగురంగుల సంచియందు. లేఁదెమ్మెరలు = లేఁతవాయువులు. నమ్ర = వంగిన. క్రమ = మనోజ్ఞమయిన. సుధాభాను = అమృతకిరణుఁడు—చంద్రుఁడు. ఉజ్జ్వలత్ = వెలుఁగుచున్న. జ్వాలకీలాకుల = మంటలచేత కలఁత నొందిన. రీఢాకృత్ = అవమానపఱచుచున్న. ఆరూఢ = మీఁదికి ప్రసరించిన. గాఢత్విడౌఘంబు = అధికకాంతిసమూహము. మోఘంబు = కొట్టువడినది—వ్యర్థము. అధోజగద్ధోరణిక = క్రిందిలోకము విధమున. తోరణల్గట్టు = బారులుదీర. నాభిసంజాత కంజాతజాతుండు = బొడ్డునందుఁబుట్టిన బ్రహ్మఁగలవాఁడు. పీఠీభవత్ = పీఠముగాఁజేయఁబడిన. విశ్వ = సమస్తమయిన. విశ్వంభరాభాగుఁడు = భూప్రదేశము గలవాఁడు. ఆభోగవత్ = పరిపూర్ణత్వమువంటి. భోగిభోగాసనుండు = పాము దేహము పీఠముగాఁ గలవాఁడు. ఆసవ = మద్యముయొక్క. ఆమోద = పరిమళముయొక్క. పత్రరేఖా = మకరికాపత్రపురేఖలకు. చక్రాంకుఁడు = చక్రము గుఱుతుగలవాఁడు. దుర్వహాంగప్రభాగుర్వి = వహింపరాని అవయవముల కాంతిచేత గొప్పది. పుండ్రేక్షుకోదండ లక్షాభుఁడు = మన్మథుల యొక్క లక్షను బోలినవాఁడు. అంచద్దరస్మేర సారుండు = ఒప్పిదమయిన చిఱునవ్వుయొక్క సత్తగలవాఁడు. దారోత్తమలు = ఉత్తమురాండ్రయిన భార్యలు. పద్మలాక్షీ = స్త్రీ. వెన్నాడఁగా = వెంటనంటిరాఁగా. బోడలు = ఏకదండిసన్న్యాసులు. పెన్నిక్కక = దొడ్డతావునందు.

క. కను దెఱచి తనదులోనం, గను తేజము ప్రోలఁ గాంచి కమలాసనుఁ డా
డినయట్ల నిక్కమయ్యెనె, విసఁ గిసఁ నిది క్రొత్తయనుచు వెస నుత్థితుఁడై.

సీ. చామరధ్వజశంఖచాపప్రముఖచిహ్న, లలితపదార్పణాలంకృతమహి
దళితోపరిత్వగుజ్జ్వలదంశుమత్ఫలా, స్తంభాభిరామోరుదండయుగళు
వరదానముద్రాబ్జధరణాభిభాసితకటి, న్యస్తకుంచితసమున్నతభుజాఢ్యు
సింహావలగ్నలక్ష్మీపరిహాసితో, యజగర్భగర్భవృత్తావలగ్ను

తే. జలదసంకాశు నిర్వ్రీడజఘనదేశుఁ, గోటికందర్పలావణ్య గుణకరమ్యు
విష్ణు నిజభక్తవరదృష్టిఁ గృష్ణుఁ గాంచి, పఱచె సాక్రోశుఁడగుచు నాబ్రాహ్మణుండు.

చ. పఱచిన దేవకీసుతుఁడు పక్కన నవ్వినఁ గ్రమ్మఱిల్లి స్వాం
తఱచుగ రోమహర్షణ ముదంచితభక్తిభరాకులత్వ మే
ర్పఱచుచుఁ గేల్మొగిడ్చి పలుపల్కుల తళ్కుల సన్నవెన్నెలల్
బఱపుచుఁ బ్రస్తుతించె మునిబంధవిభంజను భక్తరంజనున్. ౫౦

మాలిని. విధి శివ సనకాదుల్ వేదముల్ గూడి నిన్నో
మధుమథన! యితం డిమ్మాడ్కివాఁ డంచు నెన్నన్
విధురు లయినచోటన్ నేర్చునే గాథమోహాం
బుధి వడిఁ బడుచు న్నాబోఁటి నీవాట మెన్నన్. ౫౧

తరల. హరిహయోపలభూధరాకృతి నంద మొందినయట్టిసి
యురుభృగుస్తుతిపాత్రమున్ గటకోజ్జ్వలంబు సభాసుర

ఆవిష్కృతిన్ = అవతరించుటను ॥౪౭॥ ఉత్థితుఁడు = లేచినవాఁడు ॥౪౮॥ పదార్పణ = అడుగులు పెట్టుటచేత. దళిత = భేదింపఁబడిన—ఒలువఁబడిన. ఉపరిత్వక్ = మీఁదితోలువలన, ఉజ్జ్వలత్ = వెలుఁగుచున్న. అంశుమత్ఫలాస్తంభ = అరఁటికంబములవంటి. ఊరుదండ = దండాకారమయిన తొడలయొక్క. అబ్జధరణ = కమలమును ధరించుటచేత. కుంచిత = వంపఁబడిన. సమున్నత = మిక్కిలి పొడవులైన. సింహావలగ్న లక్ష్మీ పరిహాసి = సింహము నడుముయొక్క యందమును పరిహసించునది. వృత్త = వట్రువైన. జలదసంకాశున్ = మేఘమును బోలినవానిని. నిర్వ్రీడజఘనదేశున్ = సిగ్గువిడిచిన మొలగలవానిని—దిగంబరుని. సాక్రోశుఁడు = (రక్షణకొఱకు) అఱచుచున్నవాఁడు ॥౪౯॥ క్రమ్మఱిల్లి = వెనుకకు తిరిగి. రోమహర్షణము = గగుర్పాటు. భక్తిభరాకులత్వము = భక్త్యతిశయమువలని కలఁతపాటు. తళ్కుల = కాంతులచేత. పఱపుచున్ = వ్యాపింపఁజేయుచు. బంధవిభంజనున్ = మోహబంధములను తెంచువానిని ॥౫౦॥ విధురులు = వికలత్వమునొందినవారు. నీవాటము = నీమహిమమును ॥౫౧॥ హరిహయోపల = ఇంద్రనీలమణుల. భృగు = చఱియ; భృగువనెడుముని. కటక = కొండమీఁది చదరపునేల; కడియము. పాదము =

త్నరుచిమిశ్రము నైనపాదమునన్ జనించినగంగ ని
త్యరతిఁ బూని తలంతుఁ దాపనిదాఘవృత్తినివృత్తికిన్. ౮౨

భుజంగప్రయాతము. స్ఫురన్నాభిగర్తప్రభూతాంబుజాతో
దరక్షోణిలో వేల్పుతాతన్ విధాతన్
నిరాతంకసర్గైకనిర్ణేతఁ గంటన్
హరీ! తాతకుం దాత నై యుంట యొప్పున్. ౮౩

స్రగ్విణి. నీతిమై వైన్యభూనేతవై రత్నసం, ఘాతదివ్యౌషధిగ్రామముల్ భూతహృ
త్ప్రీతిఁగన్పట్టవే స్ఫీతహర్షోత్కటన్, భూతధాత్రీగవిన్ బూతసాఘాతనా!

లయగ్రాహి. ఆగమసముద్ధరణ రాగరసలంపటసుధాగమనియామకరసాగరిమశాలీ
భోగపదవీనిహిత భాగవతభూగగన భాగపరిపూర్ణపర భాగవపురగ్రా
త్యాగగుణధుర్య మునియాగపరిరక్షక హలాగతసమిద్విజయ సౌగతమతార్హో
ద్యోగ కలికాలకలుషాగకులిశాంక కొనసాగినకృపన్ మనుపు యోగిహిత

మ. రవిధామంబులు సిద్ధమంత్రములు చంద్రజ్యోత్స్నికల్ సన్మణి [మమ్మున్. ౮౫
ప్రవరశ్రేణులు భవ్యభేషజతతుల్ పాథోధరంబుల్ సుధీ
భవనిస్తారక! సేమ మిచ్చి జగమున్ బాలించు మర్యాద నీ
యవతారంబు లశేషలోకహితచర్యాధుర్యసంచారముల్. ౮౬

ఉ. అంజనపుంజనవ్యతర మై తగునీతిరుమేనికప్పుక
ల్మిం జులుకంగఁ జేకుఱుఁ జుమీ కమలేక్షణ! సూక్ష్మదృక్కు లౌ
గంజభవాదివృద్ధులకు గాఢతరాక్షరలక్ష్మి యొందుఁ గా
నం జనుఁ గాదె కప్పుకతనన్ మును దోఁపనియక్షరస్థితుల్. ౮౭

కొండవెంబడి చిన్నకొండ, అడుగు. తాపనిదాఘవృత్తి = తాపత్రయమనెడి వేసఁగికాలము యొక్క ప్రవర్తనము ||౮౨|| నాభిగర్తప్రభూత = బొడ్డు గోతియందుఁ బుట్టిన. నిరాతంక = భయములేని. సర్గ = సృష్టికి. తాత = బ్రహ్మ; తండ్రి ||౮౩|| వైన్యభూనేత = వేనుఁడను రాజుయొక్క కొడుకగు పృథుచక్రవర్తి. దివ్యౌషధిగ్రామములు = ఒప్పిదములైన ఓషధుల సమూహములు. స్ఫీత = అధికమైన. ఉత్కటన్ = మదించినదానిని. భూతధాత్రీగవిన్ = భూమియైన ఆవును ||౮౪|| లంపట = ఆత్యాసక్తిగల. పదవీ = మార్గమునందు. నిహిత = ఉంచఁబడిన. వపురగ్రా = దేహము కొనగలవాఁడా! హలాగత = నాఁగటివలన వచ్చిన. సమిద్విజయ = యుద్ధమునందలి గెలుపు గలవాఁడా! సౌగత = బుద్ధునిదైన. కలుషాగకులిశాంక = పాపములనెడి కొండలకు వజ్రాయుధ చిహ్నముగలవాఁడా! మనుపు = రక్షింపుము ||౮౫|| జ్యోత్స్నికలు = వెన్నెలలు. భేషజ = మందులయొక్క. పాథోధరంబులు = మేఘములు. సుధీభవనిస్తారక = విద్వాంసులను జన్మముల వలననుండి తరింపఁజేయువాఁడా ||౮౬|| అంజనపుంజ = కాటుకరాశివలె. నవ్యతరమై = మిక్కిలి

క. కమిచి యణురేణుతృణకాష్ఠములం బరిపూర్ణవృత్తి సమకుఱెను నీ
యమితమహామహిమాబ్ధిం, గమలభవప్రముఖు లెన్నఁగా బుద్బుదముల్.

పృథ్వి. జగత్పతి! భవత్పదాబ్జయుగభక్తిసంయుక్తతో
గగుర్పొడువ నర్థనాగతి నుతింపఁగ శేషుఁడు నీ
యగణ్యగుణకీర్తనం బధిగమింపుటం బొంచెనే
యగాధభవసాగరం బతఁడు దాఁటి నొక్కుత్తునన్. ౮౯

క. భవదంఘ్రిదూరునకుఁ బుణ్యానసలి సుఖవసతి వెలితియయ్యె భవంబుల్
సవరింప యిప్పుడర్చా, ప్రవణముతిఁ గొల్తు నన్నుఁ బరధామపతీ! ౯౦

క. జయ విజయ పూర్ణపార్శ్వ! సి, జయజనకాల్పనధురీణ! సనాదనసుజనం
జ్జయ! సంరక్షితభువనా!, జలజ జయ! [illegible] [illegible] జయ శార్ఙ్గధరా!

సీ. నటుల నిక్షేత్రంబునకుఁ, గోయి చాఁచి యున్నంతె సంసిద్ధి నేవకులను
క్రముక్కఁగ నీపాదములను, [illegible], సీనామములు [illegible] నన్ను
నర్పింతు నీసేవకై సర్వదేహంబుఁ, జింతింతు [illegible]
దనివోక నీచక్కఁదనము సంకీర్తింతు, నీయవధానంబు నెమ్మి నింగి

తే. బ్రహ్మరుద్రాదులకుఁ గానఁబడని నిన్ను, [illegible] నాక్రమాల [illegible] [illegible]!
వర్ణనాతీతము ప్రాగ్భవప్రవృత్తి, పుణ్యపరిపాక మటకెఁ బొగడఁదరమె? ౯౨

శా. నిత్యస్ఫూర్తిసనాథు లైరి విధికంఠేశానముఖ్యుల్ కృత
క్ష్మాత్యానంద! యనాదిమూర్తి వగు నీచే దత్సనాథత్వసం
పత్త్యావిష్కృతి నాకునుం గలుగుఁ దత్ప్రాయుండనే కాన నే
మృత్యుక్రూరభయంబుఁ బాసితిని జూవిష్ణు నీదయాసంపదన్. ౯౩

శ్లాఘ్యమై. తిరుమేని = మంచి దేహముయొక్క. వృద్ధులకున్ = పెద్దలకు ||౮౭|| కమిచి = గ్రహించి-లోపల నణఁచుకొని. బుద్బుదములు = నీటిబుగ్గలు ||౮౮|| సంయుక్త = కూడిక. అధిగమించుటన్ = చదువుటచేత. అగాధ = మిక్కిలి లోఁతైన. ఒక్కుత్తునన్ = ఒక్కపూనికతో ||౮౯|| వసతి = ఉనికిపట్టు. సవరింపన్ = పొందను. ప్రవణ = అభిముఖమయిన. పరధామపతీ = పరమపదము నేలువాఁడా ||౯౦|| ౯౧|| వక్కాణింతును = వక్కాణింతును—చెప్పుదును. తనివోక = తృప్తిలేక. అవధానంబు = ఎచ్చరిక—ఎచ్చరికతోచేయు ప్రసంగమును. నెమ్మి = నెమ్మది. ప్రాగ్భవ = పూర్వజన్మమునందలి ||౯౨|| నిత్యస్ఫూర్తిసనాథులు = శాశ్వతమైన స్ఫురణతోఁ గూడినవారు. విధి కంఠేశాన ముఖ్యులు = బ్రహ్మ శివుఁడు మొదలగువారు. క్ష్మాత్యానంద = భూమిని సంతోషింపఁజేయువాఁడా! తత్సనాథత్వ సంపత్త్యావిష్కృతి = ఆ కూడుకొన్నతనపు కలిమియొక్క

మ. అని లోకత్రయమోహనం బగు రమాప్రాణేశు నెమ్మోమునం
దనచూడ్కుల్ నిగుడంగ భూమిసురరత్నం బూరకున్నంతనే
మునుగా ధాతృసమన్వితాఖిలమరున్ముఖ్యుల్ దగన్ మ్రొక్కి మో
ద్మున కేలింపుగ నమ్మునీశ్వరుగుణంబుల్ సారె గీర్తించినన్. ౯౪

క. విని ముగ్ధహాసరుచిరాననుఁ డై తనచుట్టు నున్న నానామరరా
జనికాయముతోఁ బలుకున్, దనుజారి మహీసురాస్యదత్తేక్షణుఁ డై. ౯౫

సీ. దాంతుండు సత్యసంధాధురంధరుఁడు మద్భక్తుండు పితృహితోద్యముఁడు నైన
యిద్ధరామరసూతి కీప్సితం బొసఁగ నే, వచ్చుచో మీ రెల్లవార నితని
కర్మిలి సాహాయ్య మాచరించుటకు నై, యేతెంచినారు నా కెవ్వ రేని
హితులు వారలపను లెల్ల మీయవి కాన, పరతాపలప్తులు పరముదేక
తే. ముదితు లస్మత్ప్రశంసాభిముఖులు నైన, వారు నాభక్తులగువారు వారియందుఁ
బ్రీతిగలవారి నే నుద్ధరింతుఁ గీడు,వలన, వారలకంటె నవశ్య మగుట. ౯౬

క. సద్భక్తసేవచేతన్, మద్ధ్యానము తుష్టి గన్నమాడ్కిఁ దరుశిలా
ద్యద్భుతప్రతిమార్చల, ముద్భరితము గాదు నిక్కముగఁ దలపోయన్. ౯౭

మ. వలనా యేటికి నాశ్రయించి మనఁగా వానీరముల్ నీరముల్
దలవెట్టే పచరింప నేటికి సమిద్ధానంబు దానంబు న
చ్ఛలమా యేటికి నెత్తిఁ గొట్టుకొనఁగా సన్న్యాసము న్యాసముల్
గలిఁ దేఁ జాలు మదీయభక్తిరుచి భక్తశ్రేణి కశ్రాంతమున్. ౯౮

తే. సర్వధర్మవిహీనప్రచారుఁ డైనఁ, నాత్మ మద్భక్తి గలదేని యతఁడ చూవె
నాకు నత్యంతహితుఁడు సుశ్లోకరతుఁడు, నిఖిలధర్మప్రవర్తననిశ్చితుండు. ౯౯

ఆ. అస్మదంకధారి యగుభక్తవరుమేను, నాకుఁ గూర్చినట్లు నాకులార!
వదల కే వసించు వైకుంఠనగరంబు, నందుఁ గొలుప దంతరంగమునకు. ౧౦౦

వెలయుట ॥౯౩॥ ఇంపుగన్ - ఇంపు కాఁగా ॥౯౪॥ ముగ్ధహాసరుచిరాననుఁడు = మనోజ్ఞమయిన చిఱునవ్వుచే వెలుఁగునట్టి ముఖముగలవాఁడు ॥౯౫॥ దాంతుండు = ఇంద్రియ నిగ్రహముగలవాఁడు. ఉద్యముఁడు = ప్రయత్నముగలవాఁడు. అర్మిలిన్ = ప్రేమతో. పరముదేకముదితులు = ఇతరుల సంతోషము ఒకటిచేతనే సంతోషించినవారు ॥౯౬॥ తుష్టిన్ = సంతోషమును. ముద్భరితము = సంతోషమును పొందినది ॥౯౭॥ వానీరము = ప్రబ్బలిచెట్టు. సమిద్ధానంబు = సమిధల నిచ్చుట—హోమము. అచ్ఛలము = అగ్రహము. న్యాసము = ధనమును దాఁచిపెట్టుట ॥౯౮॥ సుశ్లోకరతుఁడు = మంచికీర్తియం దాసక్తుఁడు. నిశ్చితుఁడు = నిశ్చయింపఁబడినవాఁడు ॥౯౯॥ అంక = చిహ్నమును. నాకులార = దేవతలారా!. కొలుపదు = సరిపడదు ॥౧౦౦, ౧౦౧॥

క. నాయందు భక్తుఁ డుండెడు, నాయకు యే నధివసింతు భక్తునియందున్
మాయిరువురకుం గలుగున్, గాయప్రాణానుకూల్యకౌశల్యంబుల్. ౧౦౧

ఆ. మహితపుణ్యులైన మద్భక్తవరులకుఁ, గానివాఁడు నాకుఁ గానివాఁడు
భాగవతుల నన్ను భావించి యొకటిగాఁ, గన్నవాఁడు నన్నుఁ గన్నవాఁడు.

క. మీయెడ మద్భక్తగుణో,చ్ఛ్రాయము గనుఁగొంటి నేను సత్యంబు బహూ
పాయంబుల మద్భక్తుని,కై యిట కేతెంచుటన్ వియచ్చరులారా! ౧౦౩

మ. సురకర్మంది హిరణ్యదైత్యసుతుఁడున్ వ్యాసుండు శౌనకుఁడున్ శ్రీపరా
శరుఁడున్ రుక్మాంగదుఁ డంబరీషుఁడు సరమాజానియున్ వసిష్ఠుండు పురం
దరపుత్త్రుండును దాల్భ్యుఁడున్ భీష్ముఁడు వెలుఁగొందన్ నీయు మద్భక్తత
త్పరుఁ డీపుణ్యుఁడు పుండరీకుఁ డితనిన్ భావింపుఁడీ మేటివులన్. ౧౦౪

ఆ. వినుఁడు మీ కీప్సితము గల దాని యుపాయంబు, నీతపస్వివరుని నీటఁ గడిగి
యొద్ది వేఁడి భక్తుఁ డిచ్చిన యొసఁగెంగఁ, గట్టివాఁడె గలఁ గంకణంబు.

క. అని దేవకీసుతుఁడు, మునిపదనమ్ముఁ జూచి పలుకు మోదాంబుదగ
ర్జనముఁ బ్రసాదసాగర,జనితధ్వని యనఁగ నిగుడుసరసారభటిన్. ౧౦౬

ఉ. నీపితృభక్తి నీతపము నీ వినయంబు నొనర్చునర్చ యు
ద్దీపితమార్గుఁ జేసె జగతీసురనందన! యన్ను నీకు నా
రూపము భక్తిమత్ప్రదసరోహణశైలము చాల దక్కఁగాం
క్షాపరిపూర్తిగా వర మొసంగెద వేఁడుము యథారుచిప్రభన్. ౧౦౭

క. భాగ్యమనై యిహపరపరి,భోగ్యార్థమనై యగణ్యపుణ్యమనై వై
రాగ్యజ్ఞానోన్నతు లగు, యోగ్యతములపాల వాలియుండుదుఁ జుమ్మీ. ౧౦౮

వ. విశేషించి నీయెడం బ్రసన్నుండనై యున్నవాఁడ నభీష్టవృష్టిఘనాఘనం
బగు మదీయఘృణాగుణంబునకు భాజనంబ వైతివి జగజ్జాలంబున వస్తుజాలంబు
నీకు దుర్లభంబు లేదని పలుకు యదువల్లభువలనం బ్రబోధితుండై. ౧౦౯

౧౦౨॥ ఉచ్ఛ్రాయము = ఆధిక్యము ॥౧౦౩॥ సురకర్మంది = నారదుఁడు. సరమాజాని = విభీషణుఁడు. పురందరపుత్త్రుఁడు = అర్జునుఁడు. మేటివులన్ = శ్రేష్ఠమయిన దానములచేత ॥౧౦౪॥ ఈప్సితము = కోరిక ॥౧౦౫॥ మోదాంబుదగర్జనము = సంతోషరూపమయిన మేఘము యొక్క యుఱుము. ప్రసాదసాగర = అనుగ్రహమను నెడి సముద్రమునందు ॥౧౦౬॥ రోహణశైలము = రత్నపర్వతము ॥౧౦౭॥ పరిభోగ్యార్థము = దక్కఁగా అనుభవింపఁదగిన వస్తువు. వాలి = అతిశయించి ॥౧౦౮॥ అభీష్టవృష్టి ఘనాఘనంబు = కోరికలను కురియునట్టి వానకాలపు మబ్బు. ఘృణాగుణంబు = దయాగుణము. భాజనంబు = పాత్రము. ప్రబోధితుఁడు = మెలఁకువ

సీ. పుండరీకుఁడు వల్కు బుద్బుదాభము లైన, సిరులు నిర్గమింపఁ జేరి కల్ప
విటపిఁ గుల్మాషముల్ వేఁడు వెట్టి గలాఁడె, నిఖిలదుర్లభుఁ డగు నీవు నన్నుఁ
గరుణింతు వర మిత్తుఁ గాతు నీడేరుతు, నని యున్కి భయ మేది యద్భుతార్థ
మర్థింతు నిపు డున్నయట్టి యస్మన్నామ, చిహ్నితైతన్మహాక్షేత్రతీర్థ
తే. మధ్యతలమున నిలువు నామనవిఁ జేసి, సకలజనులకు మోక్షరాజ్యము నొసఁగుచు
నిదియ నాకోర్కి జగదేకహితము నిదియ, దీని మీఱినసిరి యొల్ల దేవదేవ!

వ. అని వెండియు నతండు చాపలాతిశయంబునఁ జర్వితచర్వణంబుగా సర్వాను
పర్వదుష్ప్రాపం బగు నీరూపంబు కృపాపరతంత్రం బగుచు నాకు నగపడుటకు
భూతవ్రాతంబులు ప్రభూతాద్భుతరసమసృణమానసంబు లగుచు నున్నయవి.
భవదీయం బగు నకారణసుకృతిత్వంబునకు నియంతయుం గలఁడె? యుత్త
రంగం బగు సంసారతరంగమాలి మునుంగుచుఁ బొనుంగుపడి యనంగీకృత
విజ్ఞానజ్ఞానవిలాసు లై దోసంబులఁ జేసినకరువ్రు లనం దగు నలసులకు వెలసుల
భంబు నధికఫలంబును నగు యుష్మద్దర్శనంబు భవభయకర్శనంబు నుపసర్గజలద
వర్గస్పర్శనంబు నపవర్గదర్శననిదర్శనంబును నగుఁగాక. ఏతత్క్షేత్రంబు నీయాజ్ఞ
నశేషక్షేత్రవిశేషోత్తమం బగుంగాక. ఈ తీర్థంబు నస్మన్నామాంకితసమర్థ
నంబున నుత్తమం బగుంగాత మని. ౧౧౧

ఉ. ఆనతమౌళి యై యిటులు ప్రార్థన సేయుమునీంద్రు శాంబరీ
మానుషవేషధారి దయమానమనస్స్థితి బిగ్గ నవ్వుచున్

నొందింపఁబడినవాఁడు ॥౧౦౯॥ కల్పవిటపి = కల్పవృక్షము. కుల్మాషములు = గుగ్గిళ్లు. కలాఁడె = కలఁడా. ఉన్కి = ఉండుట. ఏది = చెడి. అద్భుతార్థము = వింతయైన విషయమును. అర్థింతున్ = కోరెదను. అస్మన్నామచిహ్నితైతన్మహాక్షేత్ర తీర్థమధ్యతలమునన్ = నాపేరిచె గుఱుతిడఁబడిన యీ గొప్ప క్షేత్రమునకును తీర్థమునకును నడిమితావునందు ॥౧౧౦॥ చర్వితచర్వణంబుగాన్ = నమలినదానినే నమలుటగా - చెప్పినదానినే చెప్పి. దుష్ప్రాపంబు = పొందరానిది. అద్భుతరసమసృణమానసంబులు = ఆశ్చర్యరసముచేత చిక్కనైన మనసుగలవి. నియంత = నియమించువాఁడు. ఉత్తరంగము = లేచిన అలలుగలది. తరంగమాలి = సముద్రము. బొనుంగుపడి = తేజస్సుచెడి. కరువులు = పోఁతపోసెడి యచ్చులు. అలసులు = మందులు. భవభయకర్శనంబు = జన్మములవలనిభయమును క్షీణింపఁజేయునది. ఉపసర్గజలదవర్గస్పర్శనంబు = ఆపదలనెడి మేఘసమూహమునకు గాలి. అపవర్గదర్శననిదర్శనంబు = మోక్షమును జూపుటకుఁ దార్కాణము. అశేషక్షేత్రవిశేషోత్తమంబు = ఎల్లవిశేషించినక్షేత్రములలో నుత్తమము. సమర్థనంబునన్ = నెఱవేర్పుటచేత ॥౧౧౧॥ శాంబరీమానుషవేషధారి = మాయామనుష్య వేషమును ధరించినవాఁడు. దయమాన = దయ గలదిగాఁ జేయఁబడుచున్న. బిగ్గ = గట్టిగా. వీనులన్ = చెవులను. కడగడలన్ = కడకన్నులచేత

వీనులఁ దాఁకు గన్గడల వేమఱుఁ జూచుచుఁ బల్కుఁ జిల్కుఁ బూఁ
దేనియసోన వెల్లువలఁ దెప్పలఁ దేలెడు మేలిపల్కులన్. ౧౧౨

సీ. అతిదుర్లభంబు వేఁడితి దుర్లభుఁడ నైన, నే నీకు దక్కుట మానివర్య!
త్వత్ప్రియార్థముగ నీస్థలమునఁ బరివార,యుక్తుండ నై నిల్చియున్న నన్ను
సేవించువా రెల్లఁ జిరపుణ్యవంతులు, నిహపరసుఖలాభహృష్టమతులుఁ
గలికాలకల్మషగరళకూటాటోప, కాకోలకంఠులు గళితభవులు

తే. నవ్యోదరు సర్వదివ్యోత్తమాస్మదాజ్ఞఁ, బూని యీ క్షేత్రమును దీర్థమును సమస్త
భువనవర్ణితవిఖ్యాతిఁ బొదలుఁగాత, మెల్లపుణ్యస్థలములకు నెక్కుడగుచు. ౧౧౩

క. త్వన్నామచిహ్నితం బగు, నిన్నేలయె తెల్లదీవి యే నుండుటకున్
మన్నించి భక్తవాంఛా,భ్యున్నతు లొసఁగుటయె నాకు యుక్తవ్రతమున్.

సీ. విను ధాతృసుత! యప్పు డని మునులు సురారి,కృపకు నచ్చెరు వొంది కేలుమొగిచి
పరమేశ! మోక్షభక్తిపరతంత్ర! భావానువర్తి! పరబ్రహ్మ! వరద! నిన్ను
నరచేతిపణిఁ జేసి యవానివారల కెల్ల, నపవర్గ మొసఁగుసేయయ్య నెల్లు
వోలు విశ్రాణనసాలంబు యాచక, కాంక్షితమాత్రాప్తి కారణంబు

తే. నీకె తగు నీతనికె తగు నిఖిలగమ్య,పూజ వడయంగఁ బూజించి పొగడువడయు
నని మురద్వేషిఁ బుండరీకునిఁ బొగడుచుఁ, జనిరి సమ్మర్దముగ నిజస్థానములకు.

ఆ. పొగడి రఖిలమునులు జగము లానందించె, నాట పాట చూపి రమరరమణు
లాదినంబు నుదిన మయ్యు దుర్దినమయ్యె, విబుధతరులతాంతవృష్టి గురియ.

సీ. శిఖిపింఛధారి నై చేదోయి కటి నిల్పి, హరి తీర్థమునఁ బశ్చిమాభిముఖుఁడు
క్షేత్రంబునందుఁ బ్రాగ్దిగభిముఖుండు నై, రెండుమూర్తులు వాల్చుచుంగ నలిని
పదపీఠమై యొప్ప ఫణిభర్త రమ గొల్వ, హ్రీ యన శ్రీ యన రెండుగడలఁ
జామరహస్తలై ఛందోమయాకృతి, ఖగలోకనాథుఁ డగ్రమున వెలయు

చిల్కు = కురియుచున్న. సోన = వానవలని. తెప్పలఁదేలెడు = ఈఁదులాడుచున్న ॥౧౧౨॥ దక్కుటన్ = అధీనుఁడనగుటచేత. హృష్ట = సంతోషించిన. కలికాల...కంఠులు = కలికాలమునందలి పాపములనెడి విషసమూహముయొక్క విజృంభణమునకు శివులైనవారు. గళితభవులు = తొలఁగిన జన్మములుగలవారు ॥౧౧౩॥ చిహ్నితము = గురుతుపెట్టఁబడినది ॥౧౧౪॥ ధాతృసుత = నారదుఁడా!. అపవర్గము = మోక్షము. విశ్రాణన సాలంబు = కల్పవృక్షము. యాచకకాంక్షితమాత్రాప్తికారణంబు = అడిగినవారి కోరికలనుమాత్రము పొందించుటకు హేతువు. సమ్మర్దముగన్ = సందడిగా ॥౧౧౫॥ దుర్దినము = చెడ్డదినము; మబ్బు ఆవరించుటచే సూర్యరశ్మి కానరానిదినము. లతాంతవృష్టి = పూలవాన ॥౧౧౬॥ ఫణిభర్త = సర్పరాజు—శేషుఁడు. ఛందోమయాకృతిన్ = వేద

మదము నణంచి నీయడుగుమానిసిగా ననుఁ జేసెఁ గాన సం
పద గలగర్వి నిర్మమునిమాడ్కి నినుం గని కొల్వఁజాలునే ? ౩౦౪

క. మూఢుఁడ ననుఁ బ్రోవు మహ,ద్రీఢకు నీకఁ జొరక నామతి వెలయుత దయా
గాఢత్వాజ్ఞవిమానా రూఢుఁడ నై జగములం చిరుగాఁడ హరీ ! ౩౦౫

చ. సురసదనంబునం దయిన క్షోణితలంబునయందు నైన భీ
కరనిరయంబునం దయినఁ గిన్నరవశంబున నుండు నామదిం
బొరయనుగాతఁ గాతరసముద్ధరణోచితకార్యధుర్య ! త్వ
చ్చరణసరోరుహద్వితయసంతతసంస్మరణానుషంగముల్. ౩౦౬

క. అని వలగొని యాయనునం,దనునిరుపమదివ్యరూపదర్శనమున లోఁ
దనియుచుఁ జొక్కుచు మ్రొక్కుచుఁ, జని యెన్విద్యాధరుండు శతధృతితనయా !

క. మధుమథనునాజ్ఞ నేవం,విధమహిమఁ దలిర్చు క్షేత్రవిభు భైరవదే
వు ధరాధోభువనస్వర్గధామనుతుఁ గాంచి పిదపఁ గనఁగఁగఁ గృష్ణున్. ౩౦౮

శా. సాహిత్యాపరకాళిదాస ! హరిపూజాగౌరవవ్యాస ! గం
గాహల్లోహలవాగ్విలాస ! రిపువర్గత్రాసకృత్ప్రాస ! కాం
తాహర్షావహదృగ్విలాస ! శ్రుతిపద్యాయోజితాభ్యాస ! హే
మాహార్యోపమధైర్యధుర్యపదవిన్యాసా ! విధేయారసా ! ౩౦౯

క. షడ్దర్శనపారగ ! కవి, రాడ్దత్తానుగ్రహాభిరమ్య ! సుధాంధ
ద్విడ్దంతిసింహ ! మహిత,త్విడ్దశశతకిరణ ! హృదయధృతహరిచరణా ! ౩౧౦

మాలిని వినయనయసముద్రా ! విశ్రుతోల్లాసముద్రా !
జననుతిగుణజాలా ! శత్రురాణ్మీనజాలా !
ధనదధనదసమానా ! ధన్యధీభాసమానా !
ఘనవపురినరాగా ! కావ్యదత్తానురాగా ! ౩౧౧

గద్యము. ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచిత సరస కవితా
సనాథ రామకృష్ణకవినాథప్రణీతం బైన పాండురంగమాహాత్మ్యం
బను పరమభాగవతచరిత్రంబునందుఁ జతుర్థాశ్వాసము.

కుఁడు. నిర్మమునిమాడ్కి = మమతలేనివాని విధమున ॥౩౦౪॥ మహద్రీఢకు = పెద్దల యవమానమునకు ॥౩౦౫॥ కాతర = భయపడినవారియొక్క. అనుషంగములు = కూడినవి ॥౩౦౬॥ ౩౦౭॥ ౩౦౮॥ హల్లోహల = ప్రవాహమువంటి ॥౩౦౯॥ మహితత్విడ్దశశతకిరణ = అధిక తేజస్సుచేత సూర్యుఁడా॥౩౧౦॥

శ్రీ కృష్ణాయ నమః

పాండురంగ మాహాత్మ్యము

పంచమాశ్వాసము

శ్రీ షణ్ముఖజననీ మహి,
భాషానిభనిజవధూశుభప్రదలీలా
భూషితకల్యాణోజ్జ్వల,
శేషా! రామానుజేంద్ర వేదాద్రీశా! ౧

వ. ఆకర్ణింపుము. ౨

క. అని యాత్రేయ నాంతి యిచ్చిన హెచ్చినసంతసంబు చిత్తముతోడం
బెనఁగొన ననిమిషముని యిట్లను నద్రిగణికనిధికిఁ బ్రాంజలి యగుచున్. 3

తే. క్షేత్రమాహాత్మ్యమును మహాక్షేత్రపాల, దివ్యచరితంబు నందుండు దేవదేవు
గుణకలాపంబుఁ బుండరీకునిమహిమయు, వింటి భవబంధములవీడుకొంటి దేవ!

తే. ఎన్ని ద్వారంబులయ్యాయియెడ వసించు, ద్వారదేవత లెంద ఱాస్థలమునందుఁ
బ్రబలుక్షేత్రాదిపుణ్యవైభవముపేరు, నొండుగలదేని యానతియిందు మఱియు.

క. అని నారదుండు ప్రార్థించినఁ బద్మదళాయతాక్షుఁ జిత్తాంభోజం
బున నిల్పి యతనిఁ బలుకున్, మునిజనసన్నుతుఁడు మధురమధురారభటిన్. ౬

క. సుఖమాలికాతరంగిణిఁ, సఖుడై భీమరథిఁ గూడి చను నెచ్చట స
త్సుఖకర మచ్చోటు చతుర్ముఖముఖనుత మాదితీర్థమును నై వెలయున్. ౭

క. పూర్వద్వారం బగు నది, దర్వీకరసార్వభౌమతల్పునగరికిన్
సర్వసుపర్వార్చితపద, గీర్వనిత వసించు నచటఁ గృష్ణునియాజ్ఞన్. ౮

క. శ్రీమహితము సిద్ధేశ్వర, నామాంక మపంకజలసనాథము లక్ష్మీ
కాముకనిహితము ఖచరా, లీమాన్యము నైన శంభులింగముతోడన్. ౯

లఘుటీక.—కల్యాణోజ్జ్వల = చొక్కపుకాంతిచే వెలుఁగునట్టి ॥౧॥ ౨॥ ౩॥ ౪॥ ఒండు = ఇతరము ॥౫॥ అతనిన్ = అతనితో. మధురమధుర = మిక్కిలి మధురమైన ॥౬॥ ౭॥ దర్వీకర సార్వభౌమతల్పు = విష్ణునియొక్క. గీర్వనిత = సరస్వతి ॥౮॥ సనాథము = కూడుకొన్నది. లక్ష్మీకాముకనిహితము = విష్ణునిచేత ఉంచఁబడినది. ఖచరాళీ = దేవతాసమూహమునకు ॥౯॥ అగమ్య =

క. తగుదక్షిణంపువాకిలి, నగధరునగరునకు భీమనందనపొందుం
దగిలినయది యచ్ఛోటన, యగమ్యపుష్పావతీమహానది ఘనఘా! ౧౦

క. దానస్నానాదిహృతా, జ్ఞానానలదాహమైన సంగమతీర్థం
బానెలవున విఖ్యాతం, బై నది సుర లుండుదురు శిలాకృతి నందున్. ౧౧

వ. అది భవదీయాశ్రమం బగుట నీ వెఱుంగుదు వదియునుం గాక. ౧౨

చ. కలఁ డొకబోయ తన్నికటకాననభూమి నతండు విల్లు స
మ్ములు ధరియించి కల్మషసమూహము లెత్తినమేనుఁబోలెఁ బే
రలుక వహించెనేని హృదయంబు గలంగు ధరాధరస్థలీ
నిలయవసత్కరీంద్రులకు నిక్కమ తక్కుమృగంబు లోర్చునే? ౧౩

చ. అడవికి వేఁటమై నరిగి యాతఁ డొకానొకనాఁ డొకింతయున్
మెడ మలఁగింపలేక తనమేపొడ లొండును రెండు నేక మై
పొడమఁగ బీదకన్నువడి బూడిదపంచునుబోలె బూఁదుపా
టెడు నొకదుప్పికిం గవియఁ బ్రేలి భయజ్వరతప్తచిత్తమై. ౧౪

తే. ఆచమూరువుయూధంబుఁ ద్రోచిపఱచె, వింటనమ్మేర్చిబోయ వెన్వెంటఁదఱుమ
లోలజిహ్వాకరాళవిశాలముఖత, నోలి భీతేందుమృగశాబమో యనంగ. ౧౫

ఉ. ఆరురు వీగతిం బఱచి యగ్రమహిం బడి లేచి వెండియున్
భూరిరయంబునం జని వపుర్వ్యథ సంగమతీర్థతీరవి
స్ఫారలతానికుంజములు బల్వడిఁ దూఱునెడం గిరాతుఁడున్
గ్రూరశిలీముఖంబు దొడి గుండియ గాఁడఁగ నేసె నేసినన్. ౧౬

సీ. ఆశరముఖనిభం బాశర మటు దాఁకఁ, బవనాభిహతిఁ దూలుబంధుజీవ
కుంజంబు పువ్వులఁ గూలించువిధమున, నవనవక్షతజబిందువులు దొరఁగఁ
జేయుచు వివృతాస్యసీమఁ బ్రాణానిల, ప్రస్థానపటహోగ్రరవ మనంగ
నార్తనాదము గ్రమ్మ నది యేటి తెలినీటి, తెమలున నుఱికి దేదీప్యమాన

పొంద శక్యముకానిది ॥౧౦॥ ౧౧॥ ౧౨॥ నికట = సమీపమునందలి. పేరలుక = అధికకోపము॥ ౧౩॥ మలఁగింపన్ = త్రిప్ప. బీదకన్ను = భయదృష్టి. బూఁదుపాటెడు = బూఁజుపట్టినట్టు కానవచ్చెడు. భయజ్వర = భయమువలనితాపముచేత॥ ౧౪॥ చమూరువు = దుప్పి. త్రోచి = మీఱి. ఏర్చి = కూర్చి. లోల = చలించెడి. కరాళ = భయంకరమైన. శాబము = పిల్ల॥ ౧౫॥ రురువు = దుప్పి. అగ్ర = ఎదుట. వపుర్వ్యథన్ = దేహబాధచేత. విస్ఫార = మిక్కిలి గొప్పవైన. తొడి = తొడిగి ॥౧౬॥ ఆశరముఖనిభంబు = అగ్నిముఖమును బోలినది. కుంజము = పొద. కూలించు = రాల్చు. నవనవక్షతజ = క్రొత్తక్రొత్త నెత్తురులయొక్క. వివృత = తెఱవఁబడిన. ప్రస్థానపటహ = ప్రయాణకాలమునందలి తప్పెటయొక్క

తే. హాటకవిమాన మెక్కి విద్యాధరేంద్రుఁ, డెగుచు నంబరవీథి నాశ్చర్యపడుచుఁ
జన్ని, సాష్టాంగనుతు లొనర్చుచు మునిశ్రేష్ఠమహిమ, గగనమునకేఁగెఁ దొలుమేనుతో

శా. చిత్తం బద్భుత మంద నమ్మృగవధాజీవుండు లోలోనఁ ద [న్నఁబడెదు.
ద్వృత్తంబుల్ బలుమారు మెచ్చి నిజదుర్వృత్తిక్ విసర్జించు మర్
దత్తీర్థాంబువు నాడి క్రోలి విగతాతంకాత్ముఁడై సుస్థిగ
ళ్కృత్తిక్ ముక్తశరీరుఁడై కనియె దివ్యుల్ మెచ్చ నుచ్చస్థితిన్. ౧౮

క. కావునఁ దత్తీర్థంబున, సేవలఁ బాయును గతులపీడ సమస్తదోషా
ద్గత వల్ల్యసిద్ధి యగు నని, సేవకు లోకశుద్ధమగు నది యెన్నన్. ౧౯

సీ. సంఘాలుముంచుట సెచ్చ నివాళులిచ్చుచు, బిరుదాంకనగు గీతల పరుశోసుము
లోచనాప్పు చవుట నాలోకించుటనే తెగి, గలకొల్లసుగ ధ్వనులాలఁగొంచు నిస
త్రుటితు కొట్టు లట్లు సంస్థితి లంటియుండి, సనులఁ దనికి తపించి విని యుండ
గరతాళగీతాలఁ గొట్టుటముగా నాడుచు, నాట్య మూర్ఛల నలఁతిఁగనుచు

తే. విష్ణు సేవింతు రచట సద్విబుధవల్ల, భజనంబులు పరిమళాలభజనంబు
లమ్మహాక్రీడసస్థలి నాటిపెరంచె, లంఘనాక్రీడనము గొల్లి లచ్చిమగఁడు. ౨౦

మ. విను మట్ శౌరిక నట సంగిమమురుసద్వేషు చెమర్చి
చని వెండిం జనుదెంచి యచ్చట శిలాసంధన్న దేహంబుతో
డ నిలాగర్భమునందు దాఁగఁ గని గాఢక్రోధుఁడై దేవకీ
తనయుం డాశిల గ్రొచ్చివైచి మది పెల్ దద్దైత్యుఁ జూర్ణంబుగన్. ౨౧

క. పువ్విలుతుతండ్రి యచ్చట, మువ్వంక మురుఘ్ను మురళి మ్రోయించె మనం
బువ్విళులూరఁగ శ్రుతులకు, నవ్విధము తదీయపదయుగాంకము దెలుపన్.

క. మహి నేవంవిధచిత్రా, వహ మగు నద్దక్షిణంపువాకిట మహిమల్
బహుముఖముల వినుతింపఁగ, నహిపతియుం జాలఁ డనిన నన్యులవశమే ? ౨౩

తెమలునట్ = చలనమునంగు - ప్రవాహమునందు. అతీంద్రమహామట్ = ఇంద్రునిమహిమను మీఱిన మహిమతో ॥౧౭॥ మృగవధాజీవుండు = బోయవాఁడు. వృత్తంబుల్ = జరిగినసంగతిని. ఆడి = స్నానము చేసి. గతాతంకాత్ముండు = పోయిన భయముతోడి మనసుగలవాఁడు. కనియెన్ = పొందెను. ఉచ్చ = ఉన్నతమైన ॥౧౮॥ ౧౯॥ నిచ్చ = ఎల్లప్పుడు. నివాళులు = అరతులు. తిప్పుటన్ = త్రిప్పుటతో. గాద్గద్యము = గద్గదభావము - గొంతునుండిమాట వెడలని. పొరయు = పొందు. చొక్కటముగాన్ = చక్కగా ॥౨౦॥ మురద్విడ్ద్వేషి = దేవశత్రువు - రాక్షసుఁడు. గ్రొచ్చి = తొలిచి - పగులఁగొట్టి. మెదిపెన్ = నలిపెను ॥౨౧॥ ఉవ్విళులూరఁగన్ = తమకపడఁగా ॥౨౨॥ చిత్రావహము = వింతనుబట్టించునది॥

సీ. తనకటాక్షములు సంతానచింతారత్న, నిర్మాణపరమాణునికర మనఁగఁ
దనవిలాసంబు మద్వైరిశంబరనిషూ, దనపాలితపురఃపతాక యనఁగఁ
దనమనస్సరసి సంతతిచిదానందమై, భవమరాళము కున్కిపట్టనంగఁ
దనప్రసాదంబు భక్తవరేణ్యదుర్గతి, తూళనోచితచంద్రగోళి యనఁగ

తే. వెలయు నేదేవి యాదేవి విద్రుమద్రు, కద్రునిర్ణిద్రతనుకాంతిభద్ర పరమ
మాయ భువనేశ్వరి వసింపమధువిరోధి, ధామమునఁ గల్గుపశ్చిమద్వార మమరు.

ఉ. పేర్మిహిమాంశుఁ నిజాంఘ్రిఁ గలబొట్టనవ్రేల్తుద మట్టిపెట్టి మున్
పేర్మిఁ దదంగమున్ మెదిపి పెట్టిన నెత్తుదుబొట్టుఁబోలె జ్యో
తిర్మయవీక్షణం బలికదేశమునం గలదుర్గ స్వర్గదన్
వార్మణధారి నుత్తరపువాకిట నిల్చినవాఁడు కావుగన్. ౨౫

క. తఱియు భైమియును బరస్పర మచ్చటఁ గూడి నిగుడఁ బావన మగు త
త్సరిదంబువునం దాడన, నరునకు నవ్వారిచరణ నఖమున వెడలున్. ౨౬

క. ఎవ్వాఁడు వ్యాధిగ్రస్తుం, డెవ్వాఁడు భయవిహ్వలాత్ముఁ డెవ్వం డధముం
డవ్వాఁ డచ్చటిదుర్గం, బువ్వులఁ బూజించి యిష్టభోగము లందున్. ౨౭

వ. ఇన్నాలుగు నంతర్ద్వారంబు లింక బహిర్ద్వారంబులప్రకారం బాకర్ణింపు మని గోకర్ణకుణ్డలుం డాకర్ణ నవళంవదాశయుం డగు కుశేశయాసనసూతి కిట్లనియె.

సీ. కలుకరక్కసునినొక్కరుని జక్కఁగ ద్రొక్కి, భద్రకాళిక యెందుఁ బ్రస్ఫురించు
నిందుండువిధమున నెందు నే వసియింతు, నళిలేక కోటీశ్వరాహ్వయమునఁ
బ్రవహించు నెందు నభ్రంకషోర్ములఁ బుణ్య, జల యనుజలధియోషామతల్లి
నతజగత్త్రితయ శ్రీనారాయణీదేవి, వర్తించు నెందేని వార్తకెక్కి

తే. యట్టియట్టాలతోరణహట్టకుట్టి, మస్ఫురద్గోపురైడూకమణిమయోరు
హర్మ్యరమ్యంబు కరవీర మనుపురంబు, పశ్చిమద్వార మగు జగత్పతినగరికి.

౨౩॥ సంతాన = కల్పవృక్షము. శంబరనిషూదన = మన్మథునిచేత. పురఃపతాక = ఎదుటిటెక్కెము. గోళి = గోళము-బింబము. విద్రుమద్రుకద్రునిర్ణిద్ర = పగడపుఁజెట్టుయొక్క గోరోజనపుఁజాయచేత పోలని ॥౨౪॥ మట్టి = త్రొక్కి. అలికదేశమునన్ = నొసటియందు. వార్మణధారి = కవచసమూహము లను ధరించినవాఁడు-విష్ణువు ॥౨౫॥ నిగుడఁగ = ప్రవహింపఁగా. సరిదంబువునందున్ = ఏటినీటి యందు ॥౨౬॥ ౨౭॥ ఆకర్ణనవళంవదాశయుండు = వినుటయం దాసక్తమయిన మనసుగలవాఁడు. కుశేశయాసనసూతికిన్ = బ్రహ్మకొడుకునకు ॥౨౮॥ కలుకు = కరినుఁడైన. అలి = కొంగ. అభ్రంకషోర్ములన్ = ఆకాశము నొరయుచున్న యలలచేత. జలధియోష = నది. అట్టాల = బురుజు. హట్ట = అంగడివీథి. కుట్టిమ = రాతికట్టడపునేల. ఏడూక = లోపల యొసుకలు పేర్చి మెత్తినగోడ ॥౨౯॥

తే. క్షోణిఁ గృష్ణానదీతీరశూర్పాలాఖ్య,తీర్థరాజాధివాసి యై తీర్థచరణ
ధామమణిసౌధదక్షిణద్వార మేను, జాగరూకతఁ గొలుతు యోగివర్య! ౩౦

శా. గర్వోద్రిక్తతరంగసంఘముల వీఁకన్ బాహ్యకృష్ణాపగా
వార్వేణుల్ దనయుత్తరంపుపెనుఁ బర్వంగా గదాపాణి యై
సర్వాలంకృతిశాలి యై వెలయుఁ గంసధ్వంసనాగారరా
ట్పూర్వద్వారమునం ద్రివిక్రముఁడు నై పొంగన్ బయోదచ్ఛవిన్. ౩౧

క. కరినఖరదళితరక్షః, పరివృఢవక్షోరుశోణపరిచితదీప్తః
త్ర్యురుకేసరిదోహదుఁ డగు,నరకేసరి యుత్తరంబున గననిఁ గాచున్. ౩౨

క. లో నాలుగు వెలి నాలుగు, నై నవమహాద్వారసీమ లపవర్గశ్రీ
నీనఁగ నీనగరాధ్వరు,శ్రీనగరిం గాంచి విభూతిఁ జెందు మునీంద్రా! ౩౩

వ. అని మఱియు నక్కుంభజుఁడు వేల్పునకు నల్పగుణప్రకటనపరుం డై వారుం డిట్లనియె.

ధర్మరాజు తమ్ములతోఁగూడి పాండురంగక్షేత్రమునకుఁ బోయినకథ.

చ. అభిముఖతత్త్వశాలి సుకృతాభ్యుఁడు నేఁ జతురాస్యమానస
ప్రభవుఁడు శిష్యసంఘము లపారము గొల్వఁగఁ దొల్లి యొక్కనాఁ
డిభపురనాథుఁ గౌరవకులేశ్వరు ధర్మజుఁ గానఁబోవ సం
విభుఁ డటఁ దాతనిం దెలిచె వేయివిధంబుల సాధుపూజలన్. ౩౫

క. అహితాహితకారణవి,గ్రహులును సదనుగ్రహప్రగల్భులు నగునా
గహనగృహావాసచర్యా,మహితతపోధనులసంగమము వొగడొందెన్. ౩౬

ఉ. తమ్ములుఁ దాను నప్పుడు పృథాప్రథమాత్మజుఁ డంతరంగమున్
గ్రమ్మినశోకవహ్నిహతిఁ గందుచుఁ గేలు మొగిడ్చి బ్రహ్మచి
త్తమ్మునఁ గల్గుసంయమివతంసముఁ బల్కె ఖరాంశుతాపత
ప్తమ్మగు తేనియం జినుకుతమ్ములఁబోల సబాష్పనేత్రముల్. ౩౭

క. ఏ భీరువ నై వేఁడెద, నో భద్రప్రద! ప్రసాద మొసఁగుము నాకున్
మీభావంబునఁ బొడమని, దీభువనత్రయమునందు నింతయుఁ గలదే? ౩౮

తీర్థచరణ = విష్ణుదేవునియొక్క ॥౩౦॥ వీఁకన్ = నిక్కుచేత. వార్వేణులు = నీటిపాయలు. పర్వఁగాన్ = పాఱఁగా. అగారరాట్ = దొడ్డనగరియొక్క. పయోదచ్ఛవిన్ = మబ్బుచాయతో ॥౩౧॥ రక్షఃపరివృఢ = హిరణ్యకశిపుని. దోహదుఁడు = ఎదురుపేయువాఁడు ॥౩౨॥ అపవర్గశ్రీన్ = మోక్షసంపదను ॥౩౩॥ ౩౪॥ తెలిచెన్ = సంతోషపెట్టెను ॥౩౫॥ ౩౬॥ చినుకు = కొర్పు

శా. చింతాకాంతయు వెన్కదియ్యక కురుక్షేత్రంబునం బాపసం
క్రాంతస్వాంతుఁడవై సుహృత్సుతపితృభ్రాత్రాదులం జంపి య
త్యంతద్రోహ మొనర్చియుం దిరిగెదన్ బ్రాణంబుతో మత్సముం
డంతర్వాణివతంస! యెవ్వఁడు గలం? డాహా! వితర్కింపఁగన్. ౩౯

క. వంగడపువెదురుఁ గోపపు, టింగలమున నేర్చి కనిన యీసిరి నిండా
సంగతిఁ బొగచూరెను ద,ద్భంగురవార్తకము దీనఁ బసిమియుఁ గలదే! ౪౦

మ. అసిధారావధితాత్మబంధుభుజమధ్యస్వైరనిర్యద్వసన్
మసనై పుట్టినయమ్మహాదురితమున్ మన్నెట్టియున్ వాజిమే
ధసమిద్ధానలభూతిచే నుసిమియున్ దప్పింపలేనైతి ని
కసటెప్పాటఁ దొలంగు నెట్టు లగుమున్ గల్యాణకల్యాత్ముఁడన్. ౪౧

క. కర్మము కర్మాంతరహృ,త్కర్మర మగుదానిఁ బూనఁ గానము నిరయాం
తర్మజ్జనాభిముఖు నీ,దుర్మముఁ బడసిక నిలువు ద్రుహిణప్రభవా! ౪౨

క. మావంటివారలకుఁ బా,పావిలదృక్కులకు ధర్మ మారయని యస
ద్భావులకు భవాదృశు లగు, శ్రీవైష్ణవవరులె దిక్కు చిత్పూర్ణమతీ! ౪౩

సీ. అని యుధిష్ఠిరుఁడు పల్కిన సనందనుఁ డాత్మ, నలరి యిట్లను నమ్మహాత్ముతోడ
నీపాల శాంబరీగోపాలుఁడు గలాఁడు, పరమవైష్ణవధర్మపరత మెలఁగు
నీమోముఁ గనుఁగొన్న నిఖిలాఘములుఁ బోవు, సెక దాఁకి యడఁగుతూలికలలీల
హరిభక్తి యనుగంగ కడ్డమే? కలువపు, టినుకచేఁ గట్టిన యసదుఁగట్ట
తే. దురితరాశి మునింగి శ్రీవరునిభటుఁడ, తోయపద్మదళచ్ఛాయఁ బాయఁబడఁడు
రేయుఁ బగలు వృథాచింత సేయ నీవు, ప్రాకృతుండవె? భూలోకపాలవినుత!

ఉ. కర్తవు గావు హర్తవునుగావభిరక్షివి గావు నీవు స
త్కీర్తిధురీణ! యింతకును గృష్ణుఁడె మూలము గాన పుణ్యవి

నట్టి ॥౩౭॥ ౩౮॥ సంక్రాంత = పొందిన. అంతర్వాణివతంస = పండితశ్రేష్ఠుఁడా ॥౩౯॥ వంగడము = వంశము. ఇంగలము = అగ్ని. ఏర్చి = కాల్చి ॥౪౦॥ వధిత = చంపఁబడిన. స్వైరనిర్యద్వసన్ = యథేచ్ఛముగా కాఱుచున్న ద్రవరూప మైనక్రొవ్వుచేత. మసనై = మసికిరై. ఉసిమియున్ = తోమియు. కసటు = పాపము. కల్య = సంపాదింపఁబడిన ॥౪౧॥ నిరయాంతర్మజ్జనాభిముఖున్ = నరకములోపల మునుఁగుటకు అభిముఖుని. ద్రుహిణప్రభవా! = బ్రహ్మకొడుకా! ॥౪౨॥ ఆవిల = కలఁగిన. చిత్పూర్ణమతీ = జ్ఞానముచేత నిండుకొన్న బుద్ధిగలవాఁడా ॥౪౩॥ కలాఁడు = కలఁడు. తూలికలలీలన్ = దూదిరేకులవిధమున. అసదు = అల్పమైన. తోయపద్మదళచ్ఛాయన్ =

స్ఫూర్తియుఁ బాపవైకృతముఁ బూరుషుఁ బొందునె? యస్వతంత్రతన్
వర్తిలుచున్కిఁ ద్రెస్టనకు వచ్చునె? పాకగుణాగుణావలుల్. ౪౫

క. పరులకతంబున నేనియు, హరి నొకమరి దలఁప భద్రమగు ఖలులకుఁ ద
న్నిరతిస్మరణాచరణ, స్ఫురణాఢ్యులు నిత్యపదవిఁ బొందుట యరుదే? ౪౬

తే. ధారుణీవల్లభులకంటెఁ దక్కుచోట, నశ్వమేధంబు నిష్ఫలం బగువిధమున
నర్థవంతంబు గాదు సత్యాకిశత్రు, సేవ సెలఁ బూని సేయు పాచితము శతము.

క. భ్రాతృవధపితృవధాదుల, పాతకములు రావు విష్ణుపదభక్తులకున్
దైతేయసూను లిరువుర, యోగద్వ్యయనహరిసాగు లిభపురనాథా! ౪౮

శా. ఆకంసారిప్రశంస సేమగి నుదీర్ణావిష్కృతిం దాల్పఁ బె
ల్లాకంపించి తొలంగుఁగాక నిను డాయన్ నేర్చునే? పాటితా
నీకంబుల్ గవిఁ గప్పుచీఁకటులు నెందేఁ గంటిమే? వింటిమే?
ప్రాకాంతాధిప! లోకసంగ్రహమనీషం జేసి తీప్రశ్నమున్. ౪౯

క. అటులేనిఁయుఁ జెప్పెద నీ, పాటిపాటితలపోఁత లెల్లఁ బోవఁ బదునై మా
రట మునుగు నెమ్మనము నొ, క్కటిగా నొనరించి గట్టిగా విను మధపా! ౫౦

సీ. తలఁపించు నేదేవుతనువునం దఖిలాండ,ములు పయోనిధిభంగవిలసనముల
నేదేవుమహిమకు నింతయు దంతీంద్ర,పదమగ్నతిగితిని పదసమాన
మేదేవు నిజమాయ సెన్వాఁగ గడచన, నేరఁడు తన మేనినీడపోలె
నేదేవుఁ డింతకు నింత దైయుంతకు, నంత దైయు గుఱి లేక యతిశయిల్లు

తే. నాజగత్కర్త సృష్టిసంహరణబుద్ధి, విట్లలుం దన ధర నుద్భవించె క్షేత్రి
పాలుఁడును బుండరీకుండు కలసికొలువ, నగ్గింతీర్థంబుసకు నేఁగి మునఁగు కాంతు.

క. ఏఁగి మహానదివారిం, దోఁగి హరిం గొలువు నిఖిలదురితశ్రేణుల్
కాఁగినయినుమామిష మని, మూఁగికొనినపాత్కకాసమూహాంబు లగున్. ౫౨

తే. బ్రాహ్మణునిఁ దల్లిఁ దండ్రిని భ్రాతదాత,గురుజనంబుల హింసించి క్రూరుఁడైన
శీధుపానాభిరతుఁడు దుశ్శీలుఁడైనఁ, బాండురంగాధిపతిఁ గాంచి పరమునొందు.

నీటిలోనితామరపాకరీతిని ॥౪౪॥ ౪౫॥ ౪౬॥ పాచితము = ప్రాయశ్చిత్తము ॥౪౭॥ ౪౮॥ ఉదీర్ణావిష్కృతిన్ = మిక్కిలి వెల్లడిగా. పెల్లాకంపించి = అత్యంతము వణఁకి ॥౪౯॥ పాటిపాటితలపోఁతలు = కొంచెపు ఆలోచనలు. పోవనడువుము = పోఁగొట్టుము ॥౫౦॥ విలసనములన్ = ప్రకాశములచేత. మగ్న = అణఁగిన. కడచనన్ = మీఱను. గుఱి = మేర. ఉదయకాంక్షన్ = అభ్యుదయాభిలాషచేత ॥౫౧॥ తోఁగి = స్నానముచేసి. ఆమిషము = మాంసము. మూఁగికొనిన = చుట్టుకొన్న ॥౫౨॥ శీధు = చెఱకుపాలచే వండినసారాయిని ॥౫౩॥ తమ్ముగమి = తమ్ముల

క. నా విని ధౌమ్యాదిమహీ,దైవతములుఁ దమ్ముఁగిమియుఁ దనుఁ గొలువఁగ శ్రీ
కావహామతి భవశగ్రణి,దీవన గొని చనియె నయ్యుధిష్ఠిరుఁ డెలమిన్. ౫౪

ఉ. ఆకుముదాప్తవంశవిభుఁ డంతఁ గనుంగొనియెన్ వసుంధరా
నాకము నాకపాకశుకనాసశుకాదికసన్మునిస్తుత
శ్లోకము శోకకర్దమవిశోషణలోకహితప్రభాసము
త్సేకముఁ దాపవహ్ని జలశీకరసేకముఁ బౌండరీకమున్. ౫౫

లయగ్రాహి. కంబువు నరాళిచికురంబులుఁ గటీకృతకరాంబురుహయుగ్మ మళికాం
బకము నగ్న,త్వంబుఁ బసిగొప్ప వెనుకుంబెరుగు నుడ్డ పొడలుం బదములం బలు
కుచుం బొదలుమువ్వల్, జంబుఫలజిద్రుచిభరంబు మకరాకృతిఁ గరం బమరు
గుణ్డలములుం బరఁగఁ బక్షా,బ్జంబులఁ దలిర్చునిసువుం బతి భజించెఁ ద్రిజగం
బులకు రోహణనగం బగు నగణ్యున్. ౫౬

క. పుష్కరిణిఁ దీర్థమాడియుఁ, బుష్కరదళనయనమూర్తిఁ బూజించియు నా
విష్కృతశుభోన్నతియు నతి,నిష్కల్మషమతియు నయ్యె నృపతి మునిపతీ! ౫౭

క. దానంబునఁ బితృగురుసఖ,దానంబున నైన కీడు దలఁగి హరికృపా
దానంబు నందెఁ గురుపతి, దానం బునరుద్భవంబు దానికిఁ గలదే? ౫౮

తే. ఆ యతీంద్రుండు ఋత్విజుం డయ్యె వేది, యయ్యె శ్రీపౌండరీకమహాస్థలంబు
పాపపశువుల విశసించి భక్తిచరువు, పొంకురంగాగ్నిలో వేల్చె పాండవునకు. ౫౯

వ. ఇవ్విధంబున నవ్విధువంశవతంసంబు కంసమర్దనసాక్షాత్కారదర్శనంబు నిజ
దురితకర్శనంబు నాపాదించుటఁ గృతార్థుం డై పౌండరీకవాస్తవ్యు లగుపుండ
రీకాదివిద్వత్పుండరీకంబుల నొండొండ కీర్తించుచుం బ్రవర్తించి కతిపయదివస
ప్రచారుం డై యచ్చటనుండి నిజానుజద్విజసనాథంబుగా గజపురంబునకుం జను
దెంచి సుఖం బుండె న ట్లగుటం జేసి. ౬౦

సమాహము॥౫౩॥౫౪॥ కుముదాప్త=చంద్రుని. నాకపాక=వాల్మీకి. శ్లోకము=కీర్తి. విశోషణ=ఎండించునట్టి. లోకహితప్రభా=సూర్యప్రకాశముచేత. సముత్సేకము=హెచ్చినది. సేకము=తడుపుటగలది॥ ౫౬॥ కంబువు=శంఖము. చికురంబులు=తలవెంద్రుకలు. నగ్నత్వంబు=దిగంబరత్వము. పసిఁడి=ఆవులమందను. గొప్ప=తోలునట్టి, ఉడ్డ=నాలుగు. రుచిభరంబు=ప్రకాశాతిశయము. నిసువుఁడు=శిశువును. రోహణనగంబు=రత్నపర్వతము॥ ౫౭॥ పుష్కరదళ=తామరతేకులవంటి. ఆవిష్కృత=ప్రసిద్ధమయిన॥ ౫౮॥ దానంబునఁ=ఈవిచేత. ఉద్భవంబు=జన్మము. దానికిఁ=దాన మిచ్చువానికి ॥౫౯॥ విశసించి=నఱకి. చరువు=హోమమునందు వేల్చుటకై వండినయన్నము॥ ౬౦॥ వతంసంబు=సిగను ధరించెడిపువ్వుచెండు - శ్రేష్ఠుఁడు. సాక్షాత్కార=ప్రత్యక్షమైన. వాస్తవ్యులు=వాసముచేయువారు. పుండరీకంబులన్=శ్రేష్ఠులను. ప్రవర్తించి=ఉండి. ప్రచారుండు=

క. అదియె మహాఫలమని తిన, హృదయంబునఁ బౌండరీక మవ్వఁ దెలుఁగఁ గా మెదుక చను నిదియు ముక్తిప్రద మని పెఱతీర్థమునకు బహునిగమనిధీ! ౬౧

క. వాలిన దప్పి వియద్ధుర, కూలంబున నూయి ద్రవ్వి కునుటి గిలిగిఁకన్ శ్రీలలనావిభుఁ డుండిని, నేలయు క్షేత్ర మని యురుగుసనిచుఁగల గలుగున్. ౬౨

చ. మసనమునందునైనఁ బురమార్గమునం గాల్చియైన నింటనై న సకలగర్హితస్థలమునం బ్లవగేహమునందునైన నా కసమున నీట నేలపయిఁ గంకటిమీఁదనునైన మానవుం డసువులఁ బాసి నిష్కలుషుఁడై హరి నా సగు సమ్మునస్థలిన్. ౬౩

క. విను పతితుఁడైనఁగానీ, చని తత్క్షేత్రంబునందుఁ జానోపి పున ర్జననంబు గనఁడు గావున, జనులకు నాస్థలమునందుఁ జనుఁ దను ద్యాగ్యన్. ౬౪

ఉ. అద్రిభృదుత్తరాశ శతహస్తమితావని నున్నవాఁడు బో ధిద్రుమమూర్తియై నృహరి తీర్థనివాసులఁ గాచుచున్కి నో భద్రవిచార! యాభువనభర్తకు నుత్తరభాగి మూఁగి యు త్కృద్రసుఖోన్నతిన్ వెలయుఁ గుండలతీర్థము తీర్థరాజమై. ౬౫

క. విందుఁ దనతోడుగు మణిమయ, కుండలయుగ మచట దాఁచెఁ గొండగొడుగుగా నుండు నతఁ డనఁగఁ దద్గుణ, కుండలపరిపూర్ణకర్ణకుహరుఁడై యగుచున్. ౬౬

సీ. ఆకుండలాఖ్యతీర్థాంబుధారల నాడి, నరకేసరి భజించు నరుఁడు రాజ సూయఫలం బొందుఁజూవె యింతేయుఫు, టిలికఁ బట్టి రా నేనుచేతు లవెడల్పునేల వాలాయంబుగాఁ గస, ఫాల్గుణ పుల్కి భజించు మనుజులు చేతఁ బూజలు గొనుపూతనాభూతనా, రీహర్తి బహుజనశ్రేణులందు

తే. వారు ముక్తులు ధర జీవవంతు లయ్యు, వారిపితరులు తృప్తులై నఱలువారు వారు చరియించుచున్నయుర్వరయు తెల్ల, దీవి వారలపలుకులు దేవకథలు.

తే. ఆనృకేసరి భజియింతు రమరకన్య, లెన్నఁ బెక్కండ్రు హరితు లిచ్చియిచ్చి వారిఁ గొల్వక గర్వించువారు క్షేత్ర, మండలమున సుఖస్థితి నుండలేరు. ౬౭

పొలఁగువాఁడు॥ ౬౦॥ మెదుక = తెలివిమాలినవాఁడు॥ ౬౧॥ వియద్ధురకూలంబునన్ = ఆకాశగంగ గట్టునందు॥ ౬౨॥ మసనము = శ్మశానము. గర్హిత = నిందింపఁబడిన. ప్లవగేహము = మాలయిల్లు. కంకటి = మంచము. అసువులన్ = ప్రాణములను. నిష్కలుషుఁడు = పాపములేనివాఁడు॥ ౬౩॥ ౬౪॥ అద్రి భృదుత్తరాశన్ = విట్ఠలదేవునికి ఉత్తరపుదిక్కునందు. బోధిద్రుమమూర్తి = రావిచెట్టురూపముగల వాఁడు. ఊఁది = అవలంబించి॥ ౬౫॥ ౬౬॥ వేలుపుచేలిక = దేవతలరాజు. భూతనారీహర్త = పిశాచ స్త్రీని జంపినవాఁడు॥ ౬౭॥ ౬౮॥ ప్రోవులన్ = ఎదుట. నిరయైకసంగతులు = నరకమును ఒకటినే పొందు

ఉ. ఆనరసింహు బ్రోల మృతులై కులకోటిసమన్వితంబుగా
మానవు లూర్ధ్వలోకసుఖమగ్నతఁ జొక్కుదు రెల్లకాలమున్
దానికి గర్వమైనయయుతప్రియపుత్త్రికఁజే సాటి యచ్చటన్
గాని తెలుంగులన్ మెలఁగు కష్టమతుల్ నిరయైకసంగతుల్. ౬౯

ఉ. పంకజపత్త్రనేత్రునకుఁ బశ్చిమదిక్కున నుండు నానమ
త్పంకరుహాసనాద్యమరపాల మలోలము పద్మతీర్థ మో
పంకవిదూర! కేలఁ గలపద్మము నచ్చట దాఁచినాఁడు చ
క్రాంకుఁడు మున్ త్రిదంష్ట్రమనుజాశననాశనహేతుకంబుగన్. ౭౦

క. ఆతీర్థతనువునకు ల,క్ష్మీతరుణీవల్లభుండు జీవము వృజినో
పేతుఁడు ననవధిసవనో,ద్భూతఫలం బందు నందు బొంది విడిచినన్. ౭౧

ఉ. పాపదురాపరూప మగుపద్మసమాహ్వయతీర్థమాళిని
రేపురుషుండు గ్రోలు నొకయించుక యెన్నఁడునేని వానికిన్
బాపము లభ్రపుష్పములు బంధనముల్ శశశాబశృంగముల్
తాపవికారముల్ మరుజలంబులు పుట్టువు లశ్మతైలముల్. ౭౨

సుశర్మోపాఖ్యానము - పద్మతీర్థ ప్రభావము

క. ఒకఁడు సుశర్మాఖ్యుఁడు ఘా,తుకుఁడు గలఁడు కల్లుద్రాగుఁ దునుము ధరామ
ర్త్యకులుల నఱ దలఁచుం గురు,నకుఁ గనకముదొంగిలున్ దినము నజపుత్త్రా!

క. ఆవృషలీపతి యావ,జ్జీవంబుగ నంతనంతఁ జేసిననానాం
హోవిసరంబులు పటమునఁ, గోవలువడ వ్రాసి చిత్రగుప్తుఁడు దాఁచెన్. ౭౪

శా. ఆనీచుం డొకనాఁడు వాఁడిమిఁ జతుర్వ్యాధాన్వితుం డై పెనుం
గానం దెర్వులు గట్టి యేఁగుప్రజలం గట్టిండి యై దోఁచి నీ
రానన్ దోయుచునుండ దప్పిగొని మధ్యాహ్నాతపాపాతజ
గ్లానిం దత్సమయార్తకాసరముఁ బోలం జాలి నల్దిక్కులన్. ౭౫

వారు॥ ౬౯॥ ౭౦॥ వృజినోపేతుఁడును = పాపముతోఁ గూడుకొన్నవాఁడును. అనవధి = మేరలేని. బొంది = దేహము॥ ౭౧॥ దురాప = పొందశక్యముగాని. శాబ = పిల్ల. మరు = నీళ్లులేనిచోటి. అశ్మతైలములు = ఱాతిలోని నూనెలు॥ ౭౨॥ అఱ = ద్రోహము॥ ౭౩॥ వృషలీపతి = శూద్రదానిమగఁడు. నానాంహోవిసరంబులు = అనేకములైన పాపసమూహములు. కోవలు = దొంతులు॥ ౭౪॥ ఆపాతజగ్లానిన్ = అంతటనుపడుటవలనఁబుట్టినబాధవలని బడలికచేత. కాసరము = ఎనుఁబోతు॥ ౭౫॥ ౭౬॥ విషము = జలము-సర్పవిషము. విషధర = సర్పముయొక్క॥ ౭౭॥ లిఖితతత్కృతాఘలిపి = వ్రాయఁబడిన వాని

ఆ. అంతఁ బద్మతీర్థ మట వాఁగు గిని యందుఁ, గొసుట వాయు మునిఁగి విమలవారిఁ
గ్రోలి రావిమొదలఁ గూర్చుండి యొకయింత, నిలిచి యింటికి కరిగె వలయురీతి.

క. ఆవిషము మేన నూని త, దావిర్భవదఘచయంబు కరఁగఁగఁ రాఁజే
బోవక నలసంక్రాంతమ, హావిషధరవిషముఁ కలి లయము చేయుక్రియన్. ౭౭

ఆ. అంతఁ గొంతకాల మరుగంగ మృత్యుగో, చరము నున్న యాసుజన్మకడకు
లిఖితతత్కృతాఘలిపి యైనపటముఁ దెప్పించి చిత్రగుప్తుఁ డుంచెఁ గాచి. ౭౮

క. దురితశతకోటులం దక్షర మొకటియుఁ గానలేక కంకపిక్షనిభం
గురతాయుతుఁడై జముకడ, కరిగి తగం బలుకు నిట్లు ప్రాంజలియగుచున్.

ఉ. దక్కఁగ వ్రాసినట్టి యీ పటమ్మునయందు సుశర్మపాపముల్
లెక్క యొనంగరాదు లవలేశము దానికి నట్టి ప్రోఁగియుం
దక్కజ మిప్పు డొక్కటియు నెప్పటిరూపము తోఁప దేవ! నేఁ
డక్కడితంబు గట్టియిడినట్టుల యున్నది కప్పుదేలుచున్. ౮౦

ఆ. పాతలతాంత మైన యారామమునుబోలె, విగతతార మైన మిన్నుఁబోలె
గళితవర్ణ మగుటఁ గళితంబు దీనికి, మీరె యెఱుఁగవలయుఁ గారణంబు. ౮౧

క. అని పల్కు నమ్మహామతిఁ, గని జముఁ డిట్లనియె నీవు కవిలెఁదు నిఁ వ్రా
సినలిపి యున్నదో లేదో, కనుఁగొను మిఁకసారి లెస్సగా గణకవరా! ౮౨

ఆ. అనుడు నట్ల కాక యని చిత్రగుప్తుఁడు, దండధరునియాజ్ఞ వెండి నేఁగి
పటము ప్రతిపుటంబుఁ బరికించి యందు నిఁ, ... చేఁజక్రపాణి చేతి వ్రాఁత. ౮౩

ఉ. ఈతఁడు పద్మతీర్థమున కేఁగి యొకానొకనాఁడు తత్పయో
ధౌతనిజాంగుఁడై చనుకతంబున విప్రవధాదిపాతక
వ్రాతముఁ దొంటిపుట్టువులఁ బ్రాప్తము లైనయఘంబులున్ మరు
ద్ధూతఘనాఘనావళులతో సరి యై సరిపోయె నన్నియున్. ౮౪

క. అనునర్థంబులు గలలిపిఁ, గని చని జముఁ బల్కె నతఁడు గానఁబడదు నే
మును వ్రాసినయది యన్యము, కనుపట్టెడు నేలిఖితమొ కాని వినఁదగున్.

చేతఁ జేయఁబడినపాపముల వ్రాలు గలది॥ ౭౮॥ భంగురత = వక్రత॥ ౭౯॥ దక్కఁగ = అనుభవమునకు తగునట్లు. అక్కజము = వింత. కడితము = మసిపూసిగట్టనచేసిన, చదరపుగోనెపట్టలోఁజేసిన లెక్కపుస్తకము॥ ౮౦॥ పాతలతాంతము = కొట్టఁబడినపువ్వులు గలది. విగతతారము = పోయిన నక్షత్రములు గలది. విన్ను = మిన్ను - ఆకాశము. కళితము - కడితము॥ ౮౧॥ కవిలియ = లెక్కపుస్తకము. గణకవరా! = గొప్పవ్రాయసకాఁడా! ॥౮౨॥ వెండిఁ = మఱియును॥ ౮౩॥ తత్పయోధౌతనిజాంగుఁడు = అనీరుచేత కడుగఁబడిన తనదేహముగలవాఁడు. మరుద్ధూతఘనాఘనావళులతోఁ = గాలిచేత చెదరఁ

ఉ. ఈతఁడు పద్మతీర్థమున కేఁగి యొకానొకనాఁడు తత్పయో
ధాతనిమగ్నుఁ డై చనుకతంబున విప్రవధాదిపాతక
వ్రాతముఁ దొంటిపుట్టువులఁ బ్రాప్తము లైన యఘంబులున్ మఱ
ద్ధూతఘనాఘనావలులతో సరి యై సరిపోయె నన్నియున్. ౮౬

సీ. అని యొప్పు కౌతుకజనకాతురశ్రేణి, వీక్షించి వచ్చితి విద్వదింద్ర!
యిది మీర లెఱిఁగింపుఁ డేనాఁట సకృదవ,గాహనంబున మహాకలుషరాశి
వలనఁ బూరుషుఁ డేరఁ దలఁగు పుణ్యపుఁదీర్థ, మెన్నఁడుఁ గన విన నీమదుక్త
లిపిప జ్జైక నేకవారప యోభిమజ్జన, మాత్రచే నణఁచినమహిమ గలుగు

తే. దివ్యతీర్థంబువైభవ మవ్యయప్ర,సాదమేదురభాసనౌజ్జ్వల్యకల్య
వచనరచనల వివరింప వలయు నప్ర,పన్నదైత్యాలతాదాత్ర! భానుపుత్త్ర!

వ. అనిన నప్పద్మమిత్త్రపుత్త్రుండు చిత్రగుప్తున కిట్లనియె. ౮౮

శా. ప్రాశస్త్యంబు వహించు దండకమహారణ్యంబు పుణ్యార్థిసం
చారతోత్కటివిశాలభూమి ఖలదుష్ప్రాపప్రభావోదయ
శ్రీశుద్ధుల్ గనుదాని గౌతమి గుణోత్సేకంబుకల్మిన్ హృషీ
కేశావాసము పౌండరీకనిలయం బీరెంటి గెల్చుం దుదిన్ ౮౯

సీ. అర్కుండు వెలుఁగుట యనిలుండు వీచుట, యింద్రుండు వర్షించు టిలజలముల
మునుఁగక తిర మౌటయు నెసంగు నేవిష్ణు,నాజ్ఞప్తిచే నవ్వఁ డఖిలజగము
బ్రహ్మయై సృజియించుఁబద్మాక్షుఁ డై ప్రోచు, మదనారి యై త్రుంచు మత్ప్రిథ్వ
లోకపాలకుల నేలోకేశుకరుణాక,టాక్షంబె యధికృతియందు నిలుపు. [తుల

తే. నాభిభుండెంచునుండు మర్త్యమునఁబుట్టి భూతకోటి ననుగ్రహంబునఁ బెనుపుచు
నెందుఁ గ్రుంకినుశర్మ్మయుఁ జెందెముక్తి, దానికెనవచ్చుతీర్థ మీధరణిఁగలదె? ౯౦

వ. అని పద్మతీర్థంబు తీర్థచరణవిసారణచరితార్థం బగుదాని నానాగుణంబులు నగ
ణితప్రభావంబు లని కొనియాడి. ౯౧

గొట్టఁబడిన వానకాలపు మేఘపఙ్క్తులతో. సరిపోయెన్ = నశించెను॥ ౮౪॥ ౮౫॥ ౮౬॥ కౌతుకజనక = వేడుకను పుట్టించునట్టి. సకృదవగాహనంబునన్ = ఒకతూరి స్నానముచేత. ఏకవార = ఒకసారి. పయోభిమజ్జన = నీటియందు మునుఁగుట. అవ్యయ = తగ్గని. మేదుర = అతిశయించిన. ఔజ్జ్వల్యకల్య = ప్రకాశత్వముయొక్క చాతుర్యముగలది. అప్రపన్న = శరణాగతులు కాని. దైత్యలతాదాత్ర = రాక్షసులనెడి తీఁగలకు కొడవలియైనవాఁడా॥ ౮౭॥ ౮౮॥ ఖలదుష్ప్రాప = దుర్జనులకు పొందరాని॥ ౮౯॥ తిరము = స్థిరము. అధికృతి = అధికారము॥ ౯౦॥ తీర్థచరణ = విష్ణునియొక్క॥ ౯౧॥ ౯౨॥ పున్నాగ = పురుష

క. వెనుకృప సుశర్మఁ గనుఁగొని, తనువు నిమిరి యాదరించి దండెఁగొఱుఁగు చం
ద్రునిలీలఁ జల్ల నగుచుం,దనభూషణవసనమాల్యతల్పితుఁ జేసెన్. ౯౨

క. ఈగతిఁ గృతాంతుఁ కృప గని, సాగ దనియె నతఁడు గగన చరయానమునన్
నాగనరయుతసురవు,న్నాగాసికములు గొలువ నాకంబునకున్. ౯౩

మ. అమరాగ్రేసరుఁడు గౌరవం బెసఁగఁ ద న్నర్ధాసనాసీనుఁ గా
య మరుద్భోగము లెల్లఁ గాంచి ధరయం దగ్రాన్వయోద్భూతుఁడై
కమలావల్లభుఁ బౌండరీకపతిఁ బ్రాంతద్వీపస్థమున్ గొల్చి ని
త్యముఁ దన్మందిరరాజలంకృతియె చేయం జాల నోలిన్ ధృతిన్. ౯౪

శా. ఆపంచత్వము గాఁగ నిట్లు హరిసేవానిష్ఠమూర్తిజ్ఞుఁ డై
పాదింప ఘటిల్లుపుణ్యమునఁ జంద్రావాసమున్ జొచ్చి హా
స్యాపూర్ణస్థితిఁ బెక్కుభోగములఁ బెక్కుబ్దావళుల్ గాంచి యం
త్రిపాలోత్తముఁ డా సుకీర్తి యను సుగ్నాం గంపునం బుట్టెనున్. ౯౫

క. అతఁ డధికభక్తితో నా,యతిరుగ్మన్ గ్రుచ్చి దృష్టి వెలసి జగ
త్పతి నుచితపూజనంబులఁ, బ్రతిఘుస్రముఁ దలచు భక్తిపరతంత్రుం డై. ౯౬

ఆ. అతఁడు సన్న్యసించె నఖిలభోగంబులు, నిందునయసునాఁడ యుఱికీయుండి
నందనందనాంఘ్రినాళీకసేవాప, యోగరాగభోగ మొకటి దక్క. ౯౭

సీ. నిలువున నొలిపించె నీలునగడము సెల్ల, శాతములఁ బాయుంబుఁ బొరయఁ గుడిపెఁ
దగ శబ్దమాత్రపాత్రము చేసె గుణాలను, బ్రాఁకునఁ గట్టించె మౌలబలముఁ
గంచుకీవశము గావించె సేనానాథుఁ, గట్టించె సహచరుఁ గటికియందుఁ
బ్రణిపత్తిభావసంగతుఁ డని హితుఁ జూచె, వరకేతనము కీర్తిభరము గూలిపె

తే. ధర్మనిర్మలబుద్ధి సుశర్మఁ గదిసి, గెలువఁగా లేక చని కోపగించి మదనుఁ
డుబుక తినవార లతనిక నోడుమనిరె?, పతికిఁ గీడౌట బంట్లపాపంబుగాదె?

క. ఆరాజర్షి పదంపడి, క్షీరోదన్యాయమున విచిత్రగతిఁ గ ల
త్స్మరమణిఁ గలసి యేకా,కారంబున నలరె ముజ్జగంబులు వొగడన్. ౯౯

శ్రేష్ఠులయొక్క॥ ౯౩॥ మరుద్భోగములు—దేవతలయొక్క భోగములు॥ ౯౪॥ ఆపంచత్వముగాఁగన్—చచ్చునంతవఱకు॥ ౯౫॥ ఘుస్రము—దినము. తలచున్—సేవించును॥ ౯౬॥ అంఘ్రినాళీక—పాదకమలముల॥ ౯౭॥ కంగడము—కంకణము. ఆయంబు—వచ్చుబడి; మర్మస్థానము. మౌలబలమున్—మౌలబలమును. సహచరున్—స్నేహితుని. కీర్తిభరమున్—కీర్తియొక్క అతిశయమును; అడుసుయొక్క బరువును॥ ౯౮॥ ౯౯॥ అమృతనిధి—సముద్రము॥ ౧౦౦॥ అనుషంగములు—చేరిక

క. విను మఖిలదురితకులభం, జనమజ్జన మమృతనిధివశం బగుటకుఁ గా
వున సర్వజనోపాస్యం, బనూనమత్తీర్థరాజ మనుపమ మనఘా! ౧౦౦

ఉ. భూరిసుఖానుషంగములు పూయమ్ముఁ బొందవు సోమపానకై
దారజలోపయోగములు తత్కలనం బసరెక్కు నత్తికిన్
బేరు శిలాకృతుల్ జఠరపేటిక కత్తెవు లేల యొందు న
వ్వారికిఁ బద్మదీర్ఘపతివారికిఁ జేరినఁ గల్గుసౌఖ్యముల్. ౧౦౧

వ. కృతమున నేకదంష్ట్రుఁ డయి క్రీడ యొనర్చుచుఁ ద్రేత దంష్ట్రికా
ద్వితయముచే వెలుంగుచు మదించి త్రిదంష్ట్రులతోడ ద్వాపరం
బుతటిఁ జరించు నొక్కనిశిపుత్త్రుఁడు నృత్రుఁడు వానిఁ బోలఁ డ
ద్భుతజనకప్రతాపమున భూరిబలంబున మాయ పెంపునన్. ౧౦౨

క. ఆహరిహయారిపార్ష్ణి, గ్రాహి యన హిరణ్యకశిపుగాదిలిసుతుఁ డై
బాహాబలశిఖిఁ ద్రిజగ, ద్దాహం బొనరించె నేకదంష్ట్రియుఁ దానున్. ౧౦౩

క. ఆయొంటిపంటి వేలుపు, దాయం బొలియించె నృహరి దంభోళీకటు
చ్ఛాయల నూయలలూఁపున, ఖాయుధముల వఱడుఁ జీరు వ్యాఘ్రముఁ బోలెన్.

ఉ. వెండియు రావణాబ్ధిఁ బ్రభవించెఁ ద్రిలోకహాలాహలాకృతిన్
మండుచు దంష్ట్రికాయుగమునం బెడఁ గై యతికాయనామ మా
తండు ధరించి త్రేతఁ దలఁ దఱ్వెఁ దదుగ్రనిశాటుఁ బట్టి వి
ష్ణుం డని రాముఁ డై విలయసూర్యకరోగ్రశరాగ్రధారలన్. ౧౦౫

ఉ. ఆపితబద్ధవైరమతి నంతటఁ బోవక వాఁడు వెండియున్
ద్వాపరవేళ నిద్ధరఁ ద్రిదంష్ట్రుఁడు నా నుదయించి యాదిల
క్ష్మీపతిఁ బౌండరీకవిభుఁ జేరి కనుంగొని పల్కు మిక్కిలిన్
గోపము పర్వఁగన్ గొలిమిగూఁడులయాడునఁ గన్ను లుబ్బఁగన్. ౧౦౬

గలవి. కైదార = పరిమళ్ళయందలి. తత్కలనన్ = దానిచేరికచేత. జఠరపేటికకున్ = కడుపుపెట్టెకు. అత్తెవులు = అతెగులు - ఆవ్యాధి. వారికిన్ = జలమునకు॥ ౧౦౧॥ ౧౦౨॥ హరిహయారి = ఇంద్రుని పగవాఁడు - రాక్షసుఁడు. గాదిలి = ప్రియమైన. శిఖిన్ = అగ్నిచేత॥ ౧౦౩॥ వేలుపుదాయన్ = రాక్షసుని. పొలియించెన్ = చంపెను. నఱుడున్ = నక్కను. చీరు = చీల్చు॥ ౧౦౪॥ రావణాబ్ధిన్ = రావణుఁడనెడి సముద్రమునందు. త్రిలోకహాలాహలాకృతిన్ = మూఁడులోకములకును హాలాహలవిషమువిధమున. బెడఁగై = అందమై. తఱెగ్న్ = నఱికెను. ధారలన్ = వాదరలచే॥ ౧౦౫॥ ఆపిత = పొందఁబడిన॥ ౧౦౬॥

ఉ. ఎక్కడ కేఁగుదెంచితి వహీనవిహార! చికిత్స నీకు నేఁ
జక్క నొనర్చెదన్ బెలుచఁ జంపితి గొంగిలిముక్ మదీయులన్
రక్కసులన్ నినుం గొదిసి ప్రాణము గొంగఁగ గపంగి సాద సై
త్రుక్కఁడియున్నఁ బోవిడువఁ దొల్లిటి త్రుళ్లిక సెల్ల దిప్పటన్. ౧౦౭

మ. అని సింహంబున కల్గు నక్కక్రియ నిట్లాక్షేపముల్ పల్కి యా
ద్దనుజుం డంతకదండభీషణగి దాదండంబునన్ బ్రేయు వఁ
చనఁ డూలించెఁ దదుగ్రసాధనముఁ గంసధ్వంసి తద్గోరతా
ఘనవేగంబున భగ్న మయ్యెఁ గఠివేల్లత్స్ఫుల్లకాళిక్యమున్. ౧౦౮

శా. అత్యాగ్రహధ్వజుఁ డప్పు డాగ్రహసహావ్యగ్రాత్ముఁడై దాఁవు
మొత్తెన్ మొత్తనివీఁక దక్షిణకరాంభోజంబునన్ దాన న
మ్మత్తుంగుం గడతేఱె నత్తరులు గ్రమ్మన్ ముక్కునన్ వాతఁ బెన్
మొత్తంబుల్ కొని ప్రస్తుతించి రమరుల్ మోదించి దామోదరున్. ౧౦౯

క. ఆయసమదిక్కు చిక్కం, బోయతివర! కానవచ్చియున్నది భగ్నం
బై యిపుడు మంత్రవర్ణ, శ్రీయుతవక్షస్థ్సలునకు జితదనుజునకున్. ౧౧౦

ఉ. ఆకమలేక్షణుండు తనయక్కునఁ దాల్చిన సిద్ధమంత్రముల్
నా కెఱిఁగించినాఁడు మును నాయెడఁ గల్గినకూర్మిపేర్మి న
లోకమునందుఁ నెవ్వరికి లోఁబడనేరదు నాకుఁ గాని త
ద్వ్యాకృతి నాపుసం బలుకుఁ బ్రాంజలి యై యమఁ డిందుశేఖరున్. ౧౧౧

చ. పశుపతి! మమ్ముఁబోలిన ప్రసన్నులపైఁ గృప చాలియున్కి త్వా
దృశులకు నైజ మౌట వసు దేవతనూభవదత్తమంత్రముల్
విశదము గాఁగ నా కొసఁగ వే నిను వేఁడెద దానఁ జేసి దుః
ఖశరధి త్రెవ్వ నీదయ నఖండసుఖస్ఫురణంబు నొందెదన్. ౧౧౨

ఉ. నా విని శూలి పల్కు మునినాయక! యీమను వెందు గోప్య మై
తా విలసిల్లు దీని దురితప్రవణాత్ములకున్ మురారి నే

పెలుచన్=క్రూరముగా. త్రుక్కఁడి=గర్వ మడిగి. త్రుళ్ళు=గర్వము॥ ౧౦౭॥ ౧౦౮॥ అత్యాగ్రహధ్వజుఁడు=అకృష్ణుఁడు. అగ్రహసహావ్యగ్రాత్ముఁడు = కోపములో వేగిరపడునట్టి మనసుగలవాఁడు. వీఁకన్=పూనికతో. కడతేఱెన్ = చచ్చెను. మోదించి = సంతోషించి॥ ౧౦౯॥ భగ్నంబై = భంగము నొందినదై ॥౧౧౦॥ కూర్మిపేర్మిన్ = స్నేహగౌరవముచేత. తద్వ్యాకృతి = దాని విశేషాకారము॥ ౧౧౧॥ పశుపతి=శివుఁడా! ప్రసన్నులపైన్=శరణాగతులమీఁద. ఉన్కి=ఉండుట. త్వాదృశులకున్ = మీవంటివారికి. శరధి = సముద్రము. త్రెవ్వన్ = తెగఁగా - నశింపఁగా॥

వావిముఖప్రచారులకు వైష్ణవమార్గము గాని హీనవుం
ద్రోవఁ జరించు సజ్జనవిరోధులకుం దగ దింత దెల్పఁగన్. ౧౧౩

క. నీవు హరిభక్తియుతుఁడవు, గావున నా కెప్పుడుఁ గూర్తు గావున విజ్ఞా
నావాసపూర్ణబుద్ధివి, గావున వినిపింతు వినుము కలుషవిదూరా! ౧౧౪

శ్లో. స్పర్శాద్యం సత్యనామాద్యం షష్ఠషష్ఠం సదీర్ఘకమ్,
షష్ఠం షష్ఠాది సత్యంతం సమారం తం విదు ర్బుధాః. ౧౧౫

క. కృష్ణుఁడు ఋషి గాఁగ మహా,విష్ణుఁడు దేవతగఁ బొల్చి వేమాఱులు తె
న్నిష్ఠాతబుద్ధిఁ బేర్కొను,వైష్ణవులకు నీమనువు ధ్రువస్థితి యొసఁగున్. ౧౧౬

ఉ. ఎవ్వఁడు పౌండరీకమున కేఁగి మహానదిఁ దీర్థమాడి తా
నవ్విధు లెల్లఁ దీర్చి కమలాక్షునకుం బ్రణమిల్లి యాఱుమా
ర్లివ్వరమంత్ర మర్థిఁ బఠియించు నతం డఖిలాఘపంకముల్
దవ్వొనరం గనంగలఁడు తత్త్వమహత్త్వము సత్వరంబుగన్. ౧౧౭

క. విధివంతంబుగ విధుస,న్నిధి నిచ్చలు నేఁ బఠింతు నిఖిలభవతమో
వధవిధివిధు వగు దీనిం, విధినందన! తత్ప్రసాదవిభవాపేక్షన్. ౧౧౮

వ. సిద్ధేశ్వరాహ్వయంబున సిద్ధలింగంబ వై యెందేని నీ వుండుదు వా దక్షిణ ద్వారంబు నధిష్ఠించి యీమంత్రంబు నభ్యసించు నిస్తారిష్ఠులకు నిష్టార్థ సిద్ధి కరతలస్ఫటికఘుటిక యగుట నిగమార్థంబు. తొల్లి తీర్థయాత్రాచరణ నిపుణుం డగునీలాంబరుండు నిఖిలతీర్థంబులును దర్శించుచు వచ్చివచ్చి పౌండ రీకంబు సొత్తెంచి యుత్తుంగతరంగడోలాయితకలహంసకుల కలకలారావఘు మఘుమిత బ్రహ్మాండకుహరక్రోడం బగుభీమరథీనీరంబునం గృతస్నానుం డై యనూనమహిమాభిరామం బగు నాక్షేత్రంబునం గల విచిత్రంబులు నేత్ర ప్రీణనంబుగా నాచరించుచు నచ్చోట సాకరుం డగుపుణ్డరీకాక్షు నీక్షించి వెఱఁగంది తదక్షరలక్షణంబు నెఱుంగనేరక యూరకుండ నుండియు నయ్యేక కుండలుండు చలపకారితనంబున నవ్వర్ణంబులు నిర్ణయింప నుద్యుక్తుం డై.

౧౧౨॥ మనువు = మంత్రము. దురితప్రవణాత్ములకుం = పాపమునం దాసక్తమయిన మనస్సుగల వారికి. ప్రచారులకుం = నడవడిగలవారికి॥ ౧౧౩॥ కూర్తు = స్నేహింతువు॥ ౧౧౪॥ ౧౧౫॥ పేర్కొను = ఉచ్చరించు॥ ౧౧౬॥ తీర్థమాడి = స్నానముచేసి॥ ౧౧౭॥ విధు = విష్ణునియొక్క. భవతమోవధవిధిం = జన్మములనెడి చీఁకటిని నాశముచేయుపనియందు. విధువు = చంద్రుఁడు. విధినందన = నారదుఁడా॥ ౧౧౮॥ స్ఫటికఘుటిక = పటికపుపూస. నీలాంబరుండు = బలరాముఁడు. చొత్తెంచి = చొచ్చి. క్రోడంబు = నడిమిభాగముగలది. ప్రీణనంబు = తృప్తిపుట్టించుటను. ఏకకుండ

మ. కరములన్ మీఁదికి సాఁచి యూరువులు బిగ్గం బట్టి యంతఃశిరఃపూ
త్కారముం బోవ నదల్చి యట్టిటఁ బన్నంబట్లు నా మొప్పఁగాఁ
జరణాంగుష్ఠనఖావలంబనముతోఁ జండాంశుఁ గన్గొంచు భా
స్వరనిష్ఠం దప మాచరించె నొకమాసం బన్నవర్జ్యంబుగన్. ౧౨౦

తే. దానఁ బ్రియమంది దానవధ్వంసి యొసఁగెఁ, గూర్చియున్నకు ధర్మాత్మకనిర్మలునకు
నష్టమహామంత్రమాలింపు మంతనుండి, [illegible] జపియింపఁ దోఁచెఁ గాయత్రి వోలె.

క. భూరిగుణరత్నరాశిఁ గుమారుఁ గనుఁగొంటిఁ దివ్యమహిమాకరము లో
నారసి యొసంగె ము న్నా, సిరజనాభుండు రుక్మిణికి సెసఁగనువ్రుస. ౧౨౨

క. జపియించె నేను దివసము, లుపవాసపురస్సరముగ నుగ్మలి నిష్ఠా
నిపుణమతిం బతిచే నిటు, లుపదిష్టం బైన మంత్ర ముత్సుక మొదవన్. ౧౨౩

ఉ. విన్ము మదీయనేత్రశిఖి వేగమునన్ దమునఁ గాఁచెఁ జన్న యు
మ్మన్మథుఁ డిందుబింబసుకుమారుఁడు [illegible]
ట్టి న్మథునైరి చెల్వినక డింది జపంబు సెపంబున్ బున
ర్జన్మము నొందెఁ రాగరస సంపద పెంపు గుఁవద్వయీసుతిన. ౧౨౪

సీ. బలభిదారామసంభవలతాంతశ్రేణిఁ, బన్నుము నా కొక్కచిన్ని తేరు
కాళికెం గేలిచిల్కలరాజుఁ గాని తెచ్చి, నా వెంటఁ బడివాగె నడువఁబనుపు
గగనచరద్రాశిగణవర్తనకరంబు, బిరుదుటెక్కెముగ వేగిర మొసఁగుము
మదనగోపాలుండు మాతండ్రిచే నాకుఁ, దెలుకుచే మలిపించు కఱుపువిల్లు

తే. వనజహితు వేఁడి తన్ను భూపుచకుఁ బెమ్ము, దివ్యములఁ గాని సాసంపఁదీరదీశు
నంబ! నీవంచు రుక్మిణి నట్టునిట్టుఁ, దిరుగు శైశవచాపలార్దితుఁడు మరుఁడు.

చ. పలుచని లేఁత కెంజిగురుబత్తళికం బెకలించి తేనియం
గొలిపిన బాసటంబు గలక్రొవ్విరితూపుల నిక్షుచాపుఁ జే

బలుండు = బలరాముఁడు. చలపకారితనంబునన్ = పట్టుదలకలవానితనమున॥ ౧౧౯॥ చండాంశున్ = సూర్యుని॥ ౧౨౦॥ ౧౨౧॥ తివురు = యత్నించు॥ ౧౨౨॥ ఉగ్మలి = స్త్రీ—రుక్మిణి. ఉత్సుకము = ఉత్సాహము॥ ౧౨౩॥ జనుఁగూడఁజన్న = చచ్చిన. ఇందు = చంద్రుని. భోజతనూజ = రుక్మిణి॥ ౧౨౪॥ బలభిత్ = ఇంద్రుని. లతాంతశ్రేణి = పూలసరముచేల. చిన్ని = మనోజ్ఞమైన. పడివాగెనుఁడ = ఎక్కుటకాయత్తము చేయఁబడినయునికితో. చరత్ = తిరుగుచున్న. వర్తి = ఉండెడి. మలిపించు = కరిమెనపట్టింపుము. తీరదు = సరిపడదు. అర్దితుఁడు = పీడింపఁబడినవాఁడు॥ ౧౨౫॥ బత్తళిక = అమ్ములపొది

గెలు పొనఁగూర్చె నాగెలుపు కృష్ణునిపట్టపుదేవి రుక్మిణీ
లలన జపించుమంత్రముబలంబుననై నదిగా నెఱుంగుమీ. ౧౨౬

క. సరసిజభవభవ ! వాయుస్ఫురితములై త్రిపురదహనములు ప్రొజిగి యుఖిన్
బురికొని నీరసయవసాంకురసఖముగ నేర్చె ము న్నమంతతశక్తిన్. ౧౨౭

సీ. వెనుఁగంపతో నెసగుపేడ్చిన మొల్కసనిఁజుక్కా, గగిసంబుతో రాఁజుకానసములు
కడు లావుమాసిసికాళ్ల రాచినఁచిముచా లయ్యెఁ బశ్వాపి జంతుపఙ్క్తి
బడెగండ్లనొంటెమైఁ బడినవిఘ్నేశవాహములయ్యె హరిదంతహస్తిపతులు
వనపాలు రడుసులోఁ జనగ్రుక్కుతాళీఫ, లాకృతులయ్యెఁ గులాచలములు

తే. మృదులగోమయపిండసమ్మిళితకార, వేల్లఫలబీజసమమైరి వీళ్ల ప్రజలు
కమలసంభవవరదానగర్వితాసు,రవరపట్టణనిర్భరాక్రమణవికృతి. ౧౨౮

క. ఈరీతిఁ గొంతకాలము, క్రూరగతిన్ సోఁకుమూఁక కుడిదలయాళుల్
గారింపఁగ నే నంతట, వారింపఁగఁ గణఁగితిన్ భువనహితబుద్ధిన్. ౧౨౯

చ. అపుడు పినాకముఁ బవినిభాస్త్రములుం గొని యేయఁ బూని త
త్త్రిపురము లొక్కటన్ నిటలదృష్టికి లక్ష్యము చేయుచోట మ
ద్వపురుదితంబులై నశ్రమ వారికణంబులు దిగ్గజాళి యు
ర్విపయిఁ గడున్ వడిన్ దొఱఁగి వెల్లువ చూపి నదీత్వ మొందుచున్. ౧౩౦

క. ము న్నేను మేన నలఁదిన, ప్రస్నవిభసితంబు నణఁచి శ్రమవారి కడున్
జెన్నెసఁగె మంచుమలసం, చున్నాచికొని ప్రవహించు సురనదిపగిదిన్. ౧౩౧

క. భీమాహ్వయమున వర్తిలు, నామేనం బుట్టు పొంది నది యై వెలసెన్
భూమిన్ భైమి యనం దగి, భీమరథి యనంగ మాఱుపే రెసఁగంగన్. ౧౩౨

శా. ఆ భైమీనది విశ్వమున్ నిజకృపీటార్ద్రింబు గావించుచున్
శ్రీభామావిభుక్షేత్రమండలము డాసెన్ డాసినన్ వీచిరే

బాసటంబు = సహాయము—వాఁడి. క్రొవ్విరి = క్రొత్తపువ్వు॥ ౧౨౬॥ త్రిపురదహనములు = త్రిపురములనెడియగ్నులు. నీరసయవసాంకుర సఖముగన్ = ఎండిన గడ్డిమొలకపోలికగా. ఏర్చెన్ = కాల్చెను॥ ౧౨౭॥ సని = పైరు. బడెగండ్ల = పెద్దకలుగులయందు. విఘ్నేశవాహనములు = పందికొక్కులు. హరిదంతహస్తిపతులు = దిగ్గజములు. తాళీఫలాకృతులు = తాటిపండ్లయాకృతిగలవి. పిండి = ముద్దయందు. వీళ్ళు = పట్టణముల॥ ౧౨౮॥ సోఁకుమూఁక కుడిదలయాళులు = రాక్షసులయునికిపట్టులగుపట్టణములు. కారింపఁగన్ = బాధింపఁగా॥ ౧౨౯॥ పవి = వజ్రాయుధమును. వపురుదితంబులు = దేహమునందుఁబుట్టినవి. శ్రమవారికణంబులు = చెమటబొట్లు॥ ౧౩౦॥ ప్రస్నని = ఒప్పిదమయిన. మల = కొండ సంచున్. విభమును = అందమును॥ ౧౩౧॥ ౧౩౨॥ కృపీట = జలము

ఖాభీలం బగుదాని పెంపు గని మా న్నాగసంఘ ప్రాణముల్ మహా
క్షోభోద్విగ్నమనస్కులై పెలుచ నాక్రోశించుచుం బెంపఱన్. ౧౩౩

క. భూరిభయార్దితులై చని, శౌరిం బుదరాగ్రరుచిశృపాపూర్ణితదృ
క్కైరవుఁ బలుకుదు రమృతాహారులు హరిఁ బలుకుఁ బ్రియగృహీతాంఘ్రులు లగుచున్.

ఉ. మిక్కుటమైనపాకమున మిన్నులగర్భము గాఁగఁ బొంగి సేఁ
తోక్కుమహాస్రవంతి యిదె యుర్వి సనదిక్కులఁ గ్రసీమనై
నిక్కె నయాంధ్రఁ బొంగె నిట సెల్వఁగ నోపము నాగహార! నీ
మొక్కెద కేఁగు మాత మిఁక నెత్తి కెఱుఁగి నీటమీఁద నాఁవుడున్. ౧౩౪

సీ. కాళరాత్రి స్తనాగ్రస్థితావశాశక్తి, ఘోరము వెల్మిడి యాఁగి గొప్ప నెనప
శిథిలతన్ మొంగిన చెంగావిజడముడి, చిలుకుఁ గట్టి నలపువ్వు చంపఁ నంటఁ
గంకాళ మసూయంగ్గిఁ గరమున జంపెంపుఁ, దిలువఁ బట్టి నగ జలదరింప
నెచ్చటఁ బ్రభవించె నీ త్రిగ్గి యని సల్కు, సరభసోక్తుల నగజాతఁ బలుకఁ

తే. బాణిపుటశీధుపాత్రంబుఁ బోఁడవైచి, కొంపుపై నున్న కన్నరి నూలుకఁ ద్రోచ
యతిరహఃకేళినుండియు నరుగుదెంచె, భూరిజయగౌరవుఁ డు కొల్లగిరి ప్రభుండు.

ఆ. అరుగుదెంచి యప్పు డాసనది సీమఁ, జేతు లెత్తి బెట్టు చిట్టుమిడిచి
ఘోరకోపవేగధీరోక్తు లులియంగఁ, బలుకె నిట్లు క్షేత్రపాలకుండు. ౧౩౭

చ. నిలునిలు తుంగభంగ వగు నిన్నుఁ గనుంగొని సాధ్వసాతివి
హ్వలమతు లైరి క్షేత్రతలవాసులు దానికిఁ గోపగించె నీ
వలమురితాల్పుఁ డింక నిట వచ్చుట మానుము మచ్చెకంటి! నా
నిలిచి నుతించు నన్నది వినిశ్చితకార్యగతిం జగత్పతిన్. ౧౩౮

చేత. వీచిరేఖా = అలలవరుసచేత. ఆభీలంబు = భయంకరము. పెంపు = అభివృద్ధిని. మహాక్షోభోద్విగ్న మనస్కులు = మిక్కుటమయిన కలఁతచేత వెఱపునొందిన మనస్సుగలవారు. పెలుచన్ = గట్టిగా, ఆక్రోశించుచున్ = మొఱపెట్టుకొనుచు. పెంపఱన్ = హీనతనొందఁగా॥ ౧౩౩॥ దృక్కైరవున్ = ముంపు కలువలుగలవానిని. అమృతాహారులు = దేవతలు॥ ౧౩౪॥ స్రవంతి = ఏఱు. నిక్కెన్ = వ్యాపించెను నాగహార = సర్పహారములుఁ గలవాఁడా! ॥౧౩౫॥ వెల్మిడి = విభూది. చిలుకు = ముడి. నెలపువ్వు = పువ్వైన చంద్రుఁడు. కంకాళము = కప్పెర. దిలువ = పాము. సరభసోక్తులన్ = త్వరతోడిమాటలచేత. కటువు = తొడ. రహఃకేళి = ఏకాంత క్రీడయందు॥ ౧౩౬॥ బెట్టు = గట్టిగా. చిట్టుమిడిచి = చిటికవేసి. ఉలియంగన్ = ధ్వనింపఁగా॥ ౧౩౭॥ తుంగభంగవు = ఉన్నతములైన యలలు గలదానవు. సాధ్వసాతివిహ్వలమతులు = భయముచేత స్వాధీనతతప్పిన బుద్ధులుగలవారు. వలమురితాల్పుఁడు = శంఖమును ధరించినవాఁడు - కృష్ణుఁడు॥ ౧౩౮॥ గ్రాహవిగ్రహమున్ = మొసలి

సీ. జగదుద్భవస్థితి క్షయహేతు వెవ్వఁ డా, దేవాదిదేవుండు దిక్కు నాకు
గ్రాహనిగ్రహ మీఁగి కరిఁ గాచె నెవ్వఁ డా, త్రిభువనాధీశుండు దిక్కు నాకుఁ
దుదిపదంబునొసంగి ధ్రువుఁ గాచె నెవ్వఁ డా, దృఢదయామయమూర్తి దిక్కు నాకుఁ
ద్రౌపదిబన్నంబు దలఁగించె నెవ్వఁ డా దీనమందారుండు దిక్కు నాకు
తే. నెవ్వనిపదాబ్జమున జనియించుజలము, పజ్జసకుఁ డై పళివుఁ డాత్మవాళినిలిపె
నమ్మహావిష్ణుఁ డాకృష్ణుఁ డా గుణాబ్ధి, దేవకీనందనుఁ డె యెందు దిక్కు నాకు. ౧౩౯

తే. శరణమన్నఁ గమ్మ మద్భయజ్వరము నుడుపు, భగ్నమతినైతి కుర్కురభర్తకతన
నింక నెవ్వఁడు దిక్కు చక్రాబ్జ నన్నుఁ, బ్రోవుమని పల్కఁ గృపఁ బల్కు దేవుఁ డేటి.

ఉ. రమ్మ గిరమ్మ ద్రోచి మధురప్రియభాషిణి! నన్నుఁ గన్న మీఁ
ద మ్మటియుక్ భయమ్ము గలదా? వల చాకేఽవృత్తి మన్నియో
గమ్మున నీప్రదేశమునఁ గ్రమ్మి సమజ్జనజన్మజాడ్యపా
శమ్ములఁ దెంపు నింపు మనిశమ్ము శుభమ్ములు భూతకోటికిన్. ౧౪౧

క. అస్మత్త్రైస్థితిభిప, భస్మాంగజ! గంగకంటెఁ బావని వగుచున్
భస్మీకరింపు లోకాపస్మారప్రాయదురితబాధాశలిమున్. ౧౪౨

చ. అని వనజాక్షుఁ డీకరణి నానతియిచ్చినఁ దత్కృపాంసం
బను పెనువాన నుబ్బినక్రియన్ రయ మారఁగఁ దత్ప్రదేశమున్
ధనువున వారి దై నిగిడె దానిశరంబు గరంబు దాఁకినన్
దునుఁగుఁ జినుంగు ప్రీలుఁ గడుఁ దూలు జగజ్జనజన్మలక్ష్యముల్. ౧౪౩

క. ఎందుఁ బ్రవహించె నస్మన్నందన యత్తీర్థవిభువు నరసింహాఖ్యం
జెందె యదునందనాత్మానంద మగున్ బద్మగర్భనందన! వింటే? ౧౪౪

క. అది మొదలుగను సరస్వతి, తుదగాఁగల తీర్థములకు దొర దై నడుమన్
బొదలు ఋషివృషభసేవిత, పదుఁ డగుహరి మెచ్చుతీర్థపతి మానిపతీ! ౧౪౫

క. సాక్షాత్కరించి పద్మద,ళాక్షుఁడు వేంచేసియునికి న త్తీర్థకులా
ధ్యక్షము మసారతరళా, లక్షితముక్తావళీలలంతిం బోలున్. ౧౪౬

వలని నిర్బంధమును. ఈఁగి=తొలఁగించి పదంబున్ = స్థానమును. బన్నంబు = భంగమును॥ ౧౩౯॥ ఉడుపుము=మాన్పుము. కుర్కురభర్త =, కౌలభైరవుఁడు॥ ౧౪౦॥ సమజ్జన = ప్రమొక్కుచున్న జనుల యొక్క॥ ౧౪౧॥ భవభస్మాంగజ = శివుని విబూదిపూఁతతోడి దేహమునందుఁ బుట్టినదానా! అపస్మారప్రాయ = దేహస్మృతిలేమిని బోలిన॥ ౧౪౨॥ వారి = అల్లెత్రాడు. శరంబు = జలము; బాణము. ప్రీలున్ = గీలును॥ ౧౪౩॥ ౧౪౪॥ ౧౪౫॥ ఉనికిన్ = ఉండుటచేత. మసారతరళా లక్షిత = పచ్చలపతకముచే గుఱుతిడఁబడిన. లలంతిన్ = మెడసున్రవేలెడిహారమును॥ ౧౪౬॥ అళక =

క. వెన్నుఁడు ప్రత్యక్షం బై, యున్నయెడక దక్షిణాశ నొకపులినతలం
బున్నది కాన్పించె నిదిగొ, నన్నతిఁ గన్నది సుధాంబు లోఁగొనఁగా బోనఁగన్.

ఆ. పెదవి పండుగా నొప్పారఁ బొందు చరించు మోహపుస్వ యొత్తు గొపడస్య
నిష్ఠుర క్త ముక్త కృతకృత్యఁ దప్పటమ్ము, యోగి గోలుపెంచె నరుగ మించి.

క. విప్రసభాభామినితో ప్రవిమలగతి యయ్యె దక్షిణస్థని సా
భిప్రాయస్థితివిభవ, క్షిప్రగతి పోల యనుచు శ్రీప్రమోదాలన్. ౧౪౯

సీ. జలధరశ్యామకుంతలకలాపమునకుఁ, బాలేందుముఖ నవప్రసవకలన
చంచల్లోచనలప్రతిభాసమునకుఁ, గాముని లసదంగ కామినిజనంబు
కుంభికుంభస్తనాలఘువలగ్నలతికకు, మధురాధరమునకు మాధుర్యముల సరిగ
నగవనోపిక సరిగ్నప్రవేశమున గోళ్లుబంధకంబుల యొప్పుదోడు మిగుల

తే. గాఁగఁ బవమాను చరించునక్కలువకంటి, యంగలతికఁ బొరాఁకెన్ని యయ్యె సమాగ
శారదాంగభసుమగంధసమూరకలకఁ, బ్రకృతిమధురంబులకు వేఱ పనులేల?

శా. లోకేశస్థితిలోకనాసకృత సాలోక్యంబు పర్వింప లా
క్షీకాంతాంఘ్రిధ్యానయోగంబుచే నెలమి సామీప్యంబు సద్భక్తిగ
నాకారింగని దేహభాగ్యము సారూప్యమున్ బుద్ధి నా
కాకశ్రేష్ఠునిఁ గూర్చి యున్నవని సాయుజ్యంబు నిండం గదిన్. ౧౫౧

శా. స్నానానుక్రమవాసితాచలఝరీసాంద్రాంబువుల్ ధ్యానసం
ధానాధీనవపుర్విలోకననితాంతప్రీతసారంగ సం
తానంబుల్ మృదుపాదపల్లవతలోద్యత్కాంతిలాక్షారస
శ్రీనద్ధాచలతుంగశృంగములు మించెం దత్తపస్సంగముల్. ౧౫౨

ఉ. అభ్రమవంతుఁ డంతఁ గరుణార్ద్రమతిన్ సతిప్రేమ నిల్చె న
భ్రాభమదభ్రమభ్రమ మనంతము శాంతము కాంతిమంత మ
క్షోభ మలోభ మప్రతిమ శోభనశోభితము న్నైన మేను నా
నాభరణంబులం గుసుమితామరభూజమునోజ రాజిలన్. ౧౫౩

దిక్కునందు. పులినతలము = ఇసుకదిన్నె ప్రదేశము॥ ౧౪౭॥ నిష్ఠుర క్త = నిష్ఠురహస్తరాలు. ముక్త = జీవన్ముక్తురాలు॥ ౧౪౮॥ క్షిప్ర = శీఘ్రముగనట్టి॥ ౧౪౯॥ కుంతలకలాపమునకును = కొప్పునకు. ప్రసవకలన = పువ్వులపొందిక. చంచత్ = ఒప్పిదమైన. వలగ్న = నడుము. ప్రకృతిమధురంబులకును = స్వభావముచేత మనోహరములైనవానికి॥ ౧౫౦॥ సాకారశ్రేష్ఠుడు = దేహధారులలో శ్రేష్ఠుని - కృష్ణుని॥ ౧౫౧॥ ఝరీ = సెలయేటియొక్క. సారంగ - జింకలయొక్క. నద్ధ = నిక్కిన॥ ౧౫౨॥ అభ్రాభము = మేఘకాంతివంటి కాంతిగలది. అదభ్రము = అల్పముగానిది. అభ్రమము = భ్రాంతిలేనిది. అక్షో

ఉ. ఆ శరదిందుబింబసదృశానన నూతశరాసకోటిసం
కాశ రమేశు రాగరస కశ్మలగాత్రయు స్రస్తనేత్రయున్
పేశలబంధకైశికయు శీతిముదశ్రునిపాతముఖ్యచే
ష్టాళిబలత్వసక్తతనుకంపయు నై కనుగ్రుంపుదాల్చుచున్. ౧౫౩

తే. పృథులవిజ్ఞానరసపూర్ణభృగుశుకాది, భావనాదీక్షకలమంచుఁ బరిణమించు
జలజదళనేత్రుపాదాంబుజములు గేల, శీతవ్యాపితలోచన చేఁబట్టె.

క. కరకలితనిజపదాబ్జయు, విరళితరత్రపయు నై నసిసుబిబముఖిన్
వరసంభావితఁ జేసెన్, గరుణాగుణహరి శౌరి కన్నుల నానుచున్. ౧౫౫

సీ. తనుఁజూచి శిథిలబంధశిరోజమున సుఖ, యుక్తితనకు ముక్తకేశాహ్వయంబు
దయచేసి తత్ప్రార్థితములైన వరముల, కొసఁగి యుప్పసిగాపు టసురబుద్ధి
చిలుగుబ్బలాని తన్నేత్రరాజమునకు, నీశానదిక్కున నిరవుపఱచె
వెన్నుండు తనునది త్రివేపల్లలో రాక, లిఖ్యించు సాష్ట్యంగముఁ దలఁచి నగుచు

తే. దానికరములచేఁ బీడితంబులైన, నాం[illegible]శ శ్రీపాదపల్లవముల
నంగుళీమధ్యతలరేఖ లంటియుండు, గంగ ప్రవహించుచోటిచిహ్నంబులును బోలె.

క. ఆముక్తకేశదర్శన, మోమునికులసార్వభౌమ! యొసఁగు ననేక
శ్రీమూర్తిదానఫల మా, భామిని శ్రీమూర్తి గాఁగఁ బాటింపఁదగున్.

తే. అనుడు వేలుపుఁదాపసి యానుశీల, పుత్రి లేచందమున మోక్షమునకుఁ జనిరి
ప్రయుతనందనుఁ డెవ్వఁ డేపనికి నతఁడు, నృహరికృపఁ గాంచె ననఁబల్కనీ

క. మునివర! విను మత్యద్భుత, జనకచరిత లైన జనని చనినపిమ్మట [గిళ్ళేఁదు
త్తనయులు మురభిత్పదవ, త్తనయులు గురువాక్యకరణతత్పరబుద్ధిన్. ౧౬౦

భము = కలఁత లేనిది. అప్రతిమశోభనశోభి = ఈడులేని పద్మములచేత ప్రకాశించుచున్న. ఓజన్ = వి
మున॥ ౧౫౩॥ నూతశరాస = మన్మథులయొక్క. సంకాశున్ = పోలినవానిని. కశ్మల = మయిః
పడిన. స్రస్త = చలించిన. పేశలబంధకైశికయున్ = మృదులముగు వదులైన కొప్పుగలది. ముదశ్రు =
ఆనందబాష్పములయొక్క. నిపాత = పాటు. శబలత్వ = కలయికచే. సక్త = కూడిన. కంప = వెణుకు
గలది. గ్రుంపు = మాంద్యము॥ ౧౫౪॥ భావనాదీక్షకలమంచున్ = మనస్సులనెడి నదీనాపులందు. పరి
ణమించు = వికసించు. శీత = క్లిష్ట॥ ౧౫౫॥ విరళితత్రప = మిక్కిలి సొంపమైన సిగ్గుకలది. హరి =
మనోహరుఁడు॥ ౧౫౬॥ పసిగాపుటసురబుద్ధి = క్రూరులైన గొల్లపడుచుయొక్క గుబ్బలు =
స్తనములను. ఇరవుపఱిచెన్ = నిలిపెను॥ ౧౫౭॥ ౧౫౮। వేలుపుఁదాపసి = దేవముని॥ ౧౫౯
మురభిత్పదవత్తనయులు = కృష్ణుని పాదములవలన రక్షింపఁబడుచున్న కొడుకులుగలవారు॥ ౧౬౦

శా. భైమీతీర్థనివాసు రాసకుశలుం బద్మేక్షణుం జూడవ
స్వామిన్ సామజవత్సలుం గొలిచి యైశ్వర్యంబునం గొల్చి వా
రామీందర్ సకళత్రపుత్త్రముగ దివ్యస్మార్తవృత్తిస్థితిన్
గ్రామం బెక్కురి నాపురిన్ మఱియు నాబ్రహ్మర్షి పల్కన్ శిష్యుల్. ౧౬౧

ఉ. హాళి మనంబునం బెరుఁగి నాలయి బిడ్డయి బంటు పైద పై
మాలధనార్జనంబు నిలుముంగిలి పై గళితఘ్నదర్పతన్
వాలినవారి కెట్టు లపవర్గము భర్గ! ముకుందుఁ డిచ్చు నిం
కేల కలాస మేల జడ లేల కమండలు వేల? గండమాల్. ౧౬౨

కం. వారలటు గాక కారణపూరుషులై యట్టి సుతికి పుట్టుటకుఁ దగన్
జేరిరి గృహస్థులయ్యును సారసదళనయను మేని సాయుజ్యంబున్. ౧౬౩

వ. అనిన నాజగదీశ్వరుండు నాగమునీశ్వరునితో నిట్లనియె. ౧౬౪

ఉ. హారివిచార! నీ వనినయట్లు పురాకృతపుణ్యసంపదన్
వారల కావహిల్లె మునివల్లభ దుర్లభ మయ్యె నయ్యమ
త్ర్యారివిదారిమేనఁ గలయంగలపూనిక వారలేల? యు
వ్వారు గృహస్థధర్మనిరతవర్తులు వారలసామ్యముక్తియున్. ౧౬౫

సీ. పరిణీత యగునింతి ప్రతికూల గాదేని, తనయుండు తనయాజ్ఞ దాఁటఁడేని
నిజసహోదరులు వినీతులై మనిరేని, కోడ లోరుపు దక్కఁ గొనఁగదేని
కూఁతు రీలువునందుఁ గొదవచూపదయేని, ఋణము మనుపాతకం బెనయదేని
తేజోగరిమ పరాధీనతఁ జెడదేని, నిగ్రాంథకాలంబు నెఱయదేని

తే. న్యాయమున మొల్లముల పెల్లు డాయునేని, యతిథిసంతర్పణంబింట నమరునేని
సముచితాచారమును గొనసాగునేని, కలదె? గృహమేధిధర్మంబుకంటె మేలు.

అయుత-నియుత లనుమునికుమారుల చరిత్రము

కం. ఏనోహర మొక్కయుపాఖ్యానము గల దేనదర్థ మదియును వినినన్
మానివర! నీమనంబున నూనినజడ నుడుగు ననుచు నుగ్రుఁడు పలుకున్. ౧౬౭

రాసకుశలుం = రాసక్రీడయందు నేర్పుగలవానిని॥ ౧౬౧॥ హాళి = ఆసక్తి. పైద = పిల్ల. గళితఘ్నదర్పతన్ = గొంతానిన గర్వముచేత. వాలిన = అతిశయించిన. కలాసము = కృష్ణాజినము॥ ౧౬౨॥ ౧౬౩॥ ౧౬౪॥ హారివిచార = మనోజ్ఞమయిన విచారణకలవాఁడా. అవహిల్లెన్ = కలిగెను. అమత్ర్యారివిదారి = కృష్ణునియొక్క॥ ౧౬౫॥ పరిణీత = పెండ్లాడినది. వినతులు = అణఁకువగలవారు. ఈలువునందున్ = మంచినడవడియందు. మొల్లముల పెల్లు = ధనాధిక్యము—మేరలేనిధనము॥ ౧౬౬॥ ఏనోహరము = పాపములను హరించునది. జడను = ఆలస్యము-సంశయము. ఉగ్రుఁడు = శివుఁడు॥ ౧౬౭॥

తే. వింధ్య మమరాద్రిపోటికి వివిధతార
కములు మొలపూసలుగఁ బెరుఁగ మఱిఁ దలఁచె
నెన్నఁ డటమున్నుఁ గాశిలోనన్ను గొలిచి
ఘటజ మగుతేజ మింపొంగు నుటజమునను. ౧౬౮

వ. అస్తంభతపోధనభావవిజృంభితుం డగు నక్కుంభసంభవునకు నజస్రశుశ్రూషావికస్వరహృదయం బగు శిష్యసహస్రంబు గల దందుఁ బ్రయుతుం డనుముని తనయు లయుత నియుతు లనువార లప్పారికాంక్షికిం బ్రేమాస్పదు లయి యుండి రంతనొక్క కాలంబున నమ్మునిలోకపాకశాసనుండు నిజాంతర్గతంబున ని ట్లని వితర్కించు. ౧౬౯

శా. ఈ నా శిష్యులలోన వీ రిరువురున్ హృద్యానవద్యోదయ
జ్ఞానానూనవిచారవాగ్విభవతేజఃక్షాంతిశాంతిప్రథా
సానాథ్యంబునఁ గానిపించెదరు మత్సక్తాశయుల్ వీరి స
న్మానింపం దగుఁ బాణిపీడనవిధానశ్రీల వాలాయమున్. ౧౭౦

శా. వాసోనిగ్రహ మెన్న రాఁ గలియు నీర్వట్టున్ గణింప న్తలల్
మాసెంగా యన రంగముల్ బడలినం బాటింప రట్టుండనీ
యాసాయంబుగ నానిశాత్యయముగా నామ్నాయముల్ గ్రోల్చుచోఁ
నాసీనప్రచలాయితం బయిన లే దాహా! వితర్కింపఁగన్. ౧౭౧

క. వీరలకుఁ దగిన మగువల, ధారుణిఁ బొరయంగ లేర ధాతృతనయ లు
న్నారఁట సకరగ్రహణలు, గారఁట కొనివత్తు వారిఁ గమలజుచేతన్. ౧౭౨

వ. అని నిశ్చయించి యా సత్యవ్రతుండు సత్యలోకంబున కరిగి. ౧౭౩

ఉటజము = పర్ణశాల॥ ౧౬౮॥ అస్తంభ = నివారింపఁగూడని. అజస్ర = ఎడతెగని. వికస్వర = వికసించిన. పారికాంక్షికిన్ = మునికి. మునిలోకపాకశాసనుండు = మునుల సమూహములో శ్రేష్ఠుఁడు. అంతర్గతంబునన్ = మనసునందు. వితర్కించున్ = ఆలోచించెను॥ ౧౬౯॥ హృద్య = మనోహరము. అనవద్య = నింద్యము కానిదియునై. క్షాంతి = ఓర్పు. శాంతి = తిన్నఁదనము. ప్రథా = ప్రసిద్ధి. సానాథ్యంబునన్ = కూడికచేత. మత్సక్తాశయులు = నాయం దాసక్తమయినమనస్సు గలవారు. పాణిపీడనవిధానశ్రీలన్ = పెండ్లిచేయుటవలని సంపదలచేత. వాలాయమున్ = అవశ్యము॥ ౧౭౦॥ వాసోనిగ్రహము = వస్త్రములేమి. నీర్వట్టు = దప్పి. ఆసాయంబుగన్ = తెల్లవాఱినది మొదలు ప్రొద్దుగ్రుంకునంతవఱకును. అనిశాత్యయముగాన్ = ప్రొద్దుగ్రుంకినది మొదలు తెల్లవాఱు నంతవఱకు. ఆమ్నాయములు = వేదములు. గ్రోల్చుచోన్ = వల్లించునపుడును. ప్రచలాయితంబు = కూరుకుపాటు. ఆహా = ఔరా॥ ౧౭౧॥ సకరగ్రహణలు = పెండ్లియయినవారు॥

సీ. శశిరేఖఁ గైకొన్న సౌవర్ణగిరిఁబోలె, మినుకుఁజేడియఁ గోఁక మెఱయువాని
ననురేజ్యఁ బాటించు హాటకాద్రియుఁబోలె, నంచ చెంగటనుండ నలరువాని
శారదాభ్రము లంటు భూరిశైలముఁబోలెఁ, బెలుచుఁ గైసేఁతల వెలయువానిఁ
గకుబిభంబులమీఁదఁ గాంచనాగముఁబోలె, వెలితమ్మిగద్దియ వెలయువానిఁ

తే. బాడవు లన్నియుఁ దనయంగ పాదము వానిఁ, గడయు నడుమును మొదలు నేర్పడని
సచ్చిదానందకందమై హెచ్చువాని, సలునఁ గుంభితపాథోధి తెలచె నుతులఁ బ్రవాని

క. తెలచిన మొలచినకృపకుం, గలఁచినమదితోడ నానిఁ గమలజుఁ డగ్ర
స్థలిని నిలపి పలుకులపస, థళథళలుముఖప్రఘాణతలములఁ గొలయన్. ౧౪౪

సీ. హుంకారములు లేవె యుపపురందర హాస, ఇంద్రునకుఁ బాల్పడవుగాక
భ్రూభంగములు లేవె యాశైలవింధ్యగ, స్తంభనమునకు రావుగాక
చులుకాకృతులు లేవె జలరాశిని శ్శేష శోషణక్రీడకుఁ జొరవుగాక
జారరాఘ్నులు లేవె జటిలతాపి వాలాప్తి, తనుదాహమున నెగుడవుగాక

తే. నిష్ఠ నీమాడ్కి లోకప్రతిష్ఠగుఱిచి, దుష్టనిగ్రహశిష్టసంతుష్టి పేరుకు
రోమభీషణరేఖానిరూఢగాఢ, లీలఁ గ్రీడించు ప్రోడలు లేరుగాక. ౧౪౫

తే. భువనసంభవదుపసర్గనివహశాంతి, త్వన్ముఖంబునఁ జనఁ బెద్దతనముతోడ
నిందుధరుఁ డన హరి యన నే ననంగఁ, బ్రోవుగంటిమి మిత్రావరుణకుమార!

సీ. అని యాదరించి యమ్మునివచ్చుటకు బ్రహ్మ, జనముఁ దద్విశదోక్తసరణిఁ దెలిసి
యీవర్థి యగుటకు నిగి యెంతి యని శత్రా, నందుఁగను మున్నొక్కనాఁడు నిఖిల
యువతిసృష్టికి నెక్కుడవుగాక యని తన, యాత్మ నిర్మించి గాయత్రి యనియు
సావిత్రి యనియుఁ బ్రశస్తనామము లిడ్డ, కూతుఁల నోసఁగ గైకొని యతండు

తే. వారినటదెచ్చితనకూర్చువారిఁ గూర్చి, యయుతనియుతులకెఱిఁగింప నందు నయు
తుఁ, డొల్లడయ్యె నిజోద్యోగ మొల్లమన్న, నియుతునకుఁ బెండ్లి సేసెఁ గన్నియలదోయి.

౧౪౨॥ ౧౪౩॥ సౌవర్ణగిరి = మేరుపర్వతము. మినుకుఁజేడియన్ = సరస్వతిని. అనురజ్యన్ = శుక్రుని. చెంగటన్ = సమీపమునందు. కైసేతలన్ = అలంకారములచేత. కకుబిభంబులన్ = దిగ్గజములు. వెలి = తెల్లని. గద్దియన్ = సింహాసనమునందు. పాడవులు = రూపములు—ప్రాణులదేహములు. పాదము = పుట్టు. కందము = మూలము. చులుకితపాథోధి = పుడిసిటఁబట్టిన. సముద్రముగలవాఁడు = అగస్త్యుఁడు. తెలచెన్ = సంతోషపెట్టెను॥ ౧౪౪॥ అగ్రస్థలిన్ = ఎదుటి ప్రదేశమునందు. ప్రఘాణతలములన్ = తలవాకిటి ముందరిగదులందు. పొలయన్ = వర్తింపఁగా॥ ౧౪౫॥ భంగములు = భామములు. స్తంభమునకున్ = నిలుపుటకు. చులుక = పుడిసిటియొక్క. జటితాపి = ఋషులను తపింపఁజేయువాఁడైన. ప్రోడలు = నేర్పరులు॥ ౧౪౬॥ ఉపసర్గ = ఉత్పాత

క. తనయాజ్ఞ గూడ శతధృతి, తనయామణిఁ గైకొనని హతనయాశయునిన్
మును చుట్టు పెడల నడిచెను, ముని కనలి కఠోరవర్ణముగఁ బలుకొలయన్.

సీ. కుటిలాలకములు చీఁకటిప్రోగులగు నైనఁ, జిచ్చంద్రికాఢ్యముల్ చిత్తగతులు
మధురోష్ఠములు రాగమహితంబులగు నైన, భావముల్ వైరాగ్యబంభరములు
గురుకుచంబులు గర్వభరితంబు లగు నైన, హతదుర్వికారంబు లాశయంబు
లలవోక నడలు మాంద్యమయంబులగు నైన, నంతరఙ్గములు బోధాస్పదములు
తే. పొగరుజూపులు చపలంబులగున దైన, నిండుమనములు మిక్కిలి నిశ్చలంబు
లవుర! వీరల కన నొప్పు నతివలందు, నిలిపె సమబుద్ధిప్రియమూని నియుతమాని.

క. ఈతఁ డిటు లుండ మునుపటి, యాతఁడు హృల్లగ్నగురుకృతానాదరుఁ డై
శీతనగసవిధవసుధకు. నేతెంచె మనోగతమున నిటు లూహించెన్. ౧౫౧

చ. చిలుకలు కమ్మఁదెమ్మెరలు శీతమయూఖుఁడు తేఁటు లాదిగాఁ
గల ననవిల్తుసాధననికాయము వేలముపట్టు లంగనా
కుల మటు గాన దాని విడఁగొట్టక తృట్టెకదొట్ట వీతరా
గుల మని విఱ్ఱవీగెదరు గొందఱు బోడలు నానగండ లై. ౧౫౨

క. జడలఁట చుట్టం గట్టం, గడవసమఁట మేనఁ గప్పఁ గాషాయ మఁటే
యడవుల నవయుతపస్వికిఁ, గడుసౌఖ్యమె కోరు సతికిఁ గలయిక తగునే? ౧౫౩

సీ. ఉర్వీధరము లెక్కియుఱుక నే కుచకుంభ, యుగ మెల్లఁ గాక తా నుఱుకుమనిన
వాడికైదువులపై వ్రాలనే నిడుచూపు, వా లొల్లఁగాక తా వ్రాలు మనిన
మున్నీటసుడి వడి మునుఁగనే నతనాభిఁ, గన నొల్లగాక తా మునుఁగుమనిన
బెడఁగారు కాలహిఁదొడుకనే నూగారు, తొడుసొల్లఁగాక తాఁదొడుకుమనినఁ
తే. జెప్పి గురుఁ డేమి పనిచినఁ జేయలేనె?, కావె తనసొమ్ము మామక కాయకర్మ
గతులు మొత్తోయనంగ లింగంబుగట్టు, జంగమన నంగనలఁ గూర్పఁజనదుగాక.

ములరొయిక్క. చనన్ = జరగఁగా॥ ౧౪౪॥ ఎంత = ఎంతమాత్రము. కూర్చు = ప్రియమైన॥ ౧౪౫॥ శతధృతి = బ్రహ్మ. హతనయాశయునిన్ = కొట్టఁబడిననీతికి ఉనికిపట్టయినవానిని. చట్టున్ = శిష్యుని. కనలి = కోపించి. కఠోర = కఠినమయిన॥ ౧౪౯॥ చిచ్చంద్రికాఢ్యములు = జ్ఞానమనెడి వెన్నెలలు గలవి. అలవోక = ఒయ్యారమైన. బోధ = తెలివి. పొగరు = వాఁడియైన॥ ౧౫౦॥ హృల్లగ్న = మనసు నందుఁబొందిన. సవిధ = సమీపపు. మనోగతమునన్ = మనసునందు॥ ౧౫౧॥ కమ్మనిదెమ్మెరలు = పరిమళముతోడి చల్లగాలి. ననవిల్తు = మన్మథుని. వేలముపట్టులు = శిబిరస్థానములు. తృట్టు = ఆశ. ఎకదొట్టన్ = ఎచ్చుగా. నానగండలు = సిగ్గులేనివారు॥ ౧౫౨॥ కడవసము = తోలు - కృష్ణాజినము. నవయు = కృశించు. కలయిక = చేరిక॥ ౧౫౩॥ బెడఁగారు = అందగించు. తొడుకనే = పట్టనా.

ఆ. నెయ్యుఁ డట్టిపనికి నియతుఁడ తగుఁగాక, గృహితకంటె వేఱు కీడుగలదె?
గురుహితంబు నూఁది యురిఁబడ నేనోప, నను మె బ్రహ్మగర్వ మయుతుఁడొంది.

మ. సుముఖాంతఃకరణంబు మత్సరము నౌత్సుక్యంబునుం బాపి ధా
తమణీదర్పణరీతిఁ బెన్నుగఁ దదంతర్లగ్నమై యోగిత
త్త్వము దీపింపఁ దపం బొనర్చు జటిలవ్యాఘ్రుం బనాఘ్రాతపు
ష్పముచందం బగు మేన నూన నియమభ్రాష్ట్రాగ్నిఁ దగ్గించుచున్. ౧౮౫

క. సర్వాతిరిక్తధృతి యగు, నుర్వీసురసార్వభౌముమున్ద్రతపమునం
బర్వె భయజ్వరదాహము, ఖర్వేద్ధతి నిఖిలభువనగర్భములందున్. ౧౮౬

క. మినుమినుకుమినుకుమనియెన్, పెనుమినుకులబరణి ధరణి బిట్ట[illegible]
వననిధులు విరిసె గురిసెన్, గగనగగన ఘనము నిప్పుకలు గుప్పలుగన్.

ఉ. అత్తఱి నిప్పుగ్రొక్కినటు తాదలఁ దేల్గొనినట్లు లావయు
వ్వెత్తుగఁ ద్రావినట్లు విబుధేశుఁడు మాణవకోగ్రనిష్ఠకున్
జిత్తమునం దపించి యతిశీఘ్రగతిన్ క్షితి కేఁగుదెంచెఁ ద
ద్వృత్తము మానిపింతు నని వృద్ధమహీసురవేషధారి యై. ౧౮౮

సీ. జీర్ణైణకృత్తివేష్టితశాస్త్రశబళికా, వారపేటిక యొక్కవటువు పూనఁ
గంబళకట బ్రుసీ కషాయ కరకంబు, లొక్క యంతేవాసి యుద్వహింప
నామ్లికాఫలసార యవసక్తుతండుల, నూపాదు లొక్కశిష్యుండు మోవ
సమిదాజ్యపూరకీచకకుచస్రుక్స్రువ,చయ మొక్కఛాత్రుండు సంగ్రహింపఁ

తే. తలుగుదామెనఁ బెనఁచినగళముతోడ, జంట వెన్నాడు క్రేపుతోఁ జాల నలసి
నడచుధేనువు నొకచిన్నవడుగు రొప్ప, నయుతు నాశ్రమవాట మయ్యతిథి జూసి.

తోడుసు = తగులు॥ ౧౮౪॥ నెయ్యుఁడు = మిత్రుడు. గృహిత - గృహస్థత్వము॥ ౧౮౫॥ ఔత్సుక్యము = తమకము. అంతర్లగ్నము = లోపలనాటినది. జటిలవ్యాఘ్రుంబున్ = ఋషిశ్రేష్ఠుని. భ్రాష్ట్రాగ్నిన్ = వేఁపుడుమంగలపునిప్పుచేత॥ ౧౮౬॥ అతిరిక్తము = మీఱినది॥ ౧౮౭॥ పెనుమినుకులబరణి = సూర్యుఁడు. విరిసెన్ = పొంగెను॥ ౧౮౮॥ తేల్గొనినట్టులు = తేలుకుట్టినట్లు. ఉవ్వెత్తుగన్ = మిగులులేకుండ - అధికముగా. మాణవక = బ్రహ్మచారియొక్క. వృత్తము = వ్యాపారము॥ ౧౮౯॥ జీర్ణైణకృత్తివేష్టిత = ప్రాఁతకృష్ణాజినముచేత చుట్టఁబడిన. శబళికా = నానావర్ణమయిన. బ్రుసి = యతులయాసనము. కరకంబు = కమండలువు. అంతేవాసి = శిష్యుఁడు. ఉద్వహింపన్ = మోవఁగా. సక్తు = పిండి. కీచకకుచ = వెదురుపోల. స్రుక్స్రువచయము = హోమము వేల్చుకొయ్యగరిఁటెల సమూహము. ఛాత్రుండు = శిష్యుఁడు. తలుగు = పలుపు. వెన్నాడు = వెంబడించు. క్రేపుతోన్ = దూడతో. వడుగు = బ్రహ్మచారి. రొప్పన్ = తోలఁగా॥ ౧౯౦॥ గృహమేధిని = ఇల్లాలు. పట్టు = చోటు. జర =

క. శిరసు వడంకఁగఁ దెల్లగ, నరసిన గృహమేధినియును నడచెం దదంగం
బిరవుకొని పట్టు చాలక, జర కొంత వినిర్గమించి చనుదెంచుక్రియన్. ౧౯౧

వ. ఇట్లు కుహనాహితాగ్నియుఁ దైర్థికవేషాభినయనిపుణుండు నగు నాఖండలుండు తపఃప్రభావతరంగితం బగు తదాశ్రమంబునఁ బటకుటికామండపమధ్యంబున నధ్యాసించి మాధ్యాహ్నికక్రియాచరణానంతరంబునం బ్రాణాగ్నిహోత్రప్రీణనంబు ననుసంధించి యతిస్నిగ్ధవర్ణముగ్ధాకృతియుఁ జతురపదవిన్యాసధన్యాసికయు నై కవికవితయుంబోలె నున్న హోమధేనువునకుఁ బధశ్రమంబు నోసరించుచు నుచితగతి నొక్కించుక తడవు విశ్రమించి సచ్ఛాత్రుం డై మెత్తమెత్తన చని యెండకండక్రొవ్వు దఱుఁగు నత్తఱి సరిత్తీరంబునకు సాయంసంధ్యాసముపాసనార్థంబు నిర్గమింప నుద్యుక్తుం డై ముక్తసమాధి యగు నయుతునికడకుం జనుటయు నతం డతనికి నాతిథేయంబు ప్రియంబున నాచరించి సుఖాసీనుఁ గావించి యాగమనకారణం బడుగుటయుఁ గృత్రిమముని ధాత్రీసురపుత్త్రున కిట్లనియె. ౧౯౨

చ. అమృతభుగాస్పదంబు విశదాప్సరమున్ నవపారిజాతము
ఖ్యమహీజరాజిరాజిత మసంతఫలాయతనంబు నిత్యర
మ్యము నగు నాకయాశ్రమము హైమనగోపరిసీమ నుల్లసి
ల్లు మదధివాస మై మదము లోభము క్రోధము మొల్వ దచ్చటన్. ౧౯౩

క. శ్రీసుఖులు సుగుణరత్నావాసులు సమవర్తనప్రవర్తులు నయ్యున్
నాసరివారలు గని మనఁగా సుఖ నై యే నొనర్తుఁ గాఁపుర మచటన్.

తే. అఖిలధర్మంబులందుఁ గార్హస్థ్య మెన్న, నుత్కటం బని తన్నిష్ఠ నొప్పు గలిగి
జగతిఁ దీర్థాచరణబుద్ధి సంచరింతు, ధ్రువతపోగామి! యామేను ధ్రువముగామి.

ఉ. కంచి భజించి శేషగిరిఁ గన్గొని యాదిము రంగధాముఁ గీ
ర్తించి ప్రయాగమాధవు నుతించి గయాప్రియు శ్రీగదాధరున్

ముసలితనము. వినిర్గమించి = బయలువెడలి॥ ౧౯౧॥ కుహనాహితాగ్ని = కపటగృహస్థుఁడు. తైర్థిక = తీర్థయాత్రచేయువానిదైన. తరంగితము = అతిశయించినది. పటకుటికామండప మధ్యంబునన్ = గుడారపు నడిమిప్రదేశమునందు. అధ్యాసించి = కూర్చుండి. ప్రీణనంబు = తృప్తిని. ధన్యాసిక = ధన్యత్వముగలది. ఓసరించుచున్ = తొలఁగించుచు॥ ౧౯౨॥ అమృతభుక్ = దేవత. విశదాప్సరము = తేటనీళ్ల సరస్సులుగలది - పరిశుద్ధలయిన యప్సరస్త్రీలుగలది. ఆయతనము = ఇల్లు॥ ౧౯౩॥ ౧౯౪॥ ఉత్కటము = హెచ్చైనది॥ ౧౯౫॥ ఆదిమున్ = మొదటివానిని. [illegible] = జగన్నాథుని॥

గాంచి కరిద్విషన్నగశిఖరమణికిఁ బ్రణమిల్లి వార్ధి నే
తెంచినకొయ్యవేల్పుఁ గని చిక్కులతీర్థము లెల్ల నాడుచున్. ౧౯౬

ఉత్సాహ. వచ్చివచ్చి శిల్పకంబునందుఁ దియ్యదనంబు గాంచువానిఁ గ
న్నిచ్చవచ్చు గ్రిక్కుకాయ నెంచి మ్రోఁగువాని మో
విచ్చునట్టు గంటివాని నింట వెన్నమ్రుచ్చు న
ప్పుచ్చవిల్తుఁ గన్నతండ్రిఁ గొంగుసరిగపిట్టలున్. ౧౯౭

వ. వినియద్దేవాదిదేవుఁ డేవిధంబున జనుఁడైన ప్రియుఁడై యేసరిచ్ఛదంబుగా నేఁగు దెంచితి నీదెవ్వఁడ? స్వప్నంబున నీ దర్శనంబు లెవ్వరికిం బడుత పంకా చరించెదు? వాదింపకుమని వచించిన వంశీ! యీశరీరసాధనంబునకు నాధారంబు బగు నీ హృదయమం దుండి యుప్పొంగి మాటిమాటికి నోరు వోర్కుదున్నయది యున్నయట్లని పలుకు నియ్యెడ వడువు వేఁడెను. ౧౯౮

క. ప్రాయమునఁ [illegible], [illegible] గత
స్మయ! విస్మయావహ [illegible] వెలుఁగు కలశజన్మసిత శిష్యగణిన్. ౧౯౯

క. కులశిఖరినిభుఁడు తనకుం, గలశిష్యులలోన నెల్ల గౌరవ మారఁ
గలశీసుతుఁ డండు కరుణా,కలితేక్షణదృష్టిఁ బెరయఁగా మముఁ జూచున్. ౨౦౦

ఉ. దాతయు దైవమున్ గురుఁడు దల్లియుఁ దండ్రియు నైన యుభేద్యవి
ద్యాతిశయంబు రాఁజొనిపి యమ్ముని మున్నొకనాఁడు ధాతృసం
జాతల సప్తస్వరాస్యజలజాతల జాతలతాంగితసాయక
ద్యోతల నొక్కయిద్దఱకు దెలోదరులన్ మముఁ జూచి యిట్లనున్. ౨౦౧

క. మీ కని కొని తెచ్చితి నా, శ్రీశారదను వేఁడి యుప్పలినయందల మీ
లోకుట్టులారా! పాణి,స్వీకృతి జ్యేష్ఠానుపూర్విఁ జేకొను డనుచున్. ౨౦౨

క. అవగుణగణశేవధు లగు,ధవళాక్షులకేడు దలఁచి దారాదరణ
వ్యవహృతికి మాఱుమొగమిడి,యపుడుగాదనికొన్ని మాటలాడితి నతనిన్. ౨౦౩

క. ఆడినఁ గూడినకినుకన్, వీడిన జడముడియుఁ బొమలు వెడలెడిచూపుల్
పోఁడిమిగొను నిట్టూర్పులు,వాడినచందమును మేనవడియుఁ జెమటనై. ౨౦౪

౧౯౬॥ పచ్చవిల్తుకన్ = మన్మథుని॥ ౧౯౭॥ సపరిచ్ఛదంబుగాన్ = పరిజనముతోఁగూడ. సాధంబునకున్ = తీర్చుటకు. వడువు = వడుగు-బ్రహ్మచారి॥ ౧౯౮॥ గతస్మయ = పోయినగర్వముగలవాఁడా॥ ౧౯౯॥ గాగవము = ప్రేమము. బెరయఁగాన్ = వ్యాపింపఁగా॥ ౨౦౦॥ ధాతృసంజాతలన్ = బ్రహ్మకొమార్తెలను. ద్యోతలన్ = తోఁచింపువారిని॥ ౨౦౧॥ ౨౦౨॥ శేవధులు = నిధులు.

క. శపియింపఁగఁ దలచియు న, త్తపసి యుపేక్షఁ గఱవఁదలఁచి తానెయుడుగు పా
ముపగిది శిఖ విడినంతనె, విపులామరవిపులకోపవిషముం దిరుగన్. ౨౦౫

క. నను వెడల నడిచి నాతమ్మునికి వివాహం బొనర్చె ముని కనకవిభా
జనకతనుద్యుతివిభవల, వనరుహాభవమానసోద్భవల నా కవలన్. ౨౦౬

క. సలసల మను కలశజువె, గ్గలపుంగినుక యనునెసటఁ గలవడి వడి నా
దలయంటి చూచుకొని నే, నిలువెడలితి నాటఁ గంబ యెత్తిన తిన్. ౨౦౭

తే. విషనిభంబు లైన విషయాభిలాషంబు లెల్లఁ జెల్లఁబెట్టి యేను బ్రహ్మ
చర్యధుర్యవృత్తి సవరించుచున్నాఁడ, నుగ్రతపము నొంది మొందఁగోర్కి.

క. అనుడు దరహాసగసమునఁ, దనరారవదరగ్ర్యధుండు తాదణ్యము నై
కొన మందాందోళనమేళనమునఁ, శిర మమర మాయలాఁ డిట్లనియెన్.

చ. ప్రయుతుఁడు మత్సఖుం డతనిప్రాభవముల్ భవముల్ సుధీజన
ప్రియజనకంబు లాగుణగరిష్ఠుని జ్యేష్ఠతనూజుఁ డౌట మ
న్నయనయుగంబు హర్షసుధ నాని నినుం గనుఁగొన్న సాధుజో
ధయుత! భవద్విరుద్ధచరితంబు శ్రవఃపుటనూచి యయ్యెడున్. ౨౧౦

మ. కులధర్మం బెడలించి, శ్రీగురువునకున్ గోపంబు పుట్టించి మి
త్రుల సౌభ్రాత్రనివాసదేశముల నీ తోఁబుట్టులం బాసి ని
శ్చలతన్ బ్రేలెడ పుట్టిగట్టుకొని దుస్సాధంబునుమ్మా స్మర
జ్వలనజ్వాలిక సోఁకనీక నిలుపన్ జ్ఞానామృతస్యందమున్. ౨౧౧

చ. చలనవిహీనవృత్తి నడిసన్న పరాశరుఁ డాడ నైనయు
య్యల యన రాయివంటిహృదయంబులు నీరుగఁ జేయుబోయ పూ
నిలుతున కెంతదొడ్డపని వెన్నెల బిట్టని కాసినంతలో
లలన కరంగి పొంగుపసిబాలురచిత్తము మెత్తచేయఁగన్. ౨౧౨

వ్యవహృతి=వ్యవహారము॥ ౨౦౩॥ చెమరు = చెమట॥ ౨౦౪॥ ౨౦౫॥ విభాజనక = కాంతిని పుట్టించుచున్న. కవలన్ = అమడలను॥ ౨౦౬॥ వెగ్గలపుంగినుక = అధికకోపము. ఎత్తిన = వచ్చిన॥ ౨౦౭॥ సవరించుచున్నాఁడన్ = జరుపుచున్నాను॥ ౨౦౮॥ జరల్ = ముగిసిన. మంద = మెల్లని. ఆందోళన=ఊఁగించుటతోడి. మేళనమునన్ = కూడికతో. మాయలాఁడు = మాయకాఁడు॥ ౨౦౯॥ హర్షసుధనానెన్ = సంతోషామృతము ననుభవించెను. శ్రవఃపుట = దొప్పలవంటిచెవులను. నూచి = నూది॥ ౨౧౦॥ ఎడలించి = తొలఁగించి. దుస్సాధంబు = సాధింపరానిది. స్మరజ్వలనజ్వాలిక = మన్మథాగ్నిజ్వాల. స్యందమున్ = ధారను॥ ౨౧౧॥ నడిసన్న = నిందింపగ ని॥ ౨౧౨॥ చేలదొత్తితి =

మ. లలితాగారవిహారులై మణిమయాలంకారులై శీలవ
ల్లలనాలాలితులై యమూల్యమృదుచేలజ్యోతిరాకారులై
కలమాన్నప్రియులై సుగంధధరులై కందర్పునింబోని భూ
తలనాకుల్ జనకాహ గాఁ గిరికి తా తత్తాదృగానందమున్. ౨౧౩

మ. కలలో వార్తలు విప్పిచెప్పఁగ క్రియల్ గాథాపురాణార్థముల్
దెలుపన్ నేర్తురుగాని నేరరుసుమీ తీవ్రవ్రతాచారశు
ష్కులులై యుండెడు ముండధారులు సుమీ స్త్రీల్ ప్రియఁగాఁ జెంతజే
యలకజ్జాయముతోయ మింత వదరం గా పరిష్వంగముల్. ౨౧౪

మ. వరసారస్వతపట్టభద్రులు కవుల్ వర్ణించి వర్ణింపఁగాఁ
సర సావంతయుఁ గాన లేరు గాదయోషావిభ్రమాంభోధికిన్
విరసాంతఃకరణుండనై యెటులుగా నిందించఁగా యుద్ధ్యతి
త్సరసాకారము దారమన్మథకళాసర్వస్వశృంగారమున్. ౨౧౫

సీ. కీలారమువనుండి పాలింటి కేతేర బహుధాన్యములు చేలఁ బండియొరగ
నెడనెడఁ బెండ్లిండ్లు వడుగులు పోడమఁగ్రి, తుష్టులై యర్థించు నర్థులలర
బరిచారకాకోటి పనిపాటు వాటింపఁ, బుట్టంపుసందడి నెట్టుకొనఁగ
గ్రామ మెంతయు నిజప్రాభవంబున మన, సత్యనిష్ఠుఁడ నన్ను సాక్షిగోర

తే. నిత్యనైమిత్తికములు నిర్ణిద్రబుద్ధి, నాచరించుచు హరిభక్త మాత్మభార్య
భక్తినిడ భుక్తిగొనుచున్కి ముక్తిగాని, నిహారవగితి జాతివంతిగితయుఁ గాదు.

క. అని తను సీక్రియబోధించిన జరఠతపస్వి పలుకు లెఁజిత్తాభోగం
బునఁ బెనఁగనీక ప్రియుతుని, తనయుఁడు తన యిమ్ముఁ గుబిగి వదల కిట్లనియెన్.

ఉ. పుక్కిటిరోవరిం జదువుపుత్తడి హత్తిన పెద్దనైన మీ
రొక్కొకవేళఁ బాటవము నొందమిఁ బెందిసఁ జిక్కఁబెట్టు వా

వస్త్రములచేత ప్రకాశింపఁజేయఁబడిన. కలమాన్న = వరియన్నమునందు. తత్తాదృక్ = దానికిఁ దగిన॥ ౨౧౩॥ శష్కులులు = చక్కిలములు - కృశించినవారు. ముండధారులు = ఏకదండిసన్న్యాసులు. తోయము = విధము. పరిష్వంగములు = ఆలింగనములు॥ ౨౧౪॥ సారస్వతపట్టభద్రులు = విద్యలందు రాజులు. ఉదార = గొప్పవాఁడైన. కళా = విద్య॥ ౨౧౫॥ కీలారము = మంద. అర్థులు = యాచకులు. అలరన్ = సంతోషింపఁగా. ప్రాభవంబునన్ = ప్రభుత్వముచేత. నిర్ణిద్ర = పరాకులేని॥ ౨౧౬॥ జరఠతపస్వి = ముసలిముని. చిత్తాభోగంబునన్ = మనోవృత్తియందు॥ ౨౧౭॥ పుక్కిటి = ఉప్పరిగ. చదువుపుత్తడి = సరస్వతి. (పుత్తడి = కీలుబొమ్మ) పెడఁకి = తప్పి॥ ౨౧౮॥ బహిష్కారము =

రక్కట యొక్కటన్ బెడఁకి యాడినఁ గీడన నెవ్వఁ డోర్వుఁ జే
రుక్కున నేలు నిక్కు చన నొక్కఁడు వంకలు నొక్క శక్తుఁడే? ౨౧౮

క. నిష్కారణముగఁ దన్నుఁ బ,హిష్కారము నొంద జేయు నిల్వాలవైరిన్
శుష్కీభూతకరుణహృ,త్పుష్కరుఁ డితఁ డనఁగ నన్ను దూఱం దగునే? ౨౧౯

క. మమకారదూరునకు మి,త్రములుఁ గళత్రములు నన్నదమ్ములు ననుబం
ధముల పరిష్వంగము ధ,ర్మమె మైకొన మఱఁగు సగము మైలయు సగమే.

తే. గాఢవిజ్ఞానమయమనోగూఢ మైన, నిర్మమునిధైర్య మతనుండు నేరఁడుగొన
దానధారాకరాళకాంతారదంతి, కుంభముక్తాహరణ మొనగూడు నెట్లు? ౨౨౧

క. అకుటిలగుణవాసనతో,న కలిగి మరువంపులేఁగొనయు బోలినశ్రీ
శుకు నెన్న రేమి? సారె జ,నకు నెంతురు పరముఖోపనతవిజ్ఞానున్. ౨౨౨

చ. మునిజనభాగధేయ మగుమోక్షము పక్షము లేకపల్కు నీ
వనఘవిచార! సారె గొనియాడెదు బూడిదబొట్టువోని యీ
చెనఁటిగృహస్థధర్మ మది చిమ్మట సింగమె? గాజు రత్నమే?
కనకశలాటుకాధమము కల్పఫలంబె? చలంబు లేటికిన్. ౨౨౩

ఉ. సంపదచేత గాని కొనసాగవు సువ్వె గృహస్థధర్మముల్
సంపద పూర్వజన్మవికసత్సుకృతంబునఁ గాని చేర దా
సంపద చేరియున్ స్మరవశంవదుఁ జేయు మహాత్మునేనియున్
జంపకు నన్నుఁగన్నుసిమి చంపుదు ముంపుదు బోధగాధలన్. ౨౨౪

శా. కందర్పాస్త్రము లంచు నంచితతటీకాండంబు లంచున్ సుధా
మందస్యందము లంచుఁ గాంచనలతామత్తల్లు లంచున్ సుధీ
బృందంబుల్ ధ్వనినిందలం దెగడు నీబింబోష్ఠులం దెల్ల నా
నందాభాసమె కాక భాసితచిదానందంబు పెంపొందునే? ౨౨౫

చ. కురులసిరుల్ మెఱుంగుఁజనుగుబ్బలనిబ్బరముల్ మొగంబువి
స్ఫురణము లింద్రనీలమణిభూధరశృంగకురంగలాంఛనా

వెలి. హృత్పుష్కరుఁడు = మనఃకమలము గలవాఁడు॥ ౨౧౯॥ పరిష్వంగము = చేరిక. మైకొనన్ = ఒప్పుకొన॥ ౨౨౦॥ నిర్మముని = మమకారము లేనివానియొక్క. కరాళ = భయంకరమైన॥ ౨౨౧॥ ఉపనత = పొందఁబడిన॥ ౨౨౨॥ భాగధేయము = భాగ్యము. చెనఁటి = వ్యర్థమయిన॥ ౨౨౩॥ ఉసిమి = పులిమి—కప్పి. ముంపుదు = ముంచునట్టి॥ ౨౨౪॥ తటీకాండంబులు = మెఱుపుల సమూహములు. స్యందములు = ధారలు. మత్తల్లులు = శ్రేష్ఠములు. తెగడు = నిందించు॥

దరిపితోగ్రపుష్టిఁ బూ వేదవు కాంసవంశసితాంశు ! త్వద్దరా
భరమున వచ్చు తెల్పుఁ బనుపాటు వళీవలనంబు నుండఁగన్. ౨౨౬

క. కుల మెల్ల గోత్ర మెల్లన్, గలకంగల నొల్ల నొల్లఁ గిలుములు బాధా
నలహుతమర్భవబాధా, నలమతి నైష్ఠికంగ నొక్కఁగాఁడుచే ననుచున్. ౨౨౭

క. ఒకరికిఁ బగియఁబడింటికి, నొకనయ్యలును గాగఁ దనరఁగ ముస్తులకుఁ జలిం
పక నొగువు వసపువృథని,ష్ఠకు లొఱఁగు పాలుకుఁ గంటఁగొంయుడు ననుక న.

సీ. పందకుఁ గోటు లోభగ్రస్తులకుఁ జేఁగి, బోటుకుఁ గిరుణ వ్రుంసమునకు
నంగనాసుఖము నెఱింగించు తెఱఁగియ్యె, నంబుద్ధి నీయందు నాటకునికి
నెఱులై నఁగమ్ము నీ విరివోలు నినివోలఁదనిఁ తెల్పఁ బెలియునే యసదుఁ బోడువ
నిమ్నాభిముఖ మైననీటి నవ్వాఁ గోర్పుఁ, బ్రిప్పిగొప్పగుచోటఁ దిరుగఁ జేయ

తే. నలమి గుడిబ్రింగువానిఁ దలుపు లప్పు, నచులుగాఁ గనఁగనె యుగస్వామునిపనువు
మీఱి యాగ కిపర్చున మిన్నుముట్టు, సిగతిమీఁది నాసహాయ మెంత పాటి ?

ఉ. వ్యాసనుతా దులం దలఁచి వాసికిమంగలకత్తి బ్రింగె దా
సాసల నట్టు చాఁచె దదె యందనిపంటికి చాంచిలోన కై
లాసముఁ జేరఁ జూచెదు చలం బగిరోయి ? ఫలం బటంచు నా
భూసురుఁ డీసువెంచి మునిపుత్రికిఁ జాసి గోలంగి వెండియున్. ౨౩౦

తే. కామధేనుసుఖంబునఁ గాగ్యుసిద్ధి, బనయు పొంహించి మాయలువన్ని దనియె
విను మునిశ్రేష్ఠ ! యపయుగామి మహారిఁగనినఁ దలయేర్చుఁగాద యూఖ్యలునకు.

సీ. ఉద్యానసుద్ధానసమయ స్వగి మాంగ్రోవ, శిష్ట చేతిస్సారదష్టదిగ్భ
త్రుతికృదుగ్రధ్వాంక్షతతినివారణవిధా, స్వాసిరాణపాలాగ్రదండవిహితి
నాదృతాధశ్శయనారంభవిస్రంభ, గళకంబళాభోగఁ గాలిరాత్రి
నేకపార్శ్వస్థితిస్వీకారనిర్భగ్న చరమోరుకరశల్య సాంద్రబాష్ప

తే. దుగ్ధసేవాసమాయుశోధముగ్ధవత్స, పీడితాపీనపర్యంతపృథులదామ
వేష్టితగ్రీవ నట చూచె విప్రుఁ డొక్క, యర్జుని నిజోటజప్రఘాణాంతరమున.

౨౨౬॥ నిబ్బరము = బిగువుఁబు వళీవలనంబు = (ముఖము) ముడతలు పడుటయును॥ ౨౨౭॥ బాధానలహుతి = నిషేధములను అగ్నిచే దగ్ధము చేయఁబడిన॥ ౨౨౮॥౨౨౯॥ పంద = పిఱికి. పోటు = యుద్ధము. ఈగి = దానము. అసదుఁబోడువ = అల్పదుష్టుఁడు. నిమ్నాభిముఖము = పల్లమునకుదిగినది. పనుపు = ఆజ్ఞ. ఇగుర్పనక = చిగిరింపుటయందు — మొలకె త్తినప్పుడే॥ ౨౨౯॥ ౨౩౦॥ తలయేర్చుచు = తలనొచ్చును॥ ౨౩౧॥ ఉద్ధాన = లేచుటకు. దష్ట = కఱచిన. త్రుతికృత్ = గాయముచేయుచున్న. ధ్వాంక్ష = కాకుల

క. చూచి యిది యుల్ల మొన్నటి, వాచంయము వేల్మిగిడ్డి వడు వొందెడు నీ
నైచికికి నెట్లొకో యీ, నీచత వాటిల్లె నిన్న నేఁటనె యనుచున్, ౨౩౩

చ. మతిఁ గృప గ్రమ్మ బాడబకుమారశిరోమణి యుద్ధరించె భూ
పతితఁ దపస్వి రోహిణి నపాయపరంపరఁ బాచి సాఁకి యూ
ర్జితబలఁ జేయఁగాఁ దలఁచి శిష్టహితుం గలికాలజాతదు
స్థితఁ బహుధర్మదేవత శతచ్ఛదలోచనుఁ డెత్తుకైవడిన్, ౨౩౪

క. పడఁబడఁ బాఱుచు గడగడ, వడఁకుచు మొదవింత నిలిచె వనజాక్షుఁడు మున్
వెడలింపఁగ జలనిధి వెలు, వడి యించుక దెలియు పుడమిపడఁతియుఁబోలెన్.

చ. పదములకొంకు వోఁ బసిఁ బ్రక్కల సుక్కడలించి దంశవం
శదమనవృత్తి నింపొసఁగి సాస్న నఖంబుల దువ్వి నెత్తురుల్
చిదికెడు గండ్ల భూరజము చిల్కి ముఖస్థతృణంబు ద్రోచి య
మ్మొదవు మృదుక్రియన్ నడపి ముంగిటఁ బందిటిరాటఁ గట్టుచున్. ౨౩౬

క. చేతోజహాయచ్ఛాయా, పాతాసహమైన మంచిపచ్చికయు విని
ర్ధాతకలధౌతదండవి, భాతులితజలంబులం దపసి ప్రియ మెసఁగన్. ౨౩౭

సీ. పడఁబడ నెత్తఁ బొల్పడియున్కి నాసనా, భ్యాసనైపుణశక్తి పట్టువదలె
నులపాంకురము లేర్చి యులుపవట్టెడు పూన్కిఁ, గుశపల్లవాహృతి కుంటువడియె
సడలంగ మెడరజ్జు గిడువడి నిమితిమి, నతసూత్రావృత్తి యవలఁజనియెఁ
బొలయూడ్చి తినుటకుఁ బొలయుపుల్లులఁబోవ, నదలించు హుంకృతిఁ బెదరె మంత్ర

తే. మాసలన్నియు మొదలంటఁ గోసియున్న, గోఁచికట్టున కటువంటిగోడవగడవ
రాక మెడఁజుట్టుకొనియె నూరక యకార్య, కరణశీలుర కెవ్వాటఁగలదె సుఖము.

చ. విబుధతపోధనేంద్ర! విను వేయి విధంబుల నాతఁ డేడ నే
చి బలవిభేదినైచికి విశృంఖలమై ఖలమైత్రిఁబోలె వే

యొక్క. విధా = పనియందు, దంశపిహిత = అడవియీఁగలచేత కప్పఁబడినది. విస్రంభ = మైత్రిగల. గళకంబళ = గంగడోలుయొక్క. కాతర = వెఱచిన. చరమోరు = వెనుకటితొడయొక్క. అర్జునికన్ = ఆవును॥ ౨౩౨॥ వేల్మిగిడ్డి = హోమధేనువు. వడువు = విధము. నైచికికిన్ = ఆవునకు॥ ౨౩౩॥ రోహిణిన్ = ఆవును. దుస్థితన్ = పేదతికమునందు—హీనదశయందు. శతచ్ఛదలోచనుఁడు = విష్ణుఁడు॥ ౨౩౪॥ మొదవు = ఆవు॥ ౨౩౫॥ కొంకు = దడ. స్రుక్కు = ముడుఁత. సాస్న = గంగడోలు. గండ్లన్ = గాయము లందు. చిల్కి = చల్లి. రాటన్ = కంబమునందు॥ ౨౩౬॥ ౨౩౭॥ ఉలపాంకురములు = గడ్డిమొలకలు. ఉలుప = కానుక. కుంటుపడియెన్ = నిలిచిపోయెను. పొల = మాంసము. పొలయు = చుట్టుకొను గోఁచికట్టునకున్ = బ్రహ్మచారికి. గోడవ = దుఃఖము॥ ౨౩౮॥ ఏదన్ = పోషింపఁగా. ఏచి = బలిసి.

గ బలవిహీనతార్తి యగుచుం గడుఁ గ్రొవ్వున నివ్వటిల్లి బీ
దబలిసి బందికాఁడగువిధంబునఁ ద్రిమ్మరు నమ్మహాటవిన్. ౨౩౯

ఉ. గుండువలెన్ బలీయ మగుగోడియతోడఁ జరింప నారఁగాఁ
బండినబల్సువంటి పసి భాసిలు మైసిరిచూడ్కి కెంతయున్
బండు వొనర్ప నల్పగతి పాల జనింప సమాంసమీనకున్
వెండియు నిల్చెఁ జూ లుదధివీచి మణీఘృణి చొచ్చుచాడ్పునన్. ౨౪౦

ఆ. వత్సయుతయు గర్భవతియు నై మాహేయి, పతివ్రతంబునఁ ప వార్చియుండెఁ
గంజగర్భతర్ణకయు జగద్గర్భయు, నై నయనురుఁ జెలువుపుటావుఁబోలె. ౨౪౧

క. లోచనవికృతి ముకురమున, గోచర మగుపగిదిఁ గపటగోచరితము దగ
మోచన వాచంయమునుతుఁ, డచిన నెవ్వగలఁ బొగిలి యిట్లూహించెన్.

సీ. వత్సనాభీగంధవహ మయ్యె నియావు, పైగాలి నీవారపాకములకుఁ
గరినకుద్దాలపత్త్రిము లయ్యె నిజన్నె, మునుడెక్క లక్కుందమూలములకుఁ
జటులదవానలచ్ఛట యయ్యె నీగిడ్డి, కటుజిహ్వ బర్హిర్నికాయములకు
నారణోచ్చారణోద్ధతు లయ్యె నీతొట్టు, కంఠహుంకృతు లేణగర్భిణులకు

తే. నాకు మొగమోడి యాఁగాదనరు తపస్వు, లేల యీయావు మైల పుయ్యక దూల దీని
వత్సయుతముగ నీవనీవాటమునకు, లాడి గావింతు నంతఁ దొలంగు దూఱు.

ఉ. దండమె దీనివాలధి సుధానిభవాఃకరకంబె దీనియా
కుండపొదుంగు దీనిముకుఁగ్రోళులు భూమిబిలాంతరంబులే
గండపటంబె దీనిమెడ కంబళి మంచుఁ ద్యజించె రోసి య
క్కొండొకబ్రహ్మచారి మదిగూకులు వత్తులు నై యసద్గతిన్. ౨౪౪ [గట్టి

తే. క్రేపువాపోవఁ బట్టి లంకియకుఁ దార్చి, తోలవియఁ గొట్టి మెడ నొక్కతుండు
గిడ్డి వెడలించెఁ దలత్రాడు కేలఁ దొట్టి, మారి వెడలించువడువున మాణవకుఁడు.

విశృంఖలమై = అడ్డములేనిదయి॥ ౨౩౯॥ సమాంసమీనకున్ = ఏఁటేఁట నీసెడి ఈ యావునకు॥ ౨౪౦॥ మాహేయి = ఆవు. వార్చి = ప్రతీక్షించి. తర్ణక = లేఁతదూడగలది॥ ౨౪౧॥ ముకురమునన్ = అద్దమునందు. నెవ్వగలన్ = అధికవిచారములచేత॥ ౨౪౨॥ వత్సనాభి = వసనాభియనెడువిషము. నీవారపాకములకున్ = నివ్వరిపంటలకు. జన్నె = ఆవు. డెక్కలు = గిట్టలు. గిడ్డి = ఆవు. బర్హిస్సు = దర్భ. ఆరణ = గర్భస్రావము గలిగించెడి వేదమంత్రములయొక్క. తొట్టు = ఆవు. దూల = తీఁట. లాడి = బలి॥ ౨౪౩॥ వాలధి = తోఁక. గండపటంబె = తెరచీరయా. కొండొక = చిన్న. కూకులు వత్తులునై = ముక్కలి కలవరము నొంది॥ ౨౪౪॥ క్రేపు = దూడ. వాపోవన్ = అఱవఁగా. లంకియ = పెన. తొరిచి

క. ఆధేనువు తత్కృతబహు,బాధల సక్రోధ యగుచుఁ బరతత్త్వసము
ద్బోధకబోధకలితుఁ డగు,వాధూలయతీంద్రుఁ డుండువనమునఁ బడియెన్.

క. పులియున్నపొదరు మొసలికి, నెల వగుబలుమడువు ద్రాఁచు నిల్చినవల్మీ
ఖిల మన నమ్మునివన మె,వ్వలనం జొరఁజనదు వాసవప్రభృతులకున్. ౨౪౭

శా. ఆమాయాగవి మట్టె నట్టడవిలో నత్యుద్ధతిన్ రేపి మ
ధ్యేమార్గంబున నభ్రగర్భితసురాద్రింబోలి వల్మీకరే
ఖామగ్నాకృతి నున్న యున్నతతపఃకౌశల్యశల్యున్ గత
వ్యామోహున్ జిరజీవి దేవతులితున్ వాధూలవాచంయమున్. ౨౪౮

ఉ. మట్టిన బిట్టు మిట్టిపడి మాని సముత్థితుఁ డయ్యె మేనపైఁ
బెట్టినపుట్ట నెట్టవిసి బీటలువాఱ శ్రవశ్శకుంతముల్
చట్టుపలై తిముండతికి సాఁగ దలంప జటాచ్ఛటాచ్ఛవిన్
ద్రుట్టెలుగట్టి నిద్రలుమరుద్భుగధీశకులంబు మేల్కనన్. ౨౪౯

మ. కసవుందీవలు దావపావకశిఖౌఘంబుల్ ప్రకాశింప వె
క్కస మై తోఁచినకొండచందమున దీర్ఘశ్మశ్రుసంచచ్ఛటా
విసరక్రోధరసోగ్రమూర్తి యగుచున్ వృద్ధవ్రతిశ్రేష్ఠుఁ డా
త్మసమీపస్థితు హాస్తముక్తసురభిన్ దద్వర్ణి వీక్షించుచున్. ౨౫౦

ఉ. ఓరి దురాత్మ! యోరి వినయోజ్ఝిత! యోరి మదాంధ! యెందు నే
వారికిఁ జేర రాదు మునువారికి నీవన మీవు చొచ్చి జం
భారికృతోపఘాతశతహార్యము గానిమదీయఘోరదు
ర్వారసమాధిగౌరవము వమ్ముగఁ జేసితి వాసురక్రియన్. ౨౫౧

తే. వృద్ధుఁ బ్రణిధాననిర్మగ్ను బుద్ధిబలవిహీను నన్నిట్లు చేసితి గాన నీవు
నిట్టిప్రాయంబు నీరూపు నీవిధంబు,నదటు నుడివోయి భేకంబ వగు మనవుడు.

=కూర్చి. తొట్టి=పట్టి. మాణవకుఁడు=బ్రహ్మచారి॥ ౨౪౫॥ ౨౪౬॥ పొదరు=పొద. వల్మీకబిలము=పుట్టకలుగు॥ ౨౪౭॥ గవి=ఆవు. మట్టెన్=త్రొక్కెను. రేపి=విజృంభించి॥ ౨౪౮॥ మిట్టిపడి=ఎగిరిపడి. నెట్టు=కప్పు. అవిసి=పగిలి. బీటలువాఱన్=బద్దలు కాఁగా. శ్రవశ్శకుంతములు=చెవియందలిపక్షులు. చట్టుపలు=తెక్కలు. త్రుట్టెలుగట్టి=గుమిగూడి. మరుద్భుక్=పాములరొక్క॥ ౨౪౯॥ తద్వర్ణికన్=ఆబ్రహ్మచారిని॥ ౨౫౦॥ హార్యము-హరింపదగినది. వమ్ముగన్=వ్యర్థముగా॥ ౨౫౧॥ ప్రణిధాననిర్మగ్నున్=ధ్యానయోగమునందు మునిఁగినవానిని॥ ౨౫౨॥ ఊరు=మీరు॥

శా. ఆ పృథ్వీసురసూతి తత్పదసరోజాతప్రముక్తుండై యిట్లనున్
గోపాటోప మడంపుఁ డీ రలిగినన్ గొండల్ వగుల్ వారిధుల్
రూపేర్పున్ ధర బ్రద్దయ్యు మి న్నొరిగి మద్రూపంబు నా నెంత ని
ష్పాపధ్యానస! లెస్సగాఁ దెలిసి నన్ శాపాగ్నిచేఁ గ్రాఁపవే ౧౫౩

క. తఱుఁగని లయశిఖి వని నను నొఱఁగుడు వాఖాలమునికులేశ! నిజముగా
నెఱిఁగి యెఱిఁగి తనయాదల, కొలఁది గాని కోఁకిఁ దివురు హితమతియుఁ గలదే?

ఉ. ఉద్ధతి దక్కి యొక్కయెడ నూరక యుండెఁగనీని కంధరా
బద్ధమహాహి సీకపిలఁ శాపఁ దలంచితి నొండు లేదు దీ
నోద్ధరణాతిసాంద్రకరుణాదధివీచిసమృద్ధి నైన నీ
బుద్ధికిఁ జేర్పఁగా దగునె? భూరిదవానలకేలఖేలమున్. ౧౫౪

వ. అని మునితనయుండు గన్యాగమునాగతిఁ బచ్చెటనాంతంబుగాఁ నిజ తనవృత్తాంతంబు విన్నవించుటయు నూహించి యుత్తరంబు చిత్తంబున యథార్థంబుగాఁ గనుంగొని. ౧౫౫

మ. భ్రుకుటీభీషణఫాలభాగుఁడు తనుప్రోద్భూతఘర్మాంబుబిం
దుకుఁడున్ బ్రస్ఫుటదోష్ఠపల్లవుఁడు చేతోఘకృల్లోలతా
రకఘూర్ణన్నయనుండు గాక శమసారస్మేరుఁ డయ్యెం దిశా
స్వికులగ్రామణి చిచ్చు పెంద్రుపొడవై చన్నొందు దండంబునన్. ౧౫౬

క. సుప్రణయుఁడగుచు మునిలోకప్రవరుం డాదరించెఁ గనికరమున న
వ్విప్రకుమారుఁ దృణాంచల, విప్రుషములు గావ యవనివిబుధాగ్రహముల్,

ఉ. ఆవసుధామరప్రభవు నమ్ముని యిట్లను వత్స! విన్ము నా
భావపథంబునన్ నిను నపాపునిఁగాఁ గనుగొంటి నాగ్రహ
వ్యావృతచిత్తవృత్తి నిటులాడితి మీఁదరయంగ లేక నా
యావచనంబు దత్పదనయం బెడ మూర్ఖత నన్ను మోచుటన్. ౧౫౮

౧౫౩॥ లయశిఖి = ప్రళయాగ్ని. తివురు = యత్నించు॥ ౧౫౪॥ కంధరాబద్ధమహాహిన్ = మెడను గట్టఁబడిన పెద్దపామును॥ ౧౫౫॥ ౧౫౬॥ ప్రస్ఫురత్ = వలించుచున్న. లోలతారక = చలించుచున్న కనుగ్రుడ్లతో. ఘూర్ణన్నయనుండు = తిరుగుడుపడుచున్న కన్నులుకలవాఁడు. స్మేరుఁడు = చిరునవ్వుగలవాఁడు. పొడవు = ఆకృతి॥ ౧౫౭॥ సుప్రణయుఁడు = ప్రీతిలోఁగూడుకొన్నవాఁడు. విప్రుషములు = తుంపురులు. అవనివిబుధ = బ్రాహ్మణులయొక్క॥ ౧౫౮॥ వ్యావృత = మిక్కిలి యావరింపఁబడిన. మోచుటన్ = పొందుటచేత॥ ౧౫౯॥ పొగులకుము = తపింపకుము॥ ౧౬౦॥

వ. వగవకు మన్న! దైవగతి వచ్చినకీడు దలంచి నెమ్మదిన్
బాగులకు మన్న! కర్మములపోకకు భోగమె హేతు వన్న! వి
శ్వగురు గిరీంద్రవత్సలు దివానిశముం దలపోయు మన్న! మే
లగు హరిభక్తియుక్తులకు నాపద రాదుగదన్న! యెన్నఁడున్. ౨౬౦

సీ. జలధంబు బన నెద్ది పొలపంబు పుట్టించు, నిల్లాలి మెఱుఁగుల మొల్లములకు
మున్నీ రనఁగ నెద్ది మొలచుట కాలవాల, మాణిపూసలు వోని యాత్మజులకు
నెడ్రమాఁ కన నెద్ది నిలువ నెత్తై తోఁచు, నాఁకటనుండు ద్విజావళులకుఁ
దాఁప నన నెద్ది యాధార మాదివిఁ బ్రాఁకు, పితృనర్యులకుఁ గుంటెపిచ్చుకలకు

తే. నట్టిగృహమేధిధర్మంబు నంటు నీవు, కుత్ససేయుట పేరిటి గొడవ యొదవె
నొప్పుగతి నొప్పు గనఁగల్గ దుద్ధతులకుఁ, గసరిపై వచ్చు ఝాళ్లపై గాలి యైన.

క. ఏ నింతవాఁడ నేనయి, పూనుదునటఁ యెద్ది గాక పోయెడు నని సుం
తైన ఫల మందఁ దీరదు, మానవులకె కాదు విను మమర్త్యులకైనన్. ౨౬౨

సీ. మును లనుష్టుభమునఁ దనుఁగొల్వఁదగువాని, బ్రహ్లాదుఁ బ్రోవఁ జాల్పడినవాని
ద్వాత్రింశదురుభుజాస్తంభాఢ్యుఁ డగువాని, నశ్వత్థమూర్తి యై యలరువాని
చక్రంబుచే క్షేత్రజనముఁ బ్రోచెడువాని, వివిధాయుధంబుల వెలయువాని
నలఘుదివ్యాకల్పముల జూడఁగలవాని, భీమరథ్యాపగాసీమవాని

ఆ. వివిధకథలవాని వివిధరూపంబుల, వాని నిలిచికొలుచువారివాని
శ్రీనృసింహదేవు సేవింపు భేకంబ, వై తదంఘ్రిమూల మధివసించి. ౨౬౩

తే. దర్దురాంగనయందు సంతానసిద్ధి, నీకు నగుఁ గొంతకాలంబు నిర్గమింప
దాన నీదుపిత్రృణంబు తలఁగి శాప, మోక్షసంప్రాప్తియునుగల్గు నాక్షణంబ.

వ. అని యివ్విధంబున వాధూలుండు శాపావధి నొడివి యవ్వటువు నాశ్వా
సించి విశ్వాద్భుతజనకంబుగ నంబురుహప్రియమండలంబు భేదించికొనుచుం
జని యపవర్గసామ్రాజ్యసింహాసనాసీనుం డయ్యె నిచ్చట వియచ్చరధేనువు
నేలినవానిపని సఫలంబు చేసి ఫలోదయంబు నలంకరించె. ప్రయుతనుతుం
డును విఫలప్రయత్నుండై యయత్నసంప్రాప్తం బగు నిజవ్యసనంబున నను

పొలపంబు = వ్యాపనము. మొల్లములకుఁ = ధనములకు. ఆలవాలము = పాదు. ఆణిపూసలు = ముత్యాలు. ద్విజావళులకుఁ = పక్షిసమూహములకు; బ్రాహ్మణపంక్తులకు. తాఁప = మెట్టు. కుత్స = నింద—రోఁత॥ ౨౬౧॥ సుంత = కొంచెము॥ ౨౬౨॥ ౨౬౩॥ దర్దురాంగన = ఆఁడుకప్ప. నిర్గమింపఁగ = కడవఁగా. పిత్రృణంబు = పితృఋణము॥ ౨౬౪॥ అంబురుహప్రియమండలంబుఁ = సూర్యమండలమును. అపవర్గ = మోక్షమనెడి. వియచ్చరధేనువు = దేవతలయావు. అను

ఋసురయ్యును సాయంసమయకుముదంబుచందంబునం గొంతకొంత తచ్ఛాంతి వచనంబుల వడ దేఱినవాఁడై జగత్త్రితయపవిత్రీకరణం బగుపాండురంగ క్షేత్రంబునకుం జని. ౨౬౫

క. భీమరథి దొట్టి తీర్థ, స్తోమంబుల నెల్లఁ దనువుఁ దోఁగించి ముని
గ్రామణి కుహనాభీరశి, ఖామణి మణిసౌధరాజగర్భాగతుఁ డై. ౨౬౬

సీ. సురతరుప్రసవరించ్ఛోళిమౌళివినీల, జలదంబులోని క్రొంతళుకు లెసఁగ
మొగము వెన్నెలయేటిమొగరేటిమగమీల, గతి పక్ష్మలాక్షియుగ్మకము మెఱవ
గఱియనెమ్మేనుచీఁకటిప్రమాఁకు, బ్రాఁకుబంగరుతీఁగక్రియ దూలఁ గద్రుశాటి
యుడుపథంబున జాఱు సురరత్న తతిభాతి, మెడహారములపెన పుడమిఁ దాఁక

తే. నచ్చరలు వీవనలు వీవ నంగరాగ, వాసనలు భూషణార్చుల నేస లెసఁగఁ
బిట్టీఁది దెసనున్న రమమీఁద కౌరగిధవళి, చలదళచ్ఛాయనుండు విట్ఠలునుతించు.

ఉ. ఫాలముచుక్కవంక నెలపైన్ వెలుఁగొందెడులోహితాంగునిన్
బోలఁగఁగంబుగర్భమునఁ బొల్పగునీలములీలఁ గంధరా
కాళిమ యుల్లసిల్ల విధుఖండము కెంజడ కెంపుఁదమ్మిలో
బాలమరాళమట్లలర భాసిలు శూలిలలాటపట్టికన్. ౨౬౮

మ. నలినాసన్నలినా పనానవపురాణస్థానముల్ డాయ ని
మ్ముల బల్సాయలబోరుతల్పు లధరంబుల్ గెంపువాచూరులున్
గల విద్వద్వదనాంతరాళనవరంగక్షోణి రాణించు ను
జ్జ్వలవజ్రవ్రజశంఖసంఘనిభ భాషాయోషజిహ్వాస్థలిన్. ౨౬౯

సీ. లలితకుంతలశైవలము ముఖైందవబింబ, మధరాధరప్రవాళాంకురంబు
చపలస్వభావలోచనమహామీనంబు, కమనీయకంధరాకంబు కంబు
గర్వితస్తనకనత్పర్వతాభోగంబు, విశదత్రివళిభంగవిలసనంబు
మధ్యవృంతావర్తమహితంబు కటితటీ, ద్వీపంబు పృథులోరుదివిజకరటి

ఋసుర = బడలినవాఁడు. కుముదంబు = తెల్లగలువ॥ ౨౬౫॥ తొట్టి = మొదలుకొని. తోఁగించి = ముంచి॥ ౨౬౬॥ ప్రసవరించ్ఛోళి = పువ్వులసమూహము—పువ్వులచెండు. మొగరేటి = ముఖర యనునది యందలి. కఱియ = నల్లన. కద్రుశాటి = పసుపువన్నెవస్త్రము—పీతాంబరము. ఉడుపథము = ఆకాశము. అర్చుల = వెలుఁగుల. చలదళచ్ఛాయన్ = రావిమ్రానినీడయందు॥ ౨౬౭॥ నెలపైన్ = చంద్రుని మీఁది. లోహితాంగునిన్ = అంగారకు. కంధరాకాళిమ = మెడనలుపు॥ ౨౬౮॥ నలిన్ = తగునట్లు. ఆసన్ = ఆశతో. నవరంగక్షోణిన్ = క్రొత్త ఆటచవికయందు. భాషాయోష = సరస్వతి॥ ౨౬౯॥ ఐందవబింబము = చంద్రబింబము. మధ్యవృంత = బొడ్డుసెడి. ఆవర్త = సుడిచేత. పృథుకంబు =

తే. కరము పదకూర్మపృధుకంబు గ్రమ్మనఖర, మణికలాపంబునగుచు నేమగువరూపు
భూరిసౌభాగ్యసంపదఁ బోలుఁ దండ్రి, నాసుధాంభోధిపుత్రి)బాహాంతరమున.

మ. సితకీరస్ఫటికాక్షమాలికలు సెంజేదోయి సంధించి భా
రతి వామాంకతలంబునన్ సతతముఁ జెంజిల్లఁ గల్లోలసం
గతహంసోత్తమఫేనపఙ్క్తి యగుగంగావాహినిం దాల్చు దై
వతశైలం బనఁ దేజరిల్లు నల విశ్వస్రష్టనాభిం దగన్. ౨౨౧

తే. రత్నసందర్భగర్భ యీరత్నగర్భ, చరణపీఠంబుగా నున్నసకలభువన [బాగడి.
మయుని నినుఁ గంటి దేవ! నాభయము లుడిగె,నని తపసి ప్రీతిఁ గంసాభియాతిఁ

క. అటఁ జని వటు వుత్తరది, క్తటమునఁ గనుఁగొనియెఁ దరళతరతరుమూర్తిన్
బటునఖరశైత్యమున నా,రట ముడిపి సురారి నేలు రసికు నృసింహున్. ౨౨౩

క. శాశ్వతకరుణాంబుధి న,వ్విశ్వవిభుం గనుటఁగోలె విప్రునిమది మా
నీశ్వరశాపవికార మ,నశ్వరదుశ్చేష్టితాభినయ మొనరింపన్. ౨౨౪

శా. నీరప్రాంగణకర్కటీబిలములన్ నిద్రింప మృత్స్నామయా
హారంబున్ గబళింపఁ బెల్లఱవ నిట్టట్టుం బ్లుతంబుల్ గొనన్
దూరాయాస్యదహీంద్రభీతిహతి గొందుల్ దూఱఁ గోఱున్ మదిన్
సారాపేతమనోబలం బగుభవిష్యద్భేక ముత్సేక మై. ౨౨౫

క. ఈవడువున శాపవ్యస,నావేశము కదిరయును మహాధైర్యముతో
నావిప్రుఁడు సుప్రతిభా, దేవేజ్యుఁడు ప్రస్తుతించు దితిసుతశత్రున్. ౨౨౬

ఉ. ఆసభ నుక్కుఁగంబమున నాక్రియ నుద్భవమంది యాసురా
గ్రేసరహృద్విదారణము కించిదుదంచితహాసకృత్యమున్
గా సమకట్టియుం బెనుపఁగా గత మేమి పునర్భవస్పృహన్
నీ సట లెవ్వరేఁ దెలియ నేర్తురె? మర్త్యమృగాధినాయకా? ౨౨౭

ఉ. మిమ్మట మైనవాఁడి పవిమిత్రము లై వెలుఁగొందు నీనఖా
గ్రమ్ములకున్ మృదుప్రకృతి గల్గుట క్రొత్త రమాకుచాద్రిపా

పిల్ల॥ ౨౨౦॥ విశ్వస్రష్ట = బ్రహ్మ॥ ౨౨౧॥ కంసాభియాతిన్ = కంసశత్రువగు కృష్ణుని॥ ౨౨౨॥ నఖర శైత్యమునన్ = గోటిచల్లఁదనముచేత. ఆరటము = సంకటము. సురారిన్ = ప్రహ్లాదుని॥ ౨౨౩॥ కోలెన్ = మొదలుకొని॥ ౨౨౪॥ ప్రాంగణ = ముంచరిచోటునందలి. మృత్స్నమయ = మట్టివికారమయిన. కబళింపన్ = మ్రింగను. ప్లుతంబులు = దాఁటులు. ఆయాస్యత్ = వచ్చుచున్న. సారాపేత = సారములేని॥ ౨౨౫॥ సుప్రతిభా దేవేజ్యుఁడు = మంచిబుద్ధిచేత బృహస్పతియైనవాడు॥ ౨౨౬॥ హృద్విదారణము = గుండెలుపగుల్చుట. పునర్భవస్పృహన్ = సంసారాసక్తిచేత; గోళ్ళయందలియాసక్తిచేత. సట =

ర్వ్యమ్ములయందు నందుఁ గలసారఁగతోల్ నఖరాభిపాతసం
ధ్యమ్ములు గామి గావలఁగు నట్లగుటల్ దితిపుత్త్రిశాత్రవా! ౧౬౮

ఉ. కోపపుకార మంచు నొకకొందఱు కొందఱు భక్తలోకని
ర్వాపరతంత్రితాజనితసాంద్రకృపారస మంచుఁ గొందఱున్
దీపితవీరసింధువిహృతిస్ఫుటఖేటవికార మంచు నీ
చూపులరక్తిమం బొగడుచుందు రుదంచితగీర్వణేశ్వరా! ౧౬౯

చ. హరికిరిదంష్ట్రినాటునసి స్థైంగవ గేళు దళిస్ప పూర్ణప్రఘూ
ధరశిఖరం బనంగ నుతి దాల్చుచునుండుఁ బొల్చుభూసతీ
పరిహాసనం బొనర్చు రసభావము సిగ్గున క్రుంగఁ జేయవే
నరమృగరాజ! నీనఖము నాఁటినఁ బొల్చు నురోజకుంభముల్. ౧౭౦

సీ. పరిపూర్ణచంద్రబింబమునందు చక్కఁగోఁ, గొనసాగు విద్రుమాంకుర మనంగ
కన్నె గేదగిఱేకుకత్తులలోనుగోఁ, జిక్కి నడుమ ర్వాగ్నిశిఖ యనంగ
వెండికంబములలో వియ్యంపుఁ బాపట్టు, యమునాతరంగసంఘము లనంగఁ
బ్రాలేయగిరి వెన్క భారంబు వహియించు, పవనపారణకులప్రభు వనంగ [గేల

తే. మొగమునకు బిగి గావించు మిగులుఁ గన్ను, దంష్ట్రికాంతర జిహ్వయుఁ దఱచుఁ
నలుఁగులుఁ బిఱుందవాలమ్ము గలుగునిన్ను, గొలుతు దితిపుత్త్రిచేతఃకుకూలదహన!

తే. అని నృహర్యక్షివర్య నర్యమసహస్ర, దివ్యతేజఃప్రవాహుఁ గీర్తించి యతఁడు
తత్పదద్వంద్వమునకు వందన మొనర్చి, తపసిశ్రేష్ఠునిఁ గ్రొవ్వ మయ్యెఁ దక్షణంబ.

క. ఆశమము చావివేకం, బాశుద్ధిము నాయసంగతుల బసవుసుగిము
ప్రాశస్త్యము నెఱుల యెయ్య, ము, నునవనుష ప్రసిద్ధుఁడు లిట్టివి దలఁపన్. ౧౭౩

ఆ. అస్మదాదిమానసావాలవలయప్ర, కాశిక యుక్తికల్పలతికు
మూల మనగనొప్పు నాలోకవిభునంఘ్రి, మూల మాశ్రయించి జాలిమాలి.

ఉ. ముత్తియము ల్ప్రవాళదళముల్ గన నాకృతిఁ గూడినట్లు లై
క్రొత్తగు నోర! వీనియపురూపపురూప పిది యంచు విస్మయో

మోసము; జాలు॥ ౧౬౭॥ మిమ్ముటము=మిక్కుటము. పవి=వజ్రాయుధము॥ ౧౬౮॥ ఉద్దీ...వికా
రము – ఉద్దీపిత=మిక్కిలి వెలుఁగుచున్న. వీరసింధు=వీరరసముద్రమునందలి. విహృతి=విహారము
చేత. ఖేట=డాలువానియొక్క. వికారము=మాఱురూపము॥ ౧౬౯॥ కిరి=పంది॥ ౧౭౦॥ చక్కి=
స్థానము. కన్నె=లేఁత. ఔర్వాగ్ని=బడబాగ్ని. ప్రాలేయగిరి=మంచుకొండ. పవనపారణకుల
ప్రభువు=శేషుఁడు. కుకూలదహన=కుమ్మునిప్పయినవాఁడా!॥ ౧౭౧॥ అర్యమ=సూర్యులయొక్క.
ప్లవము=తెప్ప॥ ౧౭౨॥ ౧౭౩॥ అంఘ్రిమూలము=అడుగుఁదమ్ములు. జాలి=దుఃఖము॥ ౧౭౪॥ అభ్ర

దాత్తమనస్కులై సకలతైర్థికులుఁ గొనియాడ భేకలో
కోత్తమ యపూర్వ చిత్రవపురుజ్జ్వలమై జలజాసనోద్భవా! ౨౮౫

సీ. కమలాప్తుఁ డుదయింపకయమున్న బుట్టున, మునుఁగు సంగమతీర్థమునకు నేఁగి
వినుతనైకతనిషణ్ణుఁడయి వేదనినదంబు, వెలుఁగు వోటనుండి లేఁబగటిదాఁక
మధ్యాహ్నవేళ సంప్రాశించు బలిపేర, గతపులాకంబులు మితముగాఁగ
సంధ్యాప్రొద్దునుండి సగరేయి గడచిన, సమ్ముఖమ్మునఁ గొల్చి సంవసించు
తే. శ్రీనృసింహులం గూ పెనుఁబాపసెజ్జ మేను, చేర్పఁ దద్దివ్యచరణరాజీవమూల
భూబిలంబున నధ్యాత్మపూర్ణబుద్ధి, జాగరము సేయు శాలూరచక్రవర్తి. ౨౮౬

ఆ. రత్నరంగవల్లి రచనచేఁ దనమేను, పువ్వుగుత్తికరణిఁ బొలుపు నిలుప
నంబుచరము ప్రాతరారంభవేళల, నృహరియగ్రవీథి నిలుచు ననఘ! ౨౮౭

క. హరిదాస మనుచుఁ దను నెల్లరుఁ బేరిడి పిలువఁగ లిగి ప్లవపతి గడపెఁ
జిరకాలము పూర్వజనన, చరితజ్ఞుం డగుచు మోక్షసౌఖ్యాపేక్షన్. ౨౮౮

ఆ. ఇటులు కొన్నియేండ్లు లేఁగంగ నొకనాఁడు, పౌండరీకనాభుపర్వమునకుఁ
గన్యకుబ్జవిభుని కన్యాశిరోమణి, ప్రాణసఖులు గొల్వ నరుగుదెంచె. ౨౮౯

తే. ఆత్మవాహనములనుండి యవతరించి, నారసింహాఖ్యతీర్థంబునకుఁ గుఱఁగట
భైమిచెంగట విడిసిరి పద్మముఖులు, విరహిహృద్దాములగు మారుశరములనఁగ.

ఆ. మార్గఖేదశిథిలమతు లంగనలు చొచ్చి, భ్రమరదిఁ గలంచు తేమిఁ ద్రొత్త
వారి గోరువెచ్చవక్షోజముల కాంతి, లవము ముజ్జగములఁ దవిలి కలఁప. ౨౯౧

సీ. గంధవాహమున కంగారంబు లివి యంచు, వీజనంబులఁ జూచి వెగటుగదిరి
మరుబాణములసహోదరవర్గ మిదియంచు, నలరుమొగ్గలఁ జూచి యలఁతనొంది
కమలారినామంబు గైకొన్న వివి యంచుఁ, బుల్లదీఁగలఁ జూచి పుల్లసిల్లి [దిరి
శుకయుగంబులు దాము నొకచాయ వివియంచు, నవశుకంబులఁ జూచి నవముగ

దూపపు = అపూర్వమయిన. తైర్థికులు = తీర్థయాత్ర చేయువారు. చిత్రవపురుజ్జ్వలము = నానావర్ణమైన దేహముచేత వెలుఁగునది॥ ౨౮౫॥ నిషణ్ణ = కూర్చుండిన. లేఁబగలు = సూర్యోదయము మొదలు పదిగడియల ప్రొద్దగువఱకు నైన కాలము. సంప్రాశించుఁ = తినును. పులాకంబులు = మెతుకులు. సగరేయి = సగము రాత్రి. సంవసించుఁ = ఉండును. పెనుఁబాపసెజ్జ = శేషశయ్యయందు. అధ్యాత్మ = తత్త్వజ్ఞానముతోడి. శాలూరచక్రవర్తి = కప్పలరాజు॥ ౨౮౬॥ రంగవల్లి = ముగ్గు. అంబుచరము = కప్ప. ప్రాతరారంభ = తెల్లవాఱి॥ ౨౮౭॥ చరితజ్ఞుము = చరిత్రము నెఱిఁగినది॥ ౨౮౮॥ ఏఁగంగ = కడవఁగా॥ ౨౮౯॥ అవతరించి = దిగి. కుఱఁగటఁ = దగ్గఱ. చెంగటఁ = దగ్గఱ. విడిసిరి = నివసించిరి. విరహిహృద్దాములు = విరహముగలవారిమనసున నాటినవి॥ ౨౯౦॥ ఖేద = శ్రమచే. లవము = లేశము॥ ౨౯౧॥ ఆగా

తే. కన్యకుబ్జేశకన్యపైఁ గెలుగు చెవులు, భావములఁ బెంపు నొందుపులు మోఁవఁ జేయ
బలిమి నిజధైర్యములు పెకల్చి యున్న, మునులు నొప్పుదు రాకరీతి ముఖ్యవిధులు.

తే. వనజనాభుని యభిషేకమునకె కాని, కనకగర్భాదులకుఁ బానముకొనఁగరాని
తీర్థకుండాంబునికరంబు తెలివపింపఁ, గబ్బి చనుజక్కవల చేతఁ గప్పఁబడియె.

తే. జాఱు నలరుల తేనియ గారి యిచ్చి, గాడ్పు సంధించు నయ కాని యూర్పు వెలచు
నెందు నమ్యాఁకవిరితోఁట నింపుముఖుల, నగిపు సనుమించు సానగా లెసయము

ఆ. అవసరంబు గాచి యల్లంతి దవ్వుల, నుండి సురలు మునులు దండములిడి [దలుగి.
నొప్పుముక్కు నందు సూరుసు గలవేల్పుఁ, గొమ్మలంటి రాటపొమ్మనొలె.

మత్తకోకిల. జాలిదక్కి మరాంతరాళవిశాలవేపలయుంపఁ గొ
నాలగొంచిఁ దపంబు సల్పుట సంబుతాల్మిగల మునులుం గ
ద్వాలికాకులని స్తుల స్తనపాళిక హస్తమృగి నాభివా
తూలికాహతిఁ బక్వ శాల్మలితూలికాళకలాకృతిన్. ౧౯౬

శా. హాలారోహణసాహసోద్యమముఁ జాటుప్రౌఢ నర్మోక్తివి
ద్యాలాలిత్యముఁ బుష్పసాయకసపర్యాచర్యయుం గా మున్నుగా
హాలాపానవిహారము న్నడపి రుద్యత్ప్రీతిఁ బద్మేక్షణల్
పోలుంబోలము లింత యెన్నక మహాబోధిద్రుమచ్ఛాయలన్. ౧౯౭

ఆ. జవ్వనంబుమదము సౌందర్యమదమును, ధనమదంబు మనసుఁ బెనుగుచుల్లఁ
బొదల నంత శీధుమదముఁ దోడ్తోఁ బ్రోది, యగుచు నిగిడె నమ్మృగాక్షులందు.

సీ. దామోదరుఁడు యశోదాస్తన్యమానెడు, నని మ్రొక్కు విరిగుత్తి నలిభ్రమింపఁ
బ్రొద్దులు చొచ్చెఁ గద్రూదేవి కిపు డని, ప్రియ మందు వేణుగర్భిణి గుతించి

రంబులు = ఇండ్లు. వీజనంబులన్ = విసనకఱ్ఱలను. ఫుల్లదీఁగలన్ = సోమలతలను. ఫుల్లసిల్లి = వెలవెలఁ బోయి. నవకుకంబులన్ = లేఁతమావిపత్రులను. నవము = మృదుత్వము. చెలువు = అందము॥ అ౧౯౨॥ పాఁదుకొనన్ = స్థిరముగా నిలువ. తెలివపిండు = స్త్రీలగుంపు. గబ్బి = గంభీరమయిన॥ అ౧౯౩॥ నయ = మనోజ్ఞము. అఁకవిరితోఁటన్ = కట్టుకావలిగల పూఁదోఁటయందు. సాన = నూఁగు॥ అ౧౯౪॥ అ౧౯౫॥ జాలి = శంక. వేదులయందున్ = అరుఁగులయందు. కోనాలగొందిన్ = మిక్కిలి యిఱుకైన చీఁకటి మూలయందు. తాల్ములు = ధైర్యములు. తూలున్ = చలించును. నిస్తుల = ఈడులేని. వాతూలికాహతిన్ = గాలిపోఁతుడుచేత. శాల్మలితూలిక = బూరుగుదూది॥ అ౧౯౬॥ చాటు = స్తోత్రరూపమయిన. నర్మోక్తి = ప్రియవచనము. లాలిత్యము = తిన్నఁదనము. సపర్యాచర్య = పూజచేయుట. హాలా = మద్యము. పోలుంబోలములు = యుక్తాయుక్తతలు. బోధిద్రుమము = రావిమ్రానిమొక్క॥ అ౧౯౭॥ జవ్వనంబు = యౌవనము. ప్రోది = పోషణము-వృద్ధి॥ అ౧౯౮॥ అలి = తుమ్మెద. పావని = భీముని. ఫణికేతు = దుర్యోధ

పావనిగదనొచ్చె ఫణికేతుతొడలని, యడలు నేనుఁగుచేత నరఁటులొదుఁగ
బడబాగ్ని జలధి వెల్వడియెను సని చూపుఁ, గానఁబూచిసకింశుకము చెలులకు

తే. శేషవృతి మేరుశిఖరమనీషఁ బొగడు, నంచకొఁగిటనున్న హేమాంబుజంబు [స్వ.
పూర్వమగుపిన్కిమది వెడపొడము దేర, మధుమదక్షీబ యగునొక్కవిధునిభా

సీ. సుధయొల్కునెఱివేణిసోమార్ధమునుబోలి, చెమరించె దుర్గలేఁజెమరునొసలు
కుక్కురభర్తదృగ్గోళంబు శీధుసం, సేవనంబునుబోలె జేవుఱించె
విష్ణు నన్యాసక్తు వీక్షించుటనుబోలె, ముక్తకేశికి గామముడి జనించెఁ
ద్వరితనిశ్శ్వాసవేదనవోలెఁ గంపించె, విజయుని వదనారవిందదళము.

తే. పరమపావన మైన శతపుండరీక, పుణ్యదీక్షావకాశ మపూర్వసిద్ధిఁ
బెనఁచు నృపకన్యకాసఖీజనులపివిధ, విలసనంబుల జనియించు నలుక నసఘ!

క. పొడగిసిరి పడఁతు లయ్యెడఁ, బొడలపొడలయొడలితపసిపుట్టువుఁ గిప్పన్
జడభరితనిభము నంహారి, యడుగు బుడిమిసరియ వెడలి యట వను దేరన్.

చ. కనకముపేరిరోహణనగంబొ సుధాంబునిధానగర్భమో
యనిమిషకార్ముకంబునయ మయ్యెడు నొప్పగునొక్కొ దీనివు
ట్టినకడ యంచు విస్మయము డింపక చంపకపుష్పనాసికల్
చొనిపిరి వాలుఁజూపు వలచుట్టును దర్దురపట్టభద్రునిన్. ౩౦౨

తే. కందుకము గాదు కేళీశుకంబు గాదు, పల్కువీణియ గాదు దర్పణము గాదు
వర్షపిశునంబుఁ బట్టఁ బల్వురుసఁ జనిరి, చంచలాత్ములు చపలప్రచార లెందు.

తే. యువజనంబులఁ దనయుర్ఁ దవులుపఱచు, కీలు గలిగిన యొకసిలసీలవేసె
తురము విరిదండయురివారిచరముఁజిక్కె, పఱపనేరక మదిఁజిక్కె వడియెఁదాన.

తే. చొచ్చిచనఁబట్టుటకు నొక్కమచ్చెకంటి, ప్రమోలఁబఱచిన బేలదర్దురముదాఁటెఁ
దొంటిపుట్టునఁ దనయుంటు నంటువారి, మీఁదిమమకార నది ద్రెవ్వనీఁదుకరణి.

క. ఆవర్షాభూవిభునకు, హావళి దఱచయ్యె బిసరుహాక్షులచేతిన్
రావణునకుపై కుంరపు, రావాసస్త్రీలచేతియలజడివోలెన్. ౩౦౬

సుని. అడఁగెన్ = దుఃఖించెను జడధి = సముద్రమునుండి. కొనన్ = అడవియందు. వృత = ఆవరింపఁబడిన. క్షీబ = మదించినది॥ ౨౯౯॥ చెమరించు = చెమటపట్టు. కుక్కురభర్త = కుక్కలరాజు - భైరవుఁడు. జేవుఱించెన్ = ఎఱ్ఱవాఱెను॥ ౩౦౦॥ సరియన్ = సందును॥ ౩౦౧॥ రోహణనగంబో = రత్నపర్వతమో. అంబునిధాన = సముద్రముయొక్క. అనిమిషకార్ముకంబు = ఇంద్రధనుస్సు. దర్దురపట్టభద్రునిన్ = కప్పలరాజును॥ ౩౦౨॥ వర్షపిశునంబున్ = కప్పను॥ ౩౦౩॥ కీలు = నేర్పు. తురము = కొప్పు॥ ౩౦౪॥ బేల = మూఢము, దర్దురము = కప్ప॥ ౩౦౫॥ వర్షాభూ = కప్ప. హావలి = ఉపద్ర

ఆ. పూర్వజన్మకుంభభూశిష్యముఖ్యుఁడవు, భేకరూపకూపబింబితోండు
ప్రయుతిసుతుఁడు దన్నుఁబడెడయ్యె భూపాల, తనయసఖులచేత ధాత్రిలోన ।

క. వంగనాథపుత్త్రి యుత్తరి, సురుచుచికుర జఘనభారయుత యయ్యె మదిన్
ధరియించెఁ గార్యభరమున్, గరగి హానిగ్రేపసహాత్మసద్ధృతిఁ గాంతన్. ౩౦౭

ఉ. పన్నిద మెద్దియో నిగుడఁ బట్టుడుఁ జూడుఁడు దీని నందు నా
కన్నియ చిన్నినవ్వులయెఁగాఁ దలిఁ కత్తుకలం దనూద్యమ
చ్ఛన్నమనస్కులం దెగడి చంపెలఁ గాంచికలాపవాగురీ
సన్నహనంబునన్ సకలజంతులలామము బ్బ్ట్టె నుబ్బుచున్. ౩౦౮

తే. సర్వతీర్థప్రదేశప్రశస్తమణికిఁ, గాంచిఁ దన్నుఁగూడ దన కీర్తి పెంచునట్లు
తవులువడియుండ నరుణదంతావళంబు, పడెఁ దొయురిఁ జేసెమోచుచుట్లు పసిఁడిరశన.

సీ. పుడుఁగు నాడింపుమునో ప్పొన మిందు నాడింపు, మించునుసకిన నాడించినట్లు
లారఁగమదిత్రిశలగాసింబా మదిహాస, కౌముగిపరిషిక్తగింపఫలక
యఁగుచు నించుకపడి యొడించి కప్పు, సేచినగుణాకవృద్ధపిన్నక్కఁడు
వైచి తచ్చాపంబువలన సఖజనంబును దాను దిట్టకఘనుకు భంగ్య

ఆ. యమ్యెనిట్లు తనకు సనురూపతనురూప, లలములు దలిర్చ నాలిసంగు
గలుగుటయును నయుతఁడెలఘుసంసారాస్థిఁ, సీఁడు గర్గనిఁబెంతి యనుమడంప.

తే. అధిపతనయకు మాను బహిఃప్రాణము లగు, చామలవ్వారు వారల్లసతిసదాయ
లైరి మండూకసార్వభౌమార్ధతనువు, లైనదినముల నాపత్న్య మెంతకేఁ.

ఉ. నున్ననిమోము మీసముల నూఁగును జెన్నగిఁగాఁక మున్న యా
సన్నముగా గృహస్థులకు నగ్రణివై మను మంచు మున్న వే

వము. అలజడి=క్రమము॥ ౩౦౬॥ కుంభభూ=అగస్త్యుని. తవులుపడెఁడు = చిక్కుఁడు. తవులుపడఁ
డయ్యెను=చిక్కకపోయెను॥ ౩౦౭॥ కచ=తలవెంట్రుకలయు. జఘన = మడికట్టుయొక్కయు.
ధృతినిక =ధరించుటను॥ ౩౦౮॥ పన్నిదము=పందెము. తనూద్యమచ్ఛన్నమనస్కులన్ = కొంచెపుఁ
బ్రయత్నముచేత కప్పఁబడిన మనసుగలవారిని—విశేషప్రయత్నములేనివారని. తెగడి = నిందించి.
వాగురి=ఉరి. సన్నహనంబునన్=ఆయత్తపాటుచేత. ఉబ్బుచున్ = సంతోషించుచు॥ ౩౦౯॥
కాంచిక=మొలనూలునందు; కించియందు. తగులుట=చిక్కుకొనుట; ఆసక్తుఁడగుట. వరుణదంతా
వలంబు=కప్ప. రశన=మొలనూలు॥ ౩౧౦॥ మిందు=మెఱుపు; విధము. సకిన=పొమ్ము. కౌముదీ =
వెన్నెలచేత. పరిషిక్త=అంతటను తడిసిన. ఇంచుకవడి=కొంచెముసేపు. అలిపిండు=పెండ్లాలసమూ
హము॥ ౩౧౧॥ చాపలు=స్త్రీలు. దాయలు = పగవారు. అర్ధతనువులు=అర్ధదేహములు – భార్యలు.
సాపత్న్యము=సవతితనము॥ ౩౧౨॥ వేగన్నులకేల్పు=ఇంద్రుఁడు. పాదవతిన్ = కాళ్లకుమ్రొక్కుట

గిన్నులవేల్పు దెల్ప నది గా దని వాదము సేయఁ గ్రైగ్యసం
పన్నుఁడు దేర్పఁగాఁ దొణఁగెఁ బాదవతిం గుపితప్రియాతతిన్. ౩౧౩

సీ. విగమశరుఁ డేయుదూపుల వెట్ల నెన్ను, వాఁడు వాగ్జాలముని శాపవర్గతతుల
రాతికొడుకైన యిల్వలారాతిచట్టు, మనసు గరఁగించి మమతలఁ బెనఁగెఁగాన.
తే. స్వాతిమేఘంబు విసుకులు వనధిశుక్తి, వితతి ముత్యాలునై మాత్రికతవహించు
కరణి నయుతుని ప్రేమ శతాంతిలంకు, నిలిచెఁ బర్యాయపాత్రతానియమసరణి.
క. మునిపత్ని రాజసుతకును, గనయుఁడు జన్మించె నంతఁ దచ్చాపపుత్రి
ఝషను పరసె జ్ఞానచంద్రుఁడు, గనుపట్టె విష్ణుపదము గాఁ గనచ్చెన్. ౩౧౬
ఏ. సలపితుం డగుట మంగపాలసమశీలుం గుప్రయుతమందనుచరిత్రం బద్భుత
రసైకపాత్రంబయ్యె నిట్లు. ౩౧౭
క. గృహమేధిధర్మవర్మా, సహామతి యగు కుమతి దయయుతు చందమున నుదు
స్సహదుఃఖగ్రాహవన, గుహఁ బడు నని వింటి మును ముకుందునిచేతన్. ౩౧౮
ఆ. విష్ణుభక్తులై వివేకులై తృష్ణావిదూరులై స్వకుటీ పూరణంబు
సమయసంభృతార్థసంతృప్తిగాఁ గోరి, నడచువారు భవముఁ గడచువారు.
సీ. అని పార్వతీనాథుఁ డమరసంయమిఁ జూచి, పరమభాగవతప్రపత్తి గలుగు
నీ విట్లు ప్రార్థింప నిఖిలోన్నతము లగు, దైవతక్షేత్రతీర్థములమేళ
నం బెఱింగించితి నానాకథానిధా, నం బగుదాని నన్నఁడును దీని
వైష్ణవధర్మప్రవర్తనం బెడలిన, యసదుల కెఱుక సేయకుము నీవు [దురాప
తే. గుప్తముగఁ జేయుమనుచు భర్గునకు మ్రొక్కి, ముని మునిధ్యేయ! నీకతంబున
రూపక్షేత్రరాజస్వరూపమెఱుఁగఁ, గంటి గరిగంటి గాని సౌఖ్యములు గంటి.
వ. భయము నదల్చి దుఃఖములఁ గాచి సుఖంబులఁ బ్రోదిచేసి త
ద్దయుఁ దిలకించి ఎమసుగుదమ్ముల నిమ్ములఁ గొల్చి నిత్యసం
శ్రయ మొనరించు నా కిఁక నసాధ్యము లేదిది యట్ల యోను ని
ర్భయభవసాగరోత్తరణనావికు లాదిమవైష్ణవాశ్రితుల్. ౩౨౧
క. అని పౌనఃపున్యంబుగ, వనజాసనసూతి మ్రొక్కి వలగొని హరు పీ
డ్కొని పౌండరీకమునకుఁ, జని కైవడిం దీర్థమాడి చక్రి భజించెన్. ౩౨౨

చేత॥ ౩౧౩॥ శాతికొడుకు = చలింపనివాఁడు. చట్టు = శిష్యుఁడు॥ ౩౧౪॥ ౩౧౫॥ ఇట్ల = దీఁకటి. విష్ణుపదము = ఆకాశము; విష్ణుదేవుని పాదము॥ ౩౧౬॥ సలిపితుఁడు = మాటతోఁగూడినవాఁడు॥ ౩౧౭॥ వర్మ = కవచము. అసహామతి = సహింపనిబుద్ధి గలవాఁడు॥ ౩౧౮॥ భవము = జన్మము॥ ౩౧౯॥ ప్రపత్తి = భక్తిపూర్వకశరణాగతి. ఎడలిన = చెడిన. అసదులకుఁ = అల్పులకు. దురాప = పొందరాని. గరిగంటిగాని = తలఁగని॥ ౩౨౦॥ ప్రోదిచేసి = పోషించి. తిలకించి = చూచి॥ ౩౨౧॥ పౌనఃపున్యం

క. భజియించి తత్ప్రసాద,వ్యజనానిలశమితతాపుఁ డై యుప్పొంగ న
బ్జజసూతి దక్షిణద్వా,రజగతి నున్నాఁడు సుస్థిరప్రమదమునన్. ౩ ౨౩

క. అని కథకుఁడు శౌనకముఖ,మునులకు హరిదివ్యచరితములు దురితతమో
దినకరకిరణాయితములు, వినిపించెఁ గళావతీశ! వేదాద్రీశా! ౩ ౨౪

శా. దిగ్దంతావళికర్ణచాలనసముద్వేల్లన్మరుత్పల్లవ
స్రగ్దీప్తిప్రకటప్రతాపశిఖిసంఛన్నాఖిలాశాంత! స
మ్యగ్దానాధరితామరద్రుమ! రమాప్రాణేశభక్తప్రభూ!
ప్రాగ్దిక్కేసరిపీఠాధిపసభాపద్మాకరాహస్కరా! ౩ ౨౫

క. విద్వత్కుముదనిశాకర!, విద్వేషివరూథనాథవేశంతమదాం
ధద్విరద! కీర్తిసంవృత,సద్వీప! దిలీపభూపసదృశాటోపా! ౩ ౨౬

మాలిని. సరసగుణరతీశా! షట్సహస్రాన్వయేశా!
నిరవధికగుణాబ్ధీ! నిత్యసత్యోపలబ్ధీ!
హరిహయసమభోగా! యాచమానానురాగా!
కరగతనిగమాళీ! కావ్యకృత్పద్మహేళీ! ౩ ౨౭

గద్యము. ఇది శ్రీమత్పరమపదనాథ నిరవధిక కృపాపరిపాక పరిచిత సరసకవితా
సనాథ రామకృష్ణకవినాథప్రణీతం బైన పాండురంగమాహాత్మ్యం బను
పరమభాగవతచరిత్రంబునందు సర్వంబును బంచమాశ్వాసము.

బుగత = మోటికి. వనజాసనసూతి = నారదుఁడు. వలగొని = ప్రదక్షిణము చేసి॥ ౩.౨౨॥ వ్యజన = విసనకఱ్ఱగాలిని. శమిత = అణఁపఁబడిన. జగతి = భూమియందు॥ ౩.౨౩॥ కిరణాయితములు = కిరణము లయినవి॥ ౨౪॥ దిగ్దంతావళి = దిగ్గజములయొక్క. చాలన = చలింపఁజేయుటచేత. సముద్వేల్లత్ = మిక్కిలి కదలుచున్న. మరుత్పల్లవ = గాలిచిగుళ్లయొక్క. స్రక్ = సరులయొక్క. ప్రకట = ప్రసిద్ధిపడి. ప్రతాపశిఖి = ప్రతాపాగ్నిచేత. సంఛన్న = లెస్సగాఁ గప్పఁబడిన. ఆశాంత = ఎల్లదిక్కుల కొనలుఁ గలవాఁడా. సమ్యక్ = లెస్సయినయి. దాన = ఈవిచేత. అధరిత = క్రిందుపఱుపఁబడిన. అమరద్రుమ = దేవవృక్షము గలవాఁడా! కేసరిపీఠాధిప = సింహాసనాధిపతులయొక్క. పద్మాకర = తామరకొలఁకులకు. అహస్కరా = సూర్యుఁడా!॥ ౩.౨౫॥ విద్వేషి = శత్రువులయొక్క. వరూథనాథ = సేనానాయకులనెడి. వేశంత = నీటిపడియలకు. మదాంధ = మదముచేత కన్నుగానని. ద్విరద = ఏనుఁగైనవాఁడా!॥ ౩.౨౬॥ షట్సహస్రాన్వయేశా = ఆఱువేలకులమునకు ప్రభుఁడా! నిరవధికగుణాబ్ధీ = మేరలేని మంచిగుణములకు సముద్రుఁడా! నిత్యసత్యోపలబ్ధీ = శాశ్వతము నిజము నైన బుద్ధికౌశల్యము కలవాఁడా! కరగతనిగమాళీ = హస్తగతమైన వేదపఙ్క్తులు గలవాఁడా! కావ్యకృత్పద్మహేళీ = కవీశ్వరులనెడి తామరలకు సూర్యుఁడా!॥ ౩.౨౭॥